6-7Pg1exHMNWJQE.qxdo/p:6-7Pg1exHMNWJQE.qxd 1/1/02 7:09 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

6-7-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 155 పేజీలు: 16 వెల: 8.00


ఒకే వేదికపైకి ఠాకరే బ్రదర్స్

యుపిలో ఘోర ప్రమాదం: 8మంది దుర్మరణం

5లో

# 15న జీడిపల్లికి హంద్రీనీవా నీరు



శనివారం జలవనరులశాఖపై అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

## ఫేజ్-2 పూర్తి చేసి 31కి పుంగనూరు, కుప్పం బ్రాంచి కెనాల్‌కు కృష్ణాజలాలు

## పోలవరం ఎడమకాల్వ నెలాఖరుకు పూర్తి

## వచ్చే జూన్‌కు వెలిగొండను పూర్తి చేయాలి

## ప్రాధాన్యతక్రమంలో ప్రాజెక్టులు పూర్తి

## జలవనరుల సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం ప్రభుత్వం రాయలసీమకు సాగునీరు ఇచ్చేందుకు ఏడాది కాలంగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పను లకు ప్రభుత్వం రూ.3,890కోట్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టింది. ఈ పనులపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి పురోగతిని తెలుసుకుంటున్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి ఫేజ్1 పనులు పూర్తి చేసి జీడిపల్లి రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం మేరకు 3,850 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నారు. దీని కోసం రెండు మూడు రోజుల ముందు పనులు పూర్తిచేసి జూలై 15వ తేదీన నీటిని విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. జీడిపల్లి నుంచి గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి రిజర్వాయర్లను ఈ నీటితో నింపాలని చెప్పారు. అలాగే ఫేజ్2 కాలువ ద్వారా పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు జూలై 31న నీటిని విడుదల చేయాలని సూచించారు. కాలువల విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేయడం ద్వారా తొలిసారి సీమలోని వివిధ ప్రాంతాలకు సాగునీరు అందనుంది. జూలై 15న జీడిపల్లి రిజర్వా యర్‌కు నీటి విడుదల చేసి అక్కడ నుంచి 15 రోజుల పాటు పెన్నా ఆహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీటిని తరలించనున్నారు. హంద్రీనీవా కాలువల ద్వారా విడుదలయ్యే 3,850 క్యూసెక్కుల నీటిని వినియోగించి రాయలసీమలోని అన్ని రిజర్వాయర్లు, చెరువులను నింపాలని సీఎం అధికారులను ఆదేశించారు. శనివారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జలవనరుల శాఖపై సమీక్ష చేశారు. హంద్రీనీవా సుజల స్రవంతి, పోలవరం ఎడమకాలువ పనులు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు,రిజర్వాయర్లలో నీటి మట్టాలు, నీటి నిర్వహణకు చేపడుతున్న చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు.

**అత్యుత్తమ నీటి నిర్వహణతో ప్రతి చుక్కా సద్వినియోగం:** రాష్ట్రంలో అత్యుత్తమ స్థాయిలో నీటి నిర్వహణ చేసి ప్రతి నీటిచుక్కను సద్వినియోగం చేసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దీని కోసం పూర్తి స్థాయి ప్రణాళికతో ప్రభుత్వ శాఖలు, అధికారులు పని చేయాలని సూచించారు. ముఖ్యంగా భూగర్భ జలాల పెంపుపై మరింత శ్రద్ధతీసుకోవాలని, ఈ అంశంలో ఇరిగేషన్ శాఖతోపాటు పంచాయతీ రాజ్ శాఖను కూడా భాగస్వామిని చేయాలని సీఎం అన్నారు.

**ఆశాజనకంగా నీటి ప్రవాహాలు:** అధికారులు రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి లభ్యత, ప్రవాహాలపై సీఎంకు వివరించారు. ఒక్క కడపజిల్లా మినహా అన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతమే ఉందని రానున్న రోజుల్లో వర్షాలు ఆశాజనకంగా >>2



# కొత్తగా రెండు లక్షల కుటుంబాలకు 'కార్డు'లు

## ఎటిఎం తరహా రేషన్ కార్డులు ఆగస్టు నుంచి పంపిణీ

**విజయవాడ.జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కొత్తగా రెండు లక్షల లక్షల కుటుంబాలకు కొత్తగా రేషన్ కార్డులు అందుబాటులోకి వస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 1.46 కోట్లకుపైగా కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో అర్హులైనవారందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది.

దీంతోపాటు తల్లిదండ్రుల నుంచి వేరుపడిన వారికి స్ప్లిట్ కార్డులు, ఉన్న రేషన్ కార్డులలో సభ్యుల చేర్పులు, తొలగింపులు, చిరునామాల మార్పులకు అవకాశం కల్పిస్తూ గత మే నెలలో దరఖాస్తులను స్వీకరించారు.దీంతో ప్రతి జిల్లా నుంచి లక్షలాదిగా వచ్చిపడిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారు.పౌరసరఫరాలశాఖ అధికారుల సమాచారాన్ని అనుసరించి రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం 1,47,187 మంది దరఖాస్తులు చేసుకోగా వారిలో 89,864 మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 38,046 మంది దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించారు. కుటుంబ విభజన (స్ప్లిట్) కార్డుల కోసం 1,43,745 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,09,787మందికి కొత్త కార్డులు మంజూరు చేశారు. 20,403 దరఖాస్తులను తిరస్కరించారు. ఇలా కొత్తగా మంజూరు చేసిన దాదాపు 2 లక్షల కొత్త రేషన్ కార్డులలోని లబ్ధిదారులకు సెప్టెంబరు నెల నుంచి రేషన్ సరుకులు పంపిణీ చేసే అవకాశం ఉంది. కొత్తగా వచ్చిన కార్డులతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.48 కోట్లకు చేరింది. ప్రభుత్వ అధికారిక చిహ్నం, లబ్ధిదారు ఫొటో ఉండేలా చర్యలు

**సిద్ధమవుతున్న కొత్త స్మార్ట్ కార్డులు: వచ్చే నెలలో పంపిణీకి ఏర్పాట్లు:** అంతేకాకుండా రాష్ట్రంలో రేషన్ కార్డుల రూపుమారుతోంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారవుతున్నాయి. గత ప్రభుత్వం హయంలో రేషన్ కార్డులపై అధికారంలో ఉన్ననేతల ఫోటోలు ఉండేవి. ఇప్పుడు వాటికి >>2



# కేంద్ర ఉద్యోగులకు 4% డిఎ పెంపు

**న్యూఢిల్లీ, జూలై 5:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు శాతం డిఎ పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగులకు ప్రతి ఏటా రెండుపర్యాయాలు డిఎలను పెంచుతుంది. ద్రవ్యోల్బణ తీరుతెన్నులు ఆధారంగా ఏడో వేతన కమిషన్ సిఫారసులను అనుసరించి ఈ డిఎ పెంపు ఉంటుంది. జులై నెలనుంచే ఈ డిఎ ఉద్యోగుల జీతాలకు తోడవుతుంది. అయితే తుది ప్రకటన వెలువడాల్సి ఉంది. పారిశ్రామిక కార్మికులకు అన్వయించే అఖిలభారత వినియోగరంగ ధరల సూచీ మేనెలలో 0.5 పాయింట్లు పెరిగి 144కిచేరింది. మూడునెలలుగా సూచీ పెరుగుతూనే ఉంది. మార్చిలో 143, ఏప్రిల్‌లో 143.5, మేనెలలో 144 పాయింట్లుగా నమోదయింది. జూన్‌లో అయితే ఏకంగా 144.5పాయింట్లకు చేరింది. 12 నెలల సగటు కూడా 144.17 పాయింట్లుగా ఉంది. ఏడో వేతన కమిషన్ నిబంధనను అనుసరించి డిఎ రేటు >>2

## ఆదిత్య ఫార్మసి ఎండి నరసింహామూర్తి రాజు

# ఆత్మహత్య



**విజయవాడ. జూలై5, ప్రభాతవార్తప్రతినిధి:** ఆదిత్య ఫార్మసి ఎండి నరసింహామూర్తిరాజు ఆత్మహత్య చేసుకున్నారు. విజయవాడ అయోధ్యనగర్ క్షత్రియభవన్‌లో ఆయన బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. గతేడాది స్నేహితుడి హత్య కేసులో నిందితుడిగా ఉన్న నరసింహామూర్తిరాజు ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చారు. నరసింహామూర్తి రాజు గత రాత్రి హైదరాబాద్ నుండి విజయవాడకు వచ్చారు. ఈ క్రమంలో ఆయన అనూహ్యంగా ఆత్మహత్యకు పాల్పడ్డారు. రూ.కోట్ల అప్పుల్లో తాను ఉన్నట్లు >>2



కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సచివాలయం ఉద్యోగులు

# బదలీలపై సచివాలయ ఉద్యోగుల నిరసన

**విజయవాడ కార్పొరేషన్,జులై 5,ప్రభాతవార్త:** విజయవాడ కార్పొరేషన్ పరిధిలోని సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు శనివారం ఉదయం కార్పొరేషన్ కార్యాలయం వద్ద సచివాలయ ఉద్యోగుల బదిలీలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తమను కూడ ఉపాధ్యాయుల మాదిరిగా కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయాలని వారు నినాదాలు చేశారు. కౌన్సిలింగ్ నిర్వహించకుండా ఇష్టమొచ్చిన రీతిన బదిలీలు చేశారంటూ విమర్శించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు భిన్నంగా బదిలీలు చేశారని ఆరోపించారు.ఈబదిలీల్లో ఉద్యోగానికి >>2

## పేదలకు ఏకకాలంలో

# 3లక్షల ఇళ్లు

## శ్రావణమాసంలో గృహ ప్రవేశాలు: ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం 3లక్షల ఇళ్ళను ఏకకాలంలో పేదలకు ఇవ్వాలని నిర్ణయించింది. గృహ లబ్దిదారులతో వచ్చే శ్రావణ మాసంలో పేదలతో గృహప్రవేశాలు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. గృహనిర్మాణశాఖ ఈ విషయాన్ని వెల్లడించింది.అప్పటిలోగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులకు ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, పేదల ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించింది. ఇసుకను ఉచితంగా అందుబాటులో ఉంచింది. లేఅవుట్లలో సమస్యలను కూడా పరిష్కరించింది. గత 13 నెలల్లో 2.30లక్షల గృహనిర్మాణాలు పూర్తయ్యాయి. రూఫ్ స్థాయిలో 87,000 ఇళ్లు ఉన్నాయి. లింటెల్ స్థాయిలో 1.2లక్షల ఇళ్లు ఉండగా, బేస్‌మెంట్ స్థాయిలో 50,000 ఇళ్లు ఉన్నాయి. మిగతా వాటికి పునాదులు కూడా వేయలేదు. వాటిని కూడా పూర్తి చేయించడానికి అధికారులు ప్రణాళిక రూపొందించారు. ఇక ఈ ఇళ్ళను న్నికల హామీలను అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వంకీలక అడుగు వేసింది.అందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున భూమిని అందించే అంశంపై ఇప్పటికే ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. అందరికీ ఇళ్లు అనే ప్రాతిపదికన కేటాయించిన ప్లాట్లకు రాష్ట్ర ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ జారీ చేస్తుందని ఉత్తర్వులో వెల్లడించారు. ఈ కన్వేయన్స్ డీడ్ 10 సంవత్సరాల వ్యవధితో ఫ్రీ హోల్డ్ హక్కులను అందిస్తుందని స్పష్టం చేశారు.జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉచిత ఇళ్ల పట్టా ఇచ్చేలా విధివిధానాలను రూపొందించారు.ఇంటి పట్టా ఇచ్చిన రెండు సంవత్సరాలలోగా గృహ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. దారిద్ర్య రేఖ(తీశిలి) దిగువన ఉన్నకుటుంబాలకు మాత్రమే ఉచిత ఇంటి స్థలం కేటాయించేలా నిర్ణయం తీసుకున్నారు. అందరికీ ఇళ్లుకార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు ఇచ్చే అంశంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసారు. అందరికి ఇళ్లు ప్రాతిపదికన కేటాయించిన స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో వెల్లడిం చారు. 10 ఏళ్ల కాలపరిమితితో >>2

# వేగంగా రాజధాని నిర్మాణం

## అమరావతి విమానాశ్రయానికి దాదాపు 12వేల ఎకరాల భూసేకరణ

## సిబిఐ, బ్యాడ్మింటన్ అకాడెమీ, కిమ్స్ సహా 16 సంస్థలకు 65 ఎకరాలు కేటాయింపు

## పొట్టి శ్రీరాములు, అల్లూరి స్మారక చిహ్నాల ఏర్పాటుకు సిఆర్‌డిఎ ఆమోదం

## ప్రతి నిర్ణయం క్షేత్ర స్థాయిలో అమలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అభివృద్ధిలో తీసుకునే ప్రతి నిర్ణయం క్షేత్ర స్థాయిలో అమలులోకి తీసుకుని వస్తాం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. రాజధానికి విశేషంగా పెట్టుబడులను ఆకర్షించే దిశలో సీఆర్డీఏ పరిధిలో కార్యచరణ ఉండాలన్నారు.శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఆయన నివాసంలో సీఆర్డీఏ అథారిటీ సమావేశంజరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై కీలకంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ రాష్ట్ర రాజధాని అమరావతికి పరిశ్రమలు రావాలంటే అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వచ్చారు.సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజధాని అమరావతిలో స్ఫూర్తినిచ్చేవారి స్మారక చిహ్నాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు అని, గతంలో రాష్ట్ర సచివాలయం వేగంగా రికార్డు సమయంలో నిర్మించామని, అదే స్ఫూర్తితో పనులు పూర్తి చేయాలని అన్నారు. అమరావతిలో ఎయిర్ పోర్టు నిర్మాణం విషయంలో కేంద్రంతో సంప్రదింపులు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రాజధానిలో నిర్మించతలపెట్టిన ఏ ప్రాజెక్టూ ఆలస్యం కాకుండా చూడాలన్నారు. కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు అనుమతులను వేగవంతంగా ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సరిగ్గా చేయని సంస్థలకు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని, గడువులోగా



శనివారం సీఆర్డీఏ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల్లో నిర్మించే ఎకో పార్కులకూ మంచి పేర్లను పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త ప్రాజెక్టుల కోసం అధికారులు ఎలాంటి బేషజాలు లేకుండా ప్రయత్నాలు చేయాలని సూచించారు. అమరావతి రాజధాని రాష్ట్ర ప్రజల సెంటిమెంట్ పూర్తి చేసేలా నిర్దేశించాలని ముఖ్యంత్రి చంద్రబాబు అన్నారు. మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపారు. రాజధాని పరిధిలోని అమరావతి మండలంలో 4, తుళ్లూరు మండలంలో 3 గ్రామాల్లో అదనంగా 20,494 ఎకరాల మేర భూ సమీకరణకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం. >>2

# త్వరలోనే ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ



## బియ్యం చోరీ చేసిన వారితో ప్రెస్‌మీట్లు పెట్టిస్తున్న జగన్

## టిడిపి నేతలపై అక్రమకేసులు బనాయించిన వైఎస్సార్సీ పాలకులు

## ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూలై 5:** అధికారం కోల్పోయిన వైసీపీ నాయకులు రాష్ట్రంలో అసత్యపు ఆరోపణలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రంగా విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైంద, అరాచకాలు, విధ్వంసాలు, కక్ష సాధింపులతోప్రజలను పీడించుకు తిన్నారన్నారు. గుంటూరు జిల్లాలో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున దాడులు చేయించి, టీడీపీ నాయకులపై అక్రమకేసులు పెట్టించారని, దీనివల్ల అనేక మంది గ్రామాలు వదిలి వెళ్లిన సందర్భాలు ఉన్నాయన్నారు. గతంలో టీడీపీ నాయకులపైన అచ్చెన్నాయుడు దగ్గర నుంచి నామీద, మా నాయకుడు చంద్రబాబుని కూడా కక్ష సాధింపుతో జైలుకు పంపించింది వాస్తవం కాదా? పచ్చని పల్లెల్లో నెత్తుటి మరకలు చేసింది వైసీపీయేనని, జగన్ ఫ్యాక్షన్ సంస్కృతితో గ్రామాల్లో కత్తులు తిప్పి అరాచకాలు చేసింది వైసీపీ నాయకులే. నాగమల్లేశ్వరరావు అనే వైసీపీ నాయకుడు సర్పంచ్‌గా ఉన్నప్పుడు అధికార దుర్వినియోగానికి పాల్పడి,గ్రామాల్లో వ్యక్తిగత దాడులకు దిగి అక్రమ కేసులు పెట్టారని, బాబూరావుపై దాడి చేస్తే దాదాపు నెల రోజులు ఆసుపత్రిలో ఉన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఊరు వదిలి వెళ్లిపోయిన వారు, ఇప్పుడు మళ్లీ వచ్చి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ వ్యక్తిగత కక్షలకు పార్టీ రంగులు పులుముతున్నారని అన్నారు.

విజయవాడలో చెన్నుపాటి గాంధీ కన్ను పొగొట్టింది వైసీపీ ప్రభుత్వమే అని, దళిత సీఐ ఆనందరావును బ్లాక్ మెయిల్ చేసి బెదిరించడంతో అతను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. వైసీపీ నాయకుడు పెద్దారెడ్డి చెప్పిన పనులు చేయలేదని గుర్రయ్య అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని, అలాగే పేదవాడైన అమరనాథ్‌ను పెట్రోల్ పోసి తగలబెట్టింది వైసీపీ ప్రభుత్వమే. నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య వంటి దాదాపు 80మంది తెలుగుదేశం నాయకులను పెట్టనపెట్టుకుంది వైసీపీ దుర్మార్గమైన ప్రభుత్వమే అన్నారు.

జగన్మోహన్ రెడ్డి ఇంటి సమీపంలో ఒక దళిత బిడ్డపై అత్యాచారం జరిగినా పట్టించుకోలేదని, దళిత యువకుడు సుబ్రహ్మణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చంపి డోర్ డెలివరీ చేస్తే అతన్ని తీసుకొచ్చి ఊరేగించారని, పోలీస్ స్టేషన్లలో కేకులు కట్ చేయించారని పేర్కొన్నారు. ఒక మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్ ను హింసించి, వేధించి అతని ప్రాణాలు పోవడానికి కారణం వైసీపీయే అన్నారు. ఇసుక దందాను ప్రశ్నిస్తే దాడులు చేసి శిరోముండనం చేసింది కూడా వైసీపీనే కదా. మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరిపింది వైసీపీయేనని, పులివెందులలో అత్యాచారం చేసి హత్య చేస్తే, పరామర్శకు అనిత వెళ్తే ఆమె పై >>2



# సింహాచలం గిరిప్రదక్షిణలో తప్పిన పెను ప్రమాదం

## కూలిన రేకుల షెడ్డు..పరుగులు తీసిన భక్తులు

**సింహాచలం, ప్రభాతవార్త జులై 5:** సింహాద్రి అప్పన్న భక్తులకు పెను ప్రమాదం తప్పింది. తొలిపావాంచా వద్ద గిరి ప్రధక్షణకు వేసిన రేకుల షెడ్డు కూలివడంతో అక్కడ దగ్గరలో ఉన్న భక్తులు, షెడ్డు నిర్మిస్తున్న కార్మికులు పరుగులు తీశారు. ఫోర్స్ >>2



## వికసిత్ భారత్‌లో

# స్వర్ణాంధ్ర కీలకం

## జిల్లా, నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలు

## శూన్యపేదరికం నుంచి డీప్‌టెక్ వరకు పదిసూత్రాలకు ప్రాధాన్యం: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** వికసిత్ భారత్‌లో స్వర్ణాంధ్రకు కీలకభాగస్వామ్యం లక్ష్యంగా అందుబాటులో ఉన్న వనరులు, బలాలు, సవాళ్ల ఆధారంగా ముందుకు అడుగులు వేద్దామని ఆరోగ్యశాఖ,ఎన్టీఆర్‌జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా, నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల ముసాయిదాలను తయారు చేశామ తెలిపారు. 2047 నాటికి రూ. 18.23 లక్షలకోట్ల జీడీడీపీని గమ్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. శనివారం ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా ప్రణాళికపై కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రణాళికలను ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధికి అవకాశమున్న అంశాలు, కీలక ప్రగతి సూచికలు, పర్యాటక రంగ అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీవోలు), వ్యవసాయ యాంత్రీకరణ తదితరాలపై చర్చించి, ప్రణాళికల్లో చేర్చాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సగటున 18.5 శాతం వార్షిక వృద్ధి సాధనకు కార్యాచరణపై సూచనలు చేశారు.

అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సుపరిపాలనలో కీలక అధ్యాయం పీ4 అని స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరిగిందని వీటిని సరైన కార్యాచరణతో అమలుచేసేందుకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2023-24లో జిల్లా తలసరి ఆదాయం రూ. 3,21,651 కాగా దీన్ని 2028-29 నాటికి రూ.6,38,946కు, 2047-48 నాటికి రూ. 62,88,851కు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరించారు. నియోజకవర్గాల స్థూల ఉత్పత్తి, విలువ జోడింపులను పెంచడం ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని ఇది స్వర్ణాంధ్రకు దోహదపడుతుందన్న ఉద్దేశంతో ఎక్కడాలేని విధంగా నియోజకవ >>2

6-7pg2exHMNWJQE.qxd:6-7pg2exHMNWJQE.qxd 1/1/02 7:04 AM Page 1





దలైలామా 90వ పుట్టిన రోజు సందర్భంగా శనివారం హిమాచల్‌లోని కాంగ్రా జిల్లాలో ఆయన్ని కలుసుకున్న బౌద్ధ సన్యాసులు

# వేగంగా రాజధాని నిర్మాణం

>> రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ ఎఫ్ పీ పిలిచేందుకు ఆమోదం తెలిపిన అథారిటీ  మందడం, రాయ పూడి, పిచుకలపాలెంలోని ఫైనాన్స్, స్పోర్ట్ సిటీల్లో దాదాపు 58 ఎకరాల్లో హైడెన్సిటీ రెసిడె న్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ ఎఫ్ పీ పిలిచేందుకు ఆమోదం అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్ల సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ ప్రతిపాదనకు అథారిటీ ఆమోదం మం దడం, తుళ్లూరు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికన అమోదం  అమరావతి లో జరుగుతున్న నిర్మాణ పనులకు ఇసుక డ్రెడ్జింగ్ కోసం సీఆర్డీఏకు అనుమతి  ప్రకాశం బ్యారేజి ఎగువన  డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు అనుమతి ఇచ్చిన సీఆర్డీఏ అథారిటీ వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక  అవసరం అవుతుందని అంచనాభూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా,  పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్  సహా 16 సంస్థలకు 65 ఎకరాల మేర భూ కేటాయింపులకు ఆమోదంరాజధానిలోని ఈ- 15 రహదారిపై 6 లేన్ల ఆర్వోబీ నిర్మాణానికి సీఆర్డీఏ అథారిటీ ఆమోదం. పొట్టి శ్రీరాములు , అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాల ఏర్పాటు స్థలం కేటాయించేందుకూ అథారిటీ ఆమోదం తెలిపింది. ఇక ఇప్పటికే రాజధాని అమరావతి నిర్మాణంలో మలివిడత భూ సమీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. మలివిడత పూలింగును రెండు దశల్లో చేపట్టాలని నిర్ణయించారు. తొలిదశలో 32 వేల ఎకరాలు, రెండోదశలో అచ్చంగా విమానాశ్రయ అభివృద్ధి కోసం పదివేల నుండి 12 వేల ఎకరాలు మొత్తంగా 44 వేల ఎకరాల వరకూ సమీకరించనున్నట్లు తెలిసింది.  అమరావతి వినామాశ్రయానికి భూములిచ్చే రైతులకు ఒకేచోట భూములు ఇస్తామని ప్రత్యేక నిబంధన చేర్చారు. విమానాశ్రయానికి ఇచ్చే భూములు రెండోదశలో సమీకరణ కింద తీసుకోనున్నారు. విమానాశ్రయం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే అవకాశం ఉండటంతో అక్కడ రిటర్నబుల్ ప్లాట్లు డెవలపర్ల వాటాకు ఇవ్వాల్సినవి ఒకచోట, రైతులకు ఒకచోట ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇటీవల జరిగిన అథారిటీ సమావేశంలో భూ సమీకరణపై జరిగిన చర్చలో తొలిదశలో మూడు మండలాల పరిధిలో 32 వేల ఎకరాలు తీసుకునేందుకు ఆమోదం తెలిపారు. దీనిపై ఈ వారంలోనే జిల్లా అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. తరువాత గ్రామాల వారీ నోటిఫికేషన్ ఇచ్చి సభలు నిర్వహించనున్నారు. తొలిదశలో అమరావతి మండల పరిధిలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కర్లపూడి గ్రామాలు ఉన్నాయి. తుళ్లూరు మండల పరిధిలోని హరిశ్చంద్రాపురం, వడ్డమాను, పెదపరిమి గ్రామాలను ఖరారు చేశారు. తాడికొండ మండలంలో ఏ గ్రామాన్ని తీసుకోవాలనేది ఆలోచన. రెండోదశలో భూములు తీసుకునేందుకు పెదకూరపాడు మండలంలోని రెండు గ్రామాలు, తాడికొండ మండలం పరిధిలోని రెండు గ్రామాలను ఎంపిక చేశారు. అవసరాన్ని బట్టి గ్రామాల సంఖ్యను పెంచే అవకాశమూ ఉంది. ఇప్పటికే పెదకూరపాడు ఎమ్మెల్యే ఎనిమిది గ్రామాల్లో సభలు పూర్తి చేశారు. పాత అమరావతి గ్రామం పూలింగుకు తీసుకోవాలా వద్దా అనే అంశంపై నిర్ణయం తీసుకునే దిశలోను చర్చ జరిగిందంటున్నారు. అమరావతి రాజధాని నిర్మాణం మూడేళ్ళ పూర్తికావాలనే లక్ష్యాన్ని ప్రతి క్షణం గుర్తుంచుకోవాలని సీఎం చంద్రబాబు ఈ సమావేశంలో కీలక సూచన చేసారు. రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు కృష్ణానది నుంచే ఇసుకను డ్రెడ్జింగ్ చేసుకునేందుకు సీఆర్డీఏకి అనుమతి మంజూరు చేసింది. ప్రస్తుతం రాజధానిలో రూ.49,040 కోట్ల విలువైన పనులు  జరుగుతున్న రీత్యా రానున్న రెండేళ్లలో వివిధ ప్రాజెక్టులకు 160 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని సీఆర్డీఏ అంచనా వేసింది. రాజధాని నిర్మాణానికి  అవసరం అయ్యే ఇసుకను ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టింగ్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని జలవనరుల శాఖను సీఆర్డీఏ కోరింది. రెండేళ్ల పాటు రాజధాని ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. ఇసుక డీసిల్టేషన్ ప్రక్రియకు రూ.286 కోట్ల మేర వ్యయం కానున్నట్టు అథారిటీ సమావేశంలో అధికారులు తెలిపారు.



శనివారం అర్జెంటీనాలోని బ్యూనస్‌ఎయిర్స్ విమానాశ్రయంలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న ఎన్‌ఆర్‌ఐలు

## కేన్సర్ బాధితునితో వీడియో కాల్‌లో మాట్లాడిన సిఎం

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూలై 5:** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోన్న పార్టీ కార్యకర్త అభిమతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఆకుల కృష్ణతో చంద్రబాబు వీడియో కాల్ చేసి మాట్లాడారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం, మోరంపూడి జంక్షన్‌కు చెందిన ఆకుల కృష్ణ మొదటి నుంచీ టీడీపీ అభిమాని. చంద్రబాబు అంటే అమిత ఇష్టం. అయితే ఆయన ఇటీవల క్యాన్సర్ వ్యాధికి గురై బాధపడుతున్నారు. తన ఆరోగ్య క్షీణిస్తుండడంతో చంద్రబాబుతో ఒక్కసారైనా మాట్లాడాలని ఆయన కోరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు శనివారం స్వయంగా ఆకుల కృష్ణకు వీడియో కాల్ చేసి మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉం డాలని అన్ని విధాలాతాను అండగా ఉంటానని కృష్ణకు, ఆయన కుటుంబానికి ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అత్యంత విషమంగా ఆరోగ్య పరిస్థితి ఉన్న కారణంగా సరిగా మాట్లాడలేని స్థితిలో ఉన్న కృష్ణ స్వయంగా చంద్రబాబు ఫోన్ చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. తనకు ఇప్పుడు ఎంతో సంతృప్తిగా ఉందని అన్నారు.

## కొత్తగా రెండు లక్షల కుటుంబాలకు కార్డులు

>> స్వస్తి చెప్పి రాజకీయ పార్టీల రంగులు లేకుండా, నేతల బొమ్మలు ముద్రించకుండా కొత్త కార్డులను రూపొందిస్తున్నారు. పాత వాటి స్థానంలో ఈ కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు ఇకపై కొత్తగా మంజూరు చేసే కార్డులన్నీ కూడా స్మార్ట్ కార్డులుగానే ఉండనున్నాయి.

బ్యాంకు ఏటీఎం కార్డు తరహాలో క్యూఆర్ కోడ్‌తో ఈ స్మార్ట్ రేషన్ కార్డును రూపొందిస్తున్నారు. ఈ కార్డుల జారీకి పౌరసరఫరాల శాఖ ఇప్పటికే కసరత్తును పూర్తి చేసింది. స్మార్ట్ రేషన్ కార్డుపై ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, మరోవైపు కార్డుదారు (కుటుంబ పెద్ద) ఫోటో ఉంటాయి. ఆ రేషన్ కార్డు నంబరు, రేషన్‌షాపు నంబరు తదితర వివరాలుంటాయి. కార్డు వెనుకవైపు లబ్ధిదారు కుటుంబ సభ్యుల వివరాలుంటాయి. ఈ స్మార్ట్ రేషన్ కార్డును రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ- పోస్ యంత్రాల సహాయంతో స్కాన్ చేస్తే ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలతోపాటు రేషన్ సరుకుల వినియోగానికి సంబంధించిన పూర్తి సమాచారం ప్రత్యక్షమవుతుంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించే ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ కోసం ఏపీటీఎస్ ద్వారా టెండరు ప్రక్రియ పూర్తి చేశారు. ప్రస్తుతం ముద్రణ దశలో ఉన్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను వచ్చే నెలలో పంపిణీ చేసేందుకు పౌరసరఫరాలశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## పేదలకు ఏకకాలంలో 3లక్షల ఇళ్లు

>> ఫ్రీ హోల్డ్ హక్కులను కల్పించేలా ఈ కన్వేయన్స్ డీడ్ ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు గృహ నిర్మాణం కోసం ఒక్కో ఇంటికి రూ.1.50 లక్షల చొప్పున అందిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వారికి ఉపాధి హామీ పథకం కింద మరో రూ.30 వేలు ఇస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 1000 చెల్లిస్తోంది. ఇదికాకుండా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ లబ్ధిదారులకు రూ.50 వేలు, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, ఆదివాసీ గిరిజనులకు రూ.లక్ష అదనపు సహాయం అందిస్తున్నారు. ఇప్పటికే సుమారుగా లక్ష మంది లబ్ధిదారులకు రూ.300 కోట్ల వరకు మంజూరు చేసింది. వారిలో 50 వేల మంది ఇళ్ల నిర్మాణాన్ని పునఃప్రారంభించినట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం అదనపు సహాయం అందించినప్పటికీ నిర్మాణం ఎందుకు చేపట్టలేదో మిగిలిన వారు క్షేత్రస్థాయి నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నారు.

# 15న జీడిపల్లికి హంద్రీనీవా నీరు

>> ఉన్నాయని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ప్రధాన రిజర్వాయర్లలో ప్రస్తుతం 419 టీఎంసీల మేర నీటి నిల్వలు ఉన్నాయని... గత ఏడాది ఇదే సమయంలో కేవలం 182 టీఎంసీల నీరు మాత్రమే ఉందని అధికారులు వివరించారు. గతంలో కంటే ఈ ఏడాది 236 టీఎంసీల నీరు అదనంగా అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. పెన్నా బేసిన్‌లో సోమశిల, కండలేరు ప్రాజెక్టుల్లో నీటి నిల్వకు ఎక్కువ అవకాశం ఉందని, ప్రస్తుతం ఆ ఆయకట్టు రైతులకు అవసరమైన సాగునీరు ఇచ్చి, అనంతరం ప్రాజెక్టులను నింపాలన్నారు. అదే విధంగా కడపకు నీళ్లు ఇచ్చే గాలేరు నగరి కెనాల్ పనులను కూడా త్వరలోనే ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. హంద్రీనీవా ఫేజ్ 2 కాలువ ద్వారా చిత్తూరు జిల్లాలోని చివరి ప్రాంతాలకూ నీరు ఇచ్చేందుకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని సీఎం ఆదేశించారు.  ప్రకాశం జిల్లాకు కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు పనులను 2026 జూన్ నాటికి పూర్తి చేయాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. దీనికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అలాగే పోలవరం ఎడమ కాలువ పనులు వేగంపెంచి జూలై 31కి పూర్తి చేయాలన్నారు. అనకాపల్లికి వరకు నీరు తీసుకువెళ్లేందుకు అవసరమైన 7 ప్యాకేజీలు పూర్తి చేయాలని ఇందులో ఎలాంటి మినహాయింపు లేదని సీఎం స్పష్టం చేశారు.  ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులను పట్టాలెక్కించి నిర్దేశించిన సమయంలోపు పూర్తి చెయ్యాలని సీఎం సూచించారు. తారకరామ తీర్థప్రాజెక్టును ఏడాదిలో పూర్తి చేయాలని, తోటపల్లి డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తి చేయాలన్నారు.

వంశధారనాగావళి అనుసంధానంలో పెండింగ్ పనులను పూర్తిచేయాలని సీఎం స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర సుజలస్రవంతిని వీటికిఅనుసంధానించేలా ప్రణాళిక అమలు చేయాలన్నారు.

**వాటర్ ఆడిటింగ్:** రాష్ట్రంలో కురిసే వర్షపాతం, నదుల నుంచి వచ్చే ఇన్ ఫ్లోస్, భూగర్భ జలాలు, సాగు, తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీటిని లెక్కించి పక్కాగా వాటర్ ఆడిటింగ్ చేయాలని సీఎం సూచించారు. వాసార్ ల్యాబ్స్ ద్వారా నీటి ఆడిటింగ్ చేపట్టి... సమర్ధ నీటి వినియోగం కోసం అవసరమైన ప్రణాళిక అమలు చేయాలన్నారు. పని చేయకుండా ఉన్న ఫిజియోమీటర్లు, వాటర్ లెవల్ తెలిపే సెన్సార్ సిస్టం, రెయిన్ గేజ్ స్టేషన్స్‌ను అందుబాటులోకి తేవాలన్నారు. దీనికి అవసరమైన నిధులు మంజూరుకు సీఎం అంగీకారం తెలిపారు. భూగర్భ జల మట్టాలను కనిష్టం 3 మీటర్లు, గరిష్టం 8 మీటర్లు లక్ష్యాన్ని సాధించేలా జలవనరుల శాఖ పని చేయాలని సీఎం అన్నారు. చీఫ్ ఇంజనీర్‌లు ప్రాజెక్టులు మాత్రమే తమ పరిధి అనుకోకుండా ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపులో కూడా భాగస్వాములు కావాలని సీఎం అన్నారు. పూడిక తీత, చెరువులు నింపడం, చెక్ డ్యాంల నిర్మాణం వంటి చర్యల ద్వారా భూగర్భ జలాలపెంపు లక్ష్యాన్ని సాధించాలని సిఎం సూచించారు. నీటి నిర్వహణను సక్రమంగా చేస్తే కరవు అనే పరిస్థితి ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి రామానాయుడు, ఇరిగేషన్ శాఖ అధికారులు, వివిధ కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# త్వరలోనే ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ

>> ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టింది వాస్తవం కాదా?. అలాగే తెలుగుదేశం కార్యాలయంపై దాడులు చేయించి, దాడులు చేసిన వారికి ప్రమోషన్లు ఇప్పించారని అన్నారు.  చంద్రబాబునాయుడు ఇంటిపై దాడి చేసిన జోగి రమేష్‌కు జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవి ఇచ్చారన్నారు.

**కక్షపూరిత రాజకీయాలకు చిరునామా జగన్:** కక్షపూరితమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ జగన్మోహన్ రెడ్డి అని,  తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై ఎవరైతే దాడులు చేశారో వారికి ప్రమోషన్లు ఇచ్చి క్రిమినల్స్ ను ప్రోత్సహించింది వైసీపీయే అన్నారు. బూతులు మాట్లాడిన వారికి రక్షణ కల్పించారని,. పత్రికల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తూ ఒక జీవో తెచ్చింది కూడా వైసీపీయే అని తెలిపారు.  బియ్యం కొట్టేసినవారు మాట్లాడుతున్నారని, దొంగపట్టాలు ఇచ్చినోడు మాట్లాడుతున్నారన్నారు.  ప్రజాస్వామ్యంలో ఇంత నీచానికి దిగజారుతారా? సిగ్గులేకుండా బరితెగించి మాట్లాడుతారా? అని ప్రశ్నించారు.  వైసీపీ ప్రభుత్వం హయాంలో అధికారులను వేధించారని, అనేకమంది ఐఏఎస్ అధికారులు జైలుపాలయ్యారు మంత్రి పేర్కొన్నారు. **ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ 'కూటమి' పాలన:** ప్రస్తుతం ఏడాది కాలంలో ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ  ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీల ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నామన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా రూ.4000 పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, వికలాంగులకు రూ.6000, కిడ్నీ  వ్యాధి గ్రస్తులకు రూ.10,000, పూర్తిగా బెడ్ మీద ఉన్నవారికి రూ. 15000 ఇస్తున్నామన్నారు. దాదాపు 2 కోట్ల మందికి ఉచితగ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, 'తల్లికి వందనం' కింద ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంతమందికి ఇచ్చామని, గతంలో 42 లక్షల మందికి ఇస్తే, ఈరోజు 67 లక్షల మందికి 'తల్లికి వందనం' ఇచ్చామన్నారు.  రోడ్ల గుంతలను పూడ్చి ప్రజలకు సౌకర్యవంతంగా చేశామని, గ్రామాల్లో సీసీరోడ్లు వేశామని తెలిపారు. త్వరలో 'అన్నదాత సుఖీభవ' కింద మొదటి విడత ఇవ్వనున్నామని, మహిళలకు 'ఉచిత బస్సు ప్రయాణం' అమలు చేయబోతున్నామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

**సిద్ధార్థ్ కౌశల్ ఐపీఎస్ రాజీనామా, సింగయ్యకు సంబంధించిన వీడియోలను రాజకీయం చేస్తున్న వైసిపి:** సిద్ధార్థ్ కౌశల్ ఐపీఎస్ రాజీనామా, సింగయ్యకు సంబంధించిన వీడియోలు వంటి విషయాలను కూడా వైసీపీ రాజకీయం చేస్తోందని అన్నారు. దొంగతనం చేసి డబ్బులు కట్టేస్తే.. దొర అయిపోతారా? అక్రమంగా ఇళ్ల పట్టాలు సృష్టించి ఎన్నికల్లో కొడుకును అందలం ఎక్కించడం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తులను మీ పక్కన కూర్చోబెట్టుకుని ప్రోత్సహిస్తారా?. తప్పుడు ప్రచారాలు చేస్తే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు.

# వికసిత్ భారత్‌లో స్వర్ణాంధ్ర కీలకం

>> ర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్లను గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. స్వల్ప, మాధ్యమిక, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. వాటిని చేరుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభివృద్ధి ఆకాంక్షితులు సమన్వయంతో పనిచేయనున్నట్లు వివరించారు. క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలతో పాటు ఆధ్యాత్మిక, ఎకో, నదీ పర్యాటకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుంటూ, సద్వినియోగం చేసుకొని లక్ష్యాల సాధనకు కృషిచేయనున్నట్లు తెలిపారు. ఇది తొలి అడుగు మాత్రమేనని.. ప్రగతిపై నిరంతర మదింపు ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.. నైపుణ్యాభివృద్ధి కీలకంగా జిల్లాలో పులు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. యువత సుస్థిర ఉపాధి అవకాశాలు పొందేందుకు నైపుణ్యాభివృద్ధి కీలకమన్నారు. ఆటోనగర్‌లో ఆటోమొబైల్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చాలా ముఖ్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరంలో కొత్తగా వివిధ ప్రాంతాల్లో ఈట్ స్ట్రీట్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. పీఎం ఎఫ్ఎంఈ, పీఎం ప్రణమ్ వంటి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వృద్ధి లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. విజయవాడలో సేవారంగ అభివృద్ధికి పుష్కల అవకాశాలున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో, శాసనసభ్యులు శ్రీరాంరాజగోపాల్ (తాతయ్య), గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీ జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు. సీపీవో వై.శ్రీలత, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్ల ప్రత్యేక అధికారులు డి.చంద్రశేఖర్, డీఎంఎఫ్ విజయకుమారి, ఎ.రవీంద్రరావు. డా. ఎం.హనుమంతరావు, పి.బాలాజీకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సింహాచలం గిరిప్రదక్షిణలో తప్పిన పెను ప్రమాదం

>> క్రింద కాంక్రీట్ వేయక పోవడం, ఈ మధ్య కురిసిన వర్షాలవల్ల బరువు ఎక్కువై భారీ షెడ్డు ఒక్కసారిగా కూలియింది. దీనితో పెను ప్రమాదం తప్పింది. కె. ఎస్. ఆర్.  గుత్తదారు డికి దేవస్థానం షెడ్లు, బారికేడ్లు నిర్మానానికి ఇవ్వడం జరిగింది.. ఐతే ప్రస్తుతం కూలిన షెడ్డు వరకు వేరే వ్యక్తికి షెడ్డు నిర్మాణానికి సంబంధించి 5.80 లక్షలకి సబ్ కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. ఐతే ఇందులో ఈ నిర్మాణానికి సంబంధించి దానిలో ఉన్న నాణ్యత పర్యవేక్షి ంచాల్సిన బాధ్యత దేవస్థానం అధికారులు ఈ ఈ , డి ఈ , ఏ ఈ. లపై ఉంది.. కానీ వారి పర్యవేక్షణ లోపం వలెనే ఇటువంటి సంఘటన జరిగిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. మరోప్రక్క కాంట్రాక్టర్ కూడా సరైన పద్దతిలో నిర్మాణం జరపలేనట్లుగా తెలుస్తోంది. ఈ మధ్య వర్షాలు పడటం వలన అక్క డ జరుగుతున్న నిర్మాణం వద్ద కనీసం భూమిలో ఇనుప ఫాల్స్ తో పాటు, కాంక్రీట్ తో ఫోల్స్ ను గట్టిగ, లోతుగా నిర్మించాల్సి ఉంది.. కానీ అక్కడ అటువంటి క్వాలిటీ పని జరగలేనట్లు గా, అక్కడ జరిగిన సంఘటన చూస్తే అర్ధమవుతుంది.. మొన్న జరిగిన చందనోత్సవం గోడ కూలిన ఘటన తరువాత గిరిప్రదక్షి ణ కు ఏర్పాట్లు చేస్తున్న షెడ్డు కూలడంతో భక్తుల మరింతగా ఆందోళన చెందుతున్నారు.. స్వామివారి ఉత్సవాలలో ఎప్పుడు ఏమిజరుగుతుందోనని భయపడుతున్నారు. లోపం ఎక్కడ ఉందో ఎవరు గుర్తించడం లేదు. కేవలం కమీషన్ల కక్కుర్తి కోసం అధికారులు ఇటువంటి అనాలోచిత నిర్ణయాలు వలననే ఇటువంటివి పునరావృతమవుతున్నా యని భక్తులు, విశ్వాహిందూ పరిషత్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..ఇక దేవాలయం ఇంజనీర్లు సైతం కాసులకు కక్కుర్తి పడి కాంట్రాక్టులకు అప్పజెప్పడం, పర్యవేక్షణ లోపం వలెనే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని భక్తులు ఆవేదన చెందుతున్నారు.. ఇకనయినా అధికారులు కళ్ళు తెరవాలని, భక్తుల విశ్వాసాన్ని పెంపొందే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.ఇక ఈ ఘటనపై ఈవో త్రినాదరావు స్పందించారు. దీనిపై ఒక కమిటీ ద్వారా విచారణ చేపట్టి, ఎక్కడతప్పు జరిగిందో పరిశీలించి తగు చర్యలు చేపడతామన్నారు.

## ఆత్మహత్య

>> రాజు రాసిన సూసైడ్ లెటర్‌ను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నరసింహ మూర్తి రాజు మృతదేహాన్ని పోలీసులు ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 4% డిఎ పెంపు

>> ప్రస్తుతం 58.85శాతంగా ఉంటుంది. ప్రభుత్వం ఈ సంఖ్యను 59శాతంగా సవరించే అవకాశం ఉంది. వీటన్నింటి దృష్ట్యా చూస్తే ఈ ఏడాది జులై నుంచి డిఎను కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు 3నుంచి 4శాతంమేర పెంచుతుందని అంచనా. ప్రస్తుతం ఉద్యోగులకు 55శాతం డిఎ ఉంది. తుదినిర్ణయం జూన్‌నెల ధరలసూచీ ఆధారంగాచేస్తారు. ఈ సూచీ గణాంకాలు ఆగస్టులో విడుదలవుతాయి. ఈ డిఎ పెంపు జులైనుంచి డిసెంబరు వరకూ ఉంటుంది. ఏడోవేతన సంఘం సిఫారసులమేరకే చేస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది. 2014లో ఈకమిషన్‌ను ఏర్పాటుచేసారు. కమిషన్ సిఫారసులన్నీ కూడా 2016 జనవరి ఒకటినుంచి అమలులోకి వచ్చాయి. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర అన్నిరంగాల వారిని సంప్రదించి ప్రభుత్వానికి తన సిఫారసులు అందచేస్తుంది. కేంద్ర ప్రభుత్వం 8వ వేతనసంఘం సిఫారసులను కూడా ఆమోదించింది. 2025 జనవరినుంచి సిఫారసులుచేసింది. అయితే ఇవి 2026 జనవరి ఒకటినుంచి అమలుకువస్తుంది. డిఎ పెంపును కూడా వాస్తవానికి సెప్టెంబరు లేదా అక్టోబరులో ప్రకటిస్తుంది. ఈసారి కూడా దీపావళి పండగ సీజన్ ఉన్నందున డిఎ పెంపును ప్రకటించిందని అంచనా.

## ఉద్యోగుల నిరసన

>>రాజీనామా చేసిన వారికి, విధులకు గైర్హాజరు అయిన వారికి, చనిపోయిన వారికి బదిలీ ఉత్తర్వులివ్వడం తమకు ఆశ్చర్యం కల్గించిందన్నారు. ప్రభుత్వం ఐదు సంవత్సరాలు నుండి ఒకే చోట విధులు నిర్వహిస్తున్న వారిని బదిలీ చేయాలని ఇచ్చిన ఉత్తర్వులకు భిన్నంగా తమ బదిలీలు చేపట్టారని విమర్శించారు. సుమారు 200 మంది సచివాలయం ఉద్యోగులు సాయంత్రం వరకు తమ నిరసనను తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కృష్ణలంక సిఐ నాగరాజు బందోబస్తును నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 06-07-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
ఏకాదశి రా.9.13
విశాఖ రా.10.40
వర్జ్యం రా.3.05-4.51
దు.సా.4.56-5.48
శుభసమయం:ఉ.9.00-10.00, సా.7.15-8.00
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** పోటీపరీక్షలలో, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. రాజకీయ, కళారంగాల వారు సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. బాంధవ్యాల యత్నాలు అనుకూలిస్తాయి.

**మిథునం:** సంగీత సాహిత్యా విషయాలలో ఆసక్తి చూపుతారు. రుణవత్తిడుల నుండి బయటపడతారు.

**కర్కాటకం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం:** దూరప్రాంతాల నుండి సంతోషకరమైన వార్తలు అందుకొంటారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కన్య :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. కోర్టుకేసుల నుండి బయట పడతారు.

**తుల :** ఉద్యోగయత్నాలు కలిసి వస్తాయి. రాజకీయ, పారిశ్రామిక, వైద్య రంగాల వారికి యోగదాయకంగా వుంటుంది.

**వృశ్చికం:** శ్రమకు తగిన ఫలితాలు పొందుతారు. స్థిరాస్థి వృద్ధి చెందుతుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మకరం:** సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** స్థలాలు క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది. వృత్తివ్యాపారాలు విస్తరిస్తారు. ప్రయాణాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మద్యం కుంభకోణంలో 40వ నిందితుడిగా పురుషోత్తం వరుణ్‌కుమార్

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో రాజ్ కెసిరెడ్డి ప్రధాన అనుచరుడు,  పురుషోత్తం వరుణ్‌కుమార్‌ను 40వ నిందితుడిగా చేరుస్తూ సిట్ అధికారులు చేర్చారు. ఆ మేరకు విజయవాడలోని ఏసీబీ న్యాయస్థానంలో మెమో దాఖలు చేసినట్లు సిట్ అధికారులు తెలిపారు. గతేడాది జులై, ఆగస్టు నెలల్లోనే వరుణ్ విదేశాలకు పారిపోయాడు. ప్రస్తుతం అమెరికాలో ఉన్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఇప్పటికే అతనిపై లుకౌట్ నోటీసులూ జారీ అయ్యాయి. సికింద్రాబాద్‌కు చెందిన వరుణ్‌కుమార్ ఇంజినీరింగ్ చదివాడు. హైదరాబాద్‌లోని ఓ కాఫీ షాపులో నెలకు రూ.32 వేల వేతనంతో పనిచేస్తున్న వరుణ్‌కుమార్‌ను ప్రవాసాంధ్రుడైన ఓ వైద్యుడి ద్వారా రాజ్ కెసిరెడ్డి బృందం మద్యం కుంభకోణంలో పాత్రదారిని చేసింది. పుదుచ్చేరిలోని లీలా డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి వరుణ్‌కుమార్‌ను ఏపీ ఆపరేషన్స్ హెడ్‌గా నియమించి, అతని పేరిట రూ.వందల కోట్లు కొల్లగొట్టింది. దర్యాప్తులో దీనికి సంబంధించిన పక్కా ఆధారాలు లభించటంతో సిట్ అధికారులు వరుణ్‌ను నిందితుడిగా చేర్చారు. ఈ విషయాన్నే వారు కేసు షీట్‌లో స్పష్టం చేసారు. తమిళనాడులోని ఎస్ఎన్‌జే షుగర్స్ అండ్ ప్రొడక్ట్స్ సంస్థకు సంబంధించిన డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌లను రాజ్ కెసిరెడ్డి బెదిరించి వారి అనుబంధ సంస్థ అయిన లీలా డిస్టిలరీస్‌ను తన గుప్పిట్లో పెట్టుకున్నారు. లీలా డిస్టిలరీస్‌తో ఆథరైజేషన్ ఇప్పించి వరుణ్‌కుమార్‌ను ఆకంపెనీకి ఏపీ ఆపరేషన్స్ హెడ్‌గా నియమించారు. అతని పేరిట బ్యాంకు ఖాతా తెరిపించి, రూ.10 కోట్ల వరకూ చెక్ పవర్ కల్పించారు. సొంతంగా మద్యం తయారు చేసే కనీస మౌలిక సదుపాయాలు లేని లీలా డిస్టిలరీస్‌కు ఏపీఎస్‌బీసీఎల్ నుంచి భారీగా మద్యం సరఫరా ఆర్డర్లు ఇచ్చారు. 2020 జూన్ నుంచి 2024 మార్చి మధ్య 21 నెలల్లో ఏపీఎస్‌బీసీఎల్ ఈ సంస్థ ఖాతాలో ఏకంగా రూ.459 కోట్లు జమ చేసింది. ఈ వ్యాపార పరిమాణం అసాధారణంగా ఉన్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. అంతేకాదు ఈ డబ్బంతా వెనువెంటనే వేర్వేరు ఖాతాల్లోకి మళ్లిపోయింది. వాటిని విశ్లేషించిన సిట్ అధికారులు అందులో అత్యధికశాతం కల్పిత కంపెనీలతో నిర్వహించిన అనుమానాస్పద లావాదేవీలేనని గుర్తించారు. ఈ నేపథ్యంలోనే వరుణ్‌కుమార్‌ను నిందితుడిగా చేర్చారు.

# ఆదాయ సమానత్వంలో ప్రపంచంలోనే భారత్-4

### జి7,జి20 దేశాలను వెనక్కి నెట్టేసిన ఇండియా

**న్యూయార్క్, జూలై 5:** ఆదాయ సమానత్వం పరంగా భారత్ ప్రపంచంలోనే ఒక ఆదర్శవంతమైన దేశంగా నిలుస్తోంది. ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ఆదాయ పంపిణీలో అసమానతలను కొలిచే 'గిని సూచీ'లో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించి, ప్రపంచంలోనే 4వ స్థానంలో నిలిచింది. స్లోవాక్ రిపబ్లిక్, స్లోవేనియా, బెలారస్ మాత్రమే భారత్ కంటే ముందున్నాయి. అమెరికా, చైనాతో పాటు జీ7, జీ20 కూటమిలోని అన్ని అగ్ర దేశాలను భారత్ వెనక్కి నెట్టడం విశేషం. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, భారత్ గిని సూచీ స్కోరు 25.5గా నమోదైంది. ఇదే సమయంలో చైనా (35.7), అమెరికా (41.8) వంటి దేశాలు భారత్ కంటే చాలా వెనుకబడి ఉన్నాయి. 2011లో 28.8గా ఉన్న గిని స్కోరు ఇప్పుడు గణనీయంగా మెరుగుపడటం, దేశఆర్థిక ప్రగతి ఫలాలు ప్రజలందరికీ సమానంగా అందుతున్నాయనడానికి నిదర్శనమని సాంఘిక సంక్షేమ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ ఘనత వెనుక దేశంలో పేదరికాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న స్థిరమైన విధానాలే ప్రధాన కారణమని ప్రపంచ బ్యాంకు తన నివేదికలో స్పష్టం చేసింది. 2011 నుంచి 2023 మధ్య కాలంలో దేశంలో సుమారు 17.1 కోట్ల మంది తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపింది.

ఇదే సమయంలో, రోజుకు 2.15 డాలర్ల ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకుంటే, దేశంలో పేదరికపు రేటు 16.2 శాతం నుంచి కేవలం 2.3 శాతానికి పడిపోయింది. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ద్వారా 55 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరవడం, ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) సేవలు అందించడం వంటి కార్యక్రమాలు ఈ మార్పునకు దోహదపడ్డాయి. డీబీటీ ద్వారా మార్చి 2023 నాటికి రూ.3.48 లక్షల కోట్లు ఆదా అయినట్లు నివేదిక వెల్లడించింది. వీటితో పాటు, ఆయుష్మాన్ భారత్ కింద 41 కోట్ల మందికి ఆరోగ్య రక్షణ, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన ద్వారా 80 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించడం వంటి పథకాలు కూడా ఆదాయ సమానత్వాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించాయి.



## తిరుమలలో రాయచోటి జంట వివాహం

### ఇద్దరూ మేజర్లమంటూ ప్రకటన

**తిరుమల,జూలై 5ప్రభాతవార్తప్రతినిధి:** కొంత కాలంగా ఇద్దరూ మనస్ఫూర్తిగా ఇష్టపడి జీవితంలో ఒక్కటవ్వాలని నిర్ణయించుకుని దేవుని కొలువైన చోట వివాహం చేసుకున్నామని అన్నమయ్యజిల్లా రాయచోటికి చెందిన జంట తిరుమలలో వెల్లడించింది. మేమిద్దరం మేజర్లమని ,మా ఇష్టప్రకారం వివాహం చేసుకున్నామని,మమ్మల్ని బ్రతకనివ్వండి అని వేడుకున్నారు. రాయచోటికి చెందిన పూలశెట్టి సాయిప్రతాఫ్(26),(19) యువతితో ఇద్దరూ తిరుమలలోని లేపాక్షి కూడలిలో ఉన్న శ్రీవారి చెంత పూలదండలు మార్చుకుని సాంప్రదాయంగా వివాహం చేసుకున్నామన్నారు.మేము ఇష్టపూర్వకంగానే పెళ్ళి చేసుకున్నామని, మా బ్రతుకులు మమ్మల్ని బ్రతకనివ్వండి అని వేడుకున్నారు. యువతీయువకులు పెళ్ళి చేసుకోవడంపై పోలీసులుకు ఎలాంటి సమాచారంగానీ, పిర్యాదుగానీ లేదని తిరుమల పోలీసులు తెలిపారు.

## విదేశాల్లో వైద్య విద్య అభ్యసించే విద్యార్థుల ఇంటర్న్‌షిప్ విషయంలో కోర్టు నిర్ణయం మేరకు చర్యలు

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించి ఇంటర్న్‌షిప్ విసయంలో ఆందోళన చేస్తున్న విద్యార్థుల సమస్యపై హైకోర్టు తీర్పును బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని మెడికల్ కౌన్సిల్ చైర్మన్ దగ్గుమాటి శ్రీహరిరావు వెల్లడించారు. విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో మీడియాతో శుక్రవారం మాట్లాడారు. ప్రస్తుతం ఆందోళన చేస్తున్న విద్యార్థులు విదేశాల్లో వైద్య విద్య చదువుకొని కోవిడ్ సమయంలో ఆన్‌లైన్‌లో,ఆఫ్‌లైన్‌లో ఇంటర్న్‌షిప్ చేశారు. ఇక్కడే ఉండి ఆన్‌లైన్‌లో ఇంటర్న్‌షిప్ చేసిన వారికి రెండేళ్ళు,చదువుకున్న దేశంలో ఇంటర్న్‌షిప్ చేసిన వారికి ఏడాది సమయం జాతీయ మెడికల్ కౌన్సిల్ ఇచ్చింది. దీనిపై కొంత మంది విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు అక్కడ పెండింగ్‌లో ఉంది. జాతీయ మెడికల్ కౌన్సిల్,హైకోర్టు ఇచ్చే తీర్పును బట్టి ప్రస్తుతం ఆందోళన చేస్తున్న విద్యార్థుల సమస్యకు పరిష్కార మార్గాలను యోచిస్తాం' అని దగ్గుమాటి తెలిపారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ మాట్లాడుతూ,జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని చెప్పారు.

# 10న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్

- ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కార్యక్రమాలు..
- జూనియర్ కళాశాలల్లో కూడా నిర్వహణ..
- తల్లిదండ్రులతో పాటు పూర్వ విద్యార్థులు హాజరు..
- తల్లి పేరుతో మొక్క నాటడం ప్రత్యేకం..

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తదితరులు

**విజయవాడ, జూలై 5,ప్రభాత వార్తప్రతినిధి:** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేలా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌ను ఈ నెల 10న జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని.. గత ఏడాది కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే నిర్వహించడం జరిగిందని, ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల్లో కూడా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌పై కలెక్టర్ లక్ష్మీశ శనివారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య హాల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1,500 పాఠశాలల నుండి రెండు లక్షల మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలసి హాజరు కానున్నారని తెలిపారు. ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో కూడా ఈ పీటీఎం సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 186 జూనియర్ కళాశాలల్లో 78,162 మంది విద్యార్థులున్నట్లు తెలిపారు. పిల్లలే ఆహ్వానాలను తల్లిదండ్రులకు అందిస్తారని, ఆహ్వానంతో పాటు ఒక ఫార్మాట్‌ను కూడా ఇస్తారని, తల్లిదండ్రులు ఆ ఫార్మాట్‌పై వారి అభిప్రాయాన్ని రాసి ఇస్తారని పేర్కొన్నారు. పండగలా నిర్వహించే ఈ కార్యక్రమాలలో పాఠశాల అభివృద్ధికి కావలసిన మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల చదువు, భవిష్యత్తు, ఆరోగ్యం తదితర అంశాలపై చర్చ జరుగుతుందని, టీచర్, స్టూడెంట్, పేరెంట్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థి గతేడాది చూపిన ప్రతిభను, ఈ ఏడాది సాధించవలసిన దాని గురించి చర్చ జరుగుతుందన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమాలకు ఆహ్వానించడం జరుగుతుందని, అలాగే పూర్వ విద్యార్థులను, అక్కడే చదివి ఉన్నత స్థానాల్లో నిలిచిన గొప్ప వ్యక్తులను కూడా ఆహ్వానించి సత్కరించడం జరుగుతుందన్నారు. పిల్లలలోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా పలు పోటీలను నిర్వహించడం జరుగుతుందని, అలాగే తల్లిదండ్రులకు కూడా రంగోలి, టగ్ ఆఫ్ వార్ , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. తల్లి పేరుతో ఒక మొక్క నాటడం ఈ ఏడాది థీమ్ గా తీసుకోవడం జరిగిందని, పాఠశాల ఆవరణలో కానీ, లేదా వారి ఇంటి వద్దగానీ మొక్క నాటవచ్చని తెలిపారు. అందుకోసం లీప్ (లినితిశి) యాప్ లో లాగిన్ అయి వారి పేరును నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమాల పర్యవేక్షణకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కమిటీలను నియమించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్ ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించి, డ్రగ్స్ రహిత జిల్లా కోసం డ్రగ్స్ వద్దు బ్రో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు.

సమావేశంలో జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి బి.ప్రభాకర్, సమగ్ర శిక్ష అధికారి జి.మహేశ్వరరావు పాల్గొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మునగ సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని.. ఈ నేపథ్యంలో రైతులు ఉపాధి హామీ పథకం సహాయంతో మునగసాగు చేపట్టి, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచిం చారు. నందిగామ మండలం, సోమ వారం గ్రామంలో ఓ రైతు పొలంలో మునగ విత్తనాలు నాటి రెండు వరుసల్లో మునగ పంట పెంపకం పద్ధతికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునగ సాగును ప్రధాన పంటగా లేదా పొలం గట్ల వెంబడి చుట్టూ అంతర పంటగా చేపట్టవచ్చని తెలిపారు.

ప్రత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయలు పండించే రైతులు వారి పొలం చుట్టూ రెండు వరుసల్లో ఎకరానికి 190 మొక్కలు నాటితే ఉపాధి హామీ పథకం నుంచి రెండేళ్లకుగాను పూర్తి ఉచితంగా రూ. 31 వేల ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ మొక్కల ద్వారా దాదాపు రూ. 1,50,000 అదనపు ఆదాయం పొందొచ్చన్నారు.

# ఈ యేడాది తిరుమలేశునికి వార్షిక బ్రహ్మోత్సవాలే!

**తిరుమల,జూలై 5ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవమ్ మాత్రమే నిర్వహించనున్నారు. సాధారణంగా ప్రతి మూడేళ్ళకోసారి అధికమాసం వస్తే రెండు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్‌లో మొదలు కానున్నాయి. బ్రహ్మోత్సవాల పేరుతో తొమ్మిది రోజులు జరిగే ఈ ఉత్సవాలు సెప్టెంబర్ 13నుండి అంగరంగ వైభవంగా చేపట్టనున్నారు. సాధారణంగా అధికమాసం వస్తే రెండుదఫాలు (సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్‌మాసంలో, నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ మాసంలో) నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఏడాది ఒకేబ్రహ్మోత్సవమ్ జరుగుతుంది. భగవంతుని వాహనసేవలను ఆలయమాఢ వీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవల వీక్షణకు సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు రూపొందించనున్నారు.

బ్రహ్మోత్సవాల నిర్వ హణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విజయవంతంగా భక్తుల నడుమ బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించేలా టిటిడి, పోలీసు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటి పిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు.




విశాఖ-సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్

## విశాఖ - సికిందరాబాద్ వందేభారత్ బోగీల పెంపు

**గుంతకల్లు రైల్వే, జూలై 5,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ కోస్తా రైల్వే దక్షిణ మధ్య రైల్వే జోన్‌ల పరిధిలోని విశాఖపట్నం-సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య తిరిగే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బోగీలతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్-విశాఖపట్నం-సికింద్రాబాద్ మధ్య తిరిగే నెంబర్ 20707/08వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు శనివారం నుంచి అదనంగా మరో 4 ఏసి చైర్ కార్ బోగీలను కలిపి మొత్తం 20బోగీలతో నడుపుతున్నట్లు వారు తెలిపారు.

## ఖరీఫ్‌లో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం

- వ్యవసాయశాఖ సంచాలకులు ఢిల్లీరావు

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఖరీఫ్ పంటలకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచుతామని వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీరావు స్పష్టం చేసారు.రైతులకు సాగు వినియోగం కోసం ఎరువులు అందుబాటులో ఉంటాయన్నారు.ఈ తరుణంలో ఎరువులు దొరకవనే అపోహాలు వద్దన్నారు. కొరత ఉందనే దుష్ప్రచాన్ని రైతులు నమ్మొద్దని కోరారు. ఎప్పటికప్పుడు సమీక్ష చేసి,అవసరం మేరకు ప్రవేటు డీలర్లు,సొసైటీలు,రైతుసేవా కేంద్రాల్లో ఎరువులను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. మంగళగిరి లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో క ంపెనీల ప్రతినిధులు,డీలర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో మార్క్‌ఫెడ్,సొసైటీలు రైతుసేవా కేంద్రాలు, డీలర్ల వద్ద 8.73 లక్షల టన్నుల ఎరువల లభ్యత ఉండగా,యూరియా 3.12 లక్షల టన్నులు ఉన్నాయని తెలిపారు వచ్చే 3 నెలల్లో మరో 4.50లక్షల టన్ను యూరియా రావాల్సి ఉందన్నారు. డీలర్లు కృషి చేసి కొతర సృష్టించినా, ఎమ్మార్పీ కన్నా అధికంగా అమ్మినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

# భైరవాని తిప్ప ప్రాజెక్టు పనులు పునఃప్రారంభం

### కల్యాణదుర్గం ప్రాంతానికి ప్రాజెక్ట్ జీవనాడి : ఎమ్మెల్యే సురేంద్రబాబు

### వేగంగా పని చేస్తే యేడాదిలోపే కృష్ణా జలాలతో బిటిపి నింపొచ్చు.. విప్ కాలువ శ్రీనివాసులు



బైరవని తిప్ప ప్రాజెక్టు పనుల పున ప్రారంభ దృశ్యాలు

**అనంతపురం, జులై 5, (ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో భైరవానితిప్ప ప్రాజెక్టు పనులను ప్రారంభించేందుకు అనుమతి ఇచ్చారని, కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం నియోజకవర్గ ప్రజలకు భైరవానీ తిప్ప ప్రాజెక్టు జీవనాడి లాంటిదని కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వెల్లడించారు.. అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం పడమటి కోడిపల్లి గ్రామ సమీపంలో హంద్రీనీవా సుజల స్రవంతి పథకంలో భాగంగా బి.టి.పి కాలువ పునఃప్రారంభ పనులను శనివారం ప్రారంబి ంచారు. ప్రభుత్వ విప్, రాయ దుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు, నియోజకవర్గం నుంచి తరలివచ్చిన పార్టీ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కొబ్బరికాయ కొట్టి కాలువ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాకు ధైర్యం చెప్పడంతోనే పనులు పునఃప్రారంభించడం జరిగింది. ఇక్కడ మా కంపెనీకి శ్రేయస్సు కంటే ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు ముఖ్యం అన్నారు..నారా చంద్రబాబు నాయుడు ను కలిసిన ప్రతి సారి తప్పకుండా మీ బీటీపీ కాలువ పనులు చేద్దాం అని చెప్పే వారు అని ఎమ్మెల్యే అన్నారు.ఎట్టకేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీటీపీ పనులు ప్రారంభించడానికి అంగీకారం తెలపడం మాకు సంతోషం కలిగించింది అన్నారు. రాష్ట్రం జగన్మోహన్ రెడ్డి అప్పులు చేసి పోగా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా రైతుల బాధలు, వారి ఇబ్బందులు గుర్తించి నిధులు కేటాయిస్తామని చెప్పడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. రైతులకు పరిహారం ఇవ్వకపోయినా కూడా కాలువ పనులు చేయమని అడుగుతున్నారు అంటే ఇక్కడ నీటి అవసరం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు..రాయలసీమలో ఉన్న నీటి ప్రాజెక్ట్ లపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపి నేడు 3800 కోట్లు వెచ్చించి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు చేస్తున్నారు. అది పూర్తయితే మన బీటీపీ ప్రాజెక్ట్ కు అవసరమైన నీళ్లు ఎప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో సాగునీటి సౌకర్యాలు పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రాజెక్టుల గురించి పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం రైతుల అభ్యున్నతే లక్ష్యంగా భైరవానదిప్ప ప్రాజెక్టు పనులు చేపట్టిందని,, ఈ ప్రాజెక్టు వల్ల కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం నియోజకవర్గం ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. యువతి మృతి.. 15 మందికి గాయాలు

**.రేణిగుంట జూలై 5 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్రిగుంట సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతిచెందగా, 15 మంది గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం దగ్గరలోని అమర ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇలా కరకంబాడి లోని ఓ ప్రైవేట్ కర్మాగారానికి ఉదయం పిచ్చాటూరు నుండి కార్మికులను, ఉద్యోగులను తీసుకెళ్లే కంపెనీ బస్సు రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వెనుక వైపు ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు ముందు కూర్చున్న ఊహా మహాలక్ష్మి అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. 15 మంది గాయపడ్డారు.విషయం తెలుసుకున్న వెంటనే రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ జయచంద్ర, అర్బన్ ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, తమ సిబ్బందితో సంఘటన స్థలం చేరుకొని ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అమర ఆసుపత్రికి తరలించారు. అమర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందిస్తాల్సిందిగా వైద్యులను కోరారు. ప్రమాద విషయం పై సిఐటియు నేతలు సెల్వరాజ్, ఈశ్వరి తదితరులు స్పందిస్తూ మృతురాలి కుటుంబానికి కోటి రూపాయలు, గాయపడిన వారికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని కంపెనీ యాజమాన్యాన్ని విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.



గాయపడిన వారికి అందిస్తున్న చికిత్సపై ఆరా తీస్తున్న తహసీల్దార్

# తిరుమల సమాచారం

## వంటసామాగ్రి మార్కెటింగ్ గోడౌన్‌లో కోల్డ్‌స్టోరేజ్

- అలిపిరి టోల్‌గేట్ విస్తరణకు చర్యలు :టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,జూలై 5ప్రభాత వార్తప్రతినిధి:** భక్తులకు అన్నప్రసాదాలు తయారు చేసేందుకు వినియోగించే వంటసామాగ్రి నిల్వవుంచందుకు వీలుగా మార్కెటింగ్ గోడౌన్‌లో కోల్డ్‌స్టోరేజీ ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులకు ఆదేశాలిచ్చార. భక్తులకు మరింత సౌకర్యవంతంగా, పరిశుభ్రంగా, ఆధునికసౌకర్యాలతో కల్యాణకట్ట నిర్మాణం కోసం ఎంపికచేసిన ప్రాంతంలో ప్రయోగాత్మకంగా చేపట్టి, దశలవారీగా విస్తరణ చేసే అంశాలను పరిశీలించాలన్నారు. భక్తులకు మరింత వేగంగా తనిఖీ సేవలుఅందించేందుకు అలిపిరి టోల్‌గేట్ ప్లాజా వద్ద చెకింగ్ పాయింట్ విస్తరణ, అత్యాధునిక కెమెరాలు ఏర్పాటు పై చర్యలు తీసుకోవాలన్నారు. శనివారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ మురళీకృష్ణ, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ శ్యామలరావు టిటిడిలో అభివృద్ధి పనులపై, టోల్‌గేట్ విస్తరణపై సమీక్షించారు. భక్తుల సౌకర్యార్థం తిరుమల,తిరుపతిలో నిర్మిస్తున్న భవనాలను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గుత్తేదారులు అలసత్వం లేకుండా ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నివేదిక సమర్పించాలని కోరారు. టిటిడిలో దళారీ వ్యవస్థ, నకిలీ టిక్కెట్ల పేరుతో సేవల టిక్కెట్ల అమ్మకాలు,అవినీతిపై మరింత నిఘా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా అలిపిరి భూదేవికాంప్లెక్స్‌లోట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇఒ తెలిపారు.

## వారాంతం సెలవులతో వెంకన్న దర్శనానికి 26గంటలు



**తిరుమల,జూలై 5ప్రభాత వార్తప్రతినిధి:** వేసవి సెలవులు అనంతరం వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. భారీగా భక్తులు తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాలు, మహారాష్ట్రనుండి తరలిరావడంతో తిరుమలలోని వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు,నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. ఆలయం వెలుపల క్యూలైన్లు మూడుకిలోమీటర్లు వరకు చేరాయి. ఏడుకొండలస్వామిని చూడటానికి సామాన్యభక్తులు ఇబ్బందులు తప్పడంలేదు. సాధారణ సర్వదర్శనానికి 26గంటలు సమయం కేటాయిస్తుండగా, సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులకు 10గంటలు సమయం పడుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఆరు గంటలు సమయం కేటాయిస్తున్నారు. పెరిగిన విపరీత రద్దీతో కొండ కిటకిటలాడుతోంది. టిటిడి అధికారులు భక్తుల రద్దీకి తగ్గట్లు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 50వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## 15,16 తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

- ఆ రెండురోజులు సిఫార్సులేఖలు తేవద్దు

**తిరుమల,జూలై 5ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఆణిమాసం చివరన ఎంతో విశిష్టత ఉన్న ఆణివార ఆస్థానం నిర్వహించడంఆనవాయితీ. ఈ పర్వదినం ముందు మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఈనెల15వతేదీ మంగళవారం వెంకన్న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ,16వతేదీ బుధవారం ఆణివార ఆస్థానం జరగనుంది. ఈ రెండు ప్రత్యేక రోజుల్లో ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. దీనికి ముందు సోమవారం 14వతేదీ విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సు లేఖలు తీసుకురావద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. అలాగే 15వతేదీ మంగళవారం కూడా 16వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సులేఖలు స్వీకరించబోమని టిటిడి వెల్లడించింది. భక్తులు ఈ విషయాలను గమనించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

## స్వామివారి ఆశీస్సులతో అంతా మంచి జరగాలి: చాముండేశ్వరీనాథ్

**తిరుమల,జూలై 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అంతా మంచి జరగాలని, క్రీడా కారులకు శుభాలు కలగాలని స్వామివారిని వేడుకున్నట్లు ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు వి. చాముండేశ్వరినాథ్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.



## శ్రీవారి ఆశీస్సులతో మనసు ఆనందం

**తిరుమల,జూలై 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమలేశుని దర్శనంతో మనసు ఆనందం కలుగుతుందని టివి సీరియల్స్ నటి సోనియాసింగ్ అభిప్రాయపడ్డారు. తనకు అంతా మంచి జరిగేలా ఆశీస్సులు వేంకటేశ్వరస్వామి అందజేయాలని వేడుకున్నట్లు తెలిపారు. వేంకటేశ్వరస్వామి దర్శనం అపార ప్రశాంతత, ఆనందాన్ని కలిగించిందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# డిగ్రీలో సింగిల్ మేజర్ విధానం అమలు

- రద్దు కానున్న ఉన్నత విద్యామండలి డబుల్ మేజర్ ప్రకటన
- ఆన్‌లైన్ ప్రవేశాల కౌన్సిలింగ్‌లో కళాశాలలకు ప్రాధాన్యం

**విజయవాడ,జులై 5,ప్రభాతవార్త ప్రతినిధి:** డిగ్రీలో కొన్ని మార్పులతో సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. డిగ్రీలో 126 క్రెడిట్లు ఉండేలా మార్చనున్నారు. ఉన్నత విద్యామండలి డబుల్ మేజర్ విధానం అమలుకు సిలబస్ రూపొందించి నోటిఫికేషన్ జారీ చేయగా...ఇప్పుడు కొన్ని మార్పులతో సింగిల్ సబ్జెక్ట్ విధానమే అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.దీంతో గత నెలలో ఉన్నత విద్యామండలి ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేసే అవకాశం ఉంది.వైకాపా హయాంలో 2023-24లో సింగిల్ మేజర్ విధానాన్ని తీసుకురాగా,దీంట్లో మార్పులంటూ ఉన్నత విద్యామండలి డబుల్ మేజర్ సబ్జెక్టు విధానం అమలుకు చర్యలు చేపట్టింది. సిలబస్‌నుసైతం ఖరారు చేసింది. అమలుకు నోటిఫికేషన్ జారీ చేయడంతో ప్రైవేటు డిగ్రీ కళాశాలలు సింగిల్ నుంచి డబుల్‌కు మారేందుకు ధరఖాస్తు చేసుకున్నాయి. ఈ తరుణంలో కొన్ని మార్పులతో సింగిల్ మేజర్ విధానాన్నే అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉన్నత విద్యామండలి డబుల్ మేజర్‌కు చర్యలు తీసుకోగా...కళాశాల విద్యాశాఖ సింగిల్ మేజర్ అమలుచేయాలని పట్టుబట్టింది. దీనిపై రెండు శాఖల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం సాగుతోంది.మంత్రి లోకేష్ వద్ద శుక్రవారం జరిగిన సమీక్షలోనూ డబుల్,సింగిల్ మేజర్‌లపై రెండు విభాగాల తరపున ప్రజెంటేషన్ ఇచ్చారు.రాష్ట్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నందున డబుల్ మేజర్ విధానంలో క్వాంటమ్ టెక్నాలజీని మైనర్ సబ్జెక్టుగా ఉన్నత విద్యామండలి ప్రవేశపెట్టింది. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు క్వాంటమ్ టెక్నాలజీని తప్పనిసరి చేసింది. ఇంటర్మీడియట్‌లో గణితం,భౌతికశాస్త్రం సబ్జెక్టులు చదివి,డిగ్రీలో ఇతర కోర్సులు చదివేవారికి ఐచ్ఛికం చేసింది. నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో కృత్రిమ మేధను తీసుకువచ్చింది. ఇప్పుడు డబుల్ మేజర్ లేకపోతే...వీటిపై సందిగ్ధత ఏర్పడుతుంది.డిగ్రీ ప్రవేశాలను ఆన్‌లైన్‌లో రెండు విధాలుగా నిర్వహించాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు ఉన్నత విద్యామండలి కన్వీనర్ కోటా సీట్లకు ఆన్‌లైన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తోంది. ఈ ఏడాది నుంచి విద్యార్థులు నేరుగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.కళాశాలల ద్వారాను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.ఆయా కళాశాల్లోనీ 70% కన్వీనర్ కోటాగా కేటాయిస్తారు.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam invites the following tenders on "e" Procurement Platform for 4 No. of works with a total ECV of Rs.278.88 Lakhs with last date on 18-07-2025.
For further details logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA

06-07pg6exHMNWJQE:06-07pg6exHMNWJQE.qxd 7/6/2025 12:05 AM Page 1



# వెనుకబడిన కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా పి 4 కార్యక్రమం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్




**శ్రీకాకుళం, జూలై 5 ప్రభాతవార్త :** వెనుకబడిన కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యం దిశగా పి 4 కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. శనివారం శ్రీకాకుళంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర పి 4 ఫౌండేషన్ సమీక్ష సమావేశం జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అత్యంత వెనుకబడిన కుటుంబాలను ఆదుకోడానికి, పునరుద్ధరించడానికి, సశక్తీకరించ డానికి పి 4 కార్యక్రమాన్ని ప్రారంభించిందని, పి 4 కార్యక్రమం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ధనవంతులు, శ్రేయోభిలాషులను చేరదీసి, ఆ కుటుంబాలకు నేరుగా మార్గనిర్దేశనం, ఆర్థిక సహాయం, ఉద్యోగ అవకాశాలను కల్పించడమే లక్ష్యమని వివరించారు. అందుకు తగిన విధంగా నియోజకవర్గం వారీగా విజన్ ప్లాన్ అమలు చేస్తామని స్పష్టం చేసారు. మంత్రి కింజరాపు అచ్చం నాయుడు మాట్లాడుతూ... అభివృద్ధి చెందిన కుటుంబాలు పేద కుటుంబాల్ని తాము స్వయంగా దత్తత తీసుకుని మార్గనిర్దేశనం చేయడాన్ని ప్రోత్స హించాలని, తాత్కాలిక దాతృత్వాన్ని కాకుండా, దీర్ఘకాలిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. అదేవిధంగా నాన్ రెసిడెన్షియల్ ఇండియన్స్ తో పాటు నాన్ రెసిడెన్షియల్ విలేజర్స్ ను గుర్తించి వారి ద్వారా కూడా సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తద్వారా ఆరోగ్యవంతమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని తక్కువ ఆదాయ కుటుంబాలను గుర్తించేందుకు గ్రామ/వార్డు సచివాలయాల డేటాను ఆధారంగా చేసుకొని సర్వే చేయడం జరిగిందన్నారు. 75,566 కుంబాలలోని 2,11,586 మందిని గుర్తించామన్నారు. జిల్లాలో 10 అత్యధిక ధనవంతులను గుర్తించి 20 శాతం పేద కుటుంబాలను ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలలో ఆ యా శాసనసభ్యులు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీలను ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన కమిటీ ఆమోదించింది. ఆ యా కమిటీల కార్యాలయాలను నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేయాలని మంత్రి అచ్చం నాయుడు ఆదేశించారు. సమీక్షలో ఆమదాలవలస, నరసన్నపేట శాసనసభ్యులు కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి పలు సలహాలు సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో 8 నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి అధునాతన నిర్మాణ రూపకల్పన అవసరం




ఐఐటిలో ఆవిష్కరణల దృశ్యం

**శ్రీకాళహస్తి,జూలై 5 ప్రభాతవార్త** క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి ఆధునాతన నిర్మాణ రూపకల్పన ఎంతో అవసరం అని ఉమ్మడి బాధ్యత సమిష్టిధృవీకరణ ఎంతో అవసరమని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మేధావులు, అతిధులు అభిప్రాయపడ్డారు. తిరుపతి ఐఐటిలో మూడు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సమావేశాలు శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఎన్నో కీలకమైన అంశాలపై సుధీర్ఘ చర్చలు సెమినార్లు నిర్వహించారు. ప్రభుత్వాలు పరిశోధనా సంస్థల నుంచి 550 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. మూడు రోజజుల పాటు లోతైన విద్యా ప్రసంగాలు, ప్రపంచ సహాకారం, భవిష్యత్తును చూపే ఆవిష్కరణలకు వేదికగా మారింది. సమావేశాలను డైరెక్టర్ ప్రోఫేసర్ కె. యన్ సత్యనారాయణ పర్యవేక్షలో నిర్వహించారు. సీనర్జీ ఆఫ్ మెటీరియల్స్ అండ్ స్ట్రక్చర్స్ ఇతి వృత్తం కేంద్రీకృతమైన, వాతావరణ మార్పు, వనరుల కొరత డిజిట్ పరివర్తన మరియు పట్టణ సంక్లీష్టత తీవ్రమైన సవాళ్ళను ఎదుర్కొంటానికి ఆధునాతన నిర్మాణ రూపకల్పనతో మెటీరియల్ ఆవిష్కరణ నుసమ లేఖనం చేయాల్సిన తక్షణ అవసరాన్ని ప్రస్తావించింది. ఐసిసిఎంఎస్ 2025 ఇక విద్యాసమావేశం కాదని

## తిరుపతి ఐఐటి అంతర్జాతీయ సమావేశాల్లో మేధావులు

చర్యకువ్యూహాత్మక పిలుపు అని డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. మూడు రోజుల పాటు జరిగిన సమావేశంల 10ప్లీనరీ లెక్చర్లు, 21 కీలక ప్రసంగాలు, 427 సాంకేతిక పత్ర ప్రజెంటేషన్లు 113 పోస్టర్ సెషన్లు భౌతిక మరియు హైబ్రీడ్ ఫార్మట్లలో జరిగినట్లు వివరించారు. ఈ సెషన్లలో అల్ట్రా-హై- పెర్ఫార్మెన్స్ కాంక్రీట్, తక్కువ-కారబన్ సిమెంట్లు, డిజిటల్ నిర్మాణ సాంకేతికలు, జీవిత చక్ర రూపకల్పన ఫ్రేమ్ వర్కులు, అగ్నిమాపకనిరోధక పదార్థల మరియు నిర్మాణ ఆరోగ్య పర్యవేక్షణ వంటి విస్తృత శ్రేణి అంశాలుచర్చకు వచ్చాయని సత్యనారాయణ వివరించారు. తిరుపతి ఐఐటి నిర్వహించిన మూడు రోజుల జాతీయ సదస్సుల్లో విదేశీ యూనివర్శిటీలకు చెందిన ప్రతినిధులు రావటం గమనించదగ్గ విషయం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ప్లీనరీ స్పికర్లు ప్రోఫేసర్మైక్ ఫ్లైచ్, ప్రో. జయాన్యూకా రాంజీ, ప్రో. బాల్తాసర్ నోవాక్, దామోదర్ కత్తి వారు పాల్గొన్నారు. వారి రచనలు పదార్థా సామర్థ్యం, నిర్మాణ అప్టిమైనేషన్, స్థిరత్వ వ్యూహాలు భద్రతా ప్రమాణాలపై కీలకమైన అంతరాష్ట్రాలను అందించాయి. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ప్రో. మనుసంతానం, ప్రో. మార్టిన్ మెన్సింగర్, డాక్టర్సురేంద్ర సింగ్ నిర్వహించిన ప్రత్యేక సెషన్, కేరీర్ ప్రారంభం దశలో ఉన్న పరిశోధనలకు నిర్మాణాత్మక మద్దతు ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది ప్రో. వసంత్ మత్సగర్, డాక్టర్ ఎస్, అలెగ్జాండర్ బ్రాండ్, డాక్టర్ జిట్టిన్ వర్గీస్, ప్రో. రాధాకృష్ణన్ పిళ్ళై, ప్రో. ప్రదీప్ సర్కార్ ముఖ్య ఉపన్యాసాలు, పదార్థలక్షణం, నిర్మాణ విశ్వసనీయత మరియు స్థిరమైన నిర్మాణ వ్యవస్థలపై ప్రసంగాన్ని మరింత సుసంపన్నం చేసాయి.



# చెరువు సమీపంలో గజరాజు మృతి

**కల్లూరు, జూలై 5 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం పాతపేట పంచాయితీ పూరేడు వారి పల్లి చెరువు సమీపంలో శనివారం ఉదయం ఏనుగు మృతి చెందింది. మండలంలో గత మూడు నెలలుగా ఏనుగులు సంచరిస్తూ పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒక ఆడ ఏనుగు చెరువు వద్ద మృతి చెంది ఉండడంతో గ్రామస్తులు సమాచారాన్ని అటవీశాఖ అధికారులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న జిల్లా అటవీశాఖ అధికారిణి ధరణి సంఘటనా స్థలానికి చేరుకొని ఏనుగు మృతిపై విషయాలను సేకరించారు. తిరుపతి జూపార్క్ వైద్యులు ఏనుగుకు పోస్టుమార్టం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారిణి. ధరణి మాట్లాడుతూ తినడం బాధాకరమని మామిడి కాయలు ఎక్కువగా తినడం వల్లనే ఈ సంఘటన జరిగిందని పోస్టుమార్టం రిపోర్టు అనంతరం పూర్తి సమాచారం తెలుస్తుందన్నారు. పులిచెర్ల తాసిల్దార్ జయసింహ, అటవీశాఖ అధికారులు, సర్పంచ్ నటరాజ, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాదాసు లోకేష్, వీఆర్వోలు శకుంతల, మౌనిక తదితరులు పర్యవేక్షించారు. ఏనుగు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న సమీప గ్రామస్తులు పెద్ద ఎత్తున సంఘటన స్థలాన్ని చేరుకుని ఏనుగును చూశారు.

# దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎన్నికల సంస్కరణలు జరగాలి

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు




**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎన్నికల సంస్కరణలు జరగాల్సిన అవసరం ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. గోదావరి జలాలను అంతర్రాష్ట్ర వివాదాల్లోకి నెట్టేందుకు కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. బనకచర్ల ప్రజలకు భారం కార్పొరేట్ల చేతుల్లోకి నీటి వ్యాపారం గోదావరి నీటి పంపకం విషయంలో కేంద్రం అత్యంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని, ఆంధ్రా, తెలంగాణా మధ్య జుట్లు ముడేసి తన్నుకు చావండి తమాషా చూస్తామనే వైఖరి తీసుకుందని శ్రీనివాసరావు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దుర్మార్గ వైఖరికి రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతి కూడా ఉపయోగపడుతుందని అన్నారు. పర్యావరణ అనుమతి కోసం దరఖాస్తు చేస్తే వారు సిడబ్ల్యుసి అనుమతి తీసుకోవాలని సూచించడంతోపాటు వారికి సంబంధం లేని నీటి గ్యారంటీ గురించి ప్రశ్నించారని విమర్శించారు. నీటి లభ్యత అంశాన్ని అడ్డుపెట్టుకుని పర్యావరణశాఖ ద్వారా కేంద్రం వివాదాన్ని లేవనెత్తించిందని, నీటిలభ్యత లేదని అనుమతి ఇవ్వలేము అంటే లేని వివాదాన్ని సృష్టించడమే అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై కిమ్మనడం లేదని విమర్శించారు. బాలోత్సవ భవనంలో వివిధ అంశాలపై శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ కేంద్రం ఎన్నికల కమిషన్‌ను తొత్తుగా మార్చుకునేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. కమిషన్ ఎన్నికల కమిటీలో చీఫ్ జస్టిస్‌ను తొలగించి క్యాబినెట్ మినిస్టర్‌ను పెట్టారన్నారు. అక్కడ ప్రధాని, ప్రతిపక్ష నేతతోపాటు ఖచ్చితంగా చీఫ్ జస్టిస్ ఉండాలని కోరారు.

ఈ నేపథ్యంలోనే ఎన్నికల కమిషన్ సంస్క రణల మీద దేశ వ్యాప్తంగా ప్రచారం చేయాలని సిపిఎం నిర్ణయించిందని, మేధావులతో కూడా చర్చిస్తామని చెప్పారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఓటర్ల లిస్టును తాజాపర్చే పేరుతో తీసుకొచ్చిన నిబంధనలు ఓటు హక్కును తిరస్కరించేవిగా ఉన్నాయని అన్నారు. సవాలక్ష నిబంధనలు పెడుతూ బలహీనవర్గాలు, మైనార్టీలు, వలసపోయిన వారికి ఓట్లు నిరాకరించే మిగతా 7లో వివాదాస్పద అంశాన్ని కమిషన్ ముందుకు తెచ్చిందని తెలిపారు.

# 8 నుండి శాకంబరిగా దుర్గమ్మ

## - మూడు రోజుల ఉత్సవానికి సమాయత్తం - వేడుకగా ఆషాఢం సారె సమర్పణ

**ఇంద్రకీలాద్రి, జూలై 5, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 8 నుండి 10 వరకు శాకంబరి ఉత్సవాలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. సకల లోకాలను చల్లగా కాపాడు జగజ్జనని దుర్గమ్మవారు ఒకానొక కాలంలో వర్షాలు కురవక క్షామం తలెత్తినప్పుడు సకల జీవాలకు ఆహారమందించే శాకంబరిగా అవతారమెత్తిన దుర్గమ్మవారు ఈ మూడు రోజులు భక్తులకు అదేరూపంలో శాకంబరి మాతగా దర్శనమిస్తారన్నారు. దుర్గమ్మవారి మూలవర్లతో పాటు ఉపాలయాల్లోని శ్రీస్వామి అమ్మవార్లకు కూడా శాకంబరి ఉత్సవాలు జరుపుతామని ఆలయమంతా వర్ణమయ కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో అలంకరిస్తామన్నారు. ఘాట్‌రోడ్డుపై వేంచేసియున్న శ్రీ గణపతి, కామధేను మాత ఆలయాల్లో కూడా శాకంబరి ఉత్సవాల్లో భాగంగా కూరగాయలు, పండ్లతో అలంకరణ చేస్తామన్నారు. శాకంబరి మాతగా దుర్గమ్మవారిని దర్శనం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా త్రయాహ్నిక దీక్షా పూర్వకంగా ఉత్సవ నిర్వహణ చేసి 10వ తేదీన పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు.

- నిత్యాన్నదానానికి విరాళం: దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి



విరాళం చెక్కును అందిస్తున్న దాతలు

రు.1లక్ష 116ల విరాళాన్ని శనివారం గుంటూరుకు చెందిన ఆవుల శ్రీకమల్ తమ కుటుంబసభ్యులతో కలిసి ఇఓ వికె శీనా నాయక్‌కు అందించారు. దాతలకు దుర్గమ్మవారి



చేసిన అధికారులు అన్నప్రసాదాలు అందించారు.

- జగన్మాత వైభవాన్ని చాటిన నృత్యనీరాజనం : దుర్గమ్మవారి ఆలయంలో విజయవాడకు చెందిన నృత్యాచార్య వి మనోజ్ఞ కామేశ్వరి నేతృత్వంలో కూచిపూడి నృత్యాన్ని శనివారం అద్భుతంగా ప్రదర్శించారు.

అనంతరం వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిశ్రీ అమ్మవారి ప్రసాదం, మెమొంటో అందించారు.

# డాక్టర్ జివి పూర్ణచంద్ ‘ రాయలవారి కథలు, గాథలు’ ఆవిష్కరణ




డాక్టర్ జీవీ పూర్ణచంద్ ‘రాయలవారి కథలు,గాథలు’ ఆవిష్కరిస్తున్న ఏపీ హైపర్ కమిటీ చైర్మన్ జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాద్

**విజయవాడ, జూలై5,ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు మాధుర్యాన్ని విశ్వ విఖ్యాతం చేసిన అపర ఆంధ్ర భోజుడు, శ్రీకృష్ణ దేవరాయలు మాతృభాష మనో వికాసానికి దోహదం చేస్తుందని చెప్పిన మహా ఏలికని పలువురు వక్తలు అన్నారు. ప్రఖ్యాత రచయిత, సాహిత్య పరిశోధ డాక్టర్ జీవీ పూర్ణచంద్ ‘రాయలవారి కథలు, గాథలు’ ఆవిష్కరిస్తున్న ఏపీ హైపర్ కమిటీ చైర్మన్ జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాద్ కుడు డాక్టర్ జీవి పూర్ణచంద్ 150వ రచన“ రాయలవారి కథలు,గాథలు” పుస్తకాన్ని ఏపీ భాషా,సాంస్కృతికశాఖ ప్రచురించింది. కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలోఈ పరిశోధనాత్మక గ్రంధాన్ని స్దానిక ఐలాపురం హోటల్‌లో ఏపీ హైపర్ కమిటీ చైర్మన్ జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాద్ ఆవ్కిరించారు. ఏపీ భాషా,సాంస్కృతికశాఖ ముఖ్య కార్యదర్శి రెగుళ్ళ మల్లిఖార్జునరావు అధ్యక్షతన జరిగిన సభలో తొలిపత్రిని ఏపీ అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులు కళా ప్రపూర్ణ, డాక్టర్ మండలి బుద్ధప్రసాద్‌కు అందజేసారు. ఇక చైర్మన్ జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాద్ భువన విజయం పుస్తకాన్ని రాసిన పూర్ణచంద్ర అద్భుత సాహసం చేసారన్నారు. మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ అపోహల్లోంచి వాస్తవికతలోకి భువన విజయం తీసుకుని వెళ్ళే ప్రయత్నం చేసిందన్నారు. రాయల వారి గురించి కల్పిత కథలు,గాథలు ఉన్న పరిస్థితుల్లో చేసిన మూలాల అన్వేషనణ మంచి ప్రయత్నం అన్నారు. భువన విజయం తెలుగు భాషా భోజుడి వెలుగు కథలు అని తమ అధ్యక్షోపన్యాసంలో రేగుళ్ళ వ్యాఖ్యానించారు. అనేక సందేహాలు ఈ పుస్తకం ఒక సమాధానమన్నారు, డాక్టర్ గుమ్మాసాంబశివరావు రాయలవారి కథలు,గాథలు పుస్తకాంశాలను విశ్లేషించారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు భువన విజయం మంచి రచనని వ్యాఖ్యానించారు, రచయిత జీవీ పూర్ణచంద్ మాట్లాడుతూ అభివృద్ధి మూలాల అన్వేషణని తెలిపారు. విశేషంగా సాహిత్య మిత్రులు, కవులు, కళాకారులు ఈ కార్యక్రమానికి హజరయ్యారు.

# 32వ ఎపి న్యూరోకాన్ సదస్సు

## ముఖ్య అతిథిగా మంత్రి పొంగూరు నారాయణ



**హైదరాబాద్, జులై 05, ప్రభాతవార్త:** నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న 32వ ఏపీ న్యూరో కాన్ సదస్సుకు రెండవ రోజు ముఖ్యఅతిథిగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హాజరయ్యారు. మంత్రితోపాటు నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ శరణి పొంగూరు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి నారాయణ మాట్లాడుతూ సౌత్ ఇండియాలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖ న్యూరాలజీ వైద్యులు అందరూ విచ్చేసి వారి విజ్ఞానాన్ని పంచుకోవడం ఈ సదస్సులో జరుగుతుందని.. ఇందువలన రోగులకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని ఇటువంటి సదస్సును నెల్లూరులోని నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. శరణి పొంగురు మాట్లాడుతూ సదస్సులో న్యూరాలజీలో వస్తున్న అత్యాధునిక వైద్య విధానాల గురించి పరికరాల గురించి తెలుసుకోవడం జరుగుతుందని.. సుమారు 700 మందికి పైగా వైద్యులు పాల్గొంటున్నారని, 70 మందికి పైగా వక్తులు ప్రసంగిస్తారని తెలిపారు. సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ, నారాయణ హాస్పిటల్ న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ సౌత్ ఇండియా నుంచి కాకుండా నార్త్ నుంచి కూడా వైద్యులు వచ్చారని, మూర్ఛ, స్ట్రోక్, బ్యాక్ పెయిన్, పార్కిఇన్‌సన్ జబ్బులకు అందించే వినూత్న వైద్య విధానాల గురించి చర్చించుకోవడం ద్వారా విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవడం జరుగుతుందన్నారు. నెల్లూరుపై, మంత్రి నారాయణపై ఉన్న అభిమానంతో లండన్‌లోని కింగ్స్ కాలేజీ వైద్యులు, నెల్లూరు వాసి డాక్టర్ మెట్టా వినోద్ కుమార్ రావడం ఎంతో సంతోషమన్నారు. కింగ్స్ కాలేజ్.. నారాయణ మెడికల్ కళాశాలతో ఎంవోయూ చేసుకోవడం పార్కిన్సన్ జబ్బుకు అత్యాధునిక చికిత్స పద్ధతులను ఇక్కడ అవలంబించేందుకు సహకరించిన డాక్టర్ వినోద్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ న్యూరో సైన్సెస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, అపోలో హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ ఏవి రమణమూర్తి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా జబ్బులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నెల్లూరు న్యూరో క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ పిఎస్ రెడ్డి గతంలో రెండు మార్లు ఈ సదస్సు నిర్వహించడం జరిగిందని అయితే ఈసారి ఇంత గొప్పగా నిర్వహించడం ఆనందాన్నిస్తుందన్నారు.

# 12 రహదారులను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు

**విజయవాడ,జూలై5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 12 రాష్ట్ర రహదారులను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రహదారుల అభివృద్ధికి జులై 10న టెండర్లు తెరవనున్నారు. రహదారి పనుల అభివృద్ధి ప్రక్రియ వేగవంతంగా మొదలుపెడతామని ఆర్‌అండ్‌బీ ఎస్ఈ భాస్కరరావు తెలిపారు. ఏపీలో ప్రధానమైన రాష్ట్ర రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా మారింది, ఈ క్రమంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన ఈ రహదారులు అభివృద్ధికి సిద్ధమైంది. గత ప్రభుత్వం తట్టెడు మట్టి కూడా వేయలేదు. దీంతో పూర్తిగా ఛిద్రమయ్యాయి. గత ప్రభుత్వ హయంలో కీలకమైన, రవాణా రద్దీ అధికంగా ఉండే రహదారుల మరమ్మతులు చేస్తే రూ.1520 కోట్లతో అవుతాయని అంచనా వేసినా, ఆ దిశలో కార్యచరణ చేపట్టలేదనే విమర్శలు తీవ్ర స్థాయిలో వెల్లవెత్తాయి. దశల వారిగా ఈ దారులను అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించినప్పటికి అది జరుగలేదు. కొన్ని రోడ్లుకు టెండర్లు పిలిచారు. ఎందుకనో ఆ ప్రక్రియముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో నిరంతరం రద్దీగా ఉంటూ, అధ్వాన్నంగా ఉంటున్న ఉమ్మడి కృష్ణా జిల్లాలో విజయవాడ, మచిలీపట్నం డివిజన్ల పరిధిలో 12 రాష్ట్ర హైవేల అభివృద్ధిని తక్షణం చేపట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.37.8 కోట్లు మంజూరు చేసింది. మొత్తం 63.7 కి.మీ మేర రహదారులను బాగు చేయనున్నారు. అత్యధికంగా నూజివీడు- మైలవరం రహదారి 13.4 కి.మీ, రామానగరంనడకుదురు 10.4 కి.మీ, సింగారపాలెంబంటుమిల్లి 8.8 కి.మీ మేర అభివృద్ధి చేయనున్నారు.

# టేకాఫ్ దశలో ఉన్న బోయింగ్ విమానంలో ఫైర్ అలారం

## భయంతో రెక్కలు ఎక్కి దూకేసిన ప్రయాణికులు

**మ్యాడ్రిడ్, జూలై 5:** స్పెయిన్‌లో ఓ విమానంలో ఆకస్మిక గందరగోళం చోటు చేసుకుంది. టేకాఫ్ దశలో ఉన్న బోయింగ్ 737లో అకస్మాత్తుగా ఫైర్ అలారం మోగడంతో ప్రయాణికుల్లో తీవ్ర భయం నెలకొంది. ఒక్కసారిగా విమానం లోపల కేకలు, అరుపులతో ఆందోళన వాతావరణం ఏర్పడింది. అత్యవసర సిబ్బంది ప్రయాణికులను అత్యవసర ద్వారాల ద్వారా బయటకు తరలించేందుకు ప్రయత్నించారు. అయితే భయం ఎక్కువైన కొందరు ప్రయాణికులు సిబ్బంది సూచనలను పట్టించుకోకుండా విమాన రెక్కలపైకి ఎక్కారు. ఆ తర్వాత వారు కిందకు దూకేసారు. ఈ ఘటనలో కనీసం 18 మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ భయానక ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చాయి. ప్రయాణికులు భయంతో విమానం నుంచి ఎలా బయటపడ్డారనేది వీడియోలు స్పష్టంగా చూపించాయి. ఈ వీడియోలు శరవేగంగా వైరల్ కావడంతో ప్రపంచ వ్యాప్తంగా ఈ సంఘటనపై దృష్టి వెళ్లింది. ఫైర్ అలారం మోగటానికి అసలు కారణం సాంకేతిక లోపమేనని, విమానంలో ఎలాంటి మంటలు లేకపోయాయని స్పష్టం విమానసంస్థ స్పష్టం చేసింది. ముందు జాగ్రత్త చర్యగా టేకాఫ్‌ను తాత్కాలికంగా నిలిపివేశామని, ప్రయాణికులందరిని సురక్షితంగా టెర్మినల్‌కి తరలించామని తెలిపింది. ప్రస్తుతం గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

# ప్రాణాలు తీసిన బోటింగ్ సరదా

## ప్రమాదవశాత్తు నీటమునిగి ఇద్దరు మహిళలు మృతి

**వికారాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** సరదా ఇద్దరి ప్రాణాలు బలిగొంది. వారాంతం కావడంతో సరదాగా కుటుంబ సభ్యులు, స్నేహితులతో సంతోషంగా గడిపేందుకు రిసార్టుకు వచ్చిన వారికి విషాదం మిగిలింది. బోటింగ్ చేస్తూ ఇద్దరు మహిళలు నీట మునిగి మృత్యు ఒడికి చేరుకున్నారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా, వికారాబాద్ మండలం సర్పన్‌పల్లి ప్రాజెక్టు పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి మృతుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శనివారం వీకెండ్ కావడంతో బీహార్ కు చెందిన రెండు కుటుంబాల వారు వికారాబాద్ మండల పరిధిలోని సర్పన్ పల్లి ప్రాజెక్ట్ పక్కనే కొనసాగుతున్న ది విల్డెర్నెస్ రిసార్టు క్యాంపు సైట్‌లో ఔటింగ్‌కు వచ్చారు. వారికి రిసార్టు నిర్వాహకులు బోటింగ్ చేయిస్తాము.. ఇతర సౌకర్యాలు కల్పిస్తాము అంటూ వారికి చెప్పడంతో.. సరదాగా బోటింగ్ చేద్దామని ప్రాజెక్ట్ లోకి ఇద్దరు మహిళలు, ముగ్గురు మగ వారు బోటింగ్ చేసేందుకు వెళ్ళారు. వారికి తోడుగా రిసార్టు నిర్వాహకులు మాత్రం వెళ్ళలేదు. దీంతో ప్రాజెక్టు మధ్యలోకి వెళ్ళగానే బోటు ప్రమాదవశాత్తు తిరగబడింది. ఈ పమాదంలో బోటులో ఉన్న రేటా కుమారి (55), పూనమ్ సింగ్ (60) అనే ఇద్దరు మహిళలు మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో జిల్లా కేంద్రంలోని ఒక ప్రముఖ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఇద్దరు మహిళల మృతి కారణం రిసార్టు నిర్వాహకుల నిర్ల క్ష్యమేనని కుటుంబ సభ్య లు పేర్కొంటున్నారు. కనీసం గజ ఈతగాళ్ళు లేకుండా బోటింగ్ ఎలా చే యిస్తారని, ముందు జాగ్ర త్త చర్యలు పాటిం చకుం డా ప్రాజెక్టు నీటిలో బోటింగ్‌కు పర్యాటకులను ఎలా పంపుతారని మృతు ల కుటుంబసభ్యులు ఆగ్రహంవ్యక్తంచేస్తున్నారు.

**బోటింగ్‌కు అనుమతులు ఉన్నాయా..?**

వికారాబాద్ జిల్లా కేంద్రానికి కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న సర్పన్ పల్లి ప్రాజెక్ట్ పక్కనే కొనసాగుతున్న ది విల్డెర్నెస్ రిసార్టు క్యాంపు సైట్ ఉంది. గత 5 సంవత్సరాలుగా టూరి జం, ఇరిగేషన్ శాఖల నుండి ఎలాంటి అ నుమతులు లేకుండానే అక్రమంగా బోటింగ్, హోమ్ బోటింగ్ నిర్వహిస్తున్నారు. సంబంధిత ఇరిగేషన్ అధికారు లతో పాటు ఇతర అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు ముట్టడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్న అధికారులు అటు వైపు కన్నెత్తి చూడ టం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బోటింగ్‌కు సైతం రిసార్టు వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వకున్న రాజకీయ నాయకుల అండదండలతో రిసార్టును యథేచ్ఛగా కొనసాగిస్తూ అసాంఘీక కార్యక్రమాలకు తెరలేపుతున్నారని పలువురు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సంఘటనతోనైనా సంబం ధిత శాఖ అధికారులు స్పందించి రిసార్టు నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పంట పొలాల్లో భాస్వరం నిల్వలు

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** తెలంగాణలో పైర్లు పచ్చగా, ఏపుగా పెరిగి అధిక దిగుబడులు సాధించాలన్న ఉద్దేశ్యంతో రైతులు అధిక శాతం విష రసాయనాలను విచ్చలవిడిగా వాడుతున్నారు. దీంతో పంట పొలాల్లో భాస్వరం నిల్వలు భారీగా పేరుకుపోయినట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణలో ప్రతీ ఏటా వానాకాలం, యాసంగి వ్యవసాయ సీజన్లలో ఒక్క యూరియానే 20 లక్షల టన్నులకు పైగా వినియోగిస్తున్నారని అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రసాయనిక ఎరువులు, క్రిమి సంహారిక పురుగు మందుల వినియోగం అధికంగా ఉంది. కొన్ని జిల్లాల్లో భాస్వరం, నత్రజని, పొటాష్ ఎక్కువగా ఉన్నా మళ్లీ రసాయనిక ఎరువులు వినియోగిస్తున్నారు. ఏడేళ్ల కాలంలో తెలంగాణలో ఏకంగా 38 శాతం డై అమ్మోనియం ఫాస్ఫేట్ వినియోగం పెరిగింది.

# ఒకే వేదికపైకి ఠాకరే బ్రదర్స్

రెండుదశాబ్దాల తర్వాత చేతులు కలిపిన సోదరులు

త్రిభాషా విధానాన్ని రాష్ట్రంలో రద్దు చేయడం పట్ల హర్షం



**ముంబయి, జూలై 5:** శివసేన యూబీటీ అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధినేత రాజ్ ఠాక్రే దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే రాజకీయ వేదికపైకి చేరుకున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో హిందీని తప్పనిసరి చేస్తూ తెచ్చిన త్రిభాషా విధానాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడంతో ముంబయిలో నిర్వహించిన మెగా విజయోత్సవ సభలో ఇరువురు నేతలు పాల్గొన్నారు. మరాఠీ తమ వాక్కు అని ఇరువురు నేతలు ఉద్ఘాటించారు. మహాయుతి సర్కారు రాష్ట్రంలో హిందీ భాషను అమలు చేయున్న తీరును వ్యతిరేకిస్తూ ఈ సభను ఇరుపార్టీలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. కలిసి ముందుకు సాగేందుకే తన సోదరుడు రాజ్ ఠాక్రేతో తాను కలిసిపోయామని శివసేన (ఉద్ధవ్) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే స్పష్టం చేశారు. ఇప్పుడు అందరి చూపు తమ ఇద్దరి సోదరుల పైనే ఉందని, ప్రతి ఒక్కరు తమ ప్రసంగాల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఈ సభను తాము ప్రకటించినప్పటి నుంచి ప్రతి ఒక్కరు ఆతుర్తగా రాజ్‌ఠాక్రే ప్రసంగం కోసం ఎదురు చూస్తున్నారని ఉద్ధవ్ చెప్పుకొచ్చారు. రాజ్ గొప్ప వక్త అని, ఆయన ప్రసంగాలు అమోఘంగా ఉంటాయని కితాబిచ్చారు. అందుకే తాను ఇక మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. తన దృష్టిలో తమ ఇద్దరి ప్రసంగాల కంటే ఈ సభే చాలా ముఖ్యమైందని ఉద్ధవ్ ఠాక్రే పేర్కొన్నారు. గత 11 ఏళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముంబయికి, మహారాష్ట్రకు ఏం చేశాయని ఉద్ధవ్ ప్రశ్నించారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ద్వారా శివసేన (ఉద్ధవ్) చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి అందరికీ తెలుసన్నారు. ముంబయిలోని ప్రముఖ పరిశ్రమలను సైలెంట్‌గా గుజరాత్‌కు తరలించుకుపోయారని ఆయన ఆరోపించారు. మహారాష్ట్ర వెన్ను విరిచే ప్రణాళికలో భాగంగానే ఇలాంటివన్నీ చేస్తున్నారని ఉద్ధవ్ మండిపడ్డారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కోసం ఏం చేశారని తమను ప్రశ్నించే వాళ్లు, మహారాష్ట్రలోని ముఖ్య పరిశ్రమలు గుజరాత్‌కు ఎందుకు తరలిపోతున్నాయి అనే దానికి బదులివ్వాలన్నారు. మహాయుతి ప్రభుత్వ వైఖర్యం వల్లే మహారాష్ట్రలోని డైమండ్ వ్యాపారమంతా గుజరాత్‌కు తరలిపోయిందని ఆయన ధ్వజమెత్తారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌పై ఎంఎన్ఎస్ అధినేత రాజ్ ఠాక్రే ఫైర్ అయ్యారు. తమ ఇద్దరు సోదరులను కలపడం బాలాసాహెబ్ ఠాక్రే వల్ల కూడా కాలేదని, ఫడ్నవిస్ సర్కారు చేష్టల వల్ల తమ మధ్య దూరం తొలగిపోయిందన్నారు. మహారాష్ట్రలో హిందీ భాషను తప్పనిసరి చేస్తూ తీసుకున్న నిర్ణయంపై తాను రాష్ట్ర మంత్రి దాదా భూసేను నిలదీశానని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్‌లో మూడో భాషగా ఏముందని ఆయన్ను ప్రశ్నించినట్లు రాజ్ ఠాక్రే చెప్పారు. హిందీ పాలిత రాష్ట్రాల్లోనే లేని రూల్స్ మహారాష్ట్రలో బలవంతంగా ఎందుకు అమల్లోకి తెచ్చారని దాదా భూసేను ప్రశ్నించినట్లు తెలిపారు. అయితే తాను హిందీ వ్యతిరేకిని కాదని, ఏ భాషనూ వ్యతిరేకించనని తేల్చి చెప్పారు. మరాఠా సామ్రాజ్యం చాలా ప్రాంతాలను పాలించినా, ఎన్నడూ ఆయాచోట్ల మరాఠీని బలవంతంగా రుద్దలేదన్నారు. కానీ హిందీని బలవంతంగా రుద్దే ప్రక్రియను మహారాష్ట్రలోనే ప్రయోగాత్మకంగా మొదలుపెట్టేందుకు కదిపిస్తోందని రాజ్ ఠాక్రే విమర్శించారు. దీన్ని మహారాష్ట్ర ప్రజలు వ్యతిరేకించకుంటే, ముంబయి నగరాన్ని రాష్ట్రం నుంచి వేరు చేసేందుకూ వెనుకాడరని మండిపడ్డారు. మా పిల్లలు ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో చదువుకున్నారు. అయితే ఏంటి? మరాఠీ మీడియం స్కూళ్లలో చదువుకున్న దాదా భూసే మంత్రి అయ్యారు. ఇంగ్లిష్ మీడియంలో చదివిన ఫడ్నవిస్ సీఎం అయ్యారు. అయితే ఏంటి? నేను మరాఠీ మీడియం స్కూలులో చదివాను. బాలాసాహెబ్ ఠాక్రే, మా నాన్న శ్రీకాంత్ ఠాక్రేలు ఇంగ్లిష్ మీడియంలో చదివారు. వాళ్లందరికి మరాఠీ భాషపై ఉన్న ప్రేమను ఎవరైనా ప్రశ్నించగలరా? రేపు నేను హిబ్రూ భాషను కూడా నేర్చుకుంటాను. అలా చేసినంత మాత్రాన నాకు మరాఠీపై ఉన్న ప్రేమను ఎవరైనా ప్రశ్నిస్తారా? మహారాష్ట్రలో ఉండే గుజరాతీలైనా, ఎవరైనా సరే మరాఠీ తెలిసిన వారై ఉండాలి. అయితే మరాఠీ భాషలో మాట్లాడనంత మాత్రాన వారిని కొట్టాల్సిన అవసరం లేదు. ఎవరైనా అనవసర డ్రామాలు చేస్తే మాత్రం మీరు గూబలు గుయ్యిమనేలా కొట్టండి. దాని వీడియోలు తీయకండి. దాడికి వ్యక్తే అందరికీ చెప్పుకోనివ్వండని ఎంఎన్ఎస్ అధినేత రాజ్ ఠాక్రే కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, ఈ సభ ప్రారంభం కావడానికి ముందు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి ఉద్ధవ్, రాజ్ సోదరులు పూలమాల వేశారు. ఈసందర్భంగా ఇద్దరు సోదరులు ఆప్యాయంగా కౌగిలించుకున్నారు.

## ప్రజల సేవలో మరో 40 యేళ్లు జీవిస్తే చాలు

### కొనసాగుతున్న వారసుని ఎంపిక ప్రక్రియ: దలైలామా



**న్యూఢిల్లీ, జూలై 5:** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన తన మనసులోని మరో విషయాన్ని బయటపెట్టారు. జులై 6న తన 90వపుట్టిన రోజు వేడుక నిర్వహించుకోనున్న నేపథ్యంలో ఆయన అనుచరులు దలైలామా దీర్ఘాయుష్షు కోసం పలు ప్రార్థనలు నిర్వహించారు. అందులో భాగంగా టిబెట్ టిబెట్ బౌద్ధమత గురువు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేస్తూ మరో 30,40 ఏళ్లు జీవించాలని ఉందని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. మరికొన్నేళ్లు ఆరోగ్యంగా జీవించగలనని దేవుని స్పష్టమైన సంకేతాలు తనకు అందుతున్నాయన్నారు. బుద్ధుని బోధనల వ్యాప్తికి క్రియాశీలంగా కృషి చేస్తున్నానన్నారు. గతంలోనూ దలైలామా తన ఆయుష్షు గురించి మాట్లాడుతూ తాను 110 ఏళ్లు జీవిస్తానని ఓ కల వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తనకు 90 ఏళ్లు నిండటంతో 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని ఇటీవల టిబెట్ బౌద్ధ మత అత్యున్నత గురువారం దలైలామా తేల్చి చెప్పారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 2011 సెప్టెంబర్ 24న తాను టిబెట్ బౌద్ధమత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి తన వారసుడి ఎంపిక కొనసాగించాలా? అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. ఇందుకు అన్ని వర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం ఎవరికీ లేదని చైనాను ఉద్దేశించి అన్నారు. కాగా టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావిస్తోంది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విషప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన ఆధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగవచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని ఎంపిక చేసే ప్రక్రియ కూడా తమ దేనని తేల్చిచెప్పారు.

## యుపిలో ఘోర ప్రమాదం: 8 మంది మృతి, ఇద్దరికి సీరియస్

### పెళ్లి వేడుకకు వెళ్తున్న ఇంట్లో పెనువిషాదం



**సంభాల్,(యూపి),జూలై 5:** పెళ్లి వేడుకకు వెళ్తున్న ఆ ఇంట్లో పెను విషాదం చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పెళ్లికొడుకు, ఇద్దరు చిన్నారులు సహా ఎనిమిది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనతో పెళ్లి జరగాల్సిన ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి. హార్‌గోవింద్‌పూర్ గ్రామానికి చెందిన సుఖ్‌రామ్ తన కుమారుడు సూరజ్ పాల్ (20)వివాహాన్ని బదౌన్ జిల్లాలోని సిర్సౌల్ గ్రామానికి చెందిన యువతితో నిశ్చయించారు. నిన్న సాయంత్రం పెళ్లి బృందంతో కలిసి దాదాపు 11 వాహనాలు బయలుదేరాయి. కాగా, వరుడు సూరజ్‌తో పాటు మరో తొమ్మిది మంది ప్రయాణిస్తున్న మహీంద్రా బొలెరో వాహనం కాస్త వెనుకబడింది. మీరట్‌బదౌన్ జాతీయ రహదారిపై జునావాయి పట్టణం సమీపంలోకి రాగానే బొలెరో వాహనం అతివేగంతో అదుపు తప్పి జనతా ఇంటర్ కాలేజీ ప్రహరీని బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు వాహనం నుజ్జునుజ్జయింది. స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. వాహనంలో చిక్కుకు పోయిన వారిని బయటకు తీసేందుకు తీవ్రంగా శ్రమించారు. ఒక జేసీబీ సహాయంతో వాహనం భాగాలను తొలగించి క్షతగాత్రులను బయటకు తీశారు. వెంటనే వారిని సమీపంలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌కు తరలించగా, అప్పటికే ఎనిమిది మంది మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుల్లో వరుడు సూరజ్ పాల్‌తో పాటు రవి (28), ఆశ (26), సచిన్ (22), మధు (20), కోమల్ (15), ఐశ్వర్య (3), గణేష్ (2) ఉన్నారు. తీవ్రంగా గాయపడిన హిమాన్షి, దేవ అనే మరో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం వేరే ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పెళ్లి వేడుకకు బయలు దేరిన వారు మార్గమధ్యంలోనే మృత్యువాత పడటంతో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## కాక్‌పిట్‌లోనే కుప్పకూలిన పైలట్


**బెంగళూరు, జూలై 5:** ఎయిరిండియా సంస్థకు చెందిన పైలట్ కాక్‌పిట్‌లోనే కుప్పకూలి పోయారు. విమానం బయలుదేరే కొన్ని నిమిషాల ముందే ఆ అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. దీంతో వెంటనే సంబంధింత వర్గాలు మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించాయి. శుక్రవారం ఉదయం బెంగళూరు నుంచి ఢిల్లీ వెళ్లే విమానంలో ఘటన జరిగినట్లు తెలిపాయి. అధికారుల సమాచారం ప్రకారం, విమాన కాక్‌పిట్‌లోకి పైలట్ వెళ్లాక కొన్ని తప్పనిసరి పేపర్స్‌పై సంతకాలు చేయాల్సి ఉంది. అందులో టెక్ లాగ్ వంటి దస్త్రాలు ఉంటాయి. వాటిపై సంతకాలు చేసిన సమయంలోనే కుప్పకూలిపోయారు. దీంతో విమానంకొద్దిసేపు నిలిచిపోయింది. మరో పైలట్ వచ్చాక ఆ విమానం బయలు దేరింది. అయితే ఈ పరిణామంపై ఎయిరిండియా ప్రకటన చేసింది. జులై 4న ఉదయం తమ పైలట్‌లలో ఒకరికి అత్యవసర వైద్య పరిస్థితి ఏర్పడిందని తెలిపింది. దీంతో బెంగళూరు నుంచి ఢిల్లీ వెళ్లాల్సిన ఏఐ 2414 విమానాన్ని నడపలేకపోయారని పేర్కొంది. వెంటనే ఆయన్నుస్థానిక ఆసుపత్రికి తరలించామని తెలిపింది. ప్రస్తుతం పైలట్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నారని పేర్కొంది. ఇలాంటి సమయంలో పైలట్‌కు, ఆయన కుటుంబానికి అండగా నిలబడటమే తమ ప్రాధాన్యమని ఎయిరిండియా తెలిపింది.

## టిబెట్ సరిహద్దుల్లోకి చైనా మానవరహిత ఆయుధాలు!



**బీజింగ్,జూలై 5:** చైనా మరో స్కెచ్ సరిహద్దుల వద్ద మాన్‌స్టర్స్ చైనా అన్ మ్యాన్డ్ గ్రౌండ్ వెహికల్స్ (యుజివి)లను పెద్ద సంఖ్యలో తయారు చేస్తోంది. వీటిని ఎక్కడినుంచైనా ఆపరేట్ చేయొచ్చు. వీటి కోసం జవాన్లు యుద్ధ భూమిలోకి దిగాల్సిన అవసరం లేదు. అలాగేసరిహద్దులవద్ద రోబో మాన్‌స్టర్స్‌ను కూడా ఏర్పాటుచేస్తోంది. ప్రపంచం మొత్తం ఒక తీరు మాదొక తీరు అనే చైనా టెక్నాలజీ పరంగా మాత్రం టాప్‌లో ఉంది. కొత్త కొత్త టెక్నాలజీలను అభివృద్ధి చేస్తూ దేవుడి సృష్టికి ప్రతి సృష్టి చేస్తోంది. టెక్నాలజీని ఉపయోగించి ఆర్మీని మరింత పటిష్టం చేస్తోంది. చైనా ఏ దేశంపైనా నేరుగా యుద్ధానికి దిగకపోయినా, యుద్ధానికి మాత్రం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. పరోక్ష యుద్ధానికి అవసరమైన సన్నాహాలు చేసుకుంటూ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే తమ సైనికులను యుద్ధానికి పంపకుండా మిషిన్లతోటే యుద్ధం చేయడానికి చూస్తోంది. ఇందుకోసం అన్ మ్యాన్డ్ గ్రౌండ్ వెహికల్స్ (యుజివి)లను పెద్ద సంఖ్యలో తయారు చేస్తోంది. వీటిని ఎక్కడినుంచైనా ఆపరేట్ చేయొచ్చు. వీటి కోసం జవాన్లు యుద్ధ భూమిలోకి దిగాల్సిన అవసరం లేదు. చైనా ప్రస్తుతం యూజీవీలపై పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తోంది. హిమాలయాల్లో పట్టు సాధించటం కోసం వీటిని ఉపయోగించాలని చూస్తోంది. మనుషులు వెళ్లలేని చోటుకు కూడా యూజీవీలు వెళ్లగలవు. జవాన్ల కంటే వేగంగా కదలగలవు. చైనా ఇప్పటికే చాలా యూజీవీలను తయారు చేసింది. యూజీవీలలో రెండు రకాలు ఉన్నాయి. ఒకటి షార్ప్ క్లా, రెండోది షార్ప్ క్లా 2. షార్ప్ క్లా 120 కేజీల బరువు ఉంటుంది. ఆరు కిలోమీటర్ల రేంజ్ వరకు వీటిని ఆపరేట్ చేయవచ్చు. కొండలపైకి కూడా ఎక్కగలవు. వీటిలో మిషిన్ గన్స్ ఉంటాయి. కెమెరాల ద్వారా అన్నిటిని చూడగలదు. షార్ప్ క్లా 2 గుహల్ని, బంకర్లను, బిల్డింగులను ధ్వంసం చేయగలదు. చైనా నాలుగు కాళ్ల రోబో కక్కులు, తోడేళ్లను కూడా తయారు చేసింది. అయితే, వాటిని మాత్రం యుద్ధ భూమిలోకి తీసుకురాలేదు. చైనా తమ యూజీవీలను టిబెట్ సరిహద్దుల దగ్గరకు చేర్చినట్లు తెలుస్తోంది. ఇదే ఇపుడు భారత్‌ను కలవరపెడుతోంది. హిమాలయాల్లో భారత జవాన్లు చైనా యూజీవీలతో పోరాటం చేస్తే భారీగా నష్టపోవాల్సి వస్తుంది. చైనా గోతి కాడ నక్కలాగ సరైన అవకాశం కోసం ఎదురు చూస్తూ ఉంది.

## పొలం దున్నిన సిఎం పుష్కర్‌సింగ్ ధామి



**డెహ్రాడూన్, జూలై 5:** నిత్యం అధికారిక సమీక్షలు, సమావేశాలతో తీరిక లేకుండా గడిపే ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, అందుకు భిన్నంగా ఓ కొత్త పాత్రలో కనిపించారు. ఏకంగా రైతు అవతారమెత్తి, పొలంలోకి దిగి అందరినీ ఆశ్చర్యపరిచారు. కాడెద్దులతో నాగలి పట్టి పొలాన్ని దున్ని, స్థానిక రైతులతో కలిసి వరి నాట్లు వేశారు. వివరాల్లోకి వెళ్తే.. ముఖ్యమంత్రి ధామి తన సొంత పొలంలో సంప్రదాయ పద్ధతిలో వ్యవసాయ పనులు చేపట్టారు. కాడెద్దులతో నాగలిపట్టి పొలాన్ని దుక్కి దున్నారు. అనంతరం అక్కడున్న స్థానిక రైతులతో కలిసిపోయి ఉత్సాహంగా వరి నాట్లు వేశారు. సీఎం సామాన్యుడిలా వ్యవసాయ పనుల్లో నిమగ్నమవ్వడంతో ఈ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఉత్తరాఖండ్ రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ కారణంగా వ్యవసాయ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. రైతులంతా వరి నాట్లు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. ఇదే సమయంలో రైతులకు భరోసా కల్పిస్తూ వారిలో ఒకరిగా సీఎం ధామి పొలం పనుల్లో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, మరో వైపు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతుండటం, వరదలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది.

## హిందూ యువతుల బలవంతపు మతమార్పిడిపై ఎన్ఐఎ కేసు నమోదు

**భోపాల్, జూలై 5:** హిందూ యువతులను ఆకర్షించి మతమార్పిడికోసం ముస్లిం యువకులకు డబ్బులు ఇచ్చారనే తీవ్ర ఆరోపణలపై ఇండోర్‌కు చెందిన కాంగ్రెస్ కౌన్సిలర్ అన్వర్ ఖాద్రీపై పోలీసులు జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో అరెస్టయిన ముగ్గురు యువకులు తమకు అన్వర్ ఖాద్రీయే డబ్బులు ఇచ్చారని పోలీసుల విచారణలో చెప్పడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. హిందూ యువతులను లక్ష్యంగా చేసుకుని, వారిని వివాహం చేసుకుని ఇస్లాంలోకి మార్చేందుకు ఒక్కొక్కరికి రూ. లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు ఖాద్రీ చెల్లించినట్లు ఆరోపణలు వచ్చాయి. మతం దాచిపెట్టి మోసం చేసి తమపై లైంగికదాడికి పాల్పడ్డారంటూ రెండు వారాల క్రితం ఇద్దరు హిందూ యువతులు బం




గంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ కుట్ర బయటపడింది. ఈ ఫిర్యాదుతో పోలీసులు సాహిల్ షేక్, అల్తాఫ్ అలీ అనే ఇద్దరిని అరెస్టు చేశారు. విచారణలో వీరు ఖాద్రీ పేరు చెప్పడంతో ఆయనపై మత స్వేచ్ఛ చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఖాద్రీ పరారీలో ఉండగా, ఆయన ఆచూకీ తెలిపిన వారికి రూ. 10,000 రివార్డును పోలీసులు ప్రకటించారు. ఈ ఘటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ స్పందించారు. పరారీలో ఉన్న కౌన్సిలర్‌ను అరెస్టు చేసేందుకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని,దోషులు ఎవరైనా వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, బీజేపీ ఎమ్మెల్యే రమేశ్వర్ శర్మ తీవ్రంగా స్పందించారు. ఖాద్రీని ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. ఇండోర్ కలెక్టర్ ఆశిష్ సింగ్ కూడా సామాజిక సామరస్యానికి ముప్పు వాటిల్లుతున్నందునే ఎన్ఎస్ఏ ప్రయోగించినట్లు ధ్రువీకరించారు. ఆధారాల ప్రకారమే చర్యలు తీసుకుంటున్నామని, ప్రజాప్రతినిధుల ప్రమేయం ఉన్నా ఉపేక్షించేది లేదని పోలీసులు తెలిపారు.

## హమాస్ అంతమే టార్గెట్‌గా ఇజ్రాయెల్ దాడులు



**గాజాసిటీ, జూలై 5:** హమాస్ అంతమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడుతున్నాయి. ఐడీఎఫ్ జరుపుతున్న ఈ దాడుల్లో అనేక మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా గాజాపై ఇజ్రాయెల్ దళాలు జరిపిన వైమానిక దాడులు, కాల్పుల వల్ల వివిధ ప్రాంతాల్లో తలదాచుకున్న దాదాపు 42 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు గాజా ఆసుపత్రి వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఆహారం కోసం వేచి ఉన్న ప్రజలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ దళాలు దాడులు చేసినట్లు పేర్కొంది. తాజా దాడుల్లో అనేక మంది గాయపడినట్లు పేర్కొంది. క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మరోవైపు 60 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనపై వెంటనే చర్చలు ప్రారంభించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు హమాస్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌హమాస్ మధ్య యుద్ధం అక్టోబర్ 2023లో ప్రారంభమైన విషయం తెలిసిందే. హమాస్ ఇజ్రాయెల్‌లోని అనేక ప్రాంతాలపై దాడి చేసింది. ఈ దాడుల్లో 1200 మందికిపైగా ఇజ్రాయెల్ పౌరులు మరణించారు. ఆ తర్వాత ఇజ్రాయెల్ ప్రతీకారంలో ఇప్పటివరకు 58 వేలకుపైగా పాలస్తీనియన్లు మరణించారు. గాజాలో పెద్ద సంఖ్యలో జనాభా నిరాశ్రయులయ్యారు. వేలాదిమంది ఆకలి బాధల ను ఎదుర్కొంటున్నారు. గాజా అంశంలో తమ ప్రతినిధులు ఇజ్రాయెల్‌తో సుదీర్ఘ చర్చలు చేపట్టారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపిన విషయం తెలిసిందే. గాజాలో 60 రోజుల కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించిందని, ఆ సమయంలో అన్ని పార్టీలతో కలిసి యుద్ధాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తామన్నారు. శాంతి ఒప్పందం కోసం ఖతార్, ఈజిప్ట్ తీవ్రంగా ప్రయత్నించాయని, వాళ్లే దీనికి సంబంధించిన తుది ప్రతిపాదన చేస్తారన్నారు. మిడిల్ ఈస్ట్ మంచి కోసం హమాస్ ఆ ఒప్పందాన్ని అంగీకరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. అయితే, గాజాపై యుద్ధాన్ని పూర్తిగా ఆపేస్తామంటేనే ఒప్పందాన్ని అంగీకరిస్తామని హమాస్ సంస్థ తెలిపింది. గాజాలో 60 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేందుకు ఇజ్రాయెల్ అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ట్రంప్ ప్రకటన వేళ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేస్తామని వ్యాఖ్యానించారు. 'హమాస్ ఉండదు.. హమస్థాన్ ఉండదు. ఆ సంస్థను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం' అని వ్యాఖ్యానించారు.

## మెగామార్ట్‌లో అగ్నిప్రమాదం




**న్యూఢిల్లీ, జూలై 5:** దేశ రాజధాని ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కరోల్ బాగ్ ప్రాంతంలోని ప్రముఖ విశాల్ మెగా మార్ట్‌లో గత రాత్రి జరిగిన ఈ దుర్ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమయంలో లిఫ్ట్‌లో చిక్కుకుపోవడం వల్లే ఆయన మృతి చెందినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు ధ్రువీకరించారు. సాయంత్రం 6:44 గంటల సమయంలో భవనంలోని మొదటి అంతస్తులో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. మొదట మాల్ సిబ్బంది అక్కడున్న అగ్నిమాపక పరికరాలతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, అవి వేగంగా స్టోర్ మొత్తం వ్యాపించాయి. ఈ ప్రమాదంలో లక్షల రూపాయల విలువైన వస్తువులు, సరుకులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ అగ్నిమాపక సిబ్బంది 13 ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఢిల్లీ పోలీసులు కూడా సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారు. సుమారు రాత్రి 9 గంటల సమయానికి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ప్రమాదం జరిగినప్పటికీ, ఇంకా భవనంలో వేడి తగ్గకపోవడంతో కూలింగ్ ప్రక్రియ కొనసాగుతోం దని, ఆరు ఫైరింజన్లు ఘటనా స్థలంలోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిజెపినేత గోపాల్‌ఖేమ్కా హత్య



**పాట్నా,జూలై 5:** బీహార్ రాజధాని పాట్నాలో దారుణం చోటుచేసుకుంది. బీజేపీ నేత, ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కాను దుండగులు కాల్చి చంపారు. సరిగ్గా మూడేళ్ల క్రితం ఆయన కుమారుడు గుంజన్ ఖేమ్కా కూడా ఇలాగే హత్యకు గురయ్యారు. ఒకే కుటుంబంలో తండ్రీకొడుకులు హత్యకు గురవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. గాంధీ మైదాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పనాచే హోటల్ సమీపంలో ఉన్న ట్విన్ టవర్ అపార్ట్‌మెంట్‌లో గోపాల్ ఖేమ్కా నివాసం ఉంటున్నారు. ఆయన ఇంటికి వెళ్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆయనపై కాల్పులు జరిపి పరారయ్యారు. ఈ ఘటనలో ఖేమ్కా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సిటీ ఎస్పీ సెంట్రల్ దీక్ష మాట్లాడుతూ, "గోపాల్ ఖేమ్కా హత్యకు గురైనట్లు మాకు సమాచారం అందింది. వెంటనే ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఆ ప్రాంతాన్ని మా ఆధీనంలోకి తీసుకున్నాం. ఒక బుల్లెట్, షెల్ కేసింగ్‌ను స్వాధీనం చేసుకున్నాం. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తూ దర్యాప్తు చేస్తున్నామని వివరించారు. హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

## టెక్సాస్‌ను ముంచెత్తిన వరదలు: 24 మంది మృత్యువాత



**న్యూయార్క్, జూలై 5:** అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా మరో 20 మందికిపైగా బాలికలు గల్లంతయ్యారు. వీరి కోసం రెస్క్యూ సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారు. వర్షాల కారణంగా హంట్ ప్రాంతంలోని గ్వాడాలుపే నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనేక నివాసాలు నీట మునిగాయి. వీధుల్లోకి భారీగావరద నీరు చేరింది. ఇప్పటి వరకు 24మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులుధ్రువీకరించారు. వరదల్లో చిక్కుకున్న దాదాపు 200 మందికిపైగా ప్రజలను రక్షించారు. గ్వాడులుపే నదీతీరంలో ఉన్న క్రిస్టియన్ క్యాంప్‌లో వేసవి శిక్షణాశిబిరం నిర్వహిస్తున్నారు. ఈ క్యాంప్‌ను వరదలు ముంచెత్తడంతో ఇందులో దాదాపు 23-25మంది బాలికలు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఈబాలికల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వారి ఆచూకీ తెలియజేయాలంటూ సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు షేర్ చేస్తున్నారు. మరోవైపు, బాలికల కోసం అధికారులు తీవ్రంగాగాలిస్తున్నారు. పడవలు, హెలికాప్టర్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

## యాత్రీకుల బస్సులు ఢీ: 36 మందికి తీవ్ర గాయాలు



**జమ్ము,జూలై 5:** అమర్‌నాథ్ యాత్రకు భక్తులతో వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో 36 మంది యాత్రికులు గాయపడ్డారు. జమ్మూకశ్మీర్‌లోని రాంబన్ జిల్లాలో యాత్రికులతో వెళ్తున్న ఓ బస్సు అదుపుతప్పి ఆగి ఉన్న ఇతర బస్సులను వెనుక నుంచి ఢీకొట్టింది. పవిత్ర అమర్‌నాథ్ పుణ్యక్షేత్రానికి వెళ్తున్న యాత్రికుల కాన్వాయ్ చందర్‌కోట్ ప్రాంతంలో అల్పాహారం కోసం ఆగింది. ఆ సమయంలో కాన్వాయ్‌లోని ఓబస్సు నియంత్రణ కోల్పోయింది. దీంతో ముందు పార్క్ చేసి ఉన్న నాలుగు బస్సులను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనతో యాత్రికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంపై రాంబన్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్పీ) కుల్బీర్ సింగ్ స్పందించారు.

## పాకిస్థాన్-రష్యా మధ్య రైలు మార్గానికి అంగీకారం



**ఇస్లామాబాద్, జూలై 5:** పాకిస్థాన్‌ను తమ దేశంతోపాటు మధ్యాసియా దేశాలతో అనుసంధానించే బలమైన రైలు, రోడ్డు నెట్‌వర్క్ ఏర్పాటులో సహకారం అందించేందుకు రష్యా అంగీకరించింది. ఈ మేరకు ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరింది. రష్యాతో కుదిరిన ఒప్పందం తమ దేశాన్ని ఒక వ్యూహాత్మక అంతర్జాతీయ రహదారి కూడలిగా మారుస్తుందని పాకిస్థాన్ కమ్యూనికేషన్ల మంత్రి అబ్దుల్ అలీం అన్నారు. చైనాలోని టియాన్‌జిన్‌లో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సిఒ) మంత్రిత్వ స్థాయి సమావేశం సందర్భంగా ఆయన ఈ విషయం వెల్లడించారు. ప్రపంచ దేశాలతో వాణిజ్య, ఆర్థిక అనుబంధం పెంపొందించుకునేందుకు తాము కృషిచేస్తున్నామన్నారు. పాకిస్థాన్ చేపట్టిన ఆధునీకరణ చర్యల్ని ఆయన ప్రస్తావించారు. ఇందులో భాగంగానే రవాణా మౌలిక సదుపాయాలను డిజిటీకరించామని, ఎలాంటి అవరోధాల్లేని మోటార్‌వేల ఏర్పాటు, ఈ-ట్యాంగింగ్, సిసిటివి నిఘా వంటి అనేక చర్యలు చేపట్టామన్నారు. పాకిస్థాన్ రష్యాల మధ్య సహకారం ప్రాంతీయ వాణిజ్య సమీకరణలను మార్చివేస్తాయని రష్యా ఉప మంత్రి నికిటిన్ అన్నారు.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/5/2025 11:46 PM Page 1



## గిరి ప్రదక్షిణకు ట్రాఫిక్ ఆంక్షలు

- పోలీసుల సూచనలు పాటించి సహకరించండి: పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



సింహాచలం గిరి ప్రదక్షిణకు పోలీసులు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తుతో పాటు ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ క్రమబద్దీకరణకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 9,10 తేదీల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నామని.. ప్రజలు ఈ మార్పులను గమనించి సహకరించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి విజ్ఞప్తి చేశారు.పోలీసుల సూచనలు ఇవే ..

గిరి ప్రదక్షిణ జరిగే ప్రాంతాల్లో 9,10 తేదీల్లో ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలి.

ఈ నెల 9వ తేదీ 6 గంటలకు తొలిపావంచ నుండి ప్రారంభమై అడవివరం, హనుమంతువాక, జోడుగుళ్ల పాలెం, అప్పుఘర్, వెంకోజి పాలెం, హెచ్బి కాలనీ, సీతమ్మధార, బాలయ్య శాస్త్రి లేఔట్, పోర్ట్ స్టేడియం వెనకవైపు, నరసింహనగర్, డీఎల్బి క్వార్టర్స్, సివఎస్ఐఎఫ్ బ్యారెక్స్, ఎన్జీవో కాలనీ, మురళి నగర్, మాధవధార, మారియట్ హోటల్, ఎన్ఏడీ జంక్షన్ గేట్, యెన్ఏడి ఫ్లైఓవర్, సునర్త కాలనీ, బాజీ జంక్షన్, సప్తగిరి జంక్షన్, గోపాలపట్నం బంకు జంక్షన్, కుమారి కళ్యాణమండపం, ప్రహ్లాదపురం, పాత గోశాల, సింహాచలం బస్టాండ్ మీదుగా తొలిపావంచ చేరి మొత్తం సుమారు 32 కిలోమీటర్ల వరకు గిరి ప్రదక్షిణ ముగియనుంది

9వ తేదీ నుండి 10వ తేదీ ఉదయం 6 గంటల వరకు హనుమంతువాక జంక్షన్ నుండి అడవివరం జంక్షన్ వైపునకు, అడివివరం నుండి హనుమంతువాక జంక్షన్ వైపునకు ఎటువంటి వాహనములను అనుమతించబడవు. ప్రత్యామ్నాయ మార్గమైన పీఎం పాలెం, ఆనందపురం మీదుగా ప్రయాణించవలెను.

సత్యవరం (సత్తరువు) జంక్షన్ నుండి అడవివరం జంక్షన్ వరకు, భక్తుల వాహనములను మాత్రమే అనుమతించబడును. అక్కడ నుండి హనుమంతువాక జంక్షన్ వైపునకు ఎటువంటి వాహనములను అనుమతించబడవు. గోపాలపట్నం పెట్రోల్ బంక్ జంక్షన్ నుండి పాత గోశాల జంక్షన్ వైపునకు ఎటువంటి వాహనములను అనుమతించబడవు.

పెందుర్తి, పినగాడి మీదుగా వేపగుంట జంక్షన్ వైపునకు ఎటువంటి భారీ వాహనములను అనుమతించబడవు. ఎన్ఏడి జంక్షన్ నుండి గోపాలపట్నం, వేపగుంట మరియు పెందుర్తి వైపునకు ఎటువంటి భారీ వాహనములను అనుమతించబడవు.

అనకాపల్లి నుండి విశాఖపట్నం సిటీ వైపునకు వచ్చు భారీ వాహనములు లంకెలపాలెం జంక్షన్ వద్ద నుండి సబ్బవరం మీదుగా ప్రయాణం చేయవలెను.

9వ తేదీ ఉదయం 6 గంటల నుండి అడవివరం, గోపాలపట్నం పెట్రోల్ బంక్ మధ్య ఎటువంటి వాహనములను అనుమతించబడవు. ప్రత్యామ్నాయం దువ్వపాలెం, అక్కిరెడ్డిపాలెం, పెందుర్తి, వేపగుంట జంక్షన్ మీదుగా ప్రయాణించవలెను.

అడవివరం నుండి గిరిప్రదక్షిణ నిమిత్తం తొలిపావంచా వచ్చు భక్తులు వారి వాహనములను అడవివరం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ నందు నిలుపుకొని కాలినడకన రావి చెట్టు జంక్షన్ నుంచి గాంధీనగర్, కొనేరు మీదుగా కలశం జంక్షన్ చేరుకోవలెను.

గిరిప్రదక్షిణ నిమిత్తం వేపగుంట, గోపాలపట్నం నుంచి వచ్చు భక్తులు సింహపురి కొలని వద్ద ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రదేశములు ఆయన ఆర్టీసీ స్థలం, జీవీఎంసీ పార్క్, వియ్యమ్మరేయ్ స్థలములలో వాహనములను నిలుపుకొని కాలినడకన తొలి పావంచ వరకు చేరుకొనవలెను.

గిరిప్రదక్షిణ నిమిత్తం, హనుమంతవాక వైపు నుండి వచ్చు భక్తులు ఆదర్శనగర్ డైరీ ఫారం జంక్షన్, టి.ఐ.సి., పాయింట్ ఆరిలోవ ల లాస్ట్ బస్సు స్టాప్ మీదుగా స్కిల్ డెవలప్మెంట్ మరియు డంపింగ్ యార్డ్ జంక్షన్ వద్ద మీ వాహనాలను పార్క్ చేసి అచ్చట ఏర్పాటుచేయనున్నా వారు ఏర్పాటు చేసిన ఉచిత చిన్న బస్సులలో అడివివరం న్యూ టోల్గేట్/పైనాపిల్ కాలనీ వరకు చేరుకొనవలెను.

అనకాపల్లి నుంచి శ్రీకాకుళం, విజయనగరం వైపు వెళ్ళు ప్రైవేటు ట్రావెల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు మరియు ఇతర వాహనదారులు విశాఖపట్నం సిటీ లోనికి అనుమతించబడవు. వారు ప్రత్యామ్నాయంగా లంకెలపాలెం, సబ్బవరం, పెందుర్తి, ఆనందపురం గుండా ప్రయాణించవలెను.

శ్రీకాకుళం, విజయనగరం వైపు నుండి అనకాపల్లి వైపు వెళ్ళు ప్రైవేటు ట్రావెల్ బస్సులు, కిరిడి బస్సులు మరియు ఇతర వాహనదారులు నగరంలోకి రాకుండా ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా అనకాపల్లి చేరుకొనవలెను.

గిరిప్రదక్షిణకు వచ్చు భక్తుల రద్దీ దృష్ట్యా విశాలాక్షి నగర్ బీచ్ రోడ్ జంక్షన్ నుండి కురుపాం బీచ్ రోడ్ జంక్షన్ వరకు ఎటువంటి వాహనములు అనుమతించబడవు.

హనుమంతువాక జంక్షన్ మరియు వెంకోజి పాలెం జంక్షన్ వద్ద భక్తులు రహదారి దాటుట వలన వాహనదారులకు కొద్దిపాటి అసౌకర్యం కలిగినప్పటికీ, జాతీయ రహదారి గుండా ప్రయాణించి, గమ్యస్థానం చేరుకొనవలెను.

జోడుగుల్లపాలెం జంక్షన్ నుంచి హనుమంతువాక జంక్షన్ వైపునకు, హనుమంతవాక జంక్షన్ నుండి జోడుగుల్లపాలెం జంక్షన్ వైపునకు ఎటువంటి వాహనములను అనుమతించబడవు. ఆయా పరిసర ప్రాంతవాసులు విశాలాక్షి నగర్ మెయిన్ రోడ్డు గుండా ప్రయాణించి ఎన్టిఐ జంక్షన్ వద్ద జాతీయ రహదారిని చేరుకొనవలెను.

సీతమ్మధార, అల్లూరి సీతారామరాజు స్టాట్యూ జంక్షన్ నుంచి వెంకోజీపాలెం జంక్షన్ వైపునకు ఎటువంటి వాహనములను అనుమతించబడవు.

ఆరిలోవ హెల్త్ సిటీ కి వెళ్లవలసిన వారు ఆదర్శనగర్, ఓల్డ్ డైరీ ఫార్మ్ జంక్షన్ వద్ద నుండి ఆరిలోవ మీదుగా ప్రయాణించి, ఆరిలోవ హెల్త్ సిటీ కి చేరుకొనవలెను.

వెంకోజీపాలెం జంక్షన్ నుండి అప్పుఘర్ జంక్షన్ వైపు వెళ్ళు అన్ని వాహనములను, భక్తుల రద్దీ దృష్ట్యా అనుమతించబడవు.

అనకాపల్లి, రాజమండ్రి, విజయవాడ, హైదరాబాద్ వెళ్ళవలసిన అన్ని ప్రైవేటు వాహనములు, ట్రావెల్ బస్సులు ఆనందపురం వద్ద మళ్ళించబడును. కావున తగు చర్యలు తీసుకోవలెను.

ఇనార్బిట్ మాల్ దగ్గర నుండి కైలాసపురం, ఎన్జీవోస్ కాలనీ, మాధవధార ఉడా కాలనీ మీదుగా మారియట్ హోటల్ వరకూ (48వ బస్సు రూటు) ఎటువంటి వాహనములు అనుమతించబడవు. అలాగే మాధవధార జంక్షన్ నుండి మాధవ స్వామి గుడి వరకు మరియు తిరుగు ప్రయాణం రోడ్డు నందు కూడా ఎటువంటి వాహనములు అనుమతించబడవు.

జాతీయ రహదారి ఎన్ఏడీ ప్రక్కన ఉన్న అమ్మ వంటిల్లు దగ్గర నుండి కుమారి కళ్యాణ మండపం వరకు ఎటువంటి వాహనాలకూ అనుమతి లేదు. విజయనగరం, శ్రీకాకుళం వైపు నుండి విశాఖపట్నం రైల్వే స్టేషన్ కు, ఎయిర్పోర్ట్ కు, బస్ స్టేషన్ కు, గాజువాక వైపు వెళ్ళు అన్ని వాహనములు ఆనందపురం నుండి పెందుర్తి మీదుగా చేరుకొనవలెను.

## వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం కోసం స్థలాలు పరిశీలించిన కలెక్టర్ హరేంద్ర ప్రసాద్

**గాజువాక,జూలై 5,ప్రభాతవార్త**



వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం కోసం విశాఖ జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్ స్థలాలను పరిశీలించారు. శనివారం గాజువాక మండలంలోని పీలానగర్ సర్వే నెం 51,52,అలాగే పెదిరి తతీయ సర్వే నెం 38/బి లో ని ప్రభుత్వ స్థలాలను గాజువాక మండల ఇంచార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ ముద్దులు,సర్వేయర్ లతో కలిసి పరిశీలించారు. పిపిపి విధానంలో నిర్మించబోతున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం నకు సుమారు 10ఎకరాలు అవసరం కాగా మాసిన సర్వే నెం లలో 6నుండి 7ఎకరాల వరకు మాత్రమే ప్రభుత్వ భూమి ఉందని వడ్లపూడి లో నిర్మాణం నకు కావలసిన ప్రభుత్వ భూమి ఉన్నా నగరం నుండి సుమారు 12కిలోమీటర్లు పైన దూరం ఉండడం వలన ఉపయోగం ఎక్కువగా ఉండదని, పీలా నగర్ ఇ ఎస్ ఐ హాస్పిటల్ సమీపంలోనే నిర్మాణం చేబడితే ఎక్కువగా ఉపయోగం ఉంటుందని కలెక్టర్ కు వివరించినట్లు గాజువాక ఇంచార్జ్ తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. పూర్తి నివేదిక సమర్పించాలని కలెక్టర్ హరేంధర్ ప్రసాద్ ఆదేశించినట్లు ఇంచార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

## ఉపమాక గరుడాద్రి పర్వతం చుట్టూ గిరి ప్రదక్షిణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



తొలి ఏకాదశి సందర్భాన్ని పురస్కరించుకుని నక్కపల్లి మండలం ఉపమాక పుణ్యక్షేత్రంలో ఆదివారం గరుడాద్రి పర్వతం చుట్టూ గిరి ప్రదక్షిణ జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు తెలిపారు. శ్రీనివాస భక్త సమాజం ఆధ్వర్యంలో సాయంత్రం నాలుగు గంటలకు హరినామ సంకీర్తనలతో ప్రదక్షిణ ప్రారంభం అవుతుందన్నారు. రేపు రాత్రి 7 గంటలకు ఆలయంలోని భజన కార్య క్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## చుంచుం పూడి ప్రధానోపాధ్యాయుడు విష్ణు మృతి

**చింతపల్లి జూలై 5 ప్రభాతవార్త**



చింతపల్లి మండలం చుంచుంపూడి మండల ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రొంతల విష్ణు అనారోగ్యంతో మృతి చెందారు. జికే వీధి మండలం తారకొండ గ్రామపంచాయతీ కి చెందిన విష్ణు చింతపల్లిలో కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నారు. వారం రోజులుగా తీవ్ర అస్వస్థత గురి అయిన ఆయన చికిత్స పొందుతున్నారు. శనివారం సాయంత్రం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆయన భార్య అయిన కుమారి కూడా విద్యా శాఖలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. ఆదివారం ఆయన స్వగ్రామం తారకొండలో భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సమన్వయంతో.. విజయవంతంగా సింహగిరి ప్రదక్షిణ..

- ప్రజా ప్రతినిధులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పక్కా ఏర్పాట్లు చేయాలని ప్రజా ప్రతినిధుల సూచన

**విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త**

శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 09, 10వ తేదీల్లో నిర్వహించే సింహాచలం గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రత్యేకంగా ఏర్పాట్లపై సమీక్షించారు. ముందుగా జిల్లా యంత్రాంగం తరఫున చేసిన ఏర్పాట్లను ప్రజా ప్రతినిధులకు వివరించారు. ఈ నెల 09వ తేదీ తెల్లవారు ఝాము నుంచి 10 సాయంత్రం వరకు కొండదిగువ తొలిపావంచా వద్ద భక్తులను, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీస్ బందోబస్తు, పోలీస్ శిబిరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేశామని, క్యూలైన్లు, రద్దీ ప్రదేశాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, తోపులాటలు లేకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే రెండు సార్లు ఏర్పాట్లపై సమీక్షించామని చెప్పారు. 56 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి 200 మీటర్లకు ఒకటి చొప్పున మొత్తం 132 తాగునీటి పాయింట్లు, 500 మరుగు దొడ్లు, ఆరు కంట్రోల్ రూమ్లు, 5 చోట్ల పబ్లిక్ అడ్రస్ సిస్టం, 32 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 18 నెట్ వర్కింగ్ ఆసుపత్రులకు వాటిని అనుసంధానం చేస్తున్నామని, 18 అంబులెన్సులను అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. ప్రతి టాయిలెట్ వద్ద పారిశుధ్య కార్మికుడు, సూపర్ వైజర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రద్దీ ప్రదేశాల్లో ప్రాథమికంగా 190 ఎల్.ఈ.డి. లైట్లు వేస్తున్నామని, అప్పుఘర్ వద్ద 5 బోట్లను, 60 మంది గజ ఈతగాళ్లను ఉంచుతున్నామని చెప్పారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని, 9 జనరేటర్లను సిద్ధం చేసుకున్నామని వెల్లడించారు. ముందు జాగ్రత్త చర్యగా 09, 10వ తేదీల్లో మద్యం షాపులను మూయించేస్తున్నామని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం 50 ఉచిత బస్సు సర్వీసులను నడుపుతున్నామని పేర్కొన్నారు. స్వామివారి కొండపై అగ్నిమాపక యంత్రం, ఫైర్ నియంత్రిక పరికరాలతో పాటు అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని వివరించారు. రహదారిలో ఉండే పాఠశాలలు, కళ్యాణ మండపాల్లో మొత్తం 14 చోట్ల విశ్రాంతి ప్రాంతాలను గుర్తించామని చెప్పారు. చెట్ల కొమ్మలను తొలగించి, విద్యుత్ తీగలు వేలాడకుండా చర్యలు చేపడుతున్నామని, ఈ మేరకు అన్ని విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ వివరించారు. టాయిలెట్లకు నీరు సరఫరా చేసేందుకు గాను 50 ట్యాంకులను సిద్ధం చేశామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కొరకు యాప్ ను కూడా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. అడవివరం నుంచి పైనాపిల్ కాలనీ వరకు ఉండే ప్రాంతవాసుల సౌకర్యార్థం గిరి ప్రదక్షిణ రోజు మధ్యాహ్నం 2.00 గంటల వరకు తొలిపావంచాకు చేరుకునేందుకు వీలుగా ప్రత్యేక బస్సులను నడుపుతామని పేర్కొన్నారు. 13 ప్రాంతాల్లో పార్కింగు సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పక్కా ఏర్పాట్లు చేయాలి : ప్రజా ప్రతినిధులుసమావేశంలో భాగస్వామ్యమైన ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేశ్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు, ఏపీ ఆయిల్స్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ ఇతర ప్రతినిధులు మాట్లాడుతూ భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. సింహాచలం మెట్ల మార్గంలో నాచు పట్టిందని, మార్గంలో మొక్కలు, చెట్ల కొమ్మలు పెరిగిపోయాయని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సాయినగర్ వద్ద బారికేడింగ్ పెట్టడం వల్ల ఆ ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, దారి ఉంచాలని పోలీసులకు సూచించారు. భక్తులు సేదతీరేందుకు విశ్రాంతి శిబిరాలు ఏర్పాటు చేయాలని, దారిలో ఇబ్బంది లేకుండా హైమాస్ లైట్లు, తాగునీటి పాయింట్లు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని విన్నవించారు.09వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రచార రథం ప్రారంభంఆలయ ప్రధాన పూజారి, ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావులు మాట్లాడుతూ కార్యక్రమం జరిగే తీరును వివరించారు. 09వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు తొలిపావంచా వద్ద అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతి చేతుల మీదుగా ప్రచార రథం ప్రారంభమవుతుందని తెలిపారు. ఆ రోజు రాత్రి 10 నుంచి 11 గంటల మధ్యలో రథం ఆలయానికి చేరుకుంటుందని, స్వామివారి పవళింపు సేవ, ఇతర లాంఛనాల అనంతరం ఉదయం 5.00 గంటల నుంచి స్వామివారి దర్శనాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. 10వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు దర్శనాలు కొనసాగుతాయని, 4.00 నుంచి 5.30 గంటల వరకు పవళింపు సేవ, తర్వాత 5.30 నుంచి 7.00 గంటల వరకు దర్శనాలు ఉంటాయని వివరించారు.సమావేశంలో దేవాదాయ శాఖ జేసీ రామచంద్ర మోహన్, సీపీ శంఖబ్రత బాగ్చీ, డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు, ఏఈవోలు, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నాయకులు

**పాడేరు, జూలై 5, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శనివారం లోచలిపుట్టులో ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు అధ్యర్యంలో నలుగవ రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం మాజీ మంత్రి మణి కుమారి, మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.ఇందులో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే తల్లికి వందనం,దీపం పథకం, అన్నక్యాంటీన్లు,మెగా డిఎస్సి,ఎస్సి ద్వారా 16437 ఉపాధ్యాయ ఉద్యోగాలకు రూపకల్పనా చేసిందన్నారు. వర్గీకరణ,బీసీ సంక్షేమ, గుంటలులేని రోడ్లు,సబ్సిడీ విద్యుత్, సురక్షిత ఆంధ్రప్రదేశ్, మహిళ సంక్షేమం, పోలవరం నిర్మాణం, రాజధాని ఏర్పాటు వంటి ఏన్నో విజయాలు సాదించమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి మత్యరాస మణికుమారి, మాజీ చైర్మన్ వంజంగి కాంతమ్మ, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, సీనియర్ నాయకుడు శోభ శ్రీను, కిల్లు శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కించాయిపుట్టు పంచాయతీలో తొలి అడుగు కార్యక్రమం

**ముంచంగి పుట్టు, జూలై 5, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ఇన్చార్జి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సీవేరి దొన్ను దొర ఆదేశాల మేరకు ముంచంగిపుట్టు మండలం పంచాయిపుట్టు పంచాయతీ లో శనివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మండల టీడీపీ అధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలు వివరిస్తూ సామాజిక పింఛను పథకం డిఎస్సీ దీపం పథకం ఉచిత 3 గ్యాస్ తదితర పథకాలు ప్రజలకు వివరించారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం కరపత్రం లో ఉన్న పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సామల బాబూజీ రావు క్లస్టర్ ఇన్చార్జి కె. కామరాజు తెలుగు రైతు అద్యక్షులు కె.ఉర్దోబ్బు ఎల్. సిద్ధేశ్వర రావు పాల్గొన్నారు.

## వంగవీటి రంగా విగ్రహ ఆవిష్కరణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కాకినాడ జిల్లా తుని నియోజకవర్గ ఆనూరు గ్రామంలో కాపు ఉద్యమ నేత వంగవీటి రంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణలు పాల్గొన్నారు. ఈ మేరకు వంగవీటి మోహన రంగా తనయుడు రాధా తోపాటు రాష్ట్ర మాజీ మంత్రి దాడిశెట్టి రాజా లను తోట నగేష్ ,రామకృష్ణలు కలిశారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని ధర్నా

**నర్సీపట్నం,జూలై 5,ప్రభాతవార్త**



పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు డిమాండ్ చేశారు. విద్యుత్ భారాలు వ్యతిరేకిస్తూ సిపిఐ రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబడ్డేపల్లి సెంటర్ నుండి ర్యాలీగా బయలు దేరి పెదబొడ్డేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల బిగించే కార్యక్రమాన్ని వెంటనే ఆపాలని, అదానీతో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలు వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్స రంలోనే నాలుగు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని, ఈ సర్దుబాటు చార్జీల మొత్తం 15485 కోట్ల రూపాయలు సామాన్య ప్రజానీకంపై మోయలేని భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భారం రాబోయే 25 సంవత్సరాలకు లక్షా పదివేల కోట్ల రూపాయలు భారం పడుతుందని, కావున సోలార్ విద్యుత్ ఒప్పందాలు వెంటనే విరమించుకోవాలన్నారు.

## అన్యాక్రాంతమైన జీవీఎంసీ స్థలాన్ని పరిరక్షించండి

- కమిషనర్కు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఫిర్యాదు

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 5, ప్రభాతవార్త**



అన్యాక్రాంతం అయిన జీవీఎంసీ స్థలాన్ని పరిరక్షించండి అంటూ 22వ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఈ మేరకు జీవీఎంసీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాపెందుర్తి మండలం నరవ రెవెన్యూ గ్రామం టౌన్ సర్వే నంబర్ 10/9 కోటనరవ జీవీఎంసీ వార్డు నెం: 88లో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి ఈడబ్ల్యుఎస్ క్రింద గృహ నిర్మాణాలుఅందులో వారికి పార్క్ మరియు సంక్షేమ అవసరాలకు కేటాయించిన పార్కు స్థలంలో 180 గజాలు స్థలంను అక్రమంగా ప్రవేట్ వ్యక్తులకు రహదారి అవసరాలకు కేటాయించారని అన్నారు. ఆర్థికంగా వెనకబడిన దళితలు మరియు ఇతరత్రా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి 1981వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వారు ఈడబ్ల్యుఎస్ పదకం క్రింద137 ప్రక్క గృహ నిర్మాణాలు నిర్మించికోవడం కోసం అక్కడ లేఔట్ వేసి ఇవ్వడం జరిగిందని అన్నారు. అందులో వారికి ఉద్యానవనం (పార్క్) మరియు వారి సామాజిక సంక్షేమ అవసరాలకు సుమారుగా 350 గజాలు స్థలంను కేటాయించడం జరిగిందని అన్నారు. ఆనాటి నుండి ఈనాటికీ వరకు అక్కడ ఎలాంటి ఉద్యానవనంలు లేక ఎటువంటి సామాజిక భవన నిర్మాణాలు నిర్మాంచడం గాని లేక అక్కడ ఉన్న విలువైన స్థలమునకు ఎటువంటి ప్రహరీ నిర్మించకుండా అలాగే ఆ విలువైన భూమిని నిర్లక్ష్యంగా ఉంచేయడం జరిగిందని అన్నారు. ఇదే అదునుగా అక్కడ కొంతమంది స్థిరస్తి వ్యాపారస్తులు వారు వ్యాపార అవసరాల కోసం లేఔట్ నందు సుమారుగా 350 గజాలు పార్కు స్థలంలో వున్నా 180 గజాలు విలువైన భూమిని కావాలని దానికి బదులుగా వేరే ప్రదేశంలో ఇంకో భూమి ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణ మరియు గ్రామీణ ప్రణాళిక శాఖ మరియు మహావిశాఖనగరపాలకసంస్థకు దరఖాస్తు చేసుకోవడం, దానికి పట్టణ మరియు గ్రామీణ ప్రణాళిక శాఖ వారు వారికి ఆ భూమిని వారికి బదలాయిస్తూ ఆదేశాలు ఇచ్చారని అన్నారు. వ్యాపార లబ్ధిపొందటానికి ఇవ్వడం చాల అన్యాయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు ఎం.ఎస్.నెం: 72 ఎం.ఏ తేది:20022022 ప్రకారం ప్రభుత్వం రాష్ట్రంలోని మునిసిపాలిటీలకు సూచనలిస్తూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్కి ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. విష్యత్తులో ప్రభుత్వ భూములను, పార్కులు, ఆట స్థలాలు, పాఠశాలలు మొదలైన ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాల్సి ఉంటుందని అన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ పైన పేర్కొన్న ప్రయోజనాలకు కాకుండా మున్సిపల్ భూములను ఉపయోగించాలని ప్రతిపాదిస్తే, అటువంటి భూములను షాపింగ్/ఆఫీస్ కాంప్లెక్స్ వంటి లాభదాయకమైన ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారని అన్నారు. దీనికి సంబంధించి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా పార్క్ లేదా ప్లే గ్రౌండ్ కోసం రిజర్వ్ చేసిన స్థలాన్ని మార్చడానికి ప్రభుత్వానికి ఎటువంటి అధికారాలు లేవని నిర్ధారించిందని కనుక ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ శాఖలు స్పందించి ఆర్థికంగా వెనకబడిన దళితలు మరియు ఇతరత్రా బడుగు బలహీన వర్గాలకు వారి సాంఘిక సంక్షేమంను దృష్టిలో పెట్టుకొని నగర పరిధిలో అత్యంత విలువైన భూమిని స్వాధీనం చేసుకొని ఆ భూమి చుట్టూ ప్రహారీ నిర్మాణం చేసి ప్రభుత్వం కేటాయించిన విధంగా అక్కడ దళితలు మరియు ఇతరత్రాబడుగు బలహీన వర్గాలకు చెందిన సామాజిక/సంక్షేమ అవసరాలకు అ భూమిని ఉపయోగించాలని కోరారు.

## నేడు తొలి ఏకాదశి

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 5, ప్రభాతవార్త**



హిందూ మతంలో తొలి ఏకాదశి ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. విశ్వ సృష్టికర్త అయిన శ్రీ మహా విష్ణువు క్షీరసాగరం లో నాలుగు నెలలు యోగ నిద్రలోకి వెళ్ళే పవిత్ర దినం. పంచాంగం ప్రకారం ఈ ఏడాది తొలి ఏకాదశి జూలై 6, 2025, ఆదివారం వచ్చింది. చాతుర్మాసం ప్రారంభం అయిన ఈ రోజు నుంచి నాలుగు నెలల పాటు వివాహం, గృహప్రవేశం సహా ఏ ఇతర శుభ కార్యాలు నిర్వహించరు. ఈ పవిత్ర సందర్భంగా పొరపాటున కూడా చేయకూడని కొన్ని పనులు ఉన్నాయి. తెలిసి తెలియక చేసే పనుల వలన పాపానికి గురవుతాడు. జీవితంలో ఇబ్బందులను ఎదుర్కోవలసి రావచ్చు. కనుక ఈ రోజు తొలి ఏకాదశి రోజున చేయకూడని పనులు ఏమిటో తెలుసుకుందాం.తొలి ఏకాదశి నాడు పొరపాటున కూడా ఈ పనులు చేయకండి.అన్నం, మాంసాహారం తినకండి. తొలి ఏకాదశి రోజున అన్నం తినడం పూర్తిగా నిషిద్ధం. మత విశ్వాసాల ప్రకారం ఈ రోజున అన్నం తినడం వల్ల తదుపరి జన్మలో ఒక క్రిమిగా జన్మిస్తారు. అలాగే వెల్లుల్లి, ఉల్లిపాయ, మాంసం, మద్యం వంటి తామస ఆహారాన్ని తినకూడదు. ఈ ఉపవాసం విష్ణువుకు అంకితం చేయబడింది. కనుక సాత్విక ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. అలాగే తులసి దళాలను కోయరాదు. ఏకాదశి నాడు తులసి ఆకులు కోయడం అశుభకార్యంగా భావిస్తారు. తులసి విష్ణువుకు చాలా ప్రియమైనది. అందుకనే తులసిని విష్ణు ప్రియ అని కూడా పిలుస్తారు. ఈ రోజున తులసి మొక్కను తాకడం లేదా దాని దళాలను కోయవద్దు. విష్ణు పూజకు తులసి దళాలను అవసరమైతే... వాటిని ఒక రోజు ముందుగానే కోయాలి. అలాగే జుట్టు, గోర్లు కత్తిరించడం, షేవింగ్ చేయడం తొలి ఏకాదశి రోజున జుట్టు కత్తిరించుకోవడం, గోళ్లు కత్తిరించుకోవడం, గడ్డం చేసుకోవడం నిషిద్ధం. తొలి ఏకాదశి రోజున ఇలా చేయడం వల్ల ఇంట్లో పేదరికం నెలకొంటుంది. అశుభ ఫలితాలు వస్తాయి. అలాగే గొడవ పడడం, దుర్భాషను ఉపయోగించడం ఈ పవిత్ర రోజున పొరపాటున కూడా ఇతరులతో కొట్లాకు వెళ్ళవద్దు. వివాదాలకు దూరంగా ఉండండి. దుర్భాషని ఉపయోగించవద్దు. మనస్సు, మాట, చర్యలో స్వచ్ఛతను కాపాడుకోవడం ముఖ్యం. ఈ రోజు శాంతం, మనసుని ప్రశాంతంగా ఉంచుకోండి. కోపాన్ని నియంత్రించుకోండి.పగలు నిద్రపోవద్దు: ఏకాదశి నాడు పగలు నిద్రపోవడం నిషిద్ధమని భావిస్తారు. ఈ రోజున విష్ణువును పూజించడంతో పాటు భజనలు, కీర్తనలు పాడటంలో సమయం గడపాలి. వీలైతే రాత్రి నిద్రపోకుండా జాగరణ చేస్తూ దేవుడిని స్మరించుకోండి. అలాగే ఇతరులను అవమానించవద్దు, లేదా చెడుగా భావించవద్దు తొలి ఏకాదశి రోజున పొరపాటున కూడా ఇతరులను అవమానించడం లేదా వారి గురించి చెడుగా ఆలోచించవద్దు. మనస్సులో ఇతరుల పట్ల ద్వేషం లేదా ప్రతికూల ఆలోచనలు చేయవద్దు. దానధర్మాలు చేయండి. అందరి పట్ల దయతో ఉండండి. ఈ రోజున చేసే దానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఎవరైనా మీకు దానం ఇస్తుంటే... దానిని సంతోషంగా స్వీకరించండి. దానం స్వీకరించడానికి నిరాకరించడం వల్ల పాపం కలుగుతుంది. అదే సమయంలో మీ సామర్థ్యం మేరకు దానం చేయండి.తొలి ఏకాదశి నాడు ఏమి చేయాలంటే :..తొలి ఏకాదశి రోజున తెల్లవారుజామున నిద్రలేచి స్నానం చేసి శుభ్రమైన బట్టలు ధరించండి. తరువాత విష్ణువు విగ్రహాన్ని ప్రతిష్టించి ఆయనను పూజించండి. విష్ణు సహస్రనామ పారాయణం చేసి"ఓం నమో భగవతే వాసుదేవాయ" అనే మంత్రాన్ని జపించండి. పండ్లు, పువ్వులు, స్వీట్లు, పంచామృతాన్ని అందించండి. బ్రాహ్మణులకు, పేదలకు దానం చేయండి. ఏకాదశి ఉపవాసం ఉండి సాత్విక ఆహారం తీసుకోండి. ఏకాదశి రోజున సానుకూల ఆలోచనలను మనస్సులో ఉంచుకుని ఆధ్యాత్మిక పనిలో నిమగ్నమై ఉండండి.తొలి ఏకాదశి ప్రాముఖ్యత : తొలి ఏకాదశిని"దేవశయన ఏకాదశి ,"పద్మ ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఈ రోజున, విష్ణువు క్షీర సాగరంలో యోగ నిద్రలోకి ప్రవేశిస్తాడు. కార్తీక మాసంలోని శుక్ల ఏకాదశి (ప్రబోధిని ఏకాదశి) వరకు యోగ నిద్రలో ఉంటాడు. ఈ కాలాన్ని చాతుర్మాసం అంటారు. ఈ సమయం ఆధ్యాత్మిక సాధన, నిగ్రహం సమయం. ఈ కాలంలో వివాహం, గృహప్రవేశం వంటి శుభ కార్యాలు నిషిద్ధంగా భావిస్తారు.

## చంద్రబాబు చేసిన మోసాలు ప్రజలకు తెలపండి

- బాబు షూరిటీ, మోసం గ్యారెంటీ పోస్టర్ ఆవిష్కరణ
- మీ ఇంటికి వచ్చే టిడిపి నాయకులు ప్రశ్నించండి

**విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త**

వైసిపి ఆధ్వర్యంలో ఋషికొండ వద్ద గల హోటల్లో వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె.రాజు ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా స్థాయి బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీఖి అనే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఆ.ప్ర రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యూఆర్ కోడ్ తో కలిగిన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు మాట్లాడుతూ ఈ సమావేశానికి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ముందుగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గడపగడపకు వచ్చిన టిడిపి నాయకులు నిలదీయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు రానున్న ఎన్నికల్లో వైసిపి విజయం సాధిస్తుందని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. కార్యకర్తలు నాయకులు నిత్యం ప్రజల్లో తిరిగి టిడిపి నాయకులను ప్రశ్నించాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఏ విధంగా నష్టపోయారు అన్నది క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు చూపించాలని ఆయన తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో బటన్ నొక్కితే ప్రజల అకౌంట్లోకి డబ్బులు వెళ్లిపోయావని అలా ఇప్పుడు లేదని అన్నారు. జగన్ హయంలో ప్రజలు సుభిక్షంగా ఉండేవారని చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికే సర్వేలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తున్నాయని వాటిని మనం ఉపయోగించుకోవాలని చెప్పారు. రాబోయే కాలంలో కార్యకర్తలే నాయకులని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబు రావు, పార్లమెంట్ సభ్యులు గొల్ల బాబు రావు, తనుజా రాణి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, పసుపులేటి బాలరాజు, సమన్వయ కర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మళ్ళ విజయ ప్రసాద్, మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మొల్లి అప్పారావు, తిప్పల దేవన్ రెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ జల్లపల్లి సుభద్ర, శాసన మండలి సభ్యులు వరుదు కల్యాణి, డా. కుంభా రవిబాబు, మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్, చింతలపూడి వెంకట రామయ్య, అన్నంరెడ్డి అదీప్ రాజ్, మాజీ మేయర్ హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ కటామూరి సతీష్, పర్యవేక్షకులు రవి రెడ్డి, బొల్లవరపు జాన్ వెస్లీ , పెర్ల విజయ్ చంద్ర, పోతిన శ్రీనివాసరావు, పిల్లి సుజాత నూకరాజు, వివిధ కమిటీ సభ్యులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.



# నర్సీపట్నంలో నియోజకవర్గ విజన్ కార్యక్రమం

**నర్సీపట్నం, జూలై 5, ప్రభాతవార్త**

నియోజకవర్గ అభివృద్ధికి దిశానిర్దేశకంగా చేపట్టిన నియోజకవర్గ విజన్ కార్యాచరణపై తొలి సమావేశం శనివారం నర్సీపట్నంలోని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీఏపీయు అనే ప్రత్యేక యూనిట్‌ను అధికారికంగా ఏర్పాటు చేశారు. ఈ యూనిట్‌కు చైర్‌పర్సన్‌గా నర్సీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్‌గా ఆర్డీవో వివి రమణ ఉంటారు. యూనిట్‌లో 8వ పేజీలో

## సింహాచలం గిరిప్రదక్షిణ ఏర్పాట్లలో
# తప్పిన పెను ప్రమాదం..

**కూలిన భారీ రేకుల షెడ్డు.. పరుగులు తీసిన భక్తులు, కార్మికులు.. అధికారులు పర్యవేక్షణ లోపం**



**సింహాచలం, జూలై 5, ప్రభాతవార్త**

సింహాద్రి అప్పన్న భక్తులకు పెను ప్రమాదం తప్పింది. తొలిపావాంచా వద్ద గిరి ప్రధక్షణకు వేసిన రేకుల షెడ్డు కూలివడంతో అక్కడ దగ్గరలో ఉన్న భక్తులు, షెడ్డు నిర్మిస్తున్న కార్మికులు పరుగులు తీశారు. ఫోల్స్ క్రింద కాంక్రీట్ వేయక పోవడం, ఈ మధ్య కురిసిన వర్షాలవల్ల బరువు ఎక్కువై భారీ షెడ్డు ఒక్కసారిగా కూలియింది. దీనితో పెను ప్రమాదం తప్పింది. కె.ఎస్.ఆర్. గుత్తదారుడికి దేవస్థానం షెడ్లు, బారికేడ్లు నిర్మానానికి ఇవ్వడం జరిగింది. ఐతే ప్రస్తుతం కూలిన షెడ్డు వరకు వేరే వ్యక్తికి షెడ్డు నిర్మాణానికి సంబంధించి 5.80 లక్షలకి సబ్ కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. ఐతే ఇందులో ఈ నిర్మాణానికి సంబంధించి దానిలో ఉన్న నాణ్యత పర్యవేక్షించాల్సిన బాధ్యత దేవస్థానం అధికారులు ఈఈ, డిఈ, ఏఈ. లపై ఉంది. కానీ వారి పర్యవేక్షణ లోపం వలెనే ఇటువంటి సంఘటన జరిగిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోప్రక్క కాంట్రాక్టర్ కూడా సరైన పద్ధతిలో నిర్మాణం జరపలేనట్లుగా తెలుస్తోంది. ఈ మధ్య వర్షాలు పడటం వలన అక్కడ జరుగుతున్న నిర్మాణం వద్ద కనీసం భూమిలో ఇనుప ఫాల్స్‌తో పాటు, కాంక్రీట్‌తో ఫోల్స్‌ను గట్టిగ, లోతుగా నిర్మించాల్సి ఉంది. కానీ అక్కడ అటువంటి క్వాలిటీ పని జరగలేనట్లుగా, అక్కడ జరిగిన సంఘటన చూస్తే అర్ధమవుతుంది. మొన్న జరిగిన చందనోత్సవం 8వ పేజీలో

# ఢిల్లీ నుంచి విశాఖకు డ్రగ్స్



ప్రశాంతతకు మారుపేరైన విశాఖ నగరం.. మత్తుకు కేరాఫ్ అవుతోందా.. మత్తులో మునిగి తేలుతోంది. గమ్మత్తుగా గంతులేస్తోంది. మత్తుమాఫియా చేతుల్లో వెళ్ళిపోతోందా.. ? నార్కోటిక్స్ డ్రగ్స్, మత్తు ఇంజక్షన్లు- టాబ్లెట్ల వినియోగం ఆ రేంజ్‌లో ఉందిక్కడ.. ఈ నేపథ్యంలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల శంఖబ్రత బాగ్చి డ్రగ్స్ కార్యకలాపాలను నియత్రించడంపై దృష్టి సారించి నేరస్తులపై ఉక్కుపాదం మోపారు. సీపీ ఆదేశాలతో ఈగల్ టీం, విశాఖ పోలీసులు సంయుక్తంగా రంగంలోకి దిగి విశాఖలో డ్రగ్స్ రాకెట్ ను గుర్తించారు .ఇద్దరిని అరెస్ట్ చేసి, కొకైన్ స్వాధీనం చేసుకొన్నారు. డ్రగ్స్ రాకెట్ పై లోతైన విచారణ ప్రారంభించారు.




8లో

నిఘావర్గాల సమాచారంతో రంగంలోకి ఈగల్ టీం, విశాఖ పోలీసులు -బయటపడిన డ్రగ్ రాకెట్ వ్యవహారం -25 గ్రాముల కొకెయిన్ స్వాధీనం -ఇద్దరు అరెస్ట్.. నేరస్తులు సౌత్ ఆఫ్రికా, విశాఖ వాసులు -డ్రగ్స్ రాకెట్‌పై లోతైన విచారణ ప్రారంభం -మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

# కూటమి ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం





విశాఖ ఉత్తరలో ఇంటింటికీ 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్ 8లో

# మాధవ్‌కు ప్రముఖుల అభినందనల వెల్లువ




8లో

# రైల్వేకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలి

**ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

8లో



# చంద్రబాబు చేసిన మోసాలు ప్రజలకు తెలపండి

**బాబు షూరిటీ, మోసం గ్యారెంటీ పోస్టర్ ఆవిష్కరణ -మీ ఇంటికి వచ్చే టీడీపీ నాయకులను ప్రశ్నించండి**






6లో

# లోక్ ఆదాలాత్‌లో రూ.35 కోట్ల రాజీ

**ప్రజలందరికీ సత్వర న్యాయం -జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు**




8లో

# మహిళాభ్యున్నతే మా లక్ష్యం

**వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్**

8లో




## సమన్వయంతో.. విజయవంతంగా
# సింహగిరి ప్రదక్షిణ..

**ప్రజా ప్రతినిధులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ -గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పక్కా ఏర్పాట్లు చేయాలని ప్రజా ప్రతినిధుల సూచన**



8లో

## మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ క్యాంపస్ డ్రైవ్ నుంచి 65 మంది విద్యార్థుల ఎంపిక



విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

క్యాంపస్ డ్రైవ్ ద్వారా మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ శనివారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ గొప్ప విజయాన్ని సాధించింది, 65 మంది విద్యార్థులకు ప్లేస్మెంట్ లభించింది అని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వరదా రవికుమార్ అన్నారు. అప్లికేషన్ డెవలప్మెంట్ డిప్లాయ్మెంట్ టెక్నాలజీ లో ప్రముఖ కంపెనీలలో ఒకటైన విశాఖపట్నం లోని మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ యుఎస్ఐటీ రిక్రూటర్, యుఎస్ఐటీ బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ పదవి కోసం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. సుమారు 275 మంది ఎంబిఏ/యుజి విద్యార్థులు క్యాంపస్ డ్రైవ్లో పాల్గొన్నారు. ఇంగ్లీషు కమ్యూనికేషన్లో మంచి నైపుణ్యం ఉన్న 65మంది అభ్యర్థులు ప్లేస్మెంట్లను పొందారని అని సెంట్రల్ మేనేజర్ అన్నారు. సాఫ్ట్‌వేర్ ట్రైనీషిప్ కాకుండా సాధారణ విద్యార్థులకు కూడా ప్రఖ్యాత కంపెనీలలో ప్లేస్మెంట్లను గుర్తించే మా ప్రయత్నంలో ప్రస్తుత క్యాంపస్ డ్రైవ్ ఒక భాగమని ఆయన వివరించారు. మిలీనియం తరచుగా ప్రఖ్యాత కంపెనీలలో క్యాంపస్ డ్రైవ్లను నిర్వహిస్తోందని ప్లేస్మెంట్లను పొందారని ఆయన గుర్తు చేశారు. జాబ్ ఫెయిర్లు, క్యాంపస్ డ్రైవ్లను నిర్వహించడానికి ప్రయత్నాలు కొనసాగుతాయని కూడా ఆయన పేర్కొన్నారు. పోటీ ఉపాధి మార్కెట్ను ఎదుర్కోవడానికి ప్రస్తుత తరానికి అవసరమైన నైపుణ్యాలు లేదని ఆయన అభిప్రాయపడ్డారు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌సాఫ్ట్‌వేర్ శిక్షణతో పాటు క్యాంపస్ డ్రైవ్ ఇంటర్వ్యూలకు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులకు వారి ఆప్టిట్యూడ్ సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ చేసే ప్రయత్నమే మిలీనియం ఆప్టిట్యూడ్ టెస్ట్ అని కూడా ఆయన అన్నారు. 25సంవత్సరాలుగా క్యాంపస్ డ్రైవ్, జాబ్ ఫెయిర్లను నిర్వహిస్తోంది ఇప్పటివరకు 5,50,000కంటే ఎక్కువ మంది విద్యార్థులకు ప్లేస్మెంట్‌ను అందించడంలో విజయ వంతమైంది భవిష్యత్తులో మరిన్నింటిని లక్ష్యంగా చేసుకుంది. మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ విశాఖలో మంచి కెరీర్ అవకాశాలు కలిగిన ప్రముఖ ఐటీ బిజినెస్ సొల్యూషన్స్ ప్రొవైడర్ అని అసోసియేట్ డైరెక్టర్ ట్రైనింగ్ రాజా రామ్ కిషన్ అన్నారు, సాఫ్ట్‌వేర్ కోర్సులకు బాగా గుర్తింపు పొందిన శిక్షణా కేంద్రం అని ఆయన పేర్కొన్నారు. క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినందుకు యాజమాన్యాన్ని అభినందించారు తరు వాత ఎంపికైన అభ్యర్థులందరినీ యాజమాన్యం అభినందించారు. మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ నుంచి హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ ఎస్ సతీష్, హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ ఎస్ సతీష్ హెచ్ ఆర్ మేనేజర్ బి దివ్యజ్యోతి హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ జి సాగర్ మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ నుంచి, ఇతరులు క్యాంపస్ డ్రైవ్లో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ జగన్నాథ రథయాత్ర



మాధవధార, జూలై 5, ప్రభాతవార్త

శ్రీ జగన్నాథ్ బహుడ (తిరుగు) రథయాత్రను హరేకృష్ణ మూవ్మెంట్ ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో మురళీనగర్ ఎన్‌జీజీఓస్ కాలనీలోని శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి మొదలైన వర్మ కాంప్లెక్స్, ఈస్ట్ పార్కు, మురళీనగర్ జంక్షన్ మీదగా మధవధార విఎంఆర్డీఏ కమ్యూనిటీ హాల్ వద్ద ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిధులు శ్రీమాన్ గోపినంబళ్ల శేషా చార్యులు ప్రధానార్చకులు – శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం, బండారు ప్రసాద్, కార్యనిర్వాణ అధికారి శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము, డాక్టర్ నిష్కించన భక్త దాస, ప్రెసిడెంట్ హరేకృష్ణ మూవ్మెంట్, విశాఖపట్నం పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో భాగంగా అందంగా అలంకరించబడిన రథం మీద శ్రీ జగన్నాధుడిని అలంకరించి ఉండగా, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆ రథాన్ని లాగటం జరిగింది. ఈ రథోత్సవం శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం నుండి మొదలై వర్మ కాంప్లెక్స్, ఈస్ట్ పార్కు, మురళీనగర్ జంక్షన్ మీదగా మధవధార విఎంఆర్డీఏ కమ్యూనిటీ హాల్ వద్ద ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సాహభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలు శ్రీ సంజన కూచిపూడి నృత్యాలయం వారి విద్యాదులచే ప్రదర్శనలు ప్రదర్శించబడ్డాయి. ఉత్సవంలో పాల్గొన్న భక్తులందరూ, కీర్తనలు, నృత్యాలు, భగవంతుడి నామస్మరణం చేస్తూ వివిధములైన ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనటం జరిగింది. రథయాత్ర ప్రారంభం నుంచి ముగింపు వరకు సుమారు ఐదు వేల నుండి ఏడు వేలమంది భక్తులకు మనం స్వామి వారి మహా ప్రసాదం అందించటం జరిగింది. దారి పొడుగునా అనేక మంది భక్తులకు మా సేవకర్తలు ప్రసాదం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు ఉత్సహముగా పాల్గొనుటకు రథయాత్రలో మంగళ వాయిద్యములు, కోలాటములు, వివిధ సంగీత వాయిద్యములతో సంకీర్తనల నడుమ నాట్యంతో భక్తులు శ్రీ జగనాథుని సేవలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమం డా. నిష్కించన భక్త దాస, ప్రెసిడెంట్ హరేకృష్ణ మూవ్మెంట్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.

## లోక్ ఆదాలాత్‌లో రూ.35 కోట్ల రాజీ

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

ప్రజలందరికీ సత్వర న్యాయం అందించడమే న్యాయ సేవ ప్రాధికార సంస్థ లక్ష్యమని విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు అన్నారు. శనివారం రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు మెగా జాతీయలోక్ పదాలకును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గమని నమ్మి భవిష్యత్తులో కొత్త సవాళ్లను అధిగమించి న్యాయ సేవ ప్రాధికార సంస్థ సేవలను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తామని అన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో కేసుల రాజీకి 37 బెంచీలు ఏర్పాటు చేశామన్నారు. అత్యధికంగా ఒక కేసులో చోళ మండలం బీమా సంస్థకు చెందిన ఒకే కేసులో 80 లక్షలు చెల్లించి రికార్డు నెలకొల్పిందన్నారు. మరో కేసులో గో డిజి టాల్ సంస్థ 75 లక్షల రూపాయలు నష్ట పరిహారం సంస్థ జిల్లా జడ్జి సి.హెచ్.రాజు, మెట్రోపాలిటన్ జడ్జి ఎం.వి.రమణ, ఆరవ జిల్లా జడ్జి శ్రీనివాసరావు నష్ట పరిహారం చెల్లించారు. ఈ లోక్ ఆదాలాత్‌లో పాల్గొన్న ప్రతినిధులను జిల్లా న్యాయమూర్తి అభినందించారు. జిల్లావ్యాప్తంగా 10,000 కేసులు గుర్తించగా ఇప్పటికే 9714 కేసులు వరకు రాజీవ్ చేశామని న్యాయమూర్తి తెలిపారు. పూర్తి వివరాలు రావాల్సి ఉందన్నారు వస్తే పది వేలకు పైగా కేసులు రాజీ అవుతాయని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి అన్నారు. న్యాయ సేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎంకే శ్రీనివాస్, రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు ఎస్ కృష్ణమోహన్ ఇతర సభ్యులు పాల్గొన్నారు. అదాలత్‌కు సంబంధించి పూర్తి వివరాలు రావాల్సి ఉందనీ కార్యదర్శి తెలిపారు.


వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ నేను అంబవరం సుబ్బరాణమ్మ (పాత పేరు) w/o అంబవరం శివకేశవ రెడ్డి R/o ఫ్లాట్ 302, యక్ష స్వేర్, బోయపాలెం, VSKP, A.P.-531163, నా పేరును అంబవరం సుబ్బరత్నం (కొత్త పేరు) గా మార్చుకున్నాను. ఇక నుండి నా పేరు అంబవరం సుబ్బరత్నం (కొత్త పేరు) అని పిలవబడుతుంది.
(Ro.No.13112)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## నర్సీపట్నంలో నియోజకవర్గ విజన్ కార్యక్రమం

7వ తరువాయి ..

సభ్యులుగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల మండలాల ఎమ్ఆర్ఓలు, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు ఉంటారు. ఈ యూనిట్ కార్యాలయాన్ని నర్సీపట్నం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా, ప్రత్యేకంగా ఎంపికైన ఐదుగురు సభ్యులు "విజన్ స్టాఫ్" ఆధ్వర్యంలో కార్యాలయం పని చేస్తుంది. ఈ సమావేశంలో ముఖ్యంగా నియోజకవర్గంలోని పేద కుటుంబాలను "బంగారు కుటుంబాలుగా" మార్చే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించబడింది. నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యను సమగ్రంగా అధ్యయనం చేసి, దీర్ఘకాలిక పరిష్కార మార్గాలు సూచించే బాధ్యతను విజన్ స్టాఫ్ చేపడుతుంది. అదే విధంగా, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై విశ్లేషణాత్మక నివేదికలను రూపొందించి, ప్రతి మూడు నెలలకు జరిగే సమావేశంలో యూనిట్‌కు సమర్పించనున్నారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ "నియోజకవర్గంలో వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాల్లో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. ఈ రంగాలపై ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతకు తగిన శిక్షణ మరియు ప్రోత్సాహం అందించి, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే మా ప్రధాన లక్ష్యం. విజన్ కార్యాచరణ యూనిట్ ద్వారా నియోజకవర్గ అభివృద్ధితో పాటు నిరుద్యోగ సమస్యను గణనీయంగా తగ్గించగలము" అని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అమలులో ఫలితాలు, ప్రభావాన్ని ధృవీకరించేందుకు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని అధికారులకు స్పీకర్ సూచించారు. నాలుగు మండలాల ఎమ్మార్వోలు, మండల స్థాయి అధికారులు, విజన్ స్టాఫ్ సభ్యులు, సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీ నుంచి విశాఖకు..

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

విశాఖలో విద్యార్థులే టార్గెట్‌గా డ్రగ్స్ స్మగ్లర్లు రెచ్చిపోతున్నారు. స్టూడెంట్స్‌కు అమ్మేందుకు ఢిల్లీ నుంచి కొకైన్‌ను తీసుకొచ్చారు. ఈ కొకైన్ రవాణా గురించి కూపీ లాగితే సంచలన విషయాలు వెలుగులోకొచ్చాయి. శనివారం సాయంత్రం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ శంఖబ్రత బాగ్చి వివరాలను తెలియజేసారు. ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి సుమారు 2 గంట సమయంలో మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ పైడయ్యకు కొకైన్ ఇతర మాదకద్రవ్యాలు అక్రమ రవాణా జరుగుతున్నట్టు నిఘా వర్గాల ద్వారా సమాచారం అందింది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టౌన్ ఎస్సై సురేష్ కుమార్ సిబ్బంది నారాయణ, రవికుమార్, అప్పారావు మొదలైన వాళ్ళను బృందంగా ఏర్పాటు చేసారు. అనంతరం పోలీస్ బృందం ఏయూ ఇంజ నీరింగ్ కాలేజ్ రోడ్డు ఎన్సీసీ ఆఫీస్ ప్రక్కన గల ఖాళీ స్థలం వద్దకు చేరుకొన్నారు. ఆ సమయంలో అక్కడ ఆగి ఉన్న ఏపీ 31 సిక్యూ 0077 నెంబర్ గల కారును చుట్టుముట్టారు. ఈ మేరకు కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు విచారించగా వారి ప్రవర్తన అనుమానాస్పదం ఉన్నట్లు పోలీసులు గమనించారు. దీంతో తమదైన శైలిలో విచారణ జరుపగా ఢిల్లీ నుండి విశాఖకు రవాణా జరుగుతున్న కొకైన్ వ్యవహారం బయటపడింది. విశాఖకు చెందిన అక్షయ్ కుమార్ తన స్నేహితుడు రఘు, కృష్ణ చైతన్య, రోహిత్‌తో కలిసి సౌత్ ఆఫ్రికాకు చెందిన థామస్ డ్రిమాన్‌తో కొకైన్ ను ఢిల్లీ నుండి రప్పించుకొని సేవించడానికి సిద్ధమైయ్యారు ..అందుకు గాను రూ.3లక్షల 60 వేలను థామస్ చేత పంపిస్తామని ఢిల్లీ లో ఉన్న ప్రిన్స్ అనే వ్యక్తికి ఫోన్‌లో తెలిపారు. ఈ మేరకు ప్రిన్స్, థామస్ చేత 25 గ్రాముల కొకైన్ ను పంపించాడు. లోకేష్ వాట్సాప్ ద్వారా తెలుసుకుని మద్దిలపాలెం ఇంజనీరింగ్ కాలేజ్ ఆర్చ్ వద్దకు వచ్చి అక్షయ్ కొరకు థామస్ వేచి ఉన్నాడు. తర్వాత అక్షయ్ ఏపీ 31 సిక్యూ 0077 నెంబర్ గల కారులో అక్కడికి వచ్చి థామస్‌ను ఎక్కించుకుని ఎన్సీసీ ఆఫీస్ ప్రక్కన ఉన్న ఖాళీ ప్రదేశానికి వెళ్లారు. అక్కడ డైరీ లో దాచి పెట్టిన కొకైన్ ను తీసుకుని ఇద్దరు కారులో వెళ్లిపోతుండగా పోలీసులు అక్కడికి వెళ్లడం వారిని అదుపులోకి తీసుకోవడం జరిగినట్లు సీపీ తెలియపరిచారు. నిందితుల నుండి 25 గ్రాముల కొకైన్,3 సెల్ ఫోన్లు, కారును స్వాధీన చేసుకొన్నారు.విశాఖకు చెందిన అక్షయ్‌ని విచారించగా ఢిల్లీకి చెందిన కొంతమంది పేర్లను పోలీసులకు చెప్పారు. వారిని పట్టుకొనేందుకు ఢిల్లీ కి పోలీస్ బృందాలను పంపించామనీ సీపీ తెలిపారు. డ్రగ్స్ రాకెట్ పై లోతైన విచారణ చేపడుతున్నామన్నారు. నిందితులను అరెస్ట్ చేసి ఫోర్త్ ఏసీజేఎం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి నిందితులకు రిమాండ్ విధించినట్టు తెలిపారు.

## సింహాచలం గిరిప్రదక్షిణ ఏర్పాట్లులో ..

7వ తరువాయి ..

గోడ కూలిన ఘటన తరువాత గిరిప్రదక్షిణ కు ఏర్పాట్లు చేస్తున్న షెడ్డు కూలడంతో భక్తుల మరింతగా ఆందోళన చెందు తున్నారు. స్వామివారి ఉత్సవాలలో ఎప్పుడు ఏమిజరుగుతుందోనని భయపడుతున్నారు. లోపం ఎక్కడ ఉందొ ఎవరు గుర్తించడం లేదు. కేవలం కమీషన్ల కక్కుర్తి కోసం అధికారులు ఇటువంటి అనాలోచిత నిర్ణయాలు వలననే ఇటువంటివి పునరావృతమవుతున్నాయని భక్తులు, విశ్వాహిందూ పరిషత్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక దేవాలయం ఇంజనీర్లు సైతం కాసులకు కక్కుర్తి పడి కాంట్రాక్టులకు అప్పజెప్పడం, పర్యవేక్షణ లోపం వలెనే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఇక నయినా అధికారులు కళ్ళు తెరవాలని, భక్తుల విశ్వాసాన్ని పెంపొందే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఇక ఈ ఘటనపై ఈవో త్రినాదరావు స్పందించారు. దీనిపై ఒక కమిటీ ద్వారా విచారణ చేపట్టి, ఎక్కడతప్పు జరిగిందో పరిశీలించి తగు చర్యలు చేపడ తామన్నారు.

## మహిళాభ్యున్నతే మా లక్ష్యం

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 5, ప్రభాతవార్త

మహిళల అభ్యున్నతికి వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వీఎంఆర్డీయే చిల్డ్రన్ ఏరినాలో బిందు సొసైటీ ఉమెన్ ఎంట్రప్రెన్యూర్ ఆధ్వర్యంలో మై వెబ్ ఎక్సపో ఎగ్జిబిషన్ ప్రారంభించడం జరిగిందని వీఎంఆర్డీయే ఎంవీ చైర్మన్ ప్రణవ్ గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 5,6 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్‌లో 60 పైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఉమెన్ ఇంట్రెపరెన్యూర్స్‌ను ఎంకరేజ్ చేయాలని, మహిళలు తమ కాళ్ళ మీద నిలబడాలని ఉద్దేశంతో ఇలాంటి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందనలు అని అన్నారు. ప్లాస్టిక్ రహిత క్లాతు, ఫుడ్ స్టాల్స్, ఇలా రకరకాలు స్టాల్స్ ఏర్పాటు ద్వారా తమ వ్యాపారాన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేసుకునే వెసులుబాటు కలుగుతుంది అని అన్నారు. మహిళలను ప్రోత్సహించే విధంగా కూటమి ప్రభుత్వం కూడా చేయూతనిస్తుందని అన్నారు. మహిళలు వ్యాపార రంగంతో పాటు చట్టసభల్లో 33 రిజర్వేషన్ ఉందని, రాజకీయాల్లోకి మహిళలు రావాలని పిలుపు నిచ్చారు. ఇలాంటి ఎక్సపోల నిర్వహణ ద్వారా మహిళలకు ఆర్థికంగా బలంగా ఉంటారని, మరో పది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారని అన్నారు.

## రైల్వేకు సంబంధించిన పలు సమస్యలను ..

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 5, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గంకు సంబంధించి పలు సమస్యలను పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం డిఆర్ఎం కార్యాలయంలో రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సందీప్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధిక భక్తుల రద్దీ దృష్ట్యా ఏర్నిమాంబా ఆలయానికి రైల్వే స్థలం కేటాయించాలని కోరారు. పలుచోట్ల రైల్వే రక్షణ దళం ఏర్పాటు చేయాలని, పాత పోస్ట్ఆఫీస్ వద్ద అధునాతన సౌకర్యాలతో సాటిలైట్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. జ్ఞానాపురం వద్ద ఫుట్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని, చిలకపేట, పలు ప్రాంతాల్లో రక్షణ కూడా నిర్మించాలని కోరారు. రైల్వే కళ్యాణ మండపాలలో సామాన్యులకు అందుబాటు ధరలు సరళీకరించాలని అన్నారు. విశాఖపట్నం పాత పోస్టాఫీసు ఏరియాలో నిరుపయోగంగా నున్న కాంకేర్ కంటైనర్ లోడింగ్ స్టేషన్‌ను విశాఖపట్నం పోర్ట్ మరియు స్థానిక నేతల సహకారముతో అన్ని మౌలిక వసతులతో కూడిన సాటిలైట్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేసిన యెడల ఆ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆ ప్రాంతం కూడా చాల అభివృద్ధి చెందుతుందని కోరారు. ప్యాసింజర్ రైళ్లను సాటిలైట్ స్టేషన్ వరకు పొడిగించాలని, దక్షిణ నియోజకవర్గంలో రైల్వే పరిసర ప్రాంతాలు నిరుపయోగముగా ఉన్నందున అక్కడ ఉన్న రైల్వే ట్రాక్ లపైనా మరియు ఆపివుంచిన కోచ్ లలో సమీప మురికివాడ ప్రాంతాల యువకులు మాదకద్రవ్యాలను వినియోగిస్తూ ఎన్నో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. దీనివలన అక్కడ నివసిస్తున్న ప్రజలు చాల ఇబ్బందులకు గురి అగుచున్నారు. కావున ప్రజల భద్రత దృష్ట్యా ఈ ప్రాంతంలో రైల్వే రక్షణ దళం లేదా జీఆర్పీ సిబ్బందిని వెంటనే మోహరించాలని కోరారు. ఈ రైల్వే ఆస్తి చుట్టూ ఉన్న సరిహద్దు గోడ బాగా పాడైపోయి విరిగిపోయినది, దీనివలన అనధికార వ్యక్తులు సులభంగా చొరబడి ఆ ప్రాంతములో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారు, ముఖ్యంగా చిలకపేట ప్రాంతంలో సరిహద్దు గోడను పునర్నిర్మించాలని కోరారు. అతిక్రమణదారులను నిరోధించడానికి హెచ్చరిక బోర్డులు, ప్రాంగణం చుట్టూ వీధి దీపాల ఏర్పాటు మరియు సురక్షితమైన ప్రవేశ ద్వారం కూడా ఏర్పాటు చేయాలని కోరారు. జ్ఞానాపురంలో ౦ల్వేస్టేషన్‌కు అతి సమీపములో నున్న ఎర్నిమాంబ దేవాలయమునకు సుదూర ప్రాంతముల నుండి భక్తులు మొక్కులు చెల్లించుకోవటానికి వస్తున్నందున అక్కడ చాలినంత స్థలము లేనందున భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు కావున భక్తుల సౌకర్యార్ధము గుడికి సమీపాన ఉన్న రైల్వే శాఖకు చెందిన కొంచము స్థలమును దేవాలయమునకు డొనేట్ చేయాలని కోరారు. విశాఖపట్నం రైల్వేస్టేషన్ పరిసరాలలో తగిన భద్రత లోకపోవటం వలన ఆ ప్రాంతము అంతా గంజాయి మూకలు మరియు ఆకతాయిలు ఆక్రమించి అనేక చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు, దొంగతనాలకు పాల్పడుతూ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నందున తక్షణమే అక్కడ తగినంత భద్రతా సిబ్బంది ని ఏర్పాటు చేయాలని కోరారు. రైల్వే కల్యాణమండపం బుకింగులు ఆన్ లైన్ విధానములో జరుగుతున్నప్పటికీ దానిలో సిబ్బంది అనేక అవకతవకలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వచ్చుచున్నందున వాటిపై తగిన విచారణ జరిపి సరిచేయవలసినదిగా కోరారు. కళ్యాణమండపము నకు ప్రస్తుతము వసూలు చేస్తున్న అద్దె సామాన్యులకు అందుబాటులో లేనందున వారి సౌలభ్యము కొరకు అద్దెను తగ్గించాలని అన్నారు. విశాఖపట్నం రైల్వే జోన్ కార్యాలయములకు సంబంధించిన పనులు మరియు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. విశాఖపట్నం లో పెరిగిన జనాభాకు అనుగుణముగా విశాఖపట్నం మీదుగా ప్రయాణించే అన్ని రైళ్లలో రిజర్వేషన్ కోటా ను పెంపుదల చేయాలని, జ్ఞానాపురం అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వద్ద కాంపౌండ్ వాల్ లేకపోవడం వలన అక్కడ నిత్యం అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి , కావున తక్షణమే రక్షణ గోడ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారని చెప్పారు.రైల్వే స్టేషన్ వెనుక గేట్ జ్ఞానాపురం రోడ్స్ , ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలనీ మరియు తగిన సెక్యూరిటీని సిబ్బందిని ఏర్పాటు చేయాలనీ, స్థానికులకు రక్షణ కల్పించేందుకు ప్రహరీ గోడను చావులమదుం బ్రిడ్జి నుండి జనతా బజార్ వరకు నిర్మించాలని కోరారు. దక్షిణ నియోజకవర్గ ప్రజలు పొల్యూషన్ నుండి నివారణ పొందేందుకు విశాఖ పోర్ట్ ట్రస్ట్ నుండి రేకులు పెంచి తొందరగా ఏరోజుకు అరోజు కార్గోను క్లియర్ చేయవలసినదిగా కోరారు. పోర్ట్ అథారిటీ ఏరియాలలో ( జ్ఞానాపురం, చావులమదుము, అంబెద్కర్ స్టాట్యూ) తగిన సానిటరీ సిబ్బందిని నియమించాలని, పై అంశాలను పరిగణలో తీసుకొని వెంటనే పరిష్కరించాలని కోరారు.

## కూటమి ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 5, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అంటే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసే ప్రభుత్వం అని విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఆయన ఈరోజు విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని 48వ మరియు 49వ వార్డులలో "సుపరిపాలనకు తొలి అడుగు" కార్యక్రమంలో ఇంటింటికీ తిరుగుతూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి ఇంటా ప్రజలందరూ ఒకటే మాట అంటున్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధిని ఒక వైపు, సంక్షేమాన్ని మరోవైపు సమతుల్యంగా ముందుకు తీసుకెళుతోంది. ఇది నిజమైన ప్రజా పాలనకు ఉదాహరణ" అని అన్నారు. అలానే ఇటీవల విజయవంతంగా నిర్వహించిన "తల్లికి వందనం" కార్యక్రమం ప్రజల మద్దతుతో ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా నిమగ్నమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు గండి బాబ్జీ, వార్డు నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు విశేషంగా హాజరయ్యారు.

## మాధవ్‌కు ప్రముఖుల అభినందనల వెల్లువ

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 5, ప్రభాతవార్త

రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్‌కు శనివారం ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఆత్మీయ అభినందనలు అందచేసిన వారిలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.భరత్, బీజేపీ శాసనసభ పక్ష నేత పి.విష్ణుకుమార్ రాజు, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పల్లా. శ్రీనివాస్, ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ మూర్తి, పి.గణబాబు, పంచకర్ల రమేష్ బాబు, మాజీ ఎంఎల్ఏలు, దాడి వీరభద్రరావు, పీలా గోవింద్, ఎంఎల్.సి పాకలపాటి రఘు వర్మ, తదితర నాయకులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
RACPC-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

**స్వాధీనత ప్రకటన U/S 13(4)**
(రూల్–8(1) ప్రకారం) (చర/స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: శ్రీ బొండపల్లి వెంకటరాజ శ్రీహర్ష (ఋణగ్రహీత),** తండ్రి : శ్రీ బి. శ్రీనివాసరావు, డి.నెం. 50–16–13, వైపిఆర్ గోల్డ్ ప్యాలెస్, ఫ్లాట్ నెం.203, రాజేంద్ర నగర్, సీతమ్మపేట, విశాఖపట్నం – 530016. **శ్రీ బొండపల్లి శ్రీనివాసరావు (సహ–ఋణగ్రహీత),** తండ్రి : శ్రీ దాసు, డి.నెం.50–16–13, వైపిఆర్ గోల్డ్ ప్యాలెస్, ఫ్లాట్ నెం.203, రాజేంద్ర నగర్, సీతమ్మపేట, విశాఖపట్నం – 530016. **శ్రీమతి యెల్లేటి భాగ్య వెంకట శ్రీదేవి (హామీదారు),** భర్త : శ్రీ బి. శ్రీనివాసరావు, డి.నెం.50–16–13, వైపిఆర్ గోల్డ్ ప్యాలెస్, ఫ్లాట్ నెం.203, రాజేంద్ర నగర్, సీతమ్మపేట, విశాఖపట్నం – 530016 **(Term Loan A/c No. 37980777373)** వారు **తేది. 29-04-2025** నాటికి **రూ.1,02,02,441/-** (అక్షరాల ఒక కోటి రెండు లక్షల రెండు వేల నాలుగు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది.30-04-2025** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.29-04-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది. (తదుపరి జమలు చెల్లించినచో తీసివేయబడును)

ఋణగ్రహీత/హామీదారు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది. 01-07-2025న స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.29-04-2025** నాటికి **రూ.1,02,02,441/-** (అక్షరాల ఒక కోటి రెండు లక్షల రెండు వేల నాలుగు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది.30-04-2025** నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికీ హెచ్చరించడమైనది. (తదుపరి జమలు చెల్లించినచో తీసివేయబడును)

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతల తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**షెడ్యూలు–ఏ:** విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం జాయింట్ సబ్ రిజిస్ట్రార్స్ ఆఫీస్, రేసపువానిపాలెం గ్రామం, రాజేంద్ర నగర్ ఏరియా, సీతమ్మపేట వద్ద ప్లాట్ నెం.36గా ఆమోదం పొందిన టి.పి.నెం.137/63 లే అవుట్, ప్రస్తుత వార్డు నెం.13, పాత వార్డు నెం.27, సర్వే నెం.33/2, పట్టా నెం.11, డోర్ నెం.50–16–13 లోని 446 చ॥గ॥లు లేదా 372.915 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 188 చ॥గ॥లు లేదా 157.19 చ॥మీ॥ల విస్తీర్ణం గల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల ఆస్తి. **ఆస్తికి హద్దులు: తూర్పు :** 30 అ॥ల వెడల్పు గల మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** 30 అ॥ల వెడల్పు గల మున్సిపల్ రోడ్డు, **పడమర :** ఫ్లాట్ నెం.44, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.35. **కొలతలు : తూర్పు వైపు :** 63.50 అ॥లు లేదా 19.35 మీ॥లు, **దక్షిణం వైపు :** 78.00 అ॥లు లేదా 23.78 మీ॥లు, **పడమర వైపు :** 45.00 అ॥లు లేదా 13.72 మీ॥లు, **ఉత్తరం వైపు :** 70.00 అ॥లు లేదా 21.34 మీ॥లు.,

**ఐటమ్ నెం.1:** మొత్తం 446 చ॥గ॥లు లేదా 372.915 చ॥మీ॥ల విస్తీర్ణంలో 188 చ॥గ॥లు లేదా 157.19 చ॥మీ॥ల మొత్తంలో 36 చ॥గ॥లు లేదా 30.10 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల వై.పి.ఆర్ గోల్డ్ ప్యాలెస్ రెండవ అంతస్తు నందు 900 చ॥అ॥ల విస్తీర్ణంతో మరియు క్రింది అంతస్తు నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రదేశంతో గల నివాస యూనిట్ నెం.201. **నివాస యూనిట్ నెం.201కు హద్దులు: తూర్పు :** ఓపెన్ స్పేస్, **దక్షిణం :** నివాస యూనిట్ నెం.202, **పడమర :** కామన్ కారిడార్ మరియు లిఫ్ట్, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్.

**ఐటమ్ నెం.2:** మొత్తం 446 చ॥గ॥లు లేదా 372.915 చ॥మీ॥ల విస్తీర్ణంలో 188 చ॥గ॥లు లేదా 157.19 చ॥మీ॥ల మొత్తంలో 36 చ॥గ॥లు లేదా 30.10 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల వై.పి.ఆర్ గోల్డ్ ప్యాలెస్ రెండవ అంతస్తు నందు 900 చ॥అ॥ల విస్తీర్ణంతో మరియు క్రింది అంతస్తు నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రదేశంతో గల నివాస యూనిట్ నెం.202. **నివాస యూనిట్ నెం.202కు హద్దులు: తూర్పు :** ఓపెన్ స్పేస్, **దక్షిణం :** ఓపెన్ స్పేస్, **పడమర :** మెట్లు మరియు కామన్ కారిడార్, **ఉత్తరం :** నివాస యూనిట్ నెం.201.

**ఐటమ్ నెం.3:** మొత్తం 446 చ॥గ॥లు లేదా 372.915 చ॥మీ॥ల విస్తీర్ణంలో 188 చ॥గ॥లు లేదా 157.19 చ॥మీ॥ల మొత్తంలో 41 చ॥గ॥లు లేదా 34.28 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల వై.పి.ఆర్ గోల్డ్ ప్యాలెస్ రెండవ అంతస్తు నందు 900 చ॥అ॥ల విస్తీర్ణంతో మరియు క్రింది అంతస్తు నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రదేశంతో గల నివాస యూనిట్ నెం.203. **నివాస యూనిట్ నెం.203కు హద్దులు: తూర్పు :** మెట్లు మరియు కామన్ కారిడార్, **దక్షిణం :** ఓపెన్ స్పేస్, **పడమర :** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** నివాస యూనిట్ నెం.204.

**(రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.4606/2007, తేది.26.10.2007 ప్రకారం)**

తేది : **01-07-2025** — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC - 1 బ్రాంచ్



**బ్యాంక్ ఆఫ్ బరోడా** Bank of Baroda
ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్
10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (అం.ప్ర). ఫోన్: 0891-2576003

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.**

వీరికి,

ఋణగ్రహీత: **1.** మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఇన్‌ఫ్రాటెక్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్స్, డి.నెం.4–26–20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్–520001, **2. కుమారి. జగుపిల్ల సాయి సిరి లాస్య (పార్టనర్ & తనఖాదారు),** తండ్రి : జగుపిల్ల వెంకటేశ్వరరావు, డి.నెం.4–26–20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్–520001, **3. కుమారి. జగుపిల్ల దూండి ప్రియ (పార్టనర్ & తనఖాదారు),** తండ్రి : శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు రావు, డి.నెం.4–26–20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్–520001, **4. శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు (పార్టనర్),** తండ్రి: పోతన్న, డి.నెం.4–26–20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్–520001, **5. కుమారి. జగుపిల్ల సాయి సిరి లాస్య (హామీదారు),** తండ్రి : జగుపిల్ల వెంకటేశ్వరరావు, డి.నెం.4–26–20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్–520001, **6. కుమారి. జగుపిల్ల దూండి ప్రియ (హామీదారు),** తండ్రి : శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు రావు, డి.నెం.4–26–20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్–520001, **7. శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు (హామీదారు),** తండ్రి: పోతన్న, డి.నెం.4–26–20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్–520001, **8. శ్రీమతి జగుపిల్ల ఉమామహేశ్వరి (హామీదారు),** భర్త : జగుపిల్ల వెంకటేశ్వరరావు, డి.నెం.4–26–20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్–520001, **9. శ్రీ పిల్లా సింహాచలం (హామీదారు),** తండ్రి: పిల్లా రాంబాబు, డి.నెం.9–68–22, కాటన్ ఫ్యాక్టరీ, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్–520001, **10. శ్రీమతి పిల్లా సత్యవతి (హామీదారు),** భర్త: పిల్లా సింహాచలం, డి.నెం.9–68–22, కాటన్ ఫ్యాక్టరీ, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్–520001, **11. శ్రీ సోమనాథ్ నాగోతి (హామీదారు & తనఖాదారు),** తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం.6–21–24, కె.టి.రోడ్డు, టైలర్ పేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్–520009, **12. శ్రీ నాగోతి అశోక్ కుమార్ (హామీదారు & తనఖాదారు),** తండ్రి: లేటు శ్రీ రామమూర్తి, 15–7–37/ఏ, ఇస్మాయిల్ వీధి, రామకృష్ణ పేట, కాకినాడ రూరల్, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్–533001, **13. శ్రీ నాగోతి వెంకట నాగేశ్వరరావు (హామీదారు & తనఖాదారు),** తండ్రి: నాగోతి ఆంజనేయ దాస్, డి.నెం.1–3–26–11ఏ, పార్థసారధి వీధి, విద్యాధరపురం, కామకోటినగర్, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్–520012, **14. శ్రీ నాగోతి సీతారామాంజనేయులు (హామీదారు & తనఖాదారు),** తండ్రి : నాగ నరసింహరావు, డి.నెం.11–148/1, శ్రమశక్తి నగర్, శారదా పీఠం ఎదురుగా, చినముషిడివాడ, వార్డు నెం.70, పెందుర్తి, సుజాతనగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ –531173, **15. శ్రీ నాగోతి పాండురంగారావు (హామీదారు & తనఖాదారు),** తండ్రి: నాగోతి ఆంజనేయదాస్, డి.నెం.9–3–30, బ్రాహ్మణ వీధి, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్–520001.

**డియర్ సర్/మేడమ్,**

బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి **ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఇన్‌ఫ్రాటెక్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్స్ : 1. కుమారి. జగుపిల్ల సాయి సిరి లాస్య, తండ్రి : జగుపిల్ల వెంకటేశ్వరరావు, 2. కుమారి. జగుపిల్ల దూండి ప్రియ, తండ్రి : శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు రావు, 3. శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు, తండ్రి: పోతన్న మరియు హామీదారులు** చెల్లించవలసిన బకాయి **తేది.31.03.2021** నాటికి **రూ.3,56,87,042/-** (అక్షరాల మూడు కోట్ల యాభై ఆరు లక్షల ఎనభై ఏడు వేల నలభై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.01-04-2021** నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా **(తేది. 01.04.2021 నుండి ఏవైనా చెల్లింపులు ఉన్నచో తీసివేయబడును)** చెల్లించమని కోరుతూ **తేది.06.04.2021న** డిమాండ్ నోటీసు జారీ చేసినారు.

ఆ తరువాత, అధీకృత అధికారి సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం **ది.08.11.2021** న సెక్యూర్డు ఆస్తులను **లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు మరియు సదరు చట్టం క్రింద తేది.12.11.2021న స్వాధీనత నోటీసును సాక్షి (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీషు) దినపత్రికలలో ప్రచురించినారు.**

కావున సబ్జెక్ట్ చట్టంలోని నిబంధనలు మరియు దాని క్రింద రూపొందించిన నియమాల ప్రకారం, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద అమ్మకానికి ముందు మొత్తం బాధ్యతను నిర్వర్తించడానికి ఈ 30 రోజుల నోటీసును నేను అందిస్తున్నాను.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా **తేది.31.03.2021** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.3,56,87,042/-** (అక్షరాల మూడు కోట్ల యాభై ఆరు లక్షల ఎనభై ఏడు వేల నలభై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.01-04-2021** నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా **(తేది. 01.04.2021 నుండి ఏవైనా చెల్లింపులు ఉన్నచో తీసివేయబడును)** చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న దిగువ చెప్పబడిన ఆస్తిని విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, క్రింది పద్ధతుల్లో దేనినైనా అనుసరించడం ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఏ) ఇలాంటి భద్రతా ఆస్తులతో వ్యవహరించే వ్యక్తుల నుండి లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఈ–వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

**స్థిరాస్తి వివరములు:**

సమాన తనఖాలో గల కృష్ణా జిల్లా, డీఆర్‌ఓ, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, లంబాడిపేట, విద్యాధరపురం గ్రామ పోర్షన్, బ్లాకు నెం.16, ప్రస్తుత రెవెన్యూ వార్డు నెం.13, మున్సిపల్ వార్డు నెం.5/బి, ఎన్‌టిఎస్ నెం.29, అసెస్‌మెంట్ నెం.3845బి మరియు 3845సి, కొత్త అసెస్‌మెంట్ నెం.40857 మరియు 40858, ఆర్.ఎస్.నెం.40ఏ/1బిలో 484 చ॥గ॥ల విస్తీర్ణంలో డి. నెం.4–1–133తో గల ఆర్‌సిసి ఖాళీ నివాస స్థలం 1) కుమారి జగుపిల్ల దూండి ప్రియ మరియు 2) కుమారి జగుపిల్ల సాయి శ్రీ లాస్య గార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** లింగుపల్లి రామకృష్ణ గారి ఆస్తి, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** ఆళ్ళ రామస్వామి గారి ఆస్తి, **ఉత్తరం:** 30.0 అ॥ల వెడల్పు రోడ్డు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

తేది : **26-06-2025** — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్, విశాఖపట్నం

## నిషేధిత మందుల విక్రయ దుకాణంపై దాడి



గోపాలపట్నం, జూలై 5, ప్రభాతవార్త

నిషేధిత మందులను విక్రయిస్తున్న దుకాణం పై శనివారం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి చర్యలు చేపట్టారు. స్థానిక ప్రధాన చౌరస్తా వద్ద సాయి తేజస్విని మెడికల్ షాప్‌లో ఉత్ప్రేరకాన్ని కలిగించే నిషేధిత మందులను విక్రయిస్తున్నారన్న సమాచారాన్ని అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు డ్రగ్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావుతో కలిసి దాడి చేసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో నిర్వహణదారుడు నిషేధిత మందులను విక్రయిస్తున్నాడని నిర్ధారణ చేసుకొని చర్యలు చేపట్టారు. దుకాణదారుడు లైసెన్సును సీజ్ చేయడంతో పాటు సదరు మందులు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ పోలీసులు హెచ్చరించారు.

## శ్రమైక జీవికి సత్కారం



గోపాలపట్నం, జూలై 5, ప్రభాతవార్త

జీతంతో పాటు "గీతం"మీద ఆసక్తి చూపుతూ విధులు నిర్వహిస్తున్న నేటి రోజుల్లో కంటి చూపును పాక్షికంగా కోల్పోయినప్పటికీ స్వచ్ఛందంగా సేవలందిస్తున్న శ్రమైక జీవిని 93వ వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా శనివారం సత్కరించారు. మహా విశాఖ నగరపాలక సంస్థలో కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న దమ్ము శ్రీనివాసరావు గతంలో చూపును పాక్షికంగా కోల్పోయాడు. సాటి సిబ్బంది అవకతవకలపై గొంతెత్తినందుకుగాను శ్రీను పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి గాయపరిచిన కారణంగా ఒక కన్ను కోల్పోయాడు. అయితే శ్రీనివాసరావు విధుల్లో మాత్రం నిరంతరం నిజాయితీగా ఉంటూ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉంటాడు. ప్రస్తుతం ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, హెల్మెట్ ధారణ వలన కలిగే ప్రయోజనాలు, సింహాచలం గిరిప్రదక్షిణ సమయంలో భక్తులు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై సొంతగా మైక్రోఫోన్ ఏర్పాటు చేసుకొని ప్రచారం చేస్తున్నాడు. దీనిని గుర్తించిన కార్పొరేటర్ కన్నా అభినందించడంతోపాటు 2000 రూపాయల నగదు పారితోషకాన్ని అందజేశాడు.

## అంగన్వాడీలకు సామాగ్రి అందజేత



గోపాలపట్నం, జూలై 5, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని అంగన్వాడి కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే పి గణబాబు శనివారం సామాగ్రి అందించారు. ఇండక్షన్ స్టవ్లు, పాత్రలు అలాగే ప్రీస్కూల్ విద్యార్థులకు తెలుగు ఇంగ్లీషు, మ్యాథ్స్ వర్క్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిడిపిఓ అర్బన్ కే నీలిమ, ఏసీ డిపిఓ జి సరిత, సూపర్వైజర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 62వ వార్డులో మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ



గాజువాక,జూలై 5, ప్రభాతవార్త

జీవీఎంసీ 62వ వార్డులో మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.గణబాబు ప్రారంభించారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో (బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్,ఇ డబల్యూ ఎస్ సహకారంతో సుమారు 50 మందికి రెండు బ్యాచ్ల శిక్షణ కార్యక్రమాన్ని పారిశ్రామిక ప్రాంతం 62వ వార్డు గుడివాడఅప్పన్న కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వం విప్ విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్.నాయుడు (గణబాబు) హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో మహిళలు స్వయం ఉపాధి, నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇక్కడ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్, స్టిచింగ్ మిషన్ ఇచ్చి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. 61,62,63 వార్డులకు సంబంధించిన మహిళలకు శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం శిక్షణార్థులకు టైలరింగ్కు అవసరమైన మెటీరియల్ను అందజేశారు. 62వ వార్డు అధ్యక్షులు మజ్జి మాలినాయుడు, ఎస్.సి సెల్ అధికార ప్రతినిధి నీలాపు జోజి, నాయకులు చంద్రశేఖర్, నర్సింగారావ్, శ్రీధర్, గంగాధర్, శ్రీను, కనకరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విమ్స్ అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : విశాఖ ఎంపీ శ్రీ భరత్



ఆరిలోవ,జులై 5, ప్రభాతవార్త

విమ్స్ ఆస్పత్రి అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని విశాఖ ఎంపీ శ్రీ భరత్ అన్నారు. ఈ మేరకు శనివారం విమ్స్ ఆస్పత్రి ప్రాంగణంలో దివిస్ లేబరేటరీ సహకారంతో సదరం సెంటర్, మూడు ఆర్వో ప్లాంట్‌లో, తలసేమియా వార్డు, లిఫ్టును ఏర్పాటు చేసి ఎంపీ శ్రీ భరత్, స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ విస్తరణ పరంగా కేజీహెచ్ ఆసుపత్రి చాలా చిన్నదని, విమ్స్ ఆస్పత్రిని విస్తరణ చేసేందుకు వీలైనంత స్థలం అందుబాటులో ఉందని, విమ్స్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని , ఆసుపత్రికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు మానవ వనరులను సమకూర్చడం జరుగుతుందన్నారు. నగరంలోని దివ్యాంగులకు సదరం పత్రాలు జారీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డిఆర్సి మీటింగ్‌లో చర్చలు జరపడం జరిగిందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వ స్పందించి విమ్స్ హాస్పిటల్‌లో 30 స్లాట్లతో సదరు క్యాంపులో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో వారానికి ఒకరోజు మాత్రమే సదరం క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని, భవిష్యత్తులో వారానికి రెండు రోజుల క్యాంపులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విమ్స్ అభివృద్ధికి డైరెక్టర్ రాంబాబు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. భవిష్యత్‌లో మంచి కోసం కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాలతో ఆసుపత్రులను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ కె రాంబాబు, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, దివిస్ లేబరేటరీ జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు, మేనేజర్ డి.సురేష్ కుమార్, 10వ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, 13వ కార్పొరేటర్ కెల్లా సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



గాజువాక,జూలై 5,ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతం 62వ వార్డు దుర్గానగర్ గౌరమ్మ వారి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి జి వి ఆర్ నాయుడు (గణబాబు) విచ్చేసి వైద్య శిబిరాన్ని సందర్శించి అనుభవజ్ఞులైన నేత్రాలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించడమే కాకుండా ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తున్న శంకర్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీహరిపురం ఎఫ్ఆర్‌యు ఆసుపత్రి ఫీజులు ప్రజలకు అందుబాటులో ఉంచండి

### -జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

శ్రీహరిపురం ఎఫ్ఆర్‌యు ఆసుపత్రి ఫీజులు ప్రజలకు అందుబాటులో ఉంచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో కోరమండల్ ఫెర్టిలైజర్స్, ఏఎంజి ఫౌండేషన్ ప్రతినిధులతో శ్రీహరిపురం ఎఫ్ఆర్ యు ఆసుపత్రిని సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి పరుస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధి విధానాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ శ్రీహరిపురం ఎఫ్ ఆర్ యు ఆసుపత్రిని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ తో కోరమండల్ ఫెర్టిలైజర్స్, ఏ ఎం జి ఫౌండేషన్ వారు నిర్వహించేందుకు ఆసక్తితో ముందుకు రావడం సంతోషదాయకమని, ప్రజలకు వైద్య సేవలను అందుబాటులో ఉండేలా తక్కువ ఫీజులు వసూలు చేయాలని, వారికి శ్రీహరిపురం ఎఫ్ ఆర్ యు ఆసుపత్రి నిర్వహణపై కొన్ని ప్రతిపాదనలను సూచించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. కమిషనర్ సూచనలపై ఏఎంజి ప్రతినిధులు వారి ఉన్నతాధికారులతో చర్చించి త్వరలోనే విషయాన్ని మరల తెలియపరుస్తామని కమిషనర్ కు తెలిపారు. ఎఫ్ ఆర్ యు ఆసుపత్రి కి సంబంధించిన అంశాలపై గతంలో కొన్నిట్లో చర్చించడానికి దానికి అనుగుణంగా ప్రజలకు ఎఫ్ ఆర్ యు సెంటర్ లీజు అగ్రిమెంట్, ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవల యొక్క ఫీజుల వసూలు, మెరుగైన వైద్య సేవలు తదితర అంశాలపై చర్చించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

## 'తొలిఅడుగు' కార్యక్రమానికి విశేష స్పందన



జగదాంబ, జులై 5, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తొలిడుగు – డోర్ టూ డోర్' కార్యక్రమం క్రమంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిస్పందన సొంతం చేసుకుంటోంది. 55వ వార్డు బూత్ నెం–62 పరిధిలో ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. వార్డు కార్పొరేటర్ అభ్యర్థి, ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత, బూత్ కన్వీనర్లు, కె.ఎస్.ఎస్ సభ్యులు కార్యాచరణలో చురుకుగా పాల్గొన్నారు. ప్రజల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పథకాల వివరాలు, ప్రజల అభిప్రాయాలు నమోదు చేయడం, సమస్యలు స్వయంగా తెలుసుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల స్థాయి నుంచి ప్రభుత్వానికి సమాచార రవాణాకు వారధిగా ఈ కార్యక్రమం వేదిక అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. జె.ప్రకాష్ పి.చంద్రరావు, డి.శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో 'సుపరిపాలన తొలి అడుగు'



ఆరిలోవ, జూలై 5, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు స్థానిక 11వ వార్డు స్వామి వివేకానంద కాలనీలో శనివారం వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు ఆధ్వర్యంలో 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు అడిగి తెలుసుకుని ప్రతి ఇంటికి కరపత్రాలను పంచి ప్రజలు సమస్యలను సెల్ యాప్ ద్వారా నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సిహెచ్ ఆదినారాయణ రాజు, గౌరు నాయుడు, కొల్లి ఎర్రజీరావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంపకంలో నిర్లక్ష్యం చేసిన ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బందిపై ఎంపీపీ మండిపాటు



పద్మనాభం, జూలై 5, ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాలలో నెల కిందట వేసిన పలు రకాల మొక్కలను సంరక్షించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎంపీపీ కె.రాంబాబు, ఎండిఒ కె.విజయకుమార్ ఉపాధి హామీ పథకం సిబ్బందిపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. శనివారం సమావేశ మందిరంలో అధికారులు ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వేసిన మొక్కలకు ఎక్కడా కూడా సంరక్షణ చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బాకురపాలెం నుండి ముకుందపాలెం వరకు ఉన్న రోడ్డులో పడిన గోతులను పూడ్చాలని ఎంపీపీ ఆర్ అండ్ బి శాఖ అధికారులను కోరారు. లక్షలాది రూపాయలతో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని గందవరం సర్పంచ మురళీరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి ఆకస్మికంగా పారిశుద్ధ్య పనులు పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

నగరంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణలో అలసత్వం వహించరాదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం అర్ధరాత్రి ఆయన రామ టాకీస్, సౌత్ జైల్ రోడ్డు, సిరిపురం, పాండురంగాపురం, హార్బర్ పార్క్ రోడ్డు తదితర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను, 15వ ప్యాకేజీ రాత్రి పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగాతనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగర సుందరీకరణలో భాగంగా నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహించరాదని ప్రజారోగ్య అధికారులను, పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. పోర్టు రోడ్డు పాండురంగాపురంల తదితర ప్రాంతాలలో పారిశుద్ధ కార్మికుల ఏ ఏ ప్రదేశాలలో ఎంతమంది కార్మికులు విధులను నిర్వహిస్తున్నారో వారి విధి విధానాలను పరిశీలించారు. సౌత్ చైల్డ్ రోడ్డు మార్గంలో 15వ ప్యాకేజీ రాత్రి పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసి ,పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ నిత్యం రోడ్లపై, ఫుట్పాతలపై వ్యర్థాలు లేకుండా పరిశుభ్రపరిచి నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని వారికి సూచించారు. నగరంలో ప్రతి రోడ్డులో వ్యర్థాలు లేకుండా శుభ్ర పరిచి వెనువెంటనే వాటిని డంపింగ్ యార్డ్‌కు తరలించాలని అధికారులను ఆదేశించారు.

## 2వ జోన్‌లోని పలు వార్డులలో సోమవారం తాగునీటికి అంతరాయం

విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

జి.వి.ఎం.సి టి.ఎస్.ఆర్ నుండి కొమ్మాది పంపింగ్ మెయిన్ లైన్ హెల్త్ సిటీ దగ్గర కేర్ హాస్పిటల్ వద్ద మెయిన్ లైన్ 300 వాల్వ్, 200 వాల్వ్ యొక్క చెక్ నట్స్ లీకేజీ కారణంగా వాటి యొక్క మరమ్మతుల చేయు నిమిత్తం జులై 7 సోమవారం తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వహక ఇంజనీరు సుధాకర్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జోన్–2 పరిధిలో 10వ వార్డ్ లోని వెటర్నరీ కాలనీ, రాజీవ్ నగర్, ఇందిరాగాంధీ నగర్, ఆదర్శ నగర్, సుందర్ నగర్, వివేకానంద నగర్, నాగేశ్వరరావు పేట, రామాలయం వీధి, రవీందర్ నగర్, ఎస్ఐజి నగర్, బిఎస్ఆర్ నగర్. 11వ వార్డు కైలాస్ నగర్, డ్రైవర్స్ కాలనీ, శివాలయం వీధి, టీఎస్సి పాయింట్, శ్రీరామ్నగర్, గాంధీ నగర్, బాలాజీ నగర్, ముస్తఫా కాలని, వికలాంగుల కాలనీ, అన్నా నగర్, తోట గరువు, సుందరయ్య నగర్, పాత ఆరిలోన, పార్వతి నగర్. 12వ వార్డులో లీలా సుందర్ నగర్, హిందీ కాలేజీ రోడ్, నెహ్రూ నగర్, గణబాబు నగర్, పెద్దగదిలి శివాలయం వీధి, పెద్ద గదిలి పోస్ట్ ఆఫీస్ వీధి, పెద్దగదిలి రామాలయం వీధి, పెద్దగదిలి అంబేద్కర్ కాలనీ, పెద్దగదిరి పోలమ్మ టెంపుల్, వినాయకుడి నగర్, సాలిపేట, చిన్న గదిలి, సంతపాలెం, రామలక్ష్మీపురం, నేతాజీ నగర్, న్యూ శాంతినగర్ సంబంధించిన మొత్తము ప్రాంతములకు నీటి సరఫరా అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కావున ప్రజలకు త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచినీటి సరఫరా విభాగం, జి.వి.ఎం.సి. వారికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమీషనరు వారి తరపున కోరుచూ, అత్యవసరం అయిన ప్రదేశములలో నీటి ట్యాంకర్లు ద్వారా ప్రజలకు నీటిసరఫరా చేయబడుతుందని కార్యనిర్వహక ఇంజనీరు తెలియజేశారు.

## బదిలీపై వెళ్లిన గ్రామ కార్యదర్శులను సన్మానించిన ఎంపీపీ


పద్మనాభం, జూలై 5, ప్రభాతవార్త



మండలంలో రేవిడి, కొవ్వాడ, కృష్ణాపురం, గ్రామ సచివాలయ కార్యదర్శులుగా ప్రజలకు విశేషమైన సేవలందించి ఇటీవల వేరే మండలాల కు బదిలీ అయిన కార్యదర్శులను శనివారం మండల కార్యాలయంలో ఎంపీపీ కె.రాంబాబు, ఎండిఒ విజయకుమార్, ఎంపిటీసీలు, సర్పంచులు శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. పాంచాయితీ విస్తరణ అధికారిని మీనాకుమారి, నాయకులు సన్యాసినాయడు, గంగరాజు, సత్యనారాయణ, బంగారప్పడు, సర్పంచులు మురళీరాజు, కర్రి రమణ, చందక శ్రీను పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సు భవిష్యత్తులో అద్భుతాలను సృష్టిస్తుంది

గాజువాక, జూలై5, ప్రభాతవార్త




కృత్రిమ మేధస్సు భవిష్యత్తులో అద్భుతాలను సృష్టించనున్నదని సౌది అరేబియా లోని జజాన్ యూనివర్సిటీకి చెందిన సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ రాజకుమార్ మసీహ్ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో "మానవ, కృత్రిమ మేధస్సుల విప్లవాత్మక సహకారం" అనే అంశంపై నిర్వహించిన ప్రత్యేక సదస్సులో శనివారం ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ మానవ మేధస్సుతో కలసి కృత్రిమ మేధస్సు రాబోయే కాలంలో వివిధ వృత్తులలో పనితీరును మెరుగుపరుస్తుందని, తక్కువ సమయంలో ఖచ్చితమైన నిర్ణయాలను చేయడానికి ఉపయోగపడుతుందని, మానవ తప్పిదాలను తగ్గిస్తుందని అన్నారు. ముఖ్యంగా వైద్యరంగంలో రోగ నిర్ధారణలో, ఆరోగ్య నివేదికల విశ్లేషణలో, క్యాన్సర్ వంటి జబ్బుల ముందస్తు హెచ్చరికల్లో ఇది కీలక పాత్ర వహించనున్నదని అన్నారు. వైద్యరంగంతో పాటు విద్యారంగంలో, వ్యవసాయ, వ్యాపార, మార్కెటింగ్, రక్షణ రంగాలలో కూడా ఇది అద్భుతాలను సృష్టించనున్నదని అన్నారు. అయితే దీనిని బాధ్యతతో, నైతికంగా, పారదర్శకతతో వినియోగించాలని అన్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ లను ఘనంగా సత్కరించారు. సదస్సులో వైద్య నిపుణులు డాక్టర్ గ్లోరియా,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి,కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ క్యాస్లిన్, సదస్సు నిర్వాహకులు వై. ప్రేమలత, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వైసీపీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న 51వ వార్డు పార్టీ శ్రేణులు



మాధవధార, జూలై 5, ప్రభాతవార్త

ఋషికొండలో ఏ1 గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో విశాఖ జిల్లా వైసీపీ విస్తృతస్థాయి సమావేశం శనివారం జరిగింది.కార్యక్రమం వైయస్ఆర్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. సుమారుగా నాలుగు కార్లు మరియు 10 బైకులుతో హాజరయ్యారు. కార్యక్రమంలో 51వ వార్డు మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు,సీనియర్ మహిళా నాయకులు, సచివాలయం కన్వీనర్లు,బూత్ కన్వీనర్లు, ఉన్నారు.

## వ్యభిచార గృహంపై పెందుర్తి పోలీసుల దాడి

### ముగ్గురు అరెస్ట్



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుజాతనగర్ రత్నగిరి నగర్ కాలనీలో, ఒక ఇంటిని అద్దెకు తీసుకొని వ్యభిచార గృహంగా మార్చిన ఘటన వెలుగు చూసింది.బీసెట్టి ధనలక్ష్మి, ఆమె సహచరుడు వివేక్, తమను భార్యాభర్తలమని పేర్కొంటూ ఇంటిని అద్దెకు తీసుకొని, తమకు పరిచయమైన మహిళలను అక్కడకు తీసుకురాగా, వ్యభిచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సమాచారం అందుకున్న పెందుర్తి పోలీస్ స్టేషన్ సిఐ సతీష్ కుమార్ తన సిబ్బంది, సిటీ టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి సదరు ఇంటిపై దాడి నిర్వహించారు. ఈ మేరకు బీసెట్టి ధనలక్ష్మి, వివేక్ తో పాటు ఒక విటుడు, ఇద్దరు బాధిత మహిళలను పట్టుకొన్నారు. వారందరినీ రిమాండ్ కు తరలించారు. బాధిత మహిళల రక్షణకు తగు చర్యలు తీసుకున్నారు. ఎవరైనా ఇల్లు అద్దెకు తీసుకుంటే, తప్పకుండా వారి ఆధార్ కార్డు వంటి గుర్తింపు పత్రాలు తీసుకోవాలని ఈ సందర్భంగా సిఐ సతీష్ కుమార్ సూచించారు.. అద్దెదారులను గమనించాలన్నారు ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.. చట్ట విరుద్ధ కార్యకలాపాల కోసం ఉపయోగించిన ఇంటిని పూర్తిగా సీజ్ చేయవచ్చుననీ, కాబట్టి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు..ఎవరికైనా ఇలాంటివి కనిపించినా లేదా సమాచారం తెలిసినచో, దయచేసి పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నెంబరు 9440796039 కు సమాచారం ఇవ్వగలరన్నారు.

## 10న మెగా పేరెంట్ అండ్ టీచర్ మీటింగ్

### జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, జూలై 5, ప్రభాతవార్త

జిల్లాలో గల అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఈనెల 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించనున్నామని విశాఖ జిల్లా కలెక్టర్ ఎం ఎస్ హరేంధిర ప్రసాద్ వెల్లడిరచారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల వీసి హాలులో కలెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాంలో హెచ్ఆర్డి శాఖా మంత్రి ఆదేశాల ప్రకారం జిల్లాలో సుమారు 1385 ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12.35 గంటల వరకు జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇద్దరూ తప్పక మెగా పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రతి విద్యార్థి యెఉక్క అకాడమిక్ రికార్డ్, ట్రాక్ ఎలా ఉంది అనే విషయంపూ తల్లిదండ్రులతో చర్చించడం జరుగుతుందన్నారు. క్లాస్ రూమ్ లో పిల్లల యెఉక్క ప్రవర్తన ఎక్స్ట్రాకరికులర్ యాక్టివిటిస్ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పిటిఎమ్‌లో స్థానిక ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు ప్రముఖులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా తల్లికి వందనం పేరుతో విద్యార్థులు వారి తల్లిదండ్రులను సన్మానించడం జరుగుతుందన్నారు. గతంలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించిననాటినుంచి నేటి వరకు పాఠశాలలో జరిగిన అభివృద్ధి ఇతర కార్యక్రమాలపై, లోపాలపై చర్చించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో ఉత్తమ విద్యార్థులతో అదే విధంగా అతిధులతో కూడా ఉపన్యాసాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. ప్రధాన మంత్రి తలపెట్టిన తల్లి పేరుతో పాఠశాలల ఆవరణలో ఒక మెఉక్క నాటడం జరుగుతుందన్నారు. వివిధ కార్యక్రమాలు వుంటాయని , డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ద్వారా విద్యార్థులు తల్లిదండ్రులు వచ్చిన అతిధులు భోజనం చేస్తారని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యార్థులకు కిట్స్ ఆడిట్ పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే రోజున పాఠశాలతో జిల్లాలో ఉన్న 212 జూనియర్ కాలేజీలలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం




విశాఖపట్నం, జూలై5, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు ఇందు నిమిత్తం ఉమ్మడి విశాఖ జిల్లాలో 3 7 లోక్ అదాలత్ బెంచ్‌లను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్ ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు చిన్నంశెట్టి రాజు కక్ష్యదారులకు సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా విశాఖ జిల్లా కోర్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లోక్ అధాలత్ బెంచిలను కక్ష్యదారులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. కడపటి వార్తలు అందే సమయమునకు సివిల్ 291 క్రిమినల్ 9713, ఫ్రీ లిటిగియేషన్ 132 కేసులు రాజీ చెయ్యడం లో ఉమ్మడి విశాఖ జిల్లా రాష్ట్రములో 2వ స్థానంలో కొనసాగుతుంది. కేసులు రాజీ కాగా రాజీ మెఉత్తం దాదాపు 25కోట్లు గా ఉందని ఒక ప్రకటనలో తెలిపారు.

## వనమహోత్సవంలో భాగంగా ఏఐపిఎస్‌లో చెట్ల పెంపకం కార్యక్రమం





విశాఖపట్నం, జూలై5, ప్రభాతవార్త

వన మహోత్సవంలో 2025 లో భాగంగా అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల క్యాంపస్‌లో ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటండి భవిష్యత్తును పచ్చగా మార్చడం అనే థీమ్‌ను ప్రచారం చేస్తూ చెట్ల పెంపకం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించింది. ఈకార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.టి.రుషి నాయుడు నాయకత్వం వహించారు. వారు మెఉక్కలు నాటడంలో పచ్చని వాతావరణం కోసం విద్యార్థులను ప్రోత్సహించడంలో చురుకుగా పాల్గొన్నారు. ఏఐపిఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె పూర్ణనగరీ కూడా ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రభావవంతంగా చేయడంలో ఎన్ఎస్ఎస్ బృందం, స్వచ్ఛంధ సేవకుల కృషిని అభినందించారు. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పును ఎదుర్కొవడంలో అటవీకరణ యెఉక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ చొరవ లక్ష్యం అని అన్నారు.

## విశాఖ పంచాయతీ అభివృద్ధి సూచికపై అవగాహన సదస్సు

విశాఖపట్నం, జూలై5, ప్రభాతవార్త

విశాఖ జిల్లా ప్రజా ప్రజా పరిషత్ (జెడ్‌పిపి) సమావేశం మందిరంలో శనివారం పంచాయితీ అభివృద్ధి సూచిక (పిఏఐ) పై ఒక రోజు అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించబడిరది. ఈకార్యక్రమానికి విశాఖ జెడ్‌పి పి ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) పి నారాయణమూర్తి అధ్యక్షత వహించారు.కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, పంచాయితీ అభివృద్ధి సూచికలో పొందుపరిచిన 22సూచికలు, ముఖ్యంగా పిఏఐ లోని 9థీమ్‌లపై ప్రత్యేక దృష్టిని సారించాలని ఆయన కోరారు. అనంతరం డీపీఆర్‌సీ ప్రిన్సిపాల్ నాగాలక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ మీరందరూ పంచాయితీఅభివృద్ధి సూచిక గురించి పూర్తిగా తెలుసుకుని పంచాయితీరాజ్ జాతీయ అవార్డులను సాదించే దిశగా కృషి చేయాలి ఈ విషయంలో కష్టపడి పని చేయండి అని పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో డిప్యూటీ సీఈఒ కె రాజ్‌కుమార్ జిల్లా పంచాయితీ అధికారి (డీపీఓ) ఎంవి శ్రీనివాసరావు డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీపతి డీడబ్ల్యూఎంఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీపతి డీడబ్ల్యూఎంఏ పీడీ పూర్ణిమాదేవి, అనకాపల్లి ఉద్యానవన అధికారి ఎం ఎ రహీం, విశాఖ ఉద్యానవన అధికారిణి బి.శ్యామల, విశాఖ అనకాపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాయకరావుపేట డుంబ్రిగూడ, మాకవరపాలెం, ఎంపీడీఓలు, డిజిటల్ అసిస్టెంట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/5/2025 11:44 PM Page 1






## మత్స్యకారుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**- హోం మంత్రి అనితకు వినతి**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు సముద్రంలో ప్రమాదానికి గురై చనిపోయిన ఎర్రయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ టిడిపి మత్స్యకార నాయకులు శనివారం రాష్ట్ర హోం మంత్రి అనితమ్మకు వినతి పత్రం అందజేశారు. అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలంపూడిమాడక గ్రామానికి చెందిన. చోడిపల్లి ఎర్రయ్య చేపల వేట కోసం వేటకి వెళ్లిన సమయంలో వాళ్ల నడుపుతున్న బోటుకు కొమ్ముకోనముఅనే చేప పడడం. ఆ చేపను పట్టుకునే సమయంలో ఎర్రయ్య కాలుకు తాడు చిక్కుపడడంతో సముద్రంలోకి పడిపోవడం చనిపోయాడని మంత్రికి తెలియజేశారు. ఆ తాడుకు తగిలిన చేప బలంగా సముద్రం లోకి లాకు పోవడం జరిగిందని ఆ చేపతోపాటు చోడిపల్లి ఎర్రయ్య సముద్రలోపలకు వెళ్లిపోవడంతో గమనించిన తోటి మత్స్యకారులంతా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఆ వ్యక్తి మృతదేహం ఇప్పటికీ దొరకలేదని మంత్రి ఎదుట కన్నీరు పెట్టారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చోడిపల్లి ఎర్రయ్య కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతూ మరణ ధ్రువపత్రం ఇప్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి విపత్తుల శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత కి తెలియజేశారు. హోం మంత్రి అనితను కలిసిన వారిలోటిడిపి సీనియర్ నాయకులు బొంది కాశీ విశ్వనాథ్, గోసల తాతారావు, కారే కృష్ణ, పిక్కి రాంబాబు, గరికిన సింహాద్రి, వాసుపల్లి అడివిరాజు, వాసుపల్లి శివ, సిరిపల్లి అప్పలరాజు, కారే ధనరాజు తదితరులు ఉన్నారు.

## ఎస్..రాయవరం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా: "బొలిశెట్టి"

**- అట్టహాసంగా బాధ్యతలు స్వీకరణ.!**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండలాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలోకి నడిపించడమే నా ప్రధాన ధ్యేయమని ఎంపీపీగా ఎంపికై నూతనంగా బాధ్యతలు చేపట్టిన బొలిశెట్టి గోవిందు అన్నారు. వందలాది మంది కార్యకర్తలు నడుమ శనివారం బొలిశెట్టి గోవిందు ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎంపీపీగా కొనసాగిన లోవలక్ష్మి అనివార్య కారణాలవల్ల తన పదవికి రాజీనామా చేయడంతో ఇప్పటివరకు ఉపాధ్యక్షులుగా కొనసాగిన బొలిశెట్టి గోవిందు కు అవకాశం దక్కింది. ఆ మేరకు ఎంపీపీగా బాధ్యతలు చేపట్టడంతో పలువురు గోవిందం ఘనంగా సత్కరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో కీలకంగా ఉన్న బొలిశెట్టి గోవిందు ఎంపీపీగా బాధ్యతలు చేపట్టడంతో నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు కంబాల జోగులు అభినందించారు. ఆయనతోపాటు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ,పార్టీ మండల నాయకులు కొణతాల శ్రీనివాసరావు, జడ్పిటిసి కాకర దేవి, మధువర్మ తదితరులు సత్కరించిన వారిలో ఉన్నారు.

## బొలిశెట్టిని సత్కరించిన "వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎంపీపీగా ఎస్.రాయవరం మండలానికి బాధ్యతలు చేపట్టిన బొలిశెట్టి గోవిందును రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఘనంగా సత్కరించారు. ఆయన సత్కరించిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్ల గోవిందు, గంటా తిరుపతిరావు, తల్లా భార్గవ్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థులు సహాయం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్.రాయవరం మండలం పెద్ద గుమ్ములూరు పాఠశాలకు ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు రూ. 30,000 సహాయం అందజేశారు. మోడల్ ప్రాథమిక పాఠశాల పెదగుమ్ములూరు నందు కొన్ని సంవత్సరాలుగా పనిచేయని మోటార్ కారణంగా విద్యార్థులకు రన్నింగ్ వాటర్ లేని కారణంగా టాయిలెట్స్ నిర్వహణ సమస్య ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న వారు సహాయం అందజేశారు. స్థానికమైన ప్రధానోపాధ్యాయుడు వోడిశెట్టి సత్యనారాయణ పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారంతో 30000 రూపాయలతో బోర్ వెల్ బాగుచేయించి కొత్త మోటారు ఏర్పాటు చేయడం జరిగింది. సహాయసహకారాలు అందించిన వారిని అభినందించిన అచ్యుతరావు, అంబరీష్, కొప్పిశెట్టి శివ, బొడ్డ సత్తిబాబు, వరే రవి,సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు వెల్పూరి గంగరాజు, రాజారమేష్, సురేష్, గణేష్ పాఠశాల చైర్మన్ రమణ, పాఠశాల విద్యార్థులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## విప్లవ వీరుడు అల్లూరికి ఘనంగా నివాళులు...పూలతో అల్లూరి రూపం..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోడల్ ప్రైమరీ స్కూల్ పెదగుమ్ములూరులో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుధా మాధురి, మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం సీతారామరాజు చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించారు. అనంతరం సుధా మాధురి మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నుండి స్వాతంత్ర్యాన్ని సాధించడంలో సీతారామరాజు అలుపెరగని పోరాటం చేశారని, తన ప్రాణాన్ని పణంగా పెట్టి బ్రిటిష్ వారికి ఎదురెళ్లి పోరాడిన యోధుడని విద్యార్థులకు తెలియజేశారు. సీతారామరాజు జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని వల్లి కామేశ్వరి రూపు దిద్దిన బాల సీతారామరాజు విద్యార్థి సిద్దు గోపాల్ వేషధారణ గ్రామస్తులను, పాఠశాల బృందాన్ని ఆకట్టుకుంది.

## ఆరోగ్య భద్రత కోసం పరిశుభ్రత

**రాంబిల్లి ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి (డిపిఒ) సందీప్ గ్రామంలో పర్యటించారు. ఆరోగ్యంగా ఉండేందుకు పరిసరాలు పరిశుభ్రతగా ఉంచాలని, ప్రతి వీధిలో తిరుగుతూ దుర్గంధం వెదజల్లుతున్న మురుగును తొలగించాలని పంచాయతీ కార్యదర్శి అమ్మాజీని ఆదేశించారు. గ్రామంలో ఉన్న మంచినీటి పథకం, సంపద కేంద్రాన్ని సందర్శించారు. వర్షాలు కావడంతో మురుగు ప్రాంతాల్లో బ్లీచింగ్ జల్లించాలని చెప్పారు. మంచినీటి పథకాలు తరచూ క్లోరినేషన్ చేయాలని అధికారులకు ఆదేశించారు. నిసనిచే పరిసరాలను శుభ్రంగా ఉంచాలని గ్రామస్తులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి బివిఎస్ రాజు కూడా ఉన్నారు.

# ప్రజల సంక్షేమం కోసం ఆలోచించేదే కూటమి ప్రభుత్వం..







### - నాడునేడు పేరుతో దోచుకున్నారు: హోం మంత్రి "అనిత"

**నక్కపల్లి, ప్రభాతవార్త**

కూటమి పాలన పారదర్శ పాలనని,గత ప్రభుత్వంలో నాడు నేడు పేరుతో దోచుకున్నారని హోం మంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు . యస్ రాయవరం మండలం ధర్మవరం గ్రామంలో హోం మంత్రి వంగలపూడి అనిత కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు నేరుగా తెలుసుకునేందుకు వారిని కలుసుకునేందుకు వారితో కష్టసుఖాలు పంచుకునేందుకు శనివారం ఉదయం పర్యటించారు. ముందుగా గ్రామ పర్యటన లో భాగంగా మంత్రి అనిత దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గత ఏడేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు నేరుగా వివరించారు. మహిళలు అడుగ డుగున హారతులతో ఘన స్వాగతం పలికారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూ 8.40లక్షల నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. అనంతరం గ్రామస్థులతో ముఖా ముఖి కార్యక్రమంలో పాల్గొని వారి యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. ధర్మవరం గ్రామానికి చెందిన యువకుడు పల్లా అప్పలరాజు ఇటీవల రోడ్డుప్రమాదానికి గురికావడంతో అతన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. గుండె ఆపరేషన్ అనంతరం విశ్రాంతిలో ఉన్న టీడీపీ సీనియర్ నేత కలిగట్ల సూర్యనారాయణను కూడా పరామర్శించారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఇప్పుడు ఎన్నికల సమయం కాదని, ప్రజల యోగక్షేమాలు తెలుసుకోవటమే ధ్యేయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో సర్పంచ్‌లకు అధికారాలు లేవని, ధర్మవరంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని, చాలా వరకు పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. గంజాయిపై ఈగల్ ఉక్కుపాదం మోపుతుందని, గంజాయి కేసుల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో స్టీల్ ప్లాంట్, టాయ్ పరిశ్రమల ద్వారా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. ధర్మవరం గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి అనిత స్పష్టం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు అమల కంటి అబద్ధం నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వినోద్ రాజు, రాష్ట్ర యువ నాయకుడు గుర్రం రామకృష్ణ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నల్లల వెంకటరాజు, జిల్లా పార్టీ నాయకులు కోన అప్పలరాజు, పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జడ్పిటిసి కురం దాసు నూకరాజు, అల్లు నరసింహమూర్తితో పాటు పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ యువతకు కువైట్‌లో నిర్మాణ రంగ ఉద్యోగావకాశాలు

**చోడవరం, జూలై 5, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఓవర్సీస్ మాన్పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, థట్ రుయా వారి భాగస్వామ్యంతో కువైట్‌లోని నిర్మాణ రంగంలో నైపుణ్య ఉద్యోగాల కోసం అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల కార్యక్రమాన్ని ప్రారంభించాయనీ అనకాపల్లి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి గోవిందరావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రానికి చెందిన అనుభవజ్ఞులైన నిర్మాణ కార్మికులకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొన్నారు. "సిరామిక్ ఫ్లోరింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్ లేదా సీలింగ్ వర్క్స్‌లో ఐటిఐ,డిప్లొమా కలిగి ఉండి, 3-5 సంవత్సరాల అనుభవం ఉన్న 25 నుండి 50 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన పురుష అభ్యర్థుల నుండి 2 సంవత్సరాల కాంట్రాక్ట్ ఉద్యోగాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారూ నెలకు 200 నుండి 250వరకు కువైట్ దీనార్లు (సుమారుగా 56,000 నుండి 70,000 వరకు) జీతం ఉంటుందన్నారు. వీసా ప్రాసెసింగ్, విమాన టికెట్లు, వైద్య సదుపాయాలు, నివాసం వంటి ఏర్పాట్లను కంపెనీ వారు చెల్లిస్తారనీ, అభ్యర్థులు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, ఐటిఐ/ డిప్లొమా సర్టిఫికెట్, అనుభవం ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు హెచ్ టి టి పి ఎస్://నైపుణ్యం. జీవోవి. ఐఎన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. తమ బయోడేటాను స్కిల్ ఇంటర్నేషనల్ ఏపీ ఎస్ ఎస్ డిసి., ఐ ఎన్ కు మెయిల్ చేయవచ్చన్నారు. లేదా హెల్ప్‌లైన్ నెంబర్ 9988853335లో సంప్రదించవచ్చనీ, జూలై 12లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## డెక్కన్ కంపెనీలో మాక్ డ్రిల్

**పాయకరావుపేట రూరల్, జులై 5, ప్రభాతవార్త**





తెలంగాణ రాష్ట్రంలో సిగాచీ ఫార్మాలో ఇటీవల జరిగిన దుర్ఘటన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ ఆదేశాల మేరకు ఎమర్జెన్సీ స్పందనను పరీక్షించేందుకు మాక్ డ్రిల్లులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా శనివారం డెక్కన్ ఫైన్ కెమికల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ఇజెడ్ లో డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ ఫ్యాక్టరీస్ పరమేశ్వరరావు పర్యవేక్షణలో అత్యుత్తమ స్థాయిలో ఈ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్ అనంతరం పరమేశ్వరరావు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ... డెక్కన్ ఫైన్ కెమికల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ వారి భద్రతా సదుపాయాలు మరియు అత్యవసర పరిస్థితులను నిర్వహించడంలో అధిక స్థాయి సంసిద్ధతను ప్రశంసించారు. ఫ్యాక్టరీలలో ఎమర్జెన్సీ సమయంలో తక్షణ స్పందన కోసం ఇలాంటి మాక్ డ్రిల్లులు ఎంతో కీలకమని చెప్పారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి మాక్ డ్రిల్ నిర్వహించడం ద్వారా ఉద్యోగులు అవగాహనతో స్పందించగలరని, తద్వారా ప్రాణాలను రక్షించగలమని స్పష్టం చేశారు.

## బుద్ధ అవతారంలో సుభద్ర, బలబద్ర సమేత శ్రీ జగన్నాథ స్వామి

**కసింకోట, జూలై 5, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కసింకోట వడ్డీ వీధిలో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో జగన్నాధుని రథోత్సవాలలో భాగంగా స్వామివారు శనివారం బుద్ధ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పాల్గొని స్వామి వారికి పూజలు, భజనలు, పారాయణాలు జరిపారు. రేజేటి రామాచార్యులు పర్యవేక్షణలో రేజేటి మారుతి, రేజేటి చక్రవర్తి, రేజిటి కన్నబాబు ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## తాండవ జలాశయంలో చేపల వేట నిలిపివేత

**గొలుగొండ జులై 5, ప్రభాతవార్త**



తాండవ జలాశయంలో చేపల వేట రెండు నెలల పాటు నిలిపివేస్తున్నట్లు మధ్య శాఖ తనిఖీ అధికారిని నాగమణి మత్స్యకారులకు తెలియజేశారు. మత్స్యకార గ్రామాల్లో ఆమె చేపల వేట నిలిపివేతపై పలు సూచనలు చేశారు. తాండవ రిజర్వాయర్ లో చేపల సంతానోత్పత్తి సమయమైన జులై 1 నుంచి ఆగస్టు 31 వరకు 62 రోజులు వేట నిషేధం అమలులో నాగమణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాండవ రిజర్వాయర్లో లైసెన్సు తీసుకొని వేట కొనసాగించే మత్స్యకారులు ఎవరూ పైన తెలిపిన ప్రకటన తేదీల్లో వేటకు వెళ్ళవద్దని దానికి భిన్నంగా ఎవరైనా ముల్లంగించి వేట సాగిస్తే లైసెన్సు రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని ఆమె అన్నారు. మరియు అపరాధ రుసుము వసూలు చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. యశోద, గ్రామ మత్స్య శాఖ సంచాలకులు ఈ అంశంపై సాలిక మల్లవరం, వెంకటాపురం, పొగ చెట్ల పాలెం, గ్రామాల్లో దండోరా కూడా వేయడం జరిగిందని ఆమె తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 1114 కేసులు పరిష్కారం..

**ఎలమంచిలి, జులై 4, ప్రభాతవార్త**




సీనియర్ సివిల్ జడ్జ్ పి. విజయ, జూనియర్ సివిల్ జడ్జి జి. స్పందన, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. రమేష్ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో బాగంగా శనివారం 1114 కేసులు పరిష్కరించడం జరిగిందని, రాజీ పరిష్కారనిమిత్తం 1,66, 67, 280 రూపాయలు కక్షి దారుల చెల్లించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి సత్యనారాయణ, లోక్అదాలల్ సభ్యులు ఏ.జీ.పీ., ఎస్ సిజె కోర్టు డి వెంకటేశ్వరరావు, లోక్అదాలల్ నెంబర్ పివీ. రమణ, ఇతర న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కక్షి దారులు పాల్గొన్నారు.

## పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్ డివిజనల్ అధికారి కార్యాలయం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, జూలై 5, ప్రభాతవార్త**





మండలంలోని మర్రిబంద సమీపంలో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు లెఫ్ట్ మెయిన్ కెనాల్ డివిజనల్ అధికారి కార్యాలయానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. సుమారు 2.40 కోట్లు రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న ఈ కార్యాలయానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రంతో పాటు ఎలమంచిలి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొనసాగుతూనే ఉన్నాయని అందులో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు తొందరలోనే పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం డి ఈ, ఎలమంచిలి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఎతంశెట్టి సన్యాసినాయుడు, కూటమి నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, లాలం సోమినాయుడు, లవుడు లావరాజు, పోలవరం కాలువ సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## గురజాపాలెంలో ఆటిజం శిక్షణ కేంద్రం..

**- దివ్యాంగుల విద్యార్థులకు సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**


**ఎలమంచిలి, జూలై 5, ప్రభాతవార్త**



నియోజకవర్గ అచ్యుతాపురం మండలం గురజా పాలెం లో ఆర్టిజన్ సపోర్ట్ శిక్షణ కేంద్రం, కోస్టల్ ఆంధ్ర ఉపాధ్యాయ సిబ్బంది శిక్షణ కేంద్రం ఏర్పాటుకు గురజా పాలెం లో ఉన్న పాఠశాలను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర సమగ్ర శిక్షణ ఆటిజం కేంద్రాల ఎక్స్పర్ట్ రామ్ కమల్ మనోజ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందర విజయకుమార్ మాట్లాడుతూ అచ్యుతాపురం మండలం గురజా పాలెం లో ఆర్టిజన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కేంద్రంలో ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ, ఒకేషనల్ ట్రైనింగ్, లెర్నింగ్ సపోర్ట్ రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్, మ్యాథ్స్, రోబోటిక్స్ ల్యాబ్స్, అడ్వాన్స్ ఫిజియో, న్యూరో ఎబిలిటీ రిహబులేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడమే కాకుండా కోస్టల్ ఆంధ్రాలో ఉన్న ప్రత్యేక ఉపాధ్యాయ సిబ్బందికి ఆటిజంపై శిక్షణా కేంద్రం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కేంద్రంలో దివ్యాంగ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కొరకు హైడ్రో థెరపీ, ఈత కొనలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల ఆటిజం పిల్లలకు కొరకు భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షణ ద్వారా ఆటిజం సపోర్ట్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ ఆటిజం సపోర్టు కేంద్రాల వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆటిజం దివ్యాంగ విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని వారికి ఆశాకిరణంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల డిజిటల్ విద్యా రాష్ట్ర రిసోర్స్ పర్సన్, ప్రత్యేక ఉపాధ్యాయుడు బి మహాలక్ష్మి నాయుడు, జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి అవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు

**చోడవరం, జూలై 5, ప్రభాతవార్త**



చోడవరంలో నిర్వహిస్తున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాల్లో భాగంగా , ఎనిమిదో రోజు శనివారం స్వామివారు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అవతారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు జగన్నాథ వెంకటేశ్వరుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.జూలై 7వ ఆతేదీ వరకు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా స్వామివారు రోజుకు అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## మీ వైద్య సేవలు అభినందనీయం

**అనకాపల్లి, జూలై 5, ప్రభాతవార్త**



మీరు అందించిన వైద్య సేవలు అభినందనీయం అంటూ గ్రామస్తులు ఏఎన్ఎం ను సన్మానించిన వైనం నాగులాపల్లి గ్రామంలో జరిగింది. ఏఎన్ఎం వెలగా గుణ చాలా కాలం గా నాగులాపల్లి గ్రామంలో పని చేస్తున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న ఏఎన్ఎం గుణ బదిలీపై వెడుతుండడంతో శుక్రవారం పంచాయతీలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ నాగులాపల్లిలో కరోనా కష్టకాలంలో గుణ అందించిన సేవలు మరవురానివని అన్నారు. పిలిస్తే పలికే ఏఎన్ఎం బదిలీపై వెడుతుండడం బాధగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి సత్యన్నారాయణ, యల్లపు భాస్కరావు, బీమరశెట్టి భాస్కరావు, కర్రి వాసు, మల్ల ఉమా కాశీ, మల్ల ధన కనుమనాయుడు, మొల్లేటి రాంజీ ఆశ కార్యకర్తలు పాల్గున్నారు.

## ఈనెల 7వ తేదీన విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఎలమంచిలి, జులై 4, ప్రభాతవార్త**

11 కెవి పిఎన్ఆర్ పేట సబ్ పరిధిలో 33/11 కెవి పురుషోత్తపురం సబ్ స్టేషన్ ఫీడర్ లో లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం ఈనెల 7వ తేదీన అనగా సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పులపర్తి, పిఎన్ఆర్ పేట, బయ్యవరం ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

Main tab page 62_Main tab page 62.qxd 7/5/2025 11:47 PM Page 1






# మెగా పేరెంట్స్ డే విజయవంతం చేయాలి

- పాఠశాలలకు రూ. 61 లక్షల నిధులు విడుదల
- పండగ వాతావరణంలో మెగా పేరెంట్స్ డే
- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, జూలై 5, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా తలిదండ్రుల దినోత్సవం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. మెగా పేరెంట్స్ డే, తల్లికి వందన అమలుపై శనివారం కలెక్టరేట్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10 తేదీన 2900 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహిస్తున్నామని స్పష్టం చేసారు. జిల్లా లో 1.07 లక్షల మంది విద్యార్థులు ఉన్నారన్నారు. 2900 పాఠశాలల్లో మోగా పేరెంట్స్ డే నిర్వహణకు రూ.61 లక్షల 11 వేల నిధులు పాఠశాలలకు విడుదల చేసామన్నారు. అన్ని యాజమాన్యాల ప్రభుత్వ పాఠశాలలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ప్రవేటు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహిస్తున్నామని అయన చెప్పారు. పాఠశాలలను సుందరంగా అలంకరించి విద్యార్థుల తలిదండ్రులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పండగ వాతా వరణంలో పేరెంట్స్ డే జరుగుతుందన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి తగిన సామర్థ్యాలపై చర్యలు చేపట్టామని చెప్పారు. విద్యార్థుల విద్యా తలిదండ్రుల చర్చించడం జరుగుతుందన్నారు. తలిదండ్రుల దినోత్సవం నిర్వహణలో పాఠశాల మేనేజ్ మెంట్ కమిటీ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతీ మండలానికి పేరెంట్స్ డే నిర్వహణకు మండల ప్రత్యేకాధికారులను నియమించామన్నారు విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి పాఠశాలల్లో రాష్ట్రీయ స్వాస్త్య కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. బాలికల రక్షణ, సైబర్ క్రైమ్, ఆరోగ్యం, డ్రగ్స్ వద్దు బ్రో, గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పిస్తారన్నారు. తల్లికి వందానం ప్రోత్సాహకాన్ని మొదటి విడతలో 1లక్ష 56 వేల 182 మంది విద్యార్థులకు 1 లక్ష 52 వేల,053 మంది తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఆధార్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు సక్రమంగా లేనివారికి సరిచేసి రెండవ దశలో ఈనెల 10వ తేదీన తల్లికి వందనం జమ చేయడం జరుగుతుందన్నారు. మెగా పేరెంట్ మీట్లో రగవల్లులు, క్రీడలు నిర్వహిస్తారని చెప్పారు. అదే విధంగా జరుగుతుందని అన్నారు. లక్ష మొక్కలు నాటడం ఆకాంక్ష: జిల్లాకు రూ. 10 కోట్ల నిధులు విడుద లఅల్లూరి సీతారామ రాజు ఆకాంక్ష జిల్లా కావడం వలన నీతి ఆయోగ్ రూ.10 కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. ఆయా నిధులను విద్యాభివృద్ధికి వ్యయం చేస్తామన్నారు. జిల్లాలో ఐదు మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేసి వాలీబాల్, కబడ్డీ, ఆర్చరీ, అథ్లెటిక్స్, రెజ్లింగ్ తదితర క్రీడలలో శిక్షణ అందిస్తామన్నారు. ప్రత్యేకంగా ఫిజికల్ డైరెక్టర్లను, వ్యాయామ ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు క్రీడల్లో తగిన శిక్షణ అందించి జాతీయ, అంతార్జాతీయ క్రీడలల్లో పాల్గొని పతకాలు సాధించే విధంగా విద్యార్థులకు శిక్షణ అందిస్తామన్నారు. గతంలో మాదిరిగా సూపర్ 50 తరగతులు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి శిక్షణ అందిస్తామన్నారు. మనబడి మన భవిష్యత్తు కింద భవనాలు లేని 436 పాఠశాల గుర్తించి రూ.56 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదించామని అన్నారు. ప్రస్తుతం అత్యవసరంగా మండలానికి మూడు పాఠశాలలను ఎంపిక చేసి మరమ్మతులు చేయడానికి చర్యలు చేపట్టామని చెప్పారు. ఆశ్రమ పాఠశాలల్లో వసతి, నాణ్యమైన భోజన సదుపాయాలు, వైద్య సేవలు, విద్యా ప్రమాణాలు పర్యవేక్షణకు ఐటిడిఏ మోనటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేసారు. వారపు సంతల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయిస్తామని కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌ని కలిసిన సెంట్రల్ కాఫీ బోర్డ్ మెంబర్ ప్రభాకర్

**చింతపల్లి, జూలై 5, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు యంగ్ డైనమిక్ లీడర్, పూర్వ ఏబీపీ బీజేవైఎం జాతీయ కార్యదర్శి మాజీ ఉత్తరాంధ్ర గ్రేట్ ఎమ్మెల్సీ పూలకు వంశీ నాగేంద్ర మాధవ్ గారిని సెంట్రల్ కాఫీ బోర్డ్ మెంబర్ జైతి ప్రభాకర్ విశాఖపట్నంలోని ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి జిల్లాలు 11 మండలాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రానున్న రోజుల్లో స్థానిక ఎలక్షన్లో అత్యధిక జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు గెలిపించుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు అన్నారు. పార్టీ యొక్క సమస్త గత నిర్మాణానికి అందరూ కృషి చేయాలని సుదీర్ఘంగా చర్చినట్లు జరిగిందన్నారు అలాగే పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు సూచించారు అన్నారు. పార్టీలు కష్టించి పనిచేసే వారికి సముచిత స్థానం గౌరవం దక్కుతుందని మాధవ్ తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ఎస్టీ మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్చార్జి లకే భాస్కరరావు, గూడెం కొత్తవీధి మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి చల్లంగి అచ్యుత్, బిజెపి ఎస్టి మోర్చా సోషల్ మీడియా కో కన్వీనర్ నందోలు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## మత్స్యశాఖ సహాయాధికారిని సన్మానించిన గిరిజనులు

**రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త**



చికిలింత సచివాలయం మత్స్య శాఖ సహాయకులుగా ఐదేళ్ల పాటు సేవలను అందించి అడ్డతీగల సచివాలయంకు బదిలీపై వెళుతున్న దంతులూరి శివసాయిని పెదగర్రంగి గ్రామ గిరిజనులు శనివారం ఘనంగా సన్మానించారు. పూలమాలలను వేసి శాలువాని కప్పి సత్కరించారు. మీ అందరి ఆధరాభిమానాలను మరువలేనివని శివసాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పెదగర్రంగి గ్రామ గిరిజనులు అందరూ పాల్గొన్నారు.

## ఓఎస్డీ అడహల్లి ఎదుట మావోయిస్టు సభ్యుడు లొంగుబాటు

**ఎటపాక, జులై 5, ప్రభాతవార్త**



ఎటపాక పోలీస్ స్టేషన్లో శనివారం రంపచోడవరం ఓ ఎస్ డీ జగదీష్ ఆడహల్లి ఎదుట మావోయిస్టు పార్టీ సభ్యుడు మడకం హిడమ లొంగి పోయాడు. అనంతరం ఓ ఎస్ డి లొంగిపోయిన మావోయిస్టు వివరాలను మీడియాకు వెల్లడించారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం సుకుమా జిల్లాకు చెందిన మడకం హిడమ చిన్న వయసులోనే మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షింపబడి దళంలో చేరాడని ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో అనేక హింసాత్మక ఘటనలో హిడమ పాలుపంచుకున్నాడని తెలిపారు. గత కొంతకాలంగా మావోయిస్టు పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలతో విసుకు చెంది జనజీవన స్రవంతిలో కలిసేందుకు మావోయిస్టులు ముందుకు వచ్చారని తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టుకు ఉన్న రివార్డు లక్ష రూపాయలను అందజేస్తామని అదేవిధంగా పునరావాసానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తుందని ఓ ఎస్ డి తెలిపారు. మావోయిస్టు ఉద్యమం బలహీనమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోతే ప్రభుత్వం ద్వారా వారికి తగిన సౌకర్యాలు అందజేస్తామని ఓఎస్డి జగదీష్ హడహల్లి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐ కన్నపరాజు, ఎస్సై అప్పలరాజు, 141 బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ పత్రాస్ పూర్తి, ఇనస్పెక్టర్ సత్యనారాయణ, 212 బెటాలియన్ సెకండేంట్ కమాండెంట్ దినేష్ కుమార్,సుబేధర్ మేజర్ షేర్ బహుదూర్ సింగ్ పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు

**రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామ మూడు రోడ్ల కూడలి వద్ద జడ్డంగి ఎస్ఐ చిన్నబాబు ఆధ్వర్యంలో శనివారం పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు. రికార్డులు లేకుండా వాహనాలు వినియోగిస్తున్న వాహనదారులకు జరిమానాలు వేశారు. హెల్మెట్ ను తప్పనిసరిగా దరించాలన్నారు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులతో రాకపోకలు సాగించవద్దని ప్రవేటు వాహనదారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ. చిన్నబాబు, హెడ్ కానిస్టేబుల్స్ గోవిందరాజులు, రాజ్ కుమార్, విజయ్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## బొరుగుపల్లి..వయ్యాడు రహదారి నిర్మించాలి

- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు

**రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి నుండి బొ రుగుపల్లి, వయ్యాడు వెళ్లే ప్రధాన రహదారి నిర్మించాలంటూ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు శనివారం డిమాండ్ చేశారు. బొరుగుపల్లి,వయ్యాడ గ్రామాలను చూసారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ బొరుగుపల్లి వెళ్లాలంటే రహదారి సక్రమంగా లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాజవొమ్మంగి నుండి వయ్యాడ బూరుగుపల్లి వెళ్లే ప్రధాన రహదారి రాళ్లు పైకి లేచిపోయి రహదారి బురదమయంగా మారిందని వీరు తమ అవసరాల నిమిత్తం రాజవొమ్మంగి ప్రధాన కేంద్రానికి రావాలంటే వర్షాకాలంలో అత్యవసర పరిస్థితుల్లో గిరిజనులు బయటకు రాని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇటీవల రహదారి పనులు తూతూ మంత్రంగా వేసి మధ్యలోనే వదిలేశారన్నారు. రహదారి సమస్యతో బాటు గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.తమ సమస్యలు పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం కావాలని గిరిజనులకు రామారావు పిలుపునిచ్చారు.

## ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని డియంహెచ్‌ఓ ఆకస్మికంగా తనిఖీ

**పాడేరు, జూలై 5, ప్రభాతవార్త**



పాడేరు మండలం ఈదులపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర నాయుడు అకస్మికంగా శనివారం తనిఖీ చేసారు. ఈదులపాలెం పిహెచ్ సి లో అనారోగ్యంతో వచ్చే రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై అయన ఆరా తీశారు. గత నెలలో జ్వర లక్షణాలతో వచ్చిన రోగులకు మలేరియా నిర్ధారణ పరీక్షలు జరుపగా 20 మందికి మలేరియా ఉన్నట్లు వైద్యాధికారి తెలుపగా, వారికి అందించిన వైద్య చికిత్సల గూర్చి, ఆయా గ్రామాలలో జరిపిన ఏ.సి.యం 5శాతం స్ప్రేయింగ్ గూర్చి సిబ్బందికి అడిగితెలుసు కున్నారు. పి.హెచ్.సి పరిధి మాతాశిశు మరణాలను తగ్గించుట కొరకు నిర్మిస్తున్న గర్భిణీల ప్రసూతి నిరీక్షణ కేంద్రం పనులను డా.విశ్వేశ్వర నాయుడు పరిశీలించారు జపి.హెచ్.సి లో ప్రతి నెల 15 సుఖ ప్రసవాలు విధిగా జరుగునట్లు చర్యలు తీసుకొనునట్లు వైద్యాధికారికి ఆదేశించారు. మందుల నిల్వలను, రికార్డులను తనిఖీ చేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది విధులలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారికి డి ఎం అండ్ హెచ్ ఓ విశ్వేశ్వర నాయుడు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి నరసింహారావు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాడేరు పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు తక్షణమే చేపట్టాలి

- వర్షంలో తడుస్తూ..ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు రోడ్డుపై బైఠాయింపు.. నిరసన
- జిల్లా కలెక్టర్ హామీతో ఆందోళన విరమించిన ఎమ్మెల్యే

**పాడేరు, జూలై 5, ప్రభాతవార్త**



హైకోర్టు ఆదేశాలు పాటించాలంటూ.. పాడేరు పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు జాప్యం చేయకుండా అధికారులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ పాడేరు ఎమ్మెల్యే,వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పాడేరు అంబేద్కర్ జంక్షన్ కాంప్లెక్సు రోడ్డులో వైసిపి శ్రేణులతో కలిసి రోడ్డుకు అడ్డంగా బైఠాయించి ధర్నా నిర్వహించారు.దీంతో కాంప్లెక్సు రోడ్డులో భారీగా వాహనాలు రాకపోకలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించుకు పోయింది.హైకోర్టు ఆదేశాలు అధికారులు పాటించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే వైసిపి శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ట్రాఫిక్ జామ్ అయిందనే సమాచారం తెలుసుకొని ఎమ్మెల్యే వద్దకు పాడేరు సిఐ దీనబందు వచ్చి ట్రాఫిక్ జామ్ అయింది.. ఆందోళన విరమించాలని ఎమ్మెల్యే ను కోరినా అంగీకరించకపోవడంతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు సమాచారం ఇచ్చారు. ఎమ్మెల్యే రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తున్న సమయంలో వర్షం పడుతున్నా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు వర్షంలో తడుస్తూనే రోడ్డు విస్తరణ పనులు తక్షణమే చేయాలంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలియజేసారు. వర్షంలోనే రోడ్డుపై బైఠాయించి నిరసన చేస్తున్నట్టు అలాగే ట్రాఫిక్ జామ్ అయిన సమాచారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు పోలీ సులు సమాచారం అందుకున్న కలెక్టర్ రోడ్డుపై వర్షంలో బైఠాయించిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు వద్దకు కలెక్టర్ వచ్చి సమస్యను అడుగుతెలుసుకున్నారు.హైకోర్టు ఆదేశాలు ప్రకారం వెంటనే రోడ్డు విస్తరణ పనులు అధికారులు చేపట్టాలని..శనివారాలు..సెలవులు పేరుతో వివిధ కారణాలు చెప్పి అధికారులు రోడ్డు వెడల్పు పనులు చేపట్టకుండా జాప్యం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తూ చెవులో పూలు పెడుతున్నారని.. తక్షణమే పాడేరులో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని లేదంటే ఆందోళన విరమించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దీనికి జిల్లా కలెక్టర్ స్పందిస్తూ రోడ్డు వెడల్పు ఎంతవరకు చేపట్టాలనే దానిపై ఈ నెల 7వ తేదీన(సోమవారం) సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ దినేష్ కుమార్ ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు కు హామీ ఇవ్వడంతో కలెక్టర్ హామీతో ఎమ్మెల్యే ఆందోళన విరమించారు. కార్యక్రమంలో వైసిపి సర్పంచులు సీదరీ రాంబాబు, వనుగు బసవన్న దొర,వంతాల రాంబాబు,సురేష్,మాజీ సర్పంచ్ మినుములు కన్నా పాత్రుడు, వైసిపి నాయకులు కూడా సురేష్ కుమార్,కూడా సుబ్రమణ్యం,మినుములు కన్నా పాత్రుడు,వైసిపి శ్రేణులు రోడ్డు విస్తరణ మద్దతు దారులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ప్రమాదం - ముగ్గురుకు తీవ్రగాయాలు

**రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త**



దూసరపాము గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై బైక్‌కు గేదె అడ్డు రావడంతో ముగ్గురుకి తీవ్రగాయాలు అయ్యాయి. రాజవొమ్మంగి గ్రామం నుండి అనంతగిరి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో వివేక్ వర్ధన్, సోముల వంశీ, జి.శ్రీనివాస్‌కు గాయాలైన ముగ్గురుని రాజవొమ్మంగి పి.హెచ్.సి కి తరలించగా ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యానికి రిఫర్ చేశారు.

## మార్కెట్ కమిటీ మెంబర్‌కు సన్మానం

**రాజవొమ్మంగి, జూలై 5, ప్రభాతవార్త**



చెరుకుంపాలెం గ్రామానికి చెందిన టిడిపి మహిళా నాయకురాలు గట్టు మాణిక్యం శనివారం రంపచోడవరంలో మార్కెట్ కమిటీ మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. సాయంత్రం చెరుకుంపాలెం గ్రామంలో ఎంపిటిసి, టిడిపి సీనియర్ నాయకులు మీనవల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మాణిక్యం ను పూలమాలలు వేసి శాలువా కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో మీనవల్లి సుబ్బారావు, తోలాటి దుర్గాప్రసాద్ కొండ పెద్ద,దాసరిసూర్యనారాయణ భూముల సరస్వతి, కతనపల్లి రాణి,ఎం దుర్గ, గరికపాటి వేణు గరికపాటి సాయి పాల్గొన్నారు

## ఘనంగా పూరిజగన్నాధుడు బలభద్రున్ని తిరుగు ప్రయాణం

**ముంచంగిపుట్టు, జూలై 5, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ కేంద్రంలో పూరి జగన్నాధున్ని భళా బద్రున్ని తొమ్మిది రోజుల తరవాత తిరుగు ప్రయాణం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ఆ జగన్నాధుడు భళా భద్రున్ని ఆశీస్సులు ప్రతి ఒక్కరి మీద ఉండాలని ఆయన ఆశీస్సులతో సుఖం సంతోషాలతో ఉండాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కోరారు ఈ కార్యక్రమంలో శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు, అరకు అసెంబ్లీ ఆర్గనైజషన్ సెక్రటరీ కర్జా అచ్చిబాబు, టీడీపీ నాయకులు, చవిటియ గోపాలం,దేవేంద్రుడు, ఆనంద్,గ్రామస్తులు మత్యరాజు, పూర్బొ, పాంగి మనోజ్,పుండరి ఈశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణలు తొలగింపు పక్కాగా జరగాలి: కలెక్టర్

**పాడేరు, జూలై 5, ప్రభాతవార్త**



ప్రభుత్వ భూముల ఆక్రమణలను పక్కాగా తొలగించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి తాహశీల్దారులు, ఎంపిడి ఓలతో భూ ఆక్రమణలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టుకేసుల విషయంలో కోర్టు ఆదేశాల మేరకు వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ భూములు, బంజరు భూములు, నీటి వనరుల ఆక్రమణలను తొలగింపు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆక్రమణదారులకు ముందుగా ఫారం 6, ఫారం 7 నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆక్రమణల తొలగింపు చర్యలకు జిల్లా కలెక్టర్ లేదా సబ్ కలెక్టర్ల అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేసారు. ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగిస్తామని ముందుకు వచ్చారని ఆమేరకు క్షేత్ర స్థాయిలో పనులు జరగడం లేదన్నారు. తల్లికి వందన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఈనెల 10 వతేదీన అన్ని యాజమాన్య ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించడం జరుగుతోందన్నారు. మెగా పేరెంట్సు మీట్లో ఎంపిడి ఓలు, తాహశీల్దారులు పాల్గొని విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థుల తలిదండ్రులను మెగా పేరెంట్స్ మీట్లో ఈ సమావేశంలో డి ఆర్ ఓ కె. పద్మలత, 22 మండలాల తాహశీల్దారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదమే మానవాళికి ఆయువుపట్టు : జామల్ ఖాన్

**చింతూరు, జులై 5, ప్రభాతవార్త**




ఆయుర్వేద విలువలు తెలుసుకోండి. ఔషధ మొక్కలు కాపాడుకోవాలి అని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ పిలుపునిచ్చారు. పారంపర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో తెలంగాణలోని యాదగిరిగుట్టలో శనివారం అఖిలభారత పద్మశాలి సత్రం యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన ప్రథమ వార్షికోత్సవం వేడుకలుల్లో ఆయన పాల్గొన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ సాంప్రదాయ విజ్ఞాన సదస్సులో ముఖ్యఅతిథిగా ముహమ్మద్ జమాల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం సర్వ మానవాళికి ఆయుపట్టు గా ఉందని ఔషధ మొక్కలు కాపాడే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఇప్పటికే అనేక విలువైన మొక్కలు అంతరించే దశకు చేరుకున్నాయని ఆయుర్వేద సాం ప్రదాయ వైద్యం పట్ల ప్రజలకు పూర్తి అవగాహన పొందాల్సిన అవసరం ఉందన్నారు. పేదల వైద్యం గా పిలువబడే వైద్యం.దీర్ఘకాల వ్యాధులుకు ఆయుర్వేద సంప్రదాయ వైద్యం అందుబాటులో ఉంటుందని ఇతర దుష్ఫలితాలు లేకుండా అమోఘంగా పనిచేయటంలో ఆయుర్వేద నిదే పై చేయి అన్నారు. మన పూర్వీకులు వందల ఏళ్ళు సంపూర్ణ ఆయుష్షు తో ఇదే భూమిపై జీవించారని నేడు క్రమేపి మానవ మనుగడకు ముప్పు తెచ్చే వ్యాధులు ప్రబలి మనిషి జీవిత కాలం 60 సంవత్సరాల కుదించబడిందని అన్నారు. దీనికి మనమే కారణమని ఆయుర్వేదాన్ని దూరం చేసుకుని యాంత్రిక జీవితంలో పడి పోయామన్నారు.మన పూర్వీకుల జీవన విధానాన్ని విడనాడి సంపాదన అనే భ్రమలో పడిపోయామని అన్నారు. ఈ రెండవ రోజు సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుండి అనేకమంది ఆయుర్వేద వైద్యులు పాల్గొన్నారు. పలువురు ప్రముఖ వైద్యులను గౌరవ సన్మానం నిర్వహించారు. సభాధ్యక్షులుగా యాత్రి మహర్షి, ప్రధాన కార్యదర్శి రామానుజన్ శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు సర్జన్ రమేష్, కొండ శ్రీనివాసరావు, గౌరవ సలహాదారు కేంద్ర కమిటీ సభ్యులు రామడుగు వీరభద్ర చార్యులు, ముఖ్య అతిథులు డి ప్రకాష్, భాను ప్రసాద్, దుర్గారాణి, అరుణావతి, బండి వెంకటేశ్వర్లు, మాచర్ల పద్మారావు, జి హనుమాన్లు, బోర్ర రామారావు, వహిదలి, రామకృష్ణయ్య, ఐల రాజయ్య, బి మోహన్, నెల్లూరు మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాసులు, డాక్టర్ రవి ప్రసాద్,ఎండి ఆయుర్వేదిక్, ఏపీ రాష్ట్ర కమిటీ కోశాధికారి బాలకృష్ణ పాల్గొన్నారు.

## సుంకరమెట్టలో సుపరిపాలనలో తొలి అడుగు

**అరకు రూరల్, జులై 5, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా సుంకరమెట్ట పంచాయతీ పరిధి లోని సుంకర మెట్ట, పెద్ద గంగుడి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర, నియోజకవర్గ పరిశీలకులు కరణం శివరామకృష్ణ లు సందర్శించి ప్రతి ఇంటికి చేకూరిన మేలును వివరించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే భవిష్యత్తు లో ప్రభుత్వం తీసుకురాబోతున్న పథకాలను అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కాగా సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు ప్రజలు ఈ సందర్భంగా ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బొరి బొరి లక్ష్మి. పాడి చందు, సుంకరమెట్ట గ్రామ కమిటీ అధ్యక్షుడు కొర్ర సంజీవరావు, భూత్ ఇన్చార్జి పెట్టెలి రాజ్ కుమార్. మాడగడ పంచాయతీ ఉప అధ్యక్షుడు మజ్జి అప్పలస్వామి, కిలో సిద్దు, వంతల వెంకట్రావు, క్లస్టర్ ఇన్చార్జి బూత్ ఇన్చార్జులు మరియు టిడిపి నాయకులు బిజెపి నాయకులు, జనసేన నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సు కోరే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

- రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్


**పాడేరు, ప్రభాతవార్త**



పాడేరు మండలం మినుములూరు పంచాయతీ మినుములూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్యతిధిగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని ఇంటింటికి తిరిగి పథకాలపై ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఉచిత గ్యాస్ పథకంలో లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ కాలేదని ప్రజలు విన్నవించారు దానిపై స్పందిస్తూ స్వయానా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ సంబంధిత గ్యాస్ గోడౌన్ ఏ.పి.ఓ తో ఫోన్ లో మాట్లాడగా లబ్ధిదారుల వేలిముద్రలు పడకపోవటం వల్ల డబ్బులు జమ కావటం లేదని వారం రోజులో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే మినుములూరు గ్రామం అభివృద్ధి జరిగిందని సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు జరిగాయని ప్రజల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం,ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. “సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారించడమే కూటమి లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ తో మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి ,అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు శోభకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు దారెలా సర్పంచ్ పాండు రంగ స్వామి క్లస్టర్ ఇంచార్జ్ త్రినాథ్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు జనసేన నాయకులు విశ్వేశ్వరరావు మాజీ సర్పంచ్ లు రామలింగం ప్రసాద్ బూత్ ఇంచార్జ్ కామరాజు అచ్చి బాబు కేఎస్ఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలవర్గం ఏర్పాటు

**రంపచోడవరం, జులై 5, ప్రభాతవార్త**



రంపచోడవరం వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవం కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పాల్గొన్నారు. ఎమ్మెల్యే శిరీష ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా లక్ష్మణరావు, వైస్ చైర్మన్ గా సలాది బాపురాజు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, మరియు మెంబర్లుగా ఎన్నికైన ఆచంట శ్రీనివాసరావు, జయమ్మ, మాణిక్యం, రాంబాబు, సత్యానారాయణమ్మ, రామారావు, సాల్మన్ రాజు, శివ శంకర వరప్రసాద్, సత్యవతి, అమ్మాజీ, గీతాంజలి, రాంబాబుల ప్రమాణస్వీకరణ అనంతరం ఎమ్మెల్యే శిరీష దేవి, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబూ రమేష్ పార్టీ నాయకులు వారికి అభినందనలు తెలియజేశారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## 'నియోజకవర్గ వైకాపా నాయకులంతా తరలి రావాలి'

చీపురుపల్లి, జులై 5 ప్రభాతవార్త ; ఈనెల 8న మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలతో పాటు, ఈ నెల 9న మాజీ మంత్రి శాసనమండలి సభ్యులు బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలకు చీపురుపల్లి నియోజకవర్గ స్థాయిలో ఘనంగా వేడుకలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా పార్టీ



కార్యదర్శి ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహానాయుడు శనివారం నాడు విలేకరులకు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 8న దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు రొట్టెలు పళ్ళు పంపిణీ కార్యక్రమం తో పాటు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు రొట్టెల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుల సారధ్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. పార్టీ నాయకులు బెల్లాన వంశీ, మాజీ ఏఎంసీ చైర్మన్ దన్నాన జనా ర్ధన్, పిఏసిఎస్ అధ్యక్షులు త్రినాథ్, ఎంపీటీసీ పతివాడ రాజారావు, గరిడి రామదాసు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన ఘనత 'కూటమి' ప్రభుత్వానిదే: నాగార్జున

నెల్లిమర్ల, జూలై 5, ప్రభాతవార్త ; సంక్షేమ పాలన అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. నెల్లిమర్ల మండలం కొత్తపేట, సీతారామునిపేట గ్రామాల్లో టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం



పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సుపరిపాలనకు తొలి అడుగు కార్య క్రమానికి నాగార్జున ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని వీధుల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. సంక్షేమ పథకాలను లబ్ధిదా రులతో మాట్లాడి వారితో ఆనందాన్ని పంచుకున్నారు. టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ ,టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనందకుమార్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు,టిడిపి జిల్లా రైతు విభాగం నాయకులు బొంతు వెంకటరమణ,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, తాడ్డి సత్యనారాయణ, పార్టీ నాయకులు గురాన అసిరి నాయుడు, గురాన లక్ష్మి,కోటపాటి తిరుపతిరావు, రెడ్డి వేణు,దన్నాన శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తాం: 'జనసేన' నేతలు

శృంగవరపుకోట, జులై 5 ప్రభాతవార్త ; గ్రామస్థాయిలో జనసేన పార్టీని మరింత బలోపేతంచేస్తామని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు. శనివారం ఎస్.కోట జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వబ్బిన



మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామస్థాయిలో జనసైనికుల వివరాలను సేకరించి పార్టీతో అనుసంధానం చేసే విధంగా కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని నిర్ణయం చామన్నారు. ప్రతి మొదటి ఆదివారం కొత్తవలస మండలం,రెండవ ఆదివారం లకవరపుకోట,మూడవ ఆదివారం వేపాడ,నాలుగవ ఆదివారం శృంగవరపుకోట మండలాల్లో సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు తాండ్రంగి చంటి, టౌన్ ప్రెసిడెంట్ మోపాడ కృష్ణ బాబు,దొగ్గ రమణ,గంధవరపు సతీష్,యస్.యల్.వి.ప్రసాద్,టి.సంతోష్, గోపి శెట్టి యెర్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కురుపాంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

కురుపాం, జులై 5 ప్రభాతవార్త ; కురుపాం నియోజకవర్గ కేంద్రంలో ..సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం అనే కార్యక్రమం ఆబ్జర్వర్ కన్వీనర్ కొండయ్య



ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై, ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి సమస్యలు తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వ పనితీరుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఇప్పటికే అమలు చేసిన పథకాలు గుర్తుచేస్తూ రానున్న రోజుల్లో మిగిలిన వాటిని కూడా అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఏ ఎం సి చైర్మన్ కోలా రంజిత్, కర్రి శ్రీను, చందాకా రామకృష్ణ, రామక్రిష్ణ, చంటి, సాయి,నగేష్, త్రినాథ, మురళి, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'గొర్రెల పెంపకం ద్వారా జీవన విధానాన్ని మెరుగు పర్చుకోవాలి'

గరివిడి జులై,5 ప్రభాతవార్త ;మహిళా దళిత రైతులు గొర్రెలు పెంపకం ద్వారా తమ జీవన విధానాన్ని మార్చుకోవాలని ఈ సి ఏ ఆర్ ..నార్మ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ అన్నారు. గరివిడి



పశువైద్య కళాశాల లో జాతీయ వ్యవసాయ పరిశోధన, నిర్వహణ సంస్థ (హైదరాబాద్), శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యం,నార్మ్ సంస్థ సౌజన్యం తో మూడు రోజులు పాటు స్థానిక పశు వైద్య కళాశాలలో దళిత మహిళా రైతులకు గొర్రెలు పెంపకం పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. శిక్షణ ముగింపు కార్యక్ర మంలో డాక్టర్ గోపాల్ లాల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను,కళాశాల సమన్వయ కర్త డాక్టర్ శిరీష, సహ సమన్వయ కర్త డాక్టర్ జగదాంబ, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ బాల కృష్ణన్, డాక్టర్ అనిత,పశుసంవర్ధక శాఖ ఏ డి డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ రమేష్,స్వాతి,దేవిక తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక సమావేశం

కురుపాం, జులై 5 ప్రభాతవార్త ;నియోజకవర్గ ప్రత్యేక అధికారి ,ఎస్ డి.సి భద్రగిరి ధర్మారెడ్డి అధ్యక్షతన కురుపాం నియోజకవర్గ అభివృద్ధి కార్యచరణ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. శనివారం మండల పరిషత్ సమావే మందిరం లో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ధర్మచంద్రా రెడ్డి అధ్యక్షత న సమావేశం జరిగింది. నియోజకవర్గంలో ఐదు మండలాల్లో వికసిత భారత్‌స్వర్ణాంధ్ర2047 కార్యక్ర మం



అమలు, ఎదురౌతున్న సమస్యలు ,ఇంకా ఏఏ సేవలు అమలు చేస్తే మంచిది ,ప్రజలు అవసరాల ను తీర్చేందుకు ఎలాంటి సర్వే అవసరం అనే వివరాలను ఎంపీడీవో లను అడిగి తెలుసుకున్నారు. యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ గిరిజన ప్రాంతాల్లో పలు సమస్యలు సమావేశం దృష్టి కి తీసుకుని వచ్చారు. ఈ వికసిత భారత్‌స్వర్ణాంధ్ర2047 నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక కమిటీ కీ స్థానిక ఎమ్మెల్యే చైర్మన్ గా, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కన్వీనర్ గా ,ఐదు మండలాల్లో ప్రత్యేక అధికారులు మెంబర్లగా ఉంటారని తెలిపారు. ఐసిడిఎస్ మన్యం జిల్లా పిడి డా: దుర్గా చక్రవర్తి ,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ ఎ.మణిరాజ్ ,ఐదు మండలాల ఎంపీడీవో లు ,తహశీల్దార్ లు ,ఈఓఆర్డీ వెంకటనాయుడు , వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 'భూనిర్వాసితులకు న్యాయం చేయాలి'


శృంగవరపుకోట, జులై 5 ప్రభాతవార్త ; జిందాల్ భూనిర్వాసితుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శనివారం మండలంలోని బొడ్డవర



గ్రామంలో ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తాటిపూడి నీరును ఎటువంటి పరిశ్రమలకు తరలించొద్దని ప్రజల తాగునీటి,రైతుల సాగునీటి కోసం మాత్రమే ఉపయోగించాలన్నారు. జిందాల్ భూములలో ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుపై మంత్రి శ్రీనివాస్ స్పందించారని ప్రభుత్వంలో అలాంటి చర్చ ఏమి జరగలేదన్నారు. మంత్రి చెప్పిన మాటల్లో స్పష్టత కావాలని ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని పక్కా భూనిర్వాసితులు నిరసనలు తెలుపుతుంటే పక్కనున్న ప్రజా ప్రతినిధులు గానీ జిల్లా కలెక్టర్ గానీ పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు.

## పెదకాదలో 'సుపరిపాలన' కరపత్రాల పంపిణీ

దత్తిరాజేరు జులై 5 ప్రభాతవార్త మండలంలోని పెదకాద లో కూటమీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు.అనే కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి



కరపత్రాలు పంపిణీ చేసి వారి సమస్యలు తెలుసుకున్నామని మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిత్తి ఈశ్వరరావు తెలిపారు. శనివారం గ్రామ టిడిపి నాయకులు తో కలిసి ప్రతి గడపగడపకి వెళ్లి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందుతున్నాయా అన్నారు ఎంపిటిసిలు వంగపండు కృష్ణ ఎన్ సత్యం పార్టీ నాయకులు సామి రెడ్డి ఈశ్వరరావు కుమార్ నాయుడు పాల్గొన్నారు

## పంచాయతీరాజ్ విస్తరణాధికారిగా రామునాయుడు

మెరకముడిదాం, జులై 5 ప్రభాతవార్త ; మండల పంచాయతీరాజ్ విస్తరణ అధికారిగా చందక శ్రీరాము నాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం నుండి బదిలీపై ఆయన వచ్చారు. ఆయనను మండల అభివృద్ధి అధికారి జి భాస్కర్ రావు తో పాటు సిబ్బంది సాదరంగా ఆహ్వానించి అభినందనలు తెలిపారు.



## తొలి ఏడాదిలోనే అభివృద్ధి చేపట్టాం: ఎమ్మెల్యే లలితకుమారి

శృంగవరపుకోట, జులై 5 ప్రభాతవార్త ; కూటమి ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాదిలోనే రాష్ట్రాభివృద్ధి చేపట్టామని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో శనివారం మండలంలోని వేములాపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు తొలి ఏడాదిలోనే ఎన్టీఆర్ బరోసా కింద వృద్ధులు,వితంతువులకు నాలుగు వేల పెన్షన్లు అందజేస్తున్నామని అలాగే దివ్యాంగులకు కుష్టి వ్యాది గ్రస్తులకు ఆరువేలు పెన్షన్లు,కిడ్నీ, కాలేయం వ్యాధులకు పదివేలు,పూర్తిగా వైకల్యం ఉన్నవారికి15వేలు రూపాయలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. నియోజకవర్గ పరిశీలకులు దాడి రత్నాకర్,డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఐ.సుధారాణి,మండల టీడీపీ అధ్యక్షులు జీఎస్ నాయుడు,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,క్లస్టర్ ఇంచార్జ్ ఐ.శ్రీనురాజు, కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబుపై నమ్మకంతోనే రాష్ట్రంలో రూ.10లక్షల కోట్లు పెట్టుబడులు

-వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జులై 5, ప్రభాతవార్త:** తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట శనివారం మండలంలోని చిన్న బమ్మిడి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగుదేశం శ్రేణులు ఊరూ, వాడా ఇంటి ముంగిట వాలారు. ఏడాది పొడవునా ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అవసరాలున్నాయని ఆరా తీశారు. అవి కూడా చేస్తామంటూ భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛను పెంచి ఇవ్వడం సంతోషం గా ఉందని, మందులు ఇతరత్రా ఖర్చులకు ఇప్పుడు వరాయి వాళ్లను చేయిచాచి అడగాల్సిన పనిలేదని పలువురు వృద్ధుల సంతృప్తి వ్యక్తం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వైఫల్యాలను ఒక్కొక్క టిగా తొలగిస్తూ మీరు మెచ్చే విధంగా పాలన చేస్తున్నామా? లేదా అంటూ స్థానికుల నుంచి మంత్రి సమాధానాలు రాబట్టారు. ప్రభుత్వపరంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదవర్గాల కోసం ఆర్థిక వెసులుబాటు లేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని, ఇవికాక రాబోయే నెలరోజుల్లో మరిన్ని పథకాలు మీకు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రితో పాటు నేతలు తమ ఇళ్లకు వచ్చి ఆప్యాయంగా పలకరించడం సంతృప్తికరంగా ఉందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఏడాదిలో మార్పు చూపించారు. ఇప్పుడు స్వేచ్ఛగా ఉన్నాం. పింఛన్ దగ్గర నుంచి తల్లికి వందనం వరకు అంతా బాగుంది. బస్సులో కూడా ఉచిత ప్రయాణం అంటున్నారు. ఇంతకంటే సంతోషం ఏమీ ఉంటుంది అంటూ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. దీంతో నేతలు ఉబ్బి తబ్బిబయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ నేత అని పేద వర్గాలను ఆదుకోవడమే ఆయన ప్రధాన లక్ష్యంగా పేర్కొంటూ ఏడాదిలో ప్రజలకు చేసిన మేలును ప్రజలకు వివరించేందుకు సుపరిపాలనతో తొలి అడుగు పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు బోయిన గోవిందరాజులు, రమేష్, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామక్రిష్ణ, పూజారి శైలజ, రోణంకి లీలామోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేసి 'పి-4' లక్ష్యాలను సాధించాలి: ఎమ్మెల్యే కళా వెంకట్రావు

చీపురుపల్లి, జులై 5 ప్రభాతవార్త ; అధికారులు సమన్వయంతో పనిచేసి బి ఫోర్ లక్ష్యాలను సాధించాలని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సాధన కోసం ప్రతి ఒక్కరం పనిచేయాలన్నారు. పేదల సాధికారత కోసమే పి ఫోర్ అమలు చేయడం జరుగుతుందన్నారు. సంపదపరులను అధికంగా గుర్తించి వారి



ద్వారా అట్టడుగున గల పేద ఫామిలీలను దత్తత తీసుకునే విధంగా ఈ పథకం ద్వారా కృషి చేయాలన్నారు. 2004 నాటికి ప్రజలలో ఆదాయ అభివృద్ధిని పెంపొందింపజేసి ప్రపంచంలోనే నెంబర్ వన్ గా ఆంధ్రప్రదేశ్ నిలబడాలన్నారు. పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, మాజీ ఆర్ఎస్ఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, తెలుగుదేశం నాయకులు రౌతు నారాయణరావు, ఇజ్జిరోతు రాంబాబు, ఎంపీడీవో సురేష్, చీపురుపల్లి తాసిల్దార్ ధర్మరాజు, గరివిడి మేరకు ముదుదాం గొర్ల మండలాల తాసిల్దారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్అదాలత్ లో 14 కేసుల పరిష్కారం

కురుపాం, జులై 5 ప్రభాతవార్త ; జాతీయ లోక్ అదాలత్ లో కురుపాం మేజిస్ట్రేట్ కోర్టు కు సంబంధించి 14 కేసులు పరిష్కారమయ్యాయి. శనివారం కురుపాం మేజిస్ట్రేట్ కోర్టు కు సంబంధించి పార్వతీపురం సివిల్ జెడ్జి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి సౌమ్య జోస్ఫిన్ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ కు సంబంధించి 9 ,ఎఫ్ పి సి కి సంబంధించి 2 కేసులు, ఎడ్మిషన్ కు సంబంధించి 3 కేసులు రాజీ అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులుగా న్యాయవాది ఎం. శ్రావణి, సోషల్ వర్కర్ జి. వెంకటరావు వ్యవరించారు. కోర్టు కానిస్టేబుళ్లు ఏ మురళి, ఎ. వేణు,రామ్మోహన్, కక్షిదారులు పాల్గున్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

కురుపాం, జులై 5 ప్రభాతవార్త ; గ్రామాల్లో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని దీనిపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పి నారాయణ రావు అన్నారు. శనివారం మండలంలో షేకుపాడు, రంగుపురం, దండుసూర గ్రామంలో గిరిజనులతో పలు విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామాల్లో అధికంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయిని, వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రతలు తీసుకోవాలని అలాగే గ్రామాలలో మత్తు పదార్థాలు నిషేదించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ట్రైనీ ఎస్ ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## '9న సమ్మెకు మద్దతివ్వాలి'

మక్కువ జులై 5 ప్రభాతవార్త: మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు, పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె మక్కువ మండలం విద్యాశాఖ అధికారికి ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మెమొరాండం అందించారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం నాయకులు



పార్వతి, రవణమ్మ, పాఠశాల స్వీపర్ల సంఘం నాయకులు కే రాధ లక్ష్మి, సిఐటియు మండల కన్వీనర్ కృష్ణారావు కో కన్వీనర్ దాలమ్మ కమిటీ సభ్యులు జి పవన్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ వై నాయుడు పాల్గొన్నారు.


## 'కూటమి' ఏడాది పాలనలో రాష్ట్రం సుభిక్షం: కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు

గరివిడి జూలై,5 ప్రభాత వార్త ; కూటమి సర్కారు ఏడాది పాలనలో రాష్ట్రం సుభిక్షంగా మారిందని,ప్రజలు సుఖ సంతోషాలు తో ఉన్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. ఏడాది కాలంలో హామీలు నెరవేర్చిన ఘనత చంద్రబాబు నాయుడు దే నని ఆయన స్పష్టం చేశారు. టీడీపీ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించడం లో భాగంగా సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం గరివిడి పట్టణంలో శనివారం సాయంత్రం ఆపార్టీ నిర్వహించింది. కరపత్రాలు పంచి ప్రజలు కి అభివృద్ధి, సంక్షేమం వివరించారు. ప్రజల నుండి సానుకూల స్పందన లభించిందంతో టిడిపి నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. మాజీ ఎంపిపి, టిడిపి సీనియర్ నాయకుడు పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు సారేపాక సురేష్, టీడీపీ నాయకులు గొట్టిముక్కల సత్తిరాజు, తూట శ్రీను, వెంపడాపు రమణ మూర్తి, సీరపు శ్రీను,దుక్క రామకృష్ణ, సూరప్పడు, రెడ్డి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## యువ ఇంజనీర్ గణేష్ స్మారకార్థం రక్తదాన శిబిరం

నెల్లిమర్ల, జూలై 5, ప్రభాతవార్త ; విజయవాడలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జరజాపు పేట గ్రామానికి చెందిన యువ ఇంజనీర్ మద్దిల గణేష్ జ్ఞాపకార్థం ఆ గ్రామంలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష ఆదరణ లభించింది. రక్తదాన శిబిరాన్ని నెల్లి మర్ల నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి గణేష్ మరణం బాధాకరమని , కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ రక్తదాన 36 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. విజయనగరానికి చెందిన బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో డాక్టర్ టీవీ ఎల్ ఎస్ నాగేశ్వరరావు, మాళవిక పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అవనాపు సత్యనారాయణ, నల్లి బంగారు చంద్ర శేఖర్, తుమ్ము వెంకటరమణ, పోలుబోతు నారాయణమూర్తి, మద్దిల వాసు,నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, కింతాడ కళావతి, కాళ్ల రాజశేఖర్, అవనాపు మురళీ కృష్ణ, ఉపాధ్యాయులు మద్దిల సన్యాసిరావు, తాలాడ మహేష్,సుంకర మోహన రావు, కడలి సత్యసాయి గణేష్, మద్దిల సత్యన్నారాయణ, హరి మోహన్, కుటుంబ సభ్యులు మద్దిల సత్యన్నారాయణ (పూజారి), మద్దిల కృష్ణారావు పాల్గొన్నారు

## ప్రజాసంక్షేమమే 'కూటమి' ధ్యేయం: ఎమ్మెల్యే కళా వెంకట్రావు



గుర్ల, జులై 5 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో శనివారం మండలంలోని కెల్ల గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన పథకాలను వివరించి వారితో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు తొలి ఏడాదిలోనే ఎన్టీఆర్ బరోసా కింద వృద్ధులు,వితంతువులకు నాలుగు వేల పెన్షన్లు అందజేస్తున్నామని, దివ్యాంగులకు కుష్టి వ్యాది గ్రస్తులకు ఆరువేలు పెన్షన్లు,కిడ్నీ, కాలేయం వ్యాధులకు పదివేలు,పూర్తిగా వైకల్యం ఉన్నవారికి15వేలు రూపాయలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. కేటీఆర్, మండల నేతలు వెన్ని సన్యాసినాయుడు, చనమల మహేష్, తిరుమల రాజ్ కిరణ్ కుమార్, గొర్లి రామనాయుడు, మండల అప్పలనాయుడు, పిల్ల అప్పలనాయుడు, కిలారి సూర్యనారాయణ, కెల్ల గోవిందు, విమల రాణి పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల రాజీ

పార్వతీపురం, జులై 5, ప్రభాతవార్త: జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 116 కేసులను ఇరువురి అంగీకారంతో రాజీ చేయడం జరిగిందని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు అన్నారు.



శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించు కోవడానికి లోక్ అదాలత్ మంచి మార్గదర్శిగా ఉపయోగపడుతుంది అన్నారు. సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, ఇతర వివాదాలను పరిష్కరించడం మంచి పరిణామమని అన్నారు. కక్షిదారులు రాజీ చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గుతాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. లోక్ అదాలత్ లో బాధితులకు న్యాయం త్వరగా లభించే అవకాశం ఉంటుందన్నారు. లోక్ అదాలత్ లో సుమారు రూ: 18,24,808 విలువైన కేసులలో రాజీ చేయడం జరిగిందని వివరించారు. ప్రిలిటిగేషన్ కేసులో ఆస్తి వివాదంలో కూతురు తల్లిపై వేసిన కేసులో కుమార్తెకు ఆరు ఎకరముల భూమిని తల్లి ద్వారా ఇప్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.సౌమ్యా జాస్పిన్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. చంద్ర కుమార్, బార్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీనివాస రావు లోక్ అదాలత్ సభ్యులు, అధిక సంఖ్యలో కాక్షిదారులు పాల్గొన్నారు.

## 'అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు'

గజపతినగరం, జూలై 5, ప్రభాతవార్త: ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ అధికారి పి.కిరణ్ కుమార్ హెచ్చరించారు . శనివారం ఆయన పట్టణంలోని సత్య సాయి ట్రేడర్స్, శివ శక్తీ ఆగ్రో కెమికల్స్ ఎరువులు దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రికార్డులలో ఎరువులు నిల్వ వివరాలు, గోడౌన్ లో, ఈపాస్ మెషిన్ లో నిల్వ వివరాలు



పరిశీలించారు. సరఫరాదారు వివరాలు లైసెన్సో నమోదు అయింది.. లేనిది.. తనిఖీ చేశారు. అధిక ధరలకు విక్రయించిన, అనవసర ఎరువులు లింక్ పెట్టిన లైసెన్స్ రద్దు చేస్తామని దుకాణాల యజమానులను హెచ్చరించారు.

## అభివృద్ధి ఫలాలు అందిస్తున్న 'కూటమి' పాలన: ఎమ్మెల్యే రంగారావు



బొబ్బిలి జూలై 5 ప్రభాతవార్త ; తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు అధికారులు ప్రజలకు విశదీకరించాలని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు అన్నారు శనివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపగడపకు వెళ్లి మనం ఇచ్చే అభివృద్ధి గురించి, సమస్యలు గురించి తెలుసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించిన మేరకు మనమంతా ప్రజల్లోకి వెళ్లాలని ఎమ్మెల్యే బేబీ నాయన సూచించారు. బొబ్బిలి పట్టణంలో 29వ వార్డు మండలంలో సీతయ్యపేట గ్రామం ఆయన స్వయంగా వెళ్లి ప్రజలను కలిశారు.

## స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్

సాలూరు, జూన్ 5 ప్రభాతవార్త : సాలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శని వారం స్వర్ణాంధ్ర 2047 నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం జిల్లా డుమా పీడి రామ చంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించగా మంత్రి సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అందులో భాగంగా గ్రామీణా భివృద్ధి, మౌలిక సదుపాయాల మెరు గుదల, విద్య, ఆరోగ్యం, రవాణా, నీటి సరఫరా, పౌర సేవలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రంగాల వారీగా అధికారులతో మంత్రి చర్చించారు. ఎంపీడీవో గొల్లపల్లి పార్వతి, నిమ్మాది. చిట్టీ, ఆముదాల.పరమేష్ గుల్లా వేణు ఇంకా అధికారులు, పాల్గొన్నారు.


## 9న దేశవ్యాప్త సమ్మెకు కార్మికుల మద్దతు

లక్కవరపు కోట, జులై 5 ప్రభాతవార్త ; మండలం లోని వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వామపక్షాలు జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా ఆయా మండల శాఖాధిపతులను కలిసి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్నీ అందజేయడంతో పాటు జూలై 9న జరిగే సమ్మె కి మద్దతుగా తాము కూడా పాల్గొనున్నట్లు సమ్మె నోటీసు సిఐటియు నాయకులు గాడి అప్పారావు తరిని వెంకట వెంకటరమణల ఆధ్వర్యంలో అందజేశారు. ఆశా వర్కర్ల నాయకురాలు గొల్ల దేవి పంచాయతీ కార్మికుల నాయకులు మధ్యాహ్న భోజన నాయకులు పాల్గొన్నారు

## రాజాలమ్మ గుడి రహదారికి మరమ్మతులు

గుర్ల జులై 5 ప్రభాత వార్త: స్థానిక గుర్ల గ్రామానికి చెందిన వైసిపి నేత మంత్రి వెంకటరమణ తమ సొంత నిధులు 20000 వేల రూపాయలతో రాజాలమ్మ గుడి రహదారికి క్రసర్ బుగ్గతో తాత్కాలికంగా పనులు చేపడుతున్నారు. గ్రామానికి చెందిన వైసీపీ నేత మంత్రి రమణ సేవా దృక్పథంతో తన సొంత నిధులతో పనులు చేపట్టారు. గుడికి వెళ్లే దాహదారి కావడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈ పనులు చేపట్టానని ఆయన తెలిపారు.


## 'రైతుబజార్‌ను వాడుకలోకి తెస్తాం'



సాలూరు, జూలై 5 ప్రభాతవార్త : సాలూరు పట్టణంలో ఉన్న ఏంఎంసీ మార్కెట్ యార్డ్ కార్యాలయంలో చైర్మన్ ముఖి సూర్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు పలు అంశాలపై దృష్టి పెట్టామని మొదటిగా ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న రైతుబజార్ ను వాడుక లోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని అలాగే మున్సిపల్ కమీషర్ ఇంకా టౌన్ సిఐ దృష్టికి ఈ విష యం తీసుకెళ్తామన్నారు. వైస్ చైర్మన్ మింది సింహాచలం, ఇంచార్జ్ సెక్రటరీ నవీన్ కుమార్, డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఆధారాలు లేకుండా ఆరోపణలు అర్థరహితం'

ఆమదాలవలస,జూలై 5,ప్రభాతవార్త ఆమదాలవలస నుండి రైల్వే గూడ్స్ షెడ్ హరిచంద్రపురానికి తరలి వెళ్ళిపోతుందని వైకాపా ఇంచార్జ్ చింతాడ రవికుమార్ చేసిన ఆరోపణలో నిజం లేదని టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్ అన్నారు. చింతాడ రవికుమార్



తన ఉనికి కోసం లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను ఆందోళనకు గురి చేయడం సమంజసం కాదని అన్నారు. ఆముదలవలస నుండి ఎక్కడికో రైల్వే గుడ్ షెడ్ తరలిపోతుందని అనడానికి మీ దగ్గర ఏమైనా ఆధారాలతో నిరూపించగలరా అని ప్రశ్నించారు. కింజరాపు విశ్వనాథం, నాగళ్ళ మురళీధర్, కొండబాబు, బోనెల అప్పారావు, గురుగుబెల్లీ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ఆరోగ్యశాఖ రూపొందించిన కరపత్రాలను శనివారం ఆవిష్కరిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ తదితరులు

## డెంగీ ప్లేట్‌లెట్స్ పేరిట పేషెంట్లను దోచుకునే ప్రైవేట్ హాస్పిటళ్లపై కఠినచర్యలు

### సీజనల్ వ్యాధుల నివారణ, నియంత్రణపై వైద్య మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణ, నియంత్రణపై జుబ్లీహిల్స్‌లో ఉన్న ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో మంత్రి శనివారం సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశంలో వైద్య, ఆరోగ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్‌నాయక్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్రకుమార్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, మెడికల్ కార్పొరేషన్ ఎండీ ఫణీంద్ర రెడ్డి, జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, పబ్లిక్‌హెల్త్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ నాయల్, జాయిట్ డైరెక్టర్ శివబాలాజీ పాల్గొన్నారు. సమావేశంలో.. మే నెల నుంచే వర్షాలు ప్రారంభమయ్యాయని, వాతవరణంలో వచ్చిన ఈ మార్పుల నేపథ్యంలో మే, జూన్ నుంచే అక్కడక్కడ సీజనల్ వ్యాధులు మొదల య్యాయని అధికారులు మంత్రికి దృష్టికి తీసుకొచ్చారు. అయితే గతేడాదితో పోలిస్తే ఈసారి చాలా జిల్లాల్లో డెంగీ కేసులు తక్కువగా నమోదయ్యాయని.. గ్రేటర్ హైదరా బాద్‌లో స్వల్పంగా కేసులు పెరిగాయని తెలిపారు. 19 జిల్లాల్లో పది కంటే తక్కువ కేసులు నమోదవగా, మిగిలిన జిల్లాల్లో పదికంటే ఎక్కువ కేసులు నమోదైనట్టు అధికారులు మంత్రికి చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. డెంగీ కేసులు ఎక్కువగా నమోదవుతున్న జిల్లాలు, గ్రేటర్ హైదరాబాద్‌లో యాంటిలార్వల్ ఆపరేషన్‌ను విస్తృతం చేయాలన్నారు. వ్యాధుల తీవ్రత ఎక్కువగా ఉన్న జీహెచ్‌ఎంసీ జోన్లకు స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని జీహెచ్‌ఎంసీ అధికారులను మంత్రి ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై కలెక్టర్లతో సమీక్షించాలని హెల్త్ సెక్రటరీకి మంత్రి సూచించారు. అలాగే ట్రైబల్ ఏరియాలపై ఎక్కువగా ఫోకస్ చేయాలని, ఐటీడీఏ పీవోలతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేసి, ప్రజలకు అవగాహన కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన పేషెంట్లకు చికిత్స అందించేందుకు హాస్పిటళ్లలో అవసరమైన అన్ని వసతులతో సిద్ధంగా ఉంచాలని అధికారులను మంత్రి ఆదేశించారు. డెంగీ, ప్లేట్‌లెట్స్ పేరిట పేషెంట్లను దోచుకునే ప్రైవేట్ హాస్పిటల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై ప్రతి సోమవారం నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆరోగ్యశాఖ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఇంట్లో అలాగే ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని మంత్రి ప్రజలకు సూచించారు.

# ముగిసిన దోస్త్-2025 అడ్మిషన్ల ప్రక్రియ

### మూడు విడతల్లో సీట్ల కేటాయింపు

### కాలేజీల్లో చేరడానికి శనివారంతో ముగిసిన గడువు

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 అడ్మిషన్ల ప్రక్రియ శనివారంతో ముగిసింది. డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మూడు విడతల్లో సీట్లను కేటాయించారు. రెండు, మూడో విడతల్లో సీటు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరడానికి ఇచ్చిన గడువు కాస్త శనివారం(జులై 5)తో ముగిసింది. దీంతో 2025-26 సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసినట్టయింది. మొదటి విడతలో 65వేల మందికి సీట్ల కేటాయింపు చేపట్టగా వారిలో సుమారు 43 వేల మంది కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ ఇచ్చారు. ఇక రెండో విడతలో 43వేల సీట్ల కేటాయింపు చేయగా.. మూడో విడతలో 85,680 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు.

సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 30 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉండగా దానిని కాస్త జులై 5 వరకు పొడిగించారు. అదికాస్త శనివారంతో ముగిసింది. దోస్త్ మూడో విడత సీట్ల కేటాయింపును జూన్ 28న విడుదల చేశారు. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 82,770 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడో విడతలో 96,015 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 85,680 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 10,335 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు.

రెండు, మూడో విడతలో సీటు పొందిన వారు రూ. 500.. రూ. 1000 ఫీజు చెల్లించి ఆయా కాలేజీల్లో చేరడానికి శనివారం(జులై 5) వరకు అవకాశం కల్పించగా .. గడువు కాస్త ముగిసింది. మొత్తంగా మూడు విడతల్లో కలిపి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో చేరిన విద్యార్థుల సంఖ్యను దోస్త్ అధికారులు సోమవారం ప్రకటించే అవకాశం ఉంది. రాష్ట్రంలో 4లక్షలకిపైగా డిగ్రీ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# స్పీకర్ చైర్‌లో దళితుడు కూర్చోవడాన్ని కెసిఆర్ జీర్ణించుకోవడం లేదు

### రేవంత్‌తో చర్చించే దమ్ము కెటిఆర్‌కు లేదు

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ డిఎన్‌ఎలోనే దళిత వ్యతిరేకత ఉంది స్పీకర్ చైర్‌లో దళితుడు కూర్చొవడంతో కెసిఆర్ జీర్ణించుకోలేక అసెంబ్లీకి రావడంలేదు ఎఐసిసి అధ్యక్షుడి మల్లికార్జ ఖర్గేపై అక్కసుతో ఆయనకు వ్యతిరేకంగా పోస్టర్లు వేయించారు అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శనివారం సిఎల్‌పి కార్యలయంలో విలేఖరులతో మాట్లాడుతూ మా ప్రభుత్వం పైన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఆడిపోసుకోవడమే కెటిఆర్‌కు పనిగా మారిందని దుయ్యబట్టారు. అక్కసు, కుళ్లు తప్ప కెటిఆర్‌లో మాటల్లో ఏ మాత్రం పస లేదని తెలిపారు. మా ప్రభుత్వ పనితీరుపై బహిరంగ చర్చకు సిద్ధమా అని కెటిఆర్ సవాల్ చేస్తున్నారు. మా ప్రభుత్వ పనితీరుపై ఎప్పుడైనా మేం చర్చకు సిద్దం అని ఆయన ప్రకటించారు. ప్రజాస్వామ్యం లో చర్చకు చట్ట సభలున్నాయి అక్కడ జరిగే చర్చలు రికార్డు అవుతాయి అని ఆయన అన్నారు. అసెంబ్లీలో చర్చకు రావాలని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత కొన్ని రోజులుగా సవాల్ విసురుతున్నారు..కృష్ణా, గోదావరి జలాలతో పాటు అన్ని అంశాలపై అసెంబ్లీలో చర్చకు మేం సిద్దం నీకు దమ్ముంటే స్పీకర్ దగ్గరకు వెళ్లి అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు కోరుతూ మీ పార్టీ తరపున లేఖ ఇవ్వండని ఆయన తెలిపారు. ప్రధాన ప్రతిపక్ష నేత కెసిఆర్ ను అసెంబ్లీకి తీసుకువచ్చి చర్చ చేయమనండి అని కోరారు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించేంత స్థాయి, దమ్ము బచ్చా కేటీఆర్ కు లేదు.. మేం చాలుకేటీఆర్ హరీష్ రావు లాంటి పిల్ల గాళ్లకు మేం చాలు, మా ముఖ్యమంత్రి అవసరం లేదని ఆయన అన్నారు. ప్రెస్ క్లబ్ లో చెట్ల కింద ఎందుకు అసెంబ్లీ కి రండి, తేల్చుకుందాం అని ఆయన అన్నారు. కెటిఆర్ రైతుల కోసం మా ప్రభుత్వం ఏం చేసిందో చర్చకు మేం సిద్ధం అని అన్నారు. సిరిసిల్ల, చింతమడక, తెలంగాణ భవన్ , ప్రెస్ క్లబ్ ఎక్కడికైనా వచ్చి చర్చిస్తామని అన్నారు. 72 గంటలు కాదు,72 నిమిషాల్లోనైనా చర్చకు సిద్ధం..మా ముఖ్యమంత్రి చెప్పినట్లు వచ్చే ఎన్నికల్లో మేం వంద సీట్లు గెలుస్తామని ఆయన ధంకా భజాయించి చెప్పారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో వేసింది మా ప్రభుత్వం అని అన్నారు.

# టెట్-2025 ప్రాథమిక కీ విడుదల

### 8 వరకు అభ్యంతరాలు స్వీకరణ

### పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూన్ 18 నుంచి 30 వరకు నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)-జూన్-2025 పరీక్షలకి సంబంధించిన ప్రాథమిక కీని పాఠశాల విద్య శాఖ శనివారం విడుదల చేసింది. ప్రాథమిక కీపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 8 సాయంత్రం 5 గంటల వరకు నమోదు చేసుకోవాలని పాఠశాల విద్య డైరెక్టర్, టెట్-2025 ఛైర్మన్ నవీన్ నికోలస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా టెట్ పరీక్షలు జూన్ 18 నుంచి 30 వరకు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షలకు 74 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలను 9 రోజులపాటు 18 సెషన్‌లలో నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 66 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహిం చారు. టెట్ పరీక్షలకు రాష్ట్రంలో 1,83,653 దరఖాస్తులు రాగా.. అందులో పేపర్-1కి 63,261 మంది, పేపర్-2కి 1,20,392మంది దరఖాస్తు చేసుకున్నారు. 2 పేపర్లకు 15,000 మంది దరఖాస్తు చేసుకున్నారు. పేపర్-1 పరీక్షలకి 63,261 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 47,224 మంది (74.65 శాతం) పరీక్షకు హాజరయ్యారు. పేపర్-2లో భాగంగా గణితం అండ్ సైన్స్ పరీక్షకి 66,686 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 48,998 మంది(73.48 శాతం) మంది హాజరయ్యారు. పేపర్-2 సోషల్ స్టడీస్‌కి 53,706 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 41,207 మంది(76.73శాతం) పరీక్షలకి హాజరయ్యారు.

# అసెంబ్లీ చర్చకు రమ్మంటే ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతానంటున్న కెసిఆర్

### కాంగ్రెస్ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** గోదావరి, కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చ పెడదామని సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుంటే కెసిఆర్ మాత్రం ప్రెస్‌మీట్ పెడతా అంటున్నారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించిన సామ స్పందించారు. కెసిఆర్ అసెంబ్లీకి వస్తే బతుకు గోదాట్లో దూకినట్లే అని భాష్యం చెప్పారు. కృష్ణాలో మునిగినట్లేననే విషయం బిఆర్‌ఎస్ నేతలకు తెలియదన్నారు. అందుకే రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చర్చ విషయాన్ని బిఆర్‌ఎస్ నేతలు కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్తే కెసిఆర్ మాత్రం నేను ప్రెస్‌మీట్ పెడతానని చెబుతున్నారని ఈ నిర్ణయంతో గులాబీ నేతలు తలగొక్కుంటున్నారని సెటైర్ వేశారు. ప్రెస్‌మీట్ అయితే అడిగేవాళ్లు ఉండరు. చెప్పాల్సింది చెప్పి దులుపుకుని పోవచ్చనే కెసిఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని సామ విమర్శించారు. ఎవరైనా మీడియా ప్రతినిధి ప్రశ్న వేస్తే 'ఏ పేపర్ నీది.. ఏం తెల్సు నీకు.. నాకంటే తెల్విఉందా నీకు' అంటూ రిపోర్టర్‌పైనే కెసిఆర్ ఎదురుదాడి చేసుడు మనకు తెలిసిందే కదా అంటూ పోస్టు చేశారు.

# గిరిజనుల సంఖ్యలో కొత్తగూడెం అగ్రస్థానం

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 33 జిల్లాలలో గిరిజనుల జనాభాను చూస్తే అత్యధికంగా కొత్తగూడెం జిల్లా అగ్రస్థానంలో ఉంది. ఈ జిల్లాలో నాలుగు లక్షల మంది గిరిజన జనాభా ఉన్నట్లు ప్రభుత్వ సర్వేలో వెల్లడైంది. అలాగే 3 లక్షల మందితో మహబూబాబాద్ రెండో స్థానంలోను, 2.25 లక్షలతో ఆదిలాబాద్ మూడో స్థానంలో ఉన్నాయి. ఇక రాష్ట్రంలోని నల్గొండ జిల్లాలో 2.10 లక్షల మంది గిరిజనులు, ఖమ్మంలో 2 లక్షల మందితో అధిక జనాభాను కలిగి ఉన్న జిల్లాగా నమోదైంది. అదేవిధంగా రాష్ట్రంలో లక్ష నుంచి లక్షన్నర మధ్య రంగారెడ్డి, సూర్యాపేట, కొమరం భీమ్, నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలు, 50 నుండి లక్ష జనాభా మధ్యన కలిగిన షెడ్యూల్ ట్రైబ్స్ జిల్లాలు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ మంచిర్యాల, నిర్మల్, ములుగు ఉన్నాయి. వీటితో పాటు, హైదరాబాద్‌లో 50, వేలు, భువనగిరిలో 44 వేలు, వనపర్తిలో 46 వేలు ఎస్టీల జనాభా ఉంది. 20 నుండి 40 వేల మధ్యన గిరిజన జనాభా గలిగిన జిల్లాలు జనగాం, హనుమకొండ, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, నారాయణపేట, జోగులంబ గద్వాల్, కరీంనగర్, పెద్దపల్లి, జోగులాంబ గద్వాల తక్కువ జనాభాతో కలిగి ఉన్న జిల్లాలుగా ఉన్నాయి.

# వైద్య పోస్టుల సెలక్షన్ లిస్ట్ విడుదల

### ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు 156

### ఎంఎన్‌జెలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 45

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా ఇప్పటికే ఈ యేడాదిలో రెండు నోటిఫికేషన్లను జారీ చేయగా.. ఇప్పుడు డాక్టర్లకు మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు మరో శుభవార్త తెలిపింది. ఆయుష్ మెడికల్ ఆఫీసర్, ఎంఎన్‌జె హాస్పిటల్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు సంబంధించిన సెలక్షన్ లిస్ట్‌ను శనివారం విడుదల చేసింది. ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు 156 ఉండగా.. ఎంఎన్‌జేలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 45 ఉన్నాయి. ఈ పోస్టులకు ఎంపికైన వారి వివరాలను మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు శనివారం ప్రకటించింది. పోస్టుల భర్తీతో ఆయుష్ వైద్య సేవలు మరింత మెరుగవుతాయని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ఆయుష్ వైద్య సేవలను బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను మంత్రి గుర్తుచేశారు. ఆయుష్‌లో ఇటీవలే సుమారు 630 వరకు యోగా ఇన్‌స్ట్రక్టర్లను నియమించామని, మరో 200లకు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చామన్నారు. అలాగే రాష్ట్రంలో కేన్సర్ పేషెంట్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కేన్సర్ వైద్యసేవలను విస్తరిస్తున్నామని మంత్రి తెలిపారు. కొత్తగా 45 మంది డాక్టర్ల నియామకంతో ఎంఎన్‌జే కేన్సర్ హాస్పిటల్‌లో వైద్యసేవలు మరింత మెరుగవుతాయన్నారు. జిల్లాలకు కూడా ప్రభుత్వ కేన్సర్ వైద్య సేవలను విస్తరిస్తున్నామని మంత్రి వెల్లడించారు. కొత్త జిల్లాల్లో డిస్ట్రిక్ట్ కేన్సర్ కేర్ సెంటర్లను ఏర్పా టు చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో రీజనల్ కేన్సర్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు మంత్రి తెలిపారు. ఈ సెంటర్లు అందుబాటులోకి వచ్చాక, పేషెంట్లు హైదరాబాద్ వరకూ రావాల్సిన అవసరం ఉండబోదని.. జిల్లా స్థాయిలోనే మెరుగైన వైద్య సేవలు అందుతాయని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు.

# భట్టి విక్రమార్క ఎల్‌ఒసితో కేన్సర్‌ను జయించిన మహిళ

### గాంధీభవన్ ముఖాముఖి కార్యక్రమానికి స్పందన

### కృతజ్ఞతలు తెలిపిన భర్త రామకృష్ణ

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఎల్‌ఒసితో ఒక మహిళ కేన్సర్ జయించి మంత్రులతో ముఖాముఖి కార్యక్రమానికి ఒక సార్థకత చేకూర్చింది. కాంగ్రెస్ పాలకులు గడీలకు పరిమితం కాకుండా, ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేల వరకు ప్రజల బాధలు వారి బాధలుగా భావిస్తూ నిత్యం ప్రజల్లో ఉండటం వల్ల వారి కష్టసుఖాలకు పరిష్కార మార్గం సత్వరమే దొరుకుతున్నది. ఆర్థికకష్టాలు రాష్ట్రాన్ని చుట్టుముట్టినా నేనున్నాని అనే ధీమా ప్రజల్లో భద్రతా భావం పెంపొందిస్తున్నది. మంత్రులతో ముఖాముఖి వంటి కార్యక్రమం ఎంతోమంది అణగారిన వర్గాల ప్రజలకు ప్రభుత్వంను చేరువలోకి తీసుకొచ్చింది. కేన్సర్ జయించిన మహిళ కుటుంబం వివరాల్లోకి వెళితే.. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరుకు చెందిన రామకృష్ణ హైదరాబాద్ నగరంలో మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా ఆయన భార్య క్యాన్సర్ లంప్ తో బాధపడుతున్నట్టు గుర్తించి ఓ ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలో చేర్పించారు. కొంతకాలం చికిత్స అనంతరం వారు వైద్యఖర్చులు భరించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ సమయంలో గాంధీభవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం జరుగుతుందని తెలుసుకొని రామకృష్ణ కుమారుడు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లును కలిసి లిఖితపూర్వకంగా తన తల్లిదండ్రుల ఆవేదనను వివరించారు. చలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వెంటనే లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇచ్చి రామకృష్ణ జీవితం సహచరికి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సహాయం ఎక్కడ ఆగకుండా ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేసి చెప్పాలని తన సిబ్బందిని ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎల్ ఒ సి తో రామకృష్ణ తన భార్యకు 5 సార్లు కీమో థెరపీ చేయించ గలిగారు. కీమో అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించగా రామకృష్ణ శ్రీమతి క్యాన్సర్ మహమ్మారి నుంచి పూర్తిగా విముక్తి పొందినట్టు వైద్యులు నిర్ధారించారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్పందించడంతో తన కుటుంబం నిలబడిందని, శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రామకృష్ణ డిప్యూటీ సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. క్యాన్సర్ ను విజయవంతంగా జయించిన ఆ కుటుంబానికి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలియజేశారు.

# గురుకుల సీట్ల విషయంలో దళారులను నమ్మొద్దు

### పైరవీకారులతో తస్మాత్ జాగ్రత్త

### పారదర్శకంగా సీట్లు కేటాయింపు

### సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్‌సి అభివృద్ధి శాఖ అధ్వర్యంలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకులాల్లో సీట్ల విషయంలో దళారులను నమ్మి మోసపోవద్దని ఎస్సీ గురుకుల సొసైటీ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసింది. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాలయాల్లో అడ్మిషన్ల విషయంలో వివిధ తరగతుల్లో సీట్లు ఇప్పిస్తామని కొంతమంది మధ్య దళారులు డబ్బులు తీసుకొని మోసపోయిన సంఘటనలు సొసైటీ దృష్టికి రావడం జరిగిందని.. కాబట్టి తల్లిదండ్రులు అలాంటి మోసగాళ్ల చేతిలో వారు చెప్పే మాట లను నమ్మవద్దని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియపరుస్తున్నట్టు సొసైటీ ప్రకటించింది. కొంత మంది మధ్య దళారులు పలువురు ప్రజా ప్రతి నిధులైన ఎమ్మెల్యే, ఎంపీల పేరుతో ఉన్నా లెటర్ ప్యాడ్లు ఉన్నా వాటిని ఫ్యాబ్రికేటెడ్‌గా తయారుచేసి తల్లిదండ్రులను మోసం చేస్తున్న సంఘటనలు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరింది. ఇలా మోసం చేసిన వారిపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలనీ సంస్థ సూచించింది. గతంలో సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఇష్టారీతిగా సీట్లను అమ్ముకోవడం, డబ్బులు ఇచ్చినవారికి, మధ్య దళారుల చేత పైరవీ చేసిన వారికి సీట్లను కేటాయించిన సంఘటనలు పలు పిర్యాదులు రావడం జరిగిందని... దాంతో ఈ ఏడాది 2025-26 విద్యాసంవత్సరం నుండి గురుకులాల్లో ఎంతో పారదర్శకంగా అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహించడం జరిగింది. తద్వారా అట్టడుగు వర్గాలకు అలాగే ఆదాయం తక్కువ వున్న నిరుపేదవర్గాల కుటుంబాలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇలా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందిరికి ప్రవేశాల కోసం ఫిబ్రవరిలో నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పారదర్శకంగా సీట్లను కేటాయించడం జరిగింది. సీట్లు లభించిన విద్యార్థులకు వారు రిజిస్టర్ చేసుకున్న మొబైల్ ఫోన్లకు సంక్షిప్త సమాచారం అందించడంతోపాటు వాయిస్ మెసేజ్ సైతం పంపించడం జరిగింది. దీంతోపాటు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అధికారిక వెబ్ సైట్‌లో కుడా మెరిట్ లిస్టును పొందుపర చడం జరిగిందని సంస్థ తెలిపింది. ఇలా అన్ని దశలలో ఎక్కడ ఎలాంటి పొరపాటు లేకుండా పూర్తి పారదర్శకంగా మెరిట్ విద్యార్థులకు సీట్లను కేటాయించడం జరిగిందని.. ఈ నేపథ్యంలో మధ్యదళారులు ఎటు తోచకపోవడంతో ఇప్పుడు పలు మార్గాలను ఎంచుకొని కొందరు అమాయక తల్లిదండ్రులను టార్గెట్‌గా చేసుకొని సీట్లను ఇప్పిస్తామని డబ్బులు దండుకొంటున్నారని పేర్కొం ది. కాబట్టి తల్లిదండ్రులు మోసపోవద్దని.. మెరిట్ విద్యార్థులు రిపోర్ట్ చేసి ఇంకా జాయిన్ కాకపోతే ఏర్పడిన ఖాళీ సీటును తదుపరి మెరిట్ వున్న విద్యార్థిచే భర్తీ చేయబడుతుందని సొసైటీ స్పష్టం చేసింది. అన్ని విషయాలను తల్లిదండ్రు లందరు అర్థం చేసుకొని జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నట్టు సంస్థ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది.

# అసెంబ్లీలో చర్చిద్దాం రా..!




### సిఎం సవాల్‌కు స్పందించని ప్రతిపక్ష నేత

### కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** అసెంబ్లీలో చర్చిద్దాం రా..! సిఎం రేవంత్‌రెడ్డి సవాల్‌కు ప్రతిపక్షనేత కెసిఆర్ స్పందించడంలేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో విచిత్ర పరిస్థితి కనిపిస్తుందని సాధారణంగా ప్రతిపక్ష పార్టీ అసెంబ్లీ సమావేశము పరచమని అధికార పార్టీని డిమాండ్ చేస్తుందని కానీ ఇక్కడ రివర్స్ ఉందని సిఎం రేవంత్ అసెంబ్లీ పెడతా ప్రతిపక్ష నాయకుడు రావాలి అని కోరుతున్నాడని అన్నారు. ప్రతిపక్షనేత కెసిఆర్ సభకు వస్తా అంటే అసెంబ్లీ పెడతా రండి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరుతున్నా ప్రతిపక్ష నాయకుడు మాట్లాడ కుండా సెకండ్ బెంచ్ లీడర్స్ మాట్లాడు తున్నారని అన్నారు. జాతీయపార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపప్రాంతీయ పార్టీ ప్రతిపక్షనే కెసిఆర్ మధ్యలో సెకండ్ బేంచ్ కెటిఆర్,హరీశ్‌రావులు వచ్చి బోట్స్ క్లబ్ కి ప్రెస్ క్లబ్ కి రా అంటున్నారని రెండు రోజులు పోతే కల్లుదుకాణం కాడికిరా అని అంటారేమో జగ్గారెడ్డి విమర్శించారు. కెటిఆర్ ఆంధ్రోళ్ల ను తిట్టింది నువ్వే,కాలుకు ముళ్ళు గుచ్చుకుంటే నోటితో తీస్తా అన్నది మీరే అని ఆయన ఎద్దేవ చేశారు. కెసిఆర్ గ్రేటర్ ఎన్నికలు రాగానే ఆంధ్రా వాళ్ళ కాళ్ళకు ముళ్ళు గుచ్చుకుంటే పంటితో తీస్తా అన్నావు అప్పుడు నీ అజెండా నీది నీళ్లను దొంగతనం చేసిన వాళ్లను ఇంటికి పిలిచి ఎందుకు మీటింగ్ పెట్టినవు అని నిలదీశారు. రేవంత్ కెసిఆర్ ఇద్దరూ మొదటి బెంచ్ వాళ్ళే అని ఆయనఅన్నాఉ. నువ్వు కోడి కూర పెడితివి అక్కడ పోయి చేపల కూర తిని వస్తిరి అని ఎకసెక్కాలు చేశారు. రేవంత్ గడ్డం పట్టుకుని బతిమి లాడుతున్నారు అసెంబ్లీకి రండి చర్చ చేద్దాం, సలహాలు ఇవ్వండి అంటున్నాడు ఎం ఎల్ ఎ లు చర్చ చేసేది అసెంబ్లీ లోనాఅని ప్రశ్నించారు. కెటిఆర్ దమ్మంటే మీ ప్రతిపక్షనేతతో రాజీనామా చేయించు నీవే లీడర్‌గా వచ్చి చర్చ చేయ్ అన్నారు. మీ నాయన చంద్రబాబు విహెచ్ నాయ కత్వంలో పనిచేశారు.



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

# కరీంనగర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

### కేంద్రమంత్రి బండి సంజయ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో అంతవరకే రాజకీయాలు.. ఆ తర్వాత వార్డు మెంబర్ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు మనకు ఓట్లు వేసిన గెలిపించిన ప్రజల మనోభావాలకు అనుగుణంగా నాయకులము అన్న విషయాన్ని మర్చిపోయి, ప్రజలకు సేవకులుగా వారి అవసరాలను గుర్తించి, గ్రామాల అభివృద్ధికి కృషి చేసినప్పుడే ప్రజలు మనల్నను ఆశీర్వదిస్తారని, హక్కున చేర్చుకుంటారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక, జమ్మికుంట మండలాల పరిధిలో1కోటి 56 లక్షల వ్యయంతో, వీణవంక మండలంలో 18 అంతర్గత సీసీ రోడ్లను నిర్మించగా, కరీంనగర్ నుండి వీణవంకకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను హుజురాబాద్ బిఆర్‌ఎస్ శాసనసభ్యుడు, బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, బిజెపి పార్టీ శ్రేణులు బండి సంజయ్‌కుమార్ ఘనంగా గజమాలతో స్వాగతం పలికారు. వీణవంకలో నిర్మాణమైన 18 సీసీ రోడ్లను మంత్రి బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు.

అనంతరం జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో మరో 78లక్షల వ్యయంతో 13అంతర్గత సీసీ రోడ్లను ఇరువురు చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకుముందే పలుచోట్ల గ్రామ దేవతలకు, పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ గడిచిన ఆరు సంవత్సరాల కాలంలో 20వేల కోట్ల రూపాయల వ్యయంతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రజల అవసరాలను గుర్తించి, నంబర్ 1 పార్లమెంట్‌గా అభివృద్ధిలో తీర్చిదిద్దానని, మరిన్ని నిధులు అభివృద్ధి పనులకు తీసుకువస్తానని బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేసారు.

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధికి అగ్రగామిగా తీర్చిదిద్దడమే పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులకు రాజకీయాలు, పార్టీలు పక్కనపెట్టి ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం కలిసికట్టుగా అందరితో కలిసి పనిచేస్తున్నానని మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలిపారు. జాతీయ ఉపాధి పథకం కింద ఈ నిధులను తీసుకువచ్చినట్లు మంత్రి విలేకరులకు తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్తల కృషి ఫలితమే సమరభేరి విజయం

### ప్రమాదంలో పార్టీ కార్యకర్త మృతి బాధాకరం

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** సామాజిక న్యాయ సమరభేరి అద్భుతంగా విజయవంతం కావడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడి కృషి ఫలితమని పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సభను విజయవంతం చేసేందుకు కార్యకర్త నుంచి రాష్ట్ర నాయకుల వరకు అందరూ అహర్నిశలు కృషి చేశారని ఆయన గుర్తు చేసుకొన్నారు. రాష్ట్రంలో ప్రతి మారుమూల నుంచి నాయకులు సభలో పాల్గొన్నారని పేర్కొన్నారు. సభకు పిలవగానే రాష్ట్ర రాజధానికి వచ్చి రెండు రోజులపాటు ఇక్కడే ఉండి పిసిసి, పిఎసి సమావేశాలలో కార్యవర్గ సమావేశంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ కేడర్‌కు ఎంతో స్ఫూర్తినిచ్చారని అన్నారు.

ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, కార్యదర్శి విశ్వనాథన్, మంత్రులు అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. సామాజిక సమరభేరి సభకు హాజరై తిరుగప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ కార్యకర్త శ్రీను మృతి చెం దడం బాధాకరమని పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ, మహేష్‌కుమార్‌గౌడ్ సంతా పం తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం చెన్నైపాలెం గ్రామానికి చెందిన శ్రీను శుక్రవారం సభకు వచ్చి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడం అత్యంత బాధా కరమని పేర్కొన్నారు. పార్టీ కోసం గ్రామ స్థాయిలో విశేషంగా కృషి చేసిన నేతగా ఆయన పాత్రను పిసిసి చీఫ్ కొనియాడారు. శ్రీను కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుంటుబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

# తొలి మహిళ ఫైలట్ పూనియాకు 'వింగ్స్ ఆఫ్ గోల్డ్' పురస్కారం



భారత నావికాదళంలోనికి మొట్టమొదటి సారిగా ఫైటర్ బృందంలోనికి శిక్షణ పొందిన సబ్ లెఫ్టినెంట్ ఆస్తా పూనియా నియ మితులయ్యారు. భారత యుద్ధనౌకల ఏవియేషన్ విభాగంలోనికి మొట్టమొదటి మహిళా ఫైలట్‌గా ఆమె.

పూనియాతో పాటే లెఫ్టినెట్ అతుల్‌కుమార్‌దుల్ ప్రతిష్టాత్మకమైన వింగ్స్ ఆఫ్ గోల్డ్ ధృవపత్రాన్ని అందుకున్నారు. నావికాదళ సిబ్బంది అసిస్టెంట్ చీఫ్‌నుంచి ఆమె ఈ పురస్కారం అందుకున్నారు. ఆస్తాపూనియా నియామకంతో భారత నౌకాదళం యుద్ధనౌకలపైకి కూడా మహిళా ఫైలట్లు తొలిసారిగా నియమితులయినట్లు అసిస్టెంట్ చీఫ్ జనక్ బేవ్లీ తెలిపారు. పూనియా ఇటీవలే సెకండ్ బేసిక్ హాక్‌కన్వర్షన్ కోర్సును విశాఖపట్టణంలోని ఐఎన్ఎస్ డేగాలో పూర్తిచేసారు. ఇప్పటికే మహిళలు నావికాదళం ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్లలోను, ఎంఆర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, హెలికాప్టర్లు వంటివాటిలో మహిళలను నియమించారు. ఆస్తాపూనియా ఫైటర్ ఫైలట్ బృందంలోకి రావడంతో నావికాదళ ఏవియేషన్ విభాగంలో నారిశక్తిని ప్రతిబింబిస్తోంది. అంతేకాకుండా ఎలాంటి వివక్ష లేకుండా సమానత్వం, సంస్కృతి సాంప్రదాయాలు, మహిళలకు లభించే అవకాశాలను ప్రోత్సహిస్తున్నట్లు భారత నౌకాదళం ఒక ప్రకటన విడుదలచేసింది. 2016లోనే భారతీయ వైమానికశాఖ ముగ్గురు మహిళా అధికారులను నియమించింది. అవని చతుర్వేది, భావనా కాంత్, మోహనాసింగ్‌లు 3యుద్ధవిమానాల ఫైలట్లుగా నియమించింది. ఆ తర్వాత ఇపుడు నౌకాదళం ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్లలో కూడా నియమించిన తర్వాత యుద్ధనౌకల్లోకి ఫైటర్ ఫైలట్లుగా మహిళలు రావడం ఇదే తొలిసారి అని నౌకాదళ విభాగం ప్రకటించింది. □

# తొలి పండుగ ఏకాదశికి స్వాగతం



శ్రియః పతి శ్రీపతి శాశితుం జగత్ జనన్నివాసో
వసుదేవ సద్మనీ !
వసన్ దదర్మాత్ అవతరంతమంబరాత్ హిరణ్యగర్భాంగ
భువం మునిం హరిమ్ !!

శ్రీలక్ష్మీదేవికి భర్తగా, సంపదకు యజమానిగా జగత్తును శాసించే ప్రభువుగా మహావిష్ణువు తేజస్సుతో వెలుగొందు తున్నాడు. అట్టి శ్రీమహావిష్ణువును ప్రణమిల్లుతున్నాను. ఆషాడ శుద్ధ ఏకాదశి రోజునుండి కార్తీక శుద్ధ ఏకాదశి వరకు శ్రీమహావిష్ణువు శయనించే కాలము. అంటే ఆయన యోగనిద్రలో ఉంటాడని భావన. ఆషాడ శుద్ధ ఏకాదశిని ప్రథమ ఏకాదశి, శయన ఏకాదశి అని వ్యవహరిస్తుంటారు. దక్షిణాయనంలో రావలసిన శయన ఏకాదశి ఈ సంవత్సరము ఉత్తరాయణంలో రావటం జరిగింది. గత సంవత్సరం అధికమాసం కారణంగా ఈ విధంగా వచ్చింది. సాధారణంగా ఉత్తరాయణంలో ముక్కోటి ఏకాదశి, దక్షిణాయనంలో శయన ఏకాదశి జరుపుకుంటూంటారు. అందువలననే సంవత్సరంలోని రెండు ఆలయనాలలో మొదటి ఏకాదశిని విశేషంగా ఆరాధన చేస్తారు. శయన ఏకాదశి రోజు మొదలు కార్తీక శుద్ధ ఏకాదశి వరకు గల నాలుగు నెలల కాలాన్ని చాతుర్మాస వ్రతము అంటారు. మఠాధిపతులు, సిద్ధులు, సన్యాస్రాశ్రమం తీసుకున్నవారు ప్రత్యేక వ్రత దీక్షను చేపడతారు. ఈ విశేషాలను పద్మపురాణములో విపులంగా వివరించారు.

ఈ కాలంలో వారు ప్రత్యేకంగా యోగ సమాధిలో గడుపుతూ జ్ఞాన సముపార్జన చేస్తారు. వారు నిత్యము ఉభయ సంధ్యలలో మంత్రానుష్టానము, హోమ, జప, తపాదులు మొదలైనవి విడువకుండా చేయాలి. శిష్యులకు జ్ఞానబోధ చేస్తూ, నియమిత ఆహారాన్ని స్వీకరిస్తూ గడపాలి. అన్ని జన్మలలోకి మానవ జన్మ ఉత్తమమైనది. దీనిని సార్థకం చేసుకుని ఉత్తమ గతులను పొందాలంటే మాయాధీశ్కుడైన శ్రీమన్నారాయణుని స్మరణ ఒక్కటే మార్గము. అందుకు అనువైన కాలము చాతుర్మాస్య కాలము. తొలి ఏకాదశి పర్వదినాన్ని రైతులు కూడా అత్యంత భక్తితో ఆచరిస్తారు. తమ పంటలకు తెగుళ్ళు, చీడలు వంటివి సోకకుండా మంచి దిగుబడి రావాలని మొక్కజొన్న పేలాలను పిండిగా చేసి అందులో బెల్లం కలిపి శ్రీమహావిష్ణువుకు నైవేద్యంగా సమర్పిస్తారు. తరువాత ఆ ప్రసాదాన్ని అందరు కలసి స్వీకరిస్తారు. వాతావరణంలో కలిగే మార్పులకు తొలి ఏకాదశి శ్రీకారం చుడుతుంది. జడత్వం పెరుగుతుంది. రాత్రి కాలం అధికమై నిద్రాసమయము పెరుగుతుంది. ఇది అనేక అనారోగ్య సమస్యలకు కారణమౌతుంది. ఇటువంటి రోగాలను నివారించుటకు మన పెద్దలు ఉపవాస దీక్షలను మనకు పరిచయం చేసారు. గ్రీష్మ ఋతువు పూర్తి అయి వర్ష ఋతువు ప్రారంభమవుతుంది. ఏకాదశి వ్రతాన్ని ఆచరించేవారు, ప్రతీనెలలోను వచ్చే ఏకాదశి భక్తి శ్రద్ధలతో ఆచరిస్తారు. ముఖ్యంగా ప్రధాన ఏకాదశులైన, ముక్కోటి ఏకాదశి, శయన ఏకాదశి మరింత భక్తితో ఆచరిస్తారు. ముందురోజుగల దశమి తిథి ఆఖరు ఘడియలనుంచి నిరాహారంగా ఉంటూ, ఏకాదశి రోజు తెల్లవారు జామునే నిద్ర మేల్కొని, తలస్నానమాచరించి, లక్ష్మీ సమేతుడైన శ్రీమన్నారాయణుని పూజిస్తారు. రోజంతా నిరాహారంగా ఉంటూ, భగవన్నామ స్మరణలో గడుపుతారు. రోజంతా శివకేశవుల నామ పారాయణలతో గడపాలి. రాత్రి కాలం జాగరణ చేసి మరుసటి దినమైన ద్వాదశినాడు అతిథులకు భోజనం పెట్టి, తదుపరి భోజనం చేయాలి. ఈ విధంగా చేస్తే శ్రీమన్నారాయణునికి అత్యంత సంతృప్తి కలుగుతుంది. ఈ రోజు పరమేశ్వరుని కూడా అత్యంత భక్తి శ్రద్ధలతో పూజ చేయాలి. శివకేశవుల మధ్య బేధం చూపరాదు. యధాశక్తి దానధర్మాలు చేయాలి. శివాయ విష్ణురూపాయ శివరూపాయ
విష్ణవే, శివస్య హృదయం
విష్ణు: ర్విష్ణోశ్చ హృదయగ్ం శివ:!! దీని అర్థం ఏమనగా శివుని హృదయంలో విష్ణువు, విష్ణువు హృదయంలో శివుడు కొలువైవుంటారు. విష్ణువేరీతి శివమయమై యున్నాడో అట్లే శివుడును విష్ణుమయమై వున్నాడు. హైందవ సంప్రదాయము అనేక ఆటుపోటులకు నిలబడి విరాజిల్లుతున్నది. ఎంతో ముక్తిప్రదమైన తొలి ఏకాదశి పర్వదినాన్ని మనమంతా భక్తిశ్రద్ధలతో నిర్వహించి, యధాశక్తి దానధర్మాలు చేసి, ఇహపర సుఖాలను పొందుదాం.



**- డాక్టర్ దేవులపల్లి పద్మజ**

# వీటితో కీళ్లనొప్పులు తగ్గుతాయి

మునగాకు ఔషధం, వంద విధాల మేలు చేస్తుంది- అనేది మనందరికీ తెలిసిన సంగతే. మునగ విత్తనాలతోనూ ఎన్నో ప్రయోజనాలున్నాయని ఆహార నిపుణులు చెబుతున్నారు. ఆ లాభాలు ఏంటో, వాటిని ఏ రూపంలో తీసుకోవాలో చూద్దాం.

♦. మునగ గింజల్లో. ఎ, బి1, ఇ విటమిన్లు, పొటాషియం, భాస్వరం, సోడియం, జింక్, మెగ్నీషియం, కాల్షియం,





ఐరన్ సోడియం, కాపర్, అయొడిన్, మాంగనీస్, పిండిపదార్థాలు అమినో యాసిడ్స్, ప్రొటీన్లు విస్తారం.

♦ రక్తహీనత నుంచి బయట పడొచ్చు.

♦. కీళ్లనొప్పులు తగ్గుతాయి. జీర్ణప్రక్రియ సాఫీగా ఉంటుంది.

♦ హాయిగా నిద్ర పడుతుంది. ♦. రక్తంలో చక్కెర స్థాయి, కొలెస్ట్రాల్ లెవెల్ క్రమబద్ధంగా ఉంటాయి. మధుమేహం నియంత్రణలో ఉంటుంది.

♦ చర్మానికి కాంతి వస్తుంది. ♦. వీటిని ఉడికించి లేదా వేయించి తినొచ్చు. □

# ఎప్పుడు కావాలన్నా కమ్మని కాఫీ

ముక్కుపుటాలని హాయిగా పలకరించే కాఫీ



పరిమళం ఒక్కసారి అలవాటైందా.. ఇక అంతే! వదల్లేం. మంచి కాఫీ కలపడం ఒక ఆర్ట్ అంటారు. ఆ కెమిస్ట్రీ కుదరడం అందరికీ సాధ్యం కాదు. కానీ ఎక్కడైనా ఏ సమయంలో అయినా ఒకేలా ఉండే కాఫీని అందించాలనుకున్నారు కొమిటీర్ సంస్థను స్థాపించిన మాథ్యూరాబర్ట్స్. ఇందుకోసం తొమ్మిదేళ్లు కష్టపడి ఫ్రీజింగ్ కాఫీని తయారుచేశారు. ఈ కాఫీని కలపడానికి ఎక్కువ సమయం పట్టదు. బరిస్తా కాఫీ రుచిని ఇంట్లోనే పక్కాగా అందించేందుకు ఆధునిక బ్రూయింగ్ టెక్నిక్ నైపుణ్యాలని పాటించి ఈ కాఫీని తయారుచేసింది కొమిటీర్ సంస్థ. ఈ ఆలోచన నచ్చడంతో ఇన్వెస్టర్లు కోట్ల రూపాయలని పెట్టుబడిగా అందించారు. ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ఎనిమిది రకాల కాఫీ గింజలతో తయారుచేసిన ఈ ఫ్రిజింగ్ కాఫీ.. మనికి బిళ్లల రూపంలో దొరుకుతుంది. కాఫీ కావాలనుకున్నప్పుడు పాలల్లో కలిపితే సరి. అన్నట్టు ఈ ఏడాది ప్రపంచ ఉత్తమ ఆవిష్కరణల్లో దీన్ని ఒకటిగా టైమ్ పత్రిక పేర్కొంది. □

# మనసు దోచే దోసె

కరకరలాడే దోశలు ఇష్టపడనివాళ్లుంటారా?! కొంచెం తుంచుకుని.. చట్నీ అద్దుకుని తింటుంటే అసలికేమైనా గుర్తొస్తుందా చెప్పండి! రవ్వ, ఓట్స్ అటుకులు, రాగులు, జొన్నలు దేంతోనైనా దోశలు వేసేయొచ్చు. అంతేనా.. మైసూర్, కాంచీపురం, నీల్‌గిరి అంటూ వందల రకాలున్నాయి.

## తీపి దోసె



కావలసినవి : గోధుమపిండి-కప్పు, యాకుల పొడి-అర చెంచా, నెయ్యి- చెంచా, ఉప్పు-చిటికెడు, బెల్లం-పావు కప్పు, పాలు-అర కప్పు, బేకింగ్ సోడా-పావు చెంచా, కొబ్బరి తురుము-గుప్పెడు, పంచదార పొడి- చెంచా,

**తయారీ:** బెల్లంలో కొన్ని నీళ్లు పోసి మరగించి.. చల్లారాక వడకట్టలి. గోధుమపిండిలో బేకింగ్ సోడా, యాలకుల పొడి, నెయ్యి, బెల్లం నీళ్లు వేసి కలపాలి. ఈ పిండితో దోశలు వేసి.. కొబ్బరి తురుము, పంచదార పొడి చల్లాలి. అంతే తియ్యటి దోశలు తిని ఆనందించటమే తరవాయి.



చెంచాలు.

**తయారీ :** మిక్సీ జార్‌లో మొలకెత్తిన గింజలు, కొన్ని నీళ్లు, ఉప్పు, అల్లం ముక్క, జీలకర్ర, పచ్చిమిర్చి ముక్కలు వేసి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని పిండిలో కలిపి దోశలు వేసుకోవాలి. వీటికి కొబ్బరి పచ్చడి సూపర్ కాంబినేషన్, ఇవి రుచే కాదు బలం కూడా.

## పాలకూరతో ..

కావలసినవి: బియ్యం అర కప్పు, ఉల్లి తరుగు- పావు కప్పు, పాలకూర ఒక కట్ట, పెసలు -2 చెంచాల చొప్పున, ఉప్పు రుచికి తగినంత, నెయ్యి - చెంచా

**తయారీ:** పనీర్ ఫిల్లింగ్ కోసం: నూనె -3 టేబుల్ స్పూన్లు, ఎండుమిర్చి- 2, ఆవాలు చెంచా, మినప్పప్పు 2 చెంచాలు, కరివేపాకు ఒక రెబ్బ, ఉల్లి తరుగు పావు కప్పు, పచ్చిమిర్చి 1, అల్లం తరుగు కొద్దిగా పన్నీర్ 200 గ్రాములు, ఉప్పు తగినం తయారీ: కడాయిలో నూనె వేడయ్యాక.. ఆవాలు.. అవి చిటపటలాడక మినప్పప్పు, ఎండుమిర్చి, కరివేపాకు, ఉల్లి, అల్లం తరుగు, పచ్చిమిర్చి ముక్కలను ఒక్కొక్కటిగా వేయాలి. అవి కాస్త వేగాక. పనీరు చేత్తో మెదిపి జతవేయాలి. సన్న సెగ మీద రెండు నిమిషాలు వేయించి దించాలి. పాలకూరను ఉడికించి చల్లార్చాలి. బియ్యం, పెసరపప్పులను విడివిడిగా నానబెట్టాలి. వీటిలో పాలకూర, కరివేపాకు, జీలకర్ర, మిరియాలు, అల్లం, పచ్చిమిర్చి, ఉల్లి తరుగు జతచేసి గ్రైండ్ చేయాలి. గరిటెడు పిండితో పల్చగా దోశ వేసి నిమ్మకాయంత పన్నీర్ మిశ్రమాన్ని పరిచినట్లుగా. చల్లాలి. కాలిన దోశను సగానికి మడిచి తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి. వీటికి చట్నీ అయినా బేషుగ్గా ఉంటుంది.



## కూరగాయలతో...

కావలసినవి : కందిపప్పు, ఎర్రకంది పప్పు, శనగ, మినపప్పులు- పావుకప్పు చొప్పున, బియ్యం-కప్పు, ఉప్పు-తగినంత, నూనె- 3 చెంచాలు, ఇంగువ పావు చెంచా, కరివేపాకు-3 రెబ్బలు, ఎండుమిర్చి-2, క్యారెట్, బీన్స్, స్వీట్‌కార్న్, చీజ్ తురుము-3 చెంచాల చొప్పున, కొత్తిమీర తరుగు గుప్పెడు.

**తయారీ :** బియ్యం, పప్పులను కడిగి.. ఉప్పు, ఇంగువ, కరివేపాకు, మిర్చి జతచేసి నానబెట్టాలి.



నాలుగు గంటల తర్వాత గ్రైండ్ చేయాలి. పెనం వేడయ్యాక ఈ పిండితో దోశలు వేసి బీన్స్, స్వీట్ కార్న్ , చీజ్ కొత్తిమీర, క్యారెట్ తురుము చల్లి, చుట్టూ కాస్త నూనె వేసి.. మూత పెట్టి చక్కగా కాలిందనుకున్నాక తీసేయాలి.

## చెట్టినాడ్

కావలసినవి: బియ్యం 2 కప్పులు, మినప్పప్పు ఒక కప్పు, మెంతులు చెంచా, నూనె 3 చెంచాలు, ఉప్పు: తగినంత మసాలా కోసం బంగాళదుంపలు 3, ఆవాలు, జీలకర్ర టేబుల్స్పన్ చొప్పున, నూనెన్నర చెంచాలు, ఉల్లి తరుగు అర కప్పు, పసుపు అర చెంచా, వారు ముప్పావుంచా, పచ్చి, 3, పచ్చి, 3, పచ్చి, 3, **తయారీ:** బియ్యం మినప్పప్పులను ముందురోజు రాత్రి నానబెట్టాలి.



ఉదయం ఆ నీళ్లు తీసేసి, కాస్త ఉప్పు, తగినన్ని నీళ్లు జతచేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. బంగాళదుంపలను ఉడికించి, పొట్టుతీసి, చిన్న ముక్కలుగా కోయాలి. ఫ్యాన్‌లో నూనె వేడి చేసి ఆవాలు(అవి చిటపటలాడుతున్నప్పుడు జీలకర్ర. అవి వేగాక కరివేపాకు, ఉల్లి తరుగు, పచ్చిమిర్చి ముక్కలు వేయాలి. ఉల్లి తరుగు లేత గోధుమరంగులోకి మారాక బంగాళదుంప ముక్కలు, కారం, పసుపు, ఉప్పు వేయాలి. పచ్చి వాసన వరకు వేయించాలి. సర్దాలి.. మిగిలిన పిండితోనూ ఇలాగే చేయాలి.

## మొలకలతో...

కావలసినవి : మొలకెత్తిన గింజలు-కప్పు, దోశపిండి- కప్పున్నర, ల్లం-చిన్న ముక్క, పచ్చినమిర్చి-2, జీలకర్ర- చెంచా, ఉప్పు-రుచికి తగినంత, కరివేపాకు-2 రెబ్బలు, నూనె-4

## బీట్ రూట్‌తో..

కావలసినవి : దోశపిండి-2 కప్పులు, బీట్‌రూట్ గుజ్జు-అరకప్పు, మెంతిపిండి-చిటికెడు, ఉప్పు-రుచికి తగినంత, నూనె-5 చెంచాలు, కచ్చాపచ్చా దంచిన పచ్చిమర్చి- అరచెంచా.

**తయారీ :** దోశపిండిలో బీట్‌రూట్ గుజ్జు, మెంతిపిండి, ఉప్పు, పచ్చిమిర్చి ముద్ద వేసి కలపాలి. ఈ మిశ్రమంతో పల్చగా దోశలు వేసుకోవలి. వీటికి పల్లీ, టొమాటో, పుదీనా అల్లం.. ఏ పచ్చడైనా బాగుంటుంది. □



# ప్రసవానంతరం బరువు తగ్గాలంటే..

ప్రసవానంతర సమస్యలను దూరం చేయడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. న్యాయమం చేస్తూ... క్యాలరీలు తక్కువగా, పోషకాలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను డైట్‌లో చేర్చుకుంటే ప్రసవనంతరం త్వరగా బరువు తగ్గచ్చుట! ప్రయోజనాలివే:

ప్రసవం తర్వాత శరీర శక్తిని కోల్పోయి పూర్తిగా బలహీనపడుతుంది. అయితే ఈ శక్తిని కూడగట్టుకోవాలంటే వ్యాయామం చక్కటి మార్గం అంటున్నారు నిపుణులు. వ్యాయామం చేసే క్రమంలో ఎండార్ఫిన్లు, డోపమైన్, సెరటోనిన్ వంటి హ్యాపీ హార్మోన్లు శరీరంలో విడుదలవుతాయి. ఇవి శరీరంలో శక్తిని పెంచడంతో పాటు ప్రశాంతతను అందిస్తాయి.

♦ బిడ్డకు జన్మనిచ్చాక నిద్రలేమి, అలసటతో తీవ్రమైన ఒత్తిడి ఎదురవుతుంది. అయితే విభిన్న వ్యాయామాలు, యోగా, ధ్యానం: ఒత్తిడిని తరిమికొట్టి మానసిక ప్రశాంతతను అందిస్తాయి. ఇలా ప్రశాంతంగా ఉండటం వల్ల బిడ్డ ఎదుగుదలకు పరోక్షంగా మేలు జరుగుతుంది.

♦ గర్భధారణ సమయంలో దృఢంగా ఉంచడానికి కొన్ని వ్యాయామాలు ఎలా మేలు చేస్తాయో. ప్రసవనంతరం కూడా కొన్ని వర్కవుట్లు తిరిగి పూర్వపు స్థితికి తీసుకొస్తాయి. ముఖ్యంగా డెలివరీ తర్వాత అధిక బరువును తగ్గించుకోవడం, పొట్ట తగ్గించుకోవడంలో ఇవి సహకరిస్తాయంటున్నారు. నిపుణులు

♦ బిడ్డ పుట్టాక కొంతమంది తల్లులు నిద్రలేమి సమస్యను ఎదుర్కొంటారు. ఇలాంటి వాళ్ళు వ్యాయామాలు చేయడం వల్ల సుఖంగా నిద్ర పట్టే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు.

**ఆరు వారాల తర్వాతే..!** సుఖ ప్రసవమైనా, సిజేరియన్ అయినా.. డెలివరీ అయిన ఆరు వారాల తర్వాత వ్యాయామం మొదలు పెట్టమని సలహా ఇస్తుంటారు వైద్యులు, అయినా ఈ ముందు ఓసారి డాక్టర్ వద్ద ఆరోగ్య పరిస్థితిని సమీక్షి ంచుకున్నాకే ఎక్సర్సైజ్ ప్రారంభించడం మంచిది. అలాగే దీన్ని బట్టే మీరు ఎలాంటి వ్యాయామాలు చేయాలో కూడా చెబుతారు. సాధారణంగా బ్రిస్క్ వాకింగ్, ఈత, యోగా, సైక్లింగ్, పిలాటిస్, తక్కువ తీవ్రత ఉండే ఏరోబిక్ వ్యాయామాలు, పరుగు జాగింగ్... స్థానిక ప్రసవనంతర సమస్యల నుంచి త్వరగా కోలుకునేందుకు తోడ్పడతాయంటున్నారు. నిపుణులు. అలాగే ఒకేసారి ఎక్కువ సమయం వ్యాయామాలు చేయకుండా రోజూ క్రమేపీ కొంత సమయాన్ని పెంచుకుంటూ పోవడం మంచిది. □



## గ్లాస్ రిన్సర్

డిష్‌వాషర్‌తో తోమి శుభ్రం చేస్తాం. గ్లాసులు, బాటిళ్ల విషయానికొస్తే వాటిని తోమాల్సిన అవస రం ఉండదు. కేవలం నీళ్లతో శుభ్రం చేస్తే చాలు. అందుకోసం ప్రత్యేకంగా తయారుచేసిన పరికరమే గ్లాస్ రిన్సర్ పరికరం. వంట చేసిన పాత్రల న్నింటి నీ సింకులో వేసి, దీన్ని సింకు పక్కనే అమర్చుకో వచ్చు. గుండ్రంగా, వెడల్పుగా ఉండే ఈ పరికరంపై గ్లాసును ఉంచి ఒత్తితే చాలు. నీళ్లు వేగంగా వచ్చి గ్లాసు లోపలి భాగాల్ని శుభ్రం చేస్తాయి. ఇది కేవలం గ్లాసుల కోసమే కాదు.. బాటిళ్లు, సీసాల మూతలు శుభ్రం చేయడానికీ ఉపయోగపడుతుంది. □



# 'ఎన్‌సి 24-ది ఎక్స్‌కవేషన్ బిగిన్స్' సెకండ్ సింగిల్



యువసామ్రాట్ నాగ చైతన్య తండేల్ సంచలన విజయం తర్వాత విరూపాక్ష ఫేం కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్‌ని చేస్తున్నారు. విది24 ఈ జానర్‌ని రీడిఫైన్ చేసే సినిమాటిక్ వండర్. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి (ఎస్‌విసిసి), సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై బివిఎస్‌ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు. బాపినీడు సమర్పిస్తున్నారు. టీం ఇటీవల మొదటి షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తి చేసింది. రషెస్‌తో థ్రిల్‌గా ఉంది. ఇప్పుడు, మరింత ఉత్సాహంతో హైదరాబాద్‌లో నెల రోజుల పాటు జరిగే కీలకమైన రెండవ షెడ్యూల్‌ను ప్రారంభించారు. ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ షెడ్యూల్‌లో నాగ చైతన్య, ఇతర పరిశ్రమల నుండి ప్రముఖ నటులు కూడా పాల్గొంటున్నారు. ఈ చిత్ర షూటింగ్ హైదరాబాద్‌లోని మూడు ప్రధాన ప్రదేశాలలో జరుగుతుంది. నాగ చైతన్య ఒక చేతిలో గొడ్డలి, మరో చేతిలో జూట్ రోప్ పట్టుకుని కనిపిస్తున్న న్యూ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. 'వన్ స్టెప్ డీపర్, వన్ స్వింగ్ క్లోజర్" అనే లైన్ ఇంట్రస్టింగ్‌గా వుంది. నాగ చైతన్య కెరీర్‌లో హయ్యెస్ట్ బడ్జెట్‌తో నిర్మిస్తున్న చిత్రమిది. ఇందులో ఆయన ట్రాన్స్ ఫర్మేషన్ బిగ్గెస్ట్ హైలెట్‌గా ఉండబోతోంది. ఇది మరింత బజ్‌ను పెంచుతుంది. టైటిల్, ప్రధాన తారాగణాన్ని త్వరలో అనౌన్స్ చేస్తారు. ఇప్పటికే మేకర్స్ 'ఎన్‌సి24 – ది ఎక్స్‌కవేషన్ బిగిన్స్' అనే గ్రిప్పింగ్ కాన్సెప్ట్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోకు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు. అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం అందించగా, రఘుల్ ధరుమాన్ సినిమాటోగ్రఫర్. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్‌గా, నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

తారాగణం: నాగ చైతన్య
దర్శకత్వం: కార్తీక్ దండు.

# 'వార్ 2' కోసం యష్‌రాజ్ ఫిల్మ్స్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ జోడీ

వరుస విజయాలతో దూసుకుపోతూ వైవిధ్యమైన సినిమాలను రూపొందిస్తూ, అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ సంస్థ డిస్ట్రిబ్యూషన్ కూడా నిర్వహిస్తోంది. హ్యాట్రిక్ విజయాల కోసం ఎన్టీఆర్ నటించిన అరవింద సమేత, దేవర వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వార్ 2 కోసం కలిసి పని చేస్తోంది. విఆర్‌ఎఫ్ బ్లాక్ బస్టర్ స్పై యూనివర్స్‌లో భాగంగా రానున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ వార్ 2 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



ఆగస్ట్ 14న వరల్డ్ వైడ్‌గా ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ విడుదల చేయటానికి సిద్ధమైంది. వార్ 2 తెలుగు థియేట్రికల్ హక్కులను సితార ఫ్యాన్సీ రేటుకి కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని సితార ఎంటర్‌టైన్ మెంట్స్ అధికారికంగా తెలియజేస్తూ ట్వీట్ చేసింది. "హృతిక్ హిట్ కోసం సరికొత్త ఎనర్జీ, ప్యాషన్‌తో ..మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, గ్రీక్ గాడ్ హృతిక్, పవర్ హౌస్ యష్ రాజ్ ఫిల్మ్స్ కాంబోలో రానున్న వార్2తో ఓ ఎక్స్‌ప్లోజివ్ రైడ్‌ను ప్రారంభిస్తున్నాం. వార్ 2ను తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయటం ఎంతో ఆనందంగా ఉంది. ఆగస్ట్ 14న థియేటర్స్‌లో ఈ ఉత్సవం మొదలు కానుంది. భారీ యాక్షన్ థ్రిల్లర్ వార్2 యష్ రాజ్ ఫిల్మ్స్ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీ స్పై యూనివర్స్‌లో భాగంగా, మరో అధ్యాయంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. పఠాన్, టైగర్ 3, వార్ వంటి గ్లోబల్ హిట్ మూవీస్ తర్వాత వస్తోన్న వార్ 2పై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్ లెవల్లో లీజ్ చేస్తుండటం ప్రేక్షకులకు పండగే. వార్ 2 మూవీలో ఇండియన్ సినీ హిస్టరీలో ఇద్దరు బిగ్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, ఎన్టీఆర్ మధ్య ఉండే పోటీ ప్రేక్షకులకు ఓ విజువల్ ఫీస్ట్‌లా ఉంటుంది. బ్రహ్మాస్త్ర, యేహ్ జవానీ హై దీవానీ వంటి హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్ రాజ్ ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఐఎంఎక్స్ ఫార్మాట్‌లో కూడా విడుదల కానుంది.

# ఆగస్టు 1న 'ఓం శాంతి శాంతి శాంతిః'

ఇప్పటికే పలు సినిమాల్లో తన నటనతో ఆకట్టుకున్న తరుణ్ భాస్కర్ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ లో లీడ్ రోల్ పోషిస్తున్నారు. ఈషా రెబ్బా కథానాయికగా నటిస్తోంది. రూరల్ ఎంటర్ టైనర్‌గా రాబోతునన్న ఈ చిత్రానికి నూతన దర్శకుడు ఎ ఆర్ సజీవ్ దర్శకత్వం వహిస్తున్నారు. సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ సనివరపు నిర్మిస్తున్నారు. కిషోర్ జలాది, బాల సౌమిత్రి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇది ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ జాయింట్ ప్రొడక్షన్. షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. 2దీ యానిమేషన్ స్టయిల్‌లో ప్రజెంట్ చేసిన కాన్సెప్ట్ వీడియోతో పాటు ఆకట్టుకునే టైటిల్ పోస్టర్‌ను రిలీజ్ చేయడంతో మేకర్స్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందిన ఈ పోస్టర్ గొడవ పడుతున్న జంట చేతులను చూపించడం ఆసక్తికరంగా వుంది. ఓం శాంతి శాంతి శాంతిః అనే టైటిల్ విజువల్స్‌లో చూపించిన గొడవకు ఫన్ యాడ్ చేసింది. కాన్సెప్ట్ వీడియోలో ఈషాను కొండవీటి ప్రశాంతి అనే పల్లెటూరి అమ్మాయిగా, తరుణ్‌ను వ్యాన్ యజమాని అంబటి ఓంకార్ నాయుడుగా పరిచయం చేశారు. వారి పెళ్లి తర్వాత కథమలుపు తిరుగుతుంది. ఇద్దరిమధ్య వాగ్వాదాలు, గొడవలు పందెంకోళ్ల తలపించేట్టుగా చూపించారు. జై క్రిష్ మ్యూజిక్ రూరల్ చార్మ్‌ని మరింతగా ఎలివేట్ చేసింది. దీపక్ యెరగర సినిమాటోగ్రఫర్. ఈ చిత్రం హ్యూమర్, కల్చర్, రిలేషన్షిప్ డ్రామాతో అందరినీ అలరించబోతోంది. ఈ చిత్రం ఆగస్టు 1న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



## పూజిత పొన్నాడ నయా లుక్



# 11న 'మై బేబి' తెలుగులో విడుదల

ఇటీవల విడుదలై తమిళంలో సూపర్ హిట్ అయిన డి ఎన్ ఏ సినిమాను ఎస్. కె. పిక్చర్స్ ద్వారా సురేష్ కొండేటి తెలుగు ప్రేక్షకులకు అందించనున్నారు. ఈ సినిమా తెలుగులో మై బేబి పేరుతో జూలై 11న విడుదల కానుంది. గతంలో ప్రేమిస్తే, జర్నీ, షాపింగ్ మాల్, పిజ్జా వంటి విజయవంతమైన 15 చిత్రాలను నిర్మాతగా విడుదల చేసిన సురేష్ కొండేటి గతంలో డిస్ట్రిబ్యూటర్ గా 85 పైగా చిత్రాలను విడుదల చేశారు. ఇప్పుడు నిర్మాతగా 16వ చిత్రంగా ప్రేక్షకుల ముందుకు తెచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. మై బేబి ప్రోడ్యూసర్‌గా తనకు తెలుగులో 16వ చిత్రమని, ఇది కూడా సూపర్ హిట్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. నెల్సన్ వెంకటేసన్ దర్శకత్వంలో తమిళంలో ఇటీవలే విడుదలై, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. మామూలుగా మనం హాస్పిటల్స్‌లో పిల్లల్ని మాయం చెయ్యడం వారిని వేరే చోట అమ్మేయడం వంటి వార్తలని వింటున్నాం ఇలాంటి వార్తలు ఇప్పుడు కాదు కొన్ని సంవత్సరాలుగా వింటూనే ఉంటున్నాం. ఈ సినిమా మరొక్కసారిగా మనం సొసైటీలో ఎంత జగ్రత్తగా ఉండాలో తెలియచేసింది. అధర్వ మురళి, నిమిషా సజయన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్, భావోద్వేగ డ్రామాతో కూడిన గ్రిప్పింగ్ కథాంశంతో ఆకట్టుకుంది.



2014లో ఒక సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్ జీవితంలో జరిగిన దుర్ఘటన నేపథ్యంలో ఈ కథ సాగుతుంది.

# 'విటి 15' ఫారిన్ షెడ్యూల్ షూటింగ్

వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఇండోకొరియన్ హారర్‌కామెడీ విటి15 తో సర్ ప్రైజ్ చేయబోతున్నారు. ఈ సినిమాపై ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా భారీగా నిర్మిస్తున్న ఈ సినిమాకు ఎస్.థమన్ సంగీతం అందిస్తున్నారు. హైదరాబాద్, అనంతపురం షెడ్యూల్స్ తర్వాత విటి15 షూటింగ్ ఇప్పుడు ఫారిన్ షెడ్యూల్ శరవేగంగా జరుగుతోంది. వరుణ్ తేజ్, ప్రధాన తారాగణం పాల్గొంటున్న ఈ షెడ్యూల్‌లో మోస్ట్ ఎంటర్టైనింగ్ అండ్ హై ఎనర్జీ సీక్వెన్స్‌లని చిత్రీకరిస్తున్నారు. ఈ ఫారిన్ షెడ్యూల్‌లో టీం వైబ్రెంట్ హంటింగ్ లో డ్రాప్స్‌లో స్టన్నింగ్ విజువల్స్‌ని షూట్ చేస్తోంది. ఇది ప్రాజెక్ట్‌కు ఇంటర్నేషన్ టచ్‌ని యాడ్ చేస్తోంది. ఈ షెడ్యూల్‌తో 80 షూటింగ్ పూర్తవుతుంది. విటి15 దర్శకుడు మేర్లపాక గాంధీ, యువి క్రియేషన్స్‌తో కలిసి వరుణ్ తేజ్ చేస్తున్న మొదటి సినిమా, కంచె తర్వాత ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్‌మెంట్‌తో వరుణ్ తేజ్ మరోసారి కలిసి పనిచేస్తున్నారు. టైటిల్, గ్లింప్స్‌తో సహా మరిన్ని అప్‌డేట్స్ త్వరలోనే తెలియజేస్తారు మేకర్స్. విటి15 మునుపెన్నడూ లేని విధంగా బిగ్ స్క్రీన్‌పై హాంట్ చేసే హిలేరియస్ రైడ్‌ని అందించబోతోంది.

తారాగణం: వరుణ్ తేజ్, రితికా నాయక్, సత్య
రచన, దర్శకత్వం: మేర్లపాక గాంధీ, నిర్మాతలు: యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్
సంగీతం: ఎస్ థమన్, పీఆర్వో: వంశీ శేఖర్
మార్కెటింగ్: హాష్టాగ్ మీడియా.



# 'ఓ భామ అయ్యో రామ' ట్రైలర్


సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఓ భామఅయ్యో రామ. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను శనివారం విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను గమనిస్తే.. ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్, హీరో, హీరోయిన్స్ ఎనర్జీ, ఇలా ఈతరం ప్రేక్షకులతో పాటు అన్ని వర్గాల వారిని అలరించే ఫుల్ ప్యాకేజీగా ఈ చిత్రాన్ని రూపొందించారని అర్థమవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, ట్రైలర్ విడుదలైన కొద్ది సమయంలోనే మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ చూసిన వారు ఈచిత్రం షూర్ షాట్ విజయం అంటుంటే ఆనందంగా ఉంది. క్యూట్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రత సన్నివేశం ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తుంది. హీరో సుహాస్, మాళవిక మధ్య వచ్చే లవ్ సీన్స్ కూడా అలరించే విధంగా ఉంటాయి. సుహాస్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. తప్పకుండా ఈ చిత్రం అందరికి కొత్త అనుభూతి నిస్తుంది. జూలై11న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబో తున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉందిఅన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఇటీవల విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఓ క్వాలిటీ సినిమాను ప్రేక్షకులకు ఇవ్వడానికి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మాత హరీష్ ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడ కుండా సినిమాను నిర్మించాడు. ప్రొడక్ట్ క్వాలిటీగా రావడానికి ఆయనే కారణం. మణికందన్ ఫోటోగ్రఫీతో ఈ సినిమాను చాలా కలర్‌ఫుల్‌గా మలిచాడు. రథన్ ఈ లవ్‌స్టోరీకి చాలా మంచిసంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో ఉన్న ఆరుపాటలు వేటికవే అనే విధంగా బ్యూటిఫుల్‌గా ఉంటాయి అన్నారు.



# 'కొత్తపల్లిలో ఒకప్పుడు' విలేజ్ ప్లే ఫుల్‌రైడ్ టీజర్

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, మీనింగ్ ఫుల్ ఎంటర్‌టైనింగ్ సినిమాలకి సపోర్ట్‌ని కంటిన్యూ చేస్తోంది. ఈసారి కొత్తపల్లిలో ఒకప్పుడు రూరల్ కామెడీ ఎంటర్టైనర్ ని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తోంది. నటి, నిర్మాత ప్రవీణ పరుచూరి ఈ సినిమాతో డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ నిర్మించిన ఈ చిత్రం పల్లెటూరి జీవితాన్ని, సరదాలని అద్భుతంగా చూపించబోతోంది. గాసిప్‌తో సందడి చేసే పల్లెటూరి నేపథ్యంలో సాగే కొత్తపల్లిలో ఒకప్పుడు టీజర్ కలలు, విలేజ్ డ్రామా ఒకదానితో ఒకటి కలిసి పోయే వరల్డ్ పరిచయం చేస్తుంది. మనోజ్ చంద్ర రికార్డ్ డ్యాన్స్ స్టూడియోని నడుపుతున్న యువకుడిగా కనిపించాడు. అతను డ్యాన్స్ పార్ట్నర్ కోసం వెదుకుతున్నప్పుడు ఊహించని సమస్యలలో చిక్కుకుంటాడు. కొత్తపల్లిలో ఒకప్పుడు రిఫ్రెష్‌గా ఉండే రస్టిక్ టోన్‌లో ఆకట్టుకుంది. సినిమాటోగ్రాఫర్ పెట్రోస్ ఆంటోని యాడిస్, గ్రామీణ జీవితాన్ని అద్భుతంగా చూపించాడు. మణిశర్మ సంగీతం సమకూర్చగా, వరుణ్ ఉన్ని అందించిన నేపథ్య సంగీతం టీజర్ ఫన్‌ని ఎలివేట్ చేసింది. ఈ చిత్రంలో మోనికా టి, ఉషా బోనెల కూడా ప్రముఖ పాత్రల్లో నటించారు. టీజర్‌లో పెర్ఫార్మెన్స్‌లో చాలా నేచురల్‌గా ఆకట్టుకున్నాయి. గురుకిరణ్ బత్తుల కథ, సంభాషణలను అందించారు. డైరెక్టర్ ప్రవీణ పరుచూరి నెరేటివ్‌కి చక్కని సున్నితత్వాన్ని తీసుకువచ్చారు. టీజర్ అందరినీ ఆకట్టుకుంది. సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ చిత్రం జూలై 18న థియేటర్లలో విడుదల కానుంది.

తారాగణం: మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెల, రవీంద్ర విజయ్, బెనర్జీ, బొంగు సత్తి, ఫణి, ప్రేంసాగర్,
సాంకేతిక సిబ్బంది:
సమర్పణ: రానా దగ్గుబాటి
దర్శకత్వం: ప్రవీణ పరుచూరి
పాటలు: మణిశర్మ
బ్యాక్ గ్రౌండ్ స్కోర్: వరుణ్ ఉన్ని, నిర్మాణ సంస్థ: పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్, నిర్మాతలు: గోపాలకృష్ణ పరుచూరి ప్రవీణ పరుచూరి.



# 'జూనియర్' నుంచి సాంగ్ లాంచ్

ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, తన డెబ్యు మూవీ జూనియర్ హైలీ ఎంటర్టైనింగ్ టీజర్‌లో తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. రాధా కృష్ణ దర్శకత్వంలో వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మించిన ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ జూలై 18న విడుదలకానుంది. మేకర్స్ ప్రమోషన్లలో డోస్ పెంచారు.ఒక పాట బిగ్ హిట్ అయి సోషల్ మీడియాలో సంచలనం సృష్టించినప్పుడు, అది వైరల్ పాట అనే లేబుల్‌ను సంపాదిస్తుంది. కానీ జూనియర్ విషయంలో మాత్రం... ఇక్కడ వైరల్ అవుతోందది పాట మాత్రమే కాదు హీరోయిన్ శ్రీలీ. సెకండ్ సాంగ్ వైరల్ వయ్యారికి కొత్త ఇమేజ్ ఇచ్చింది శ్రీలీల. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ మాస్ ఎనర్జీతో నిండిన కంపోజిషన్ ఇచ్చారు. సాంగ్ అదిరిపోయింది. డిఎస్‌పి, హరిప్రియ ఇద్దరూ పాడిన స్టైల్ సాంగ్‌ని ఇంకో లెవల్‌కి తీసుకెళ్లింది. లిరిక్ రైటర్ కళ్యాణ్ చక్రవర్తి కూడా సూపర్ మోడర్న్ టచ్ ఇచ్చారు. యూత్‌తో కనెక్ట్ అయ్యేలా సోషల్ మీడియా లాంగ్వేజ్, ట్రెండీ ఫ్రేసెస్ తో హైలైట్ అయింది. కిరీటి రెడ్డి, శ్రీలీల కలిసి డాన్స్ అదరగొట్టారు. కిరీటి స్టెప్పుల్లో గ్రేస్ చూపిస్తే, శ్రీలీల తన అద్భుతమైన ఎక్స్‌ప్రెషన్స్, ఎలిగెన్స్‌తో ఆకట్టుకుంది. అందమైన సెట్స్‌లో షూట్ చేసిన వైరల్ వయ్యారి పాట క్యాచి మ్యూజిక్, ట్రెండీ లిరిక్స్, కలర్ ఫుల్ విజువల్స్‌తో ఈ సాంగ్ ఈ ఏడాది వైరల్ చార్ట్‌బస్టర్ హిట్ కానుంది. ఈ సినిమాకి కె.కె. సెంథిల్ కుమార్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రవీందర్ ప్రొడక్షన్ డిజైనర్, పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రఫీ, నిరంజన్ దేవరమనే ఎడిటర్. కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని డైలాగ్ అందిస్తున్నారు.

తారాగణం: కిరీటి, శ్రీలీల, జెనీలియా, డాక్టర్ రవిచంద్ర వి
సాంకేతిక సిబ్బంది:
రచన, దర్శకత్వం: రాధా కృష్ణ, నిర్మాత: రజనీ కొర్రపాటి, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, డీవోపీ: కెకె సెంథిల్ కుమార్
ప్రొడక్షన్ డిజైనర్: రవీందర్, స్టంట్ డైరెక్టర్: పీటర్ హెయిన్
డైలాగ్స్: కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని.



పారా ఆర్చరీ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో

## మహిళల కాంపౌండ్, మిక్స్‌డ్ జట్లకు స్వర్ణాలు

### ఒక్క రోజే భారత్ ఖాతాలో 7 పతకాలు




**న్యూఢిల్లీ:** పారా ఆర్చరీ ఆసియా ఛాంపియన్‌షిప్-2025లో భారత మహిళల కాంపౌండ్, మిక్స్‌డ్ రికర్వ్ జట్లు స్వర్ణం సాధించాయి. మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో శీతల్ దేవి, జ్యోతి స్వర్ణం సాధించగా, హార్వీందర్ మరియు భావన మిక్స్‌డ్ రికర్వ్ టీమ్ టైటిల్‌ను గెలుచుకున్నారు. శనివారం చైనాలోని బీజింగ్‌లో జరిగిన 2025 పారాఆర్చరీ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో భారత పారాఆర్చర్లు మహిళల కాంపౌండ్ టీమ్ మరియు మిక్స్‌డ్ రికర్వ్ టీమ్ ఈవెంట్‌లలో రెండు బంగారు పతకాలు సహా ఏడు జట్టు పతకాలను గెలుచుకున్నారు. మహిళల టీమ్ కాంపౌండ్‌లో శీతల్ దేవి మరియు జ్యోతి ద్వయం చైనాపై 148-143 తేడాతో విజయం సాధించి స్వర్ణం సాధించగా, హార్వీందర్ మరియు భావనలతో కూడిన భారత మిక్స్‌డ్ రికర్వ్ జట్టు షూట్ ఆఫ్‌లో 5-4 తేడాతో చైనాను ఓడించి 0-4 తేడాతో అసాధారణంగా పునరాగమనం చేసింది. మరోవైపు, 3భారతజట్లు పురుషుల రికర్వ్ఓపెన్, పురుషులకాంపౌండ్ ఓపెన్, మిక్స్‌డ్ కాంపౌండ్ ఓపెన్ తమ బంగారు పతక మ్యాచ్‌లను గెలవడంలో విఫలమయ్యాయి, రజత పతకాలతో సరిపెట్టుకున్నాయి. హార్వీందర్ మరియు వివేక్ చికారాతో కూడిన పురుషుల రికర్వ్ జట్టు విజయానికి చాలా దగ్గరగా వచ్చింది కానీ చివరికి చైనా చేతిలో (4-5) ఓడిపోయింది, అక్కడ చైనా 18కి బదులుగా వారు 17 మాత్రమే షూట్ చేయగలిగారు. అంతకుముందు, రాకేష్ కుమార్ రెండు రజత పతకాలను గెలుచుకున్నాడు, మొదట శ్యామ్ సుందర్ స్వామితో కలిసి పురుషుల కాంపౌండ్ ఓపెన్ జట్టులో, ఆపై జ్యోతితో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ ఓపెన్ ఈవెంట్‌లో వాటిని సాధించాడు.

యునైటెడ్ ర్యాపిడ్ బ్లిట్జ్ ఈవెంట్‌లో

## గుకేష్ విజయం




**న్యూఢిల్లీ:** క్రొయేషియాలోని జాగ్రెబ్‌లో జరిగిన 2025 సూపర్ యునైటెడ్ ర్యాపిడ్ మరియు బ్లిట్జ్ ఈవెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ గుకేష్ దొమ్మరాజు తన ఆధిపత్యాన్ని కొనసాగించాడు, ర్యాపిడ్ ఈవెంట్ ముగింపులో అతను మూడు పాయింట్ల ఆధిక్యాన్ని సాధించాడు. ప్రస్తుత క్లాసికల్ ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేష్‌ను ఈ ఈవెంట్‌కు ముందు మైదానంలో బలహీనమైన ఆటగాళ్లలో ఒకరిగా ప్రపంచ నంబర్ 1 మరియు ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన మాగ్నస్ కార్ల్‌సెన్,అభివర్ణించాడు. అయితే, 19 ఏళ్ల గుకేష్ ర్యాపిడ్ ఈవెంట్‌ను 18 పాయింట్లకు 14 పాయింట్లతో ముగించడం ద్వారా తన విమర్శకుల వాదన తప్పని నిరూపించాడు. బ్లిట్జ్ విభాగం ప్రారంభమయ్యే ముందు అతను రెండవ స్థానంలో ఉన్న జాన్ క్రిస్టోఫ్ డుడా కంటే మూడు పాయింట్ల ఆధిక్యంలో ఉన్నాడు. అదే సమయంలో భారత ఆటగాడు అంతగా రాణించలేదు, డూడాతో జరిగిన తొలి మ్యాచ్‌లో ఓడిపోయాడు కానీ దాన్ని అధిగమించి అద్భుతంగా పుంజుకున్నాడు. ఈ నేధ్యంలో జరిగిన రాపిడ్ గేమ్‌ల చివరి సెట్‌లోకి అడుగుపెట్టే క్రమంలో కార్ల్‌సెన్‌పై గుకేష్ ఘన విజయంతో సహా వరుసగా ఐదు విజయాలు నమోదు చేశాడు.



వింబుల్డన్ మిక్స్‌డ్ డబుల్స్..

## దూసుకుపోతున్న భాంబ్రీ జోడీ

**న్యూఢిల్లీ:** వింబుల్డన్ మిక్స్‌డ్ డబుల్స్ టోర్నమెంట్‌లో భారత్ డబుల్స్ స్పెషలిస్ట్ యుకీభాంబ్రీ జోడీదూసుకుపోతోంది. అలాగే పురుషుల డబుల్స్‌లో శ్రీరామ్ బాలాజీ కూడా పురోగతి సాధించి, భారత ఆశలను సజీవంగా ఉంచాడు. 2025 వింబుల్డన్ మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్‌లో భారత జోడీ యుకీ భాంబ్రీ మరియు చైనా జోడీ జియాంగ్ జిన్యు రెండో రౌండ్‌కు చేరుకున్నారు. అమెరికా ద్వయం నికోల్ మెలిచార్ మార్టినెజ్ మరియు క్రిస్టి యన్ హారిసన్ ద్వయంపై ఆధిపత్యం సంపాదించింది. కోర్టు 16లో ఆడుతున్న ఇండోచైనీస్ జంట ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో విజయం సాధించింది. అమెరికా ద్వయంపై 6-3, 1-6 తేడాతో భాంబ్రీ, జియాంగ్ జంట గెలుపొం దింది. ఈ మ్యాచ్ మొదటి సెట్‌లో భాంబ్రీ మరియు జియాంగ్ బలంగా రాణించారు, ప్రారంభంలోనే సర్వ్‌పై ఆధిపత్యం చెలాయించారు. కానీ రెండవ సెట్‌లో అమెరికన్లు తిరిగి దూసుకెళ్లి, 6-1 సెట్‌తో పోటీని సమం చేశారు. పోటీ ఒక్కో సెట్ తో ముగిసినందున, మ్యాచ్ టైబ్రేక్ ఉత్కంఠభరితంగా సాగింది. భాంబ్రి, జియాంగ్ జోడి తమ స్థానాన్ని మరింత మెరుగ్గా నిలుపు కుని 10-6 తేడాతో విజయాన్ని సాధించి ముందుకు సాగారు. ఈ ఫలితం ఈ సంవత్సరం ఎస్‌డబ్ల్యూ19 లో భాంబ్రీకి మరో సానుకూల అడుగును సూచిస్తుంది. 32 ఏళ్ల అతను తోటి భారతీయుడు రిత్విక్ బొల్లిపల్లితో కలిసి పురుషుల డబుల్స్ ఈవెంట్‌లో రెండవ రౌండ్‌కు చేరుకున్నాడు, రెండు డబుల్స్ డ్రాలపై భారత ఆసక్తిని సజీవంగా ఉంచాడు. అలాగే పురుషుల డబుల్స్ రెండో రౌండ్‌లో భాంబ్రి మరియు బొల్లిపల్లితో కలిసి ఎన్ శ్రీరామ్ బాలాజీ ఆడిన ఒక రోజు తర్వాత ఈ విజయం కూడా జరిగింది. మెక్సికోకు చెందిన మిగ్యుల్ రేయెస్‌వారెలాతో కలిసి, బాలాజీ లెర్నర్ టియెన్ మరియు అలెగ్జాండర్ కోవాసెవిచ్‌లతో కూడిన అమెరికన్ జట్టుపై క్లినికల్ ప్రదర్శన ఇచ్చి 6-4, 6-4 తేడాతో విజయం సాధించారు. ఈ జంట మ్యాచ్‌ను ముగించడానికి కేవలం 71 నిమిషాలు మాత్రమే పట్టింది.

మహిళల టి 20 ఉత్కంఠ పోరులో

# భారత్ ఓటమి

### 5 పరుగుల తేడాతో ఇంగ్లండ్ విక్టరీ






**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో జరిగిన మహిళల మూడో టీ20 మ్యాచ్‌లో టీమ్‌ఇండియా మహిళల జటు నిరాశపరచింది. చివరి వరకూ ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో ఐదు పరుగుల తేడాతా ఓటమిపాలైంది. చివరి బంతికి ఆరు పరుగులు అవసరం కాగా, కెప్టెన్ హర్మన్ ప్రీత్ క్యాచ్ ఔటైంది. దీంతో ఇంగ్లాండ్ విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్, నిర్ణీత 20 ఓవరల్లలో 9 వికెట్లు నష్టపోయి 171 పరుగులు సాధించింది. ఓపెనర్లు సోఫియా డంక్లీ (75: 53 బంతుల్లో 7 ఫోర్లు ఒక సిక్స్), వ్యాట్ హాడ్జ్ (66: 42 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఆ తర్వాత మిగతా బ్యాటర్లు కూడా రాణించారు. టీమ్‌ఇండియా బౌలర్లలో అరుంధతీ రెడ్డి 3, దీప్తి శర్మ 3, శ్రీ చరణి 2, రాధా యాదవ్ ఒక వికెట్ తీశారు. ఆ తర్వాత 172 పరుగుల లక్ష్యంగా బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 166 పరుగులు మాత్రం చేసింది. ఓపెనర్లు స్మృతి మంధాన (56: 49 బంతుల్లో 10 ఫోర్లు) అర్ధశతకంతో షఫాలీ వర్మ (47: 25 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్ అదరగొట్టారు. జెమిమా రోడ్రిగ్స్ (20), హర్మన్ ప్రీత్ కౌర్ (23) పరుగులు చేశారు. చివరి రెండు ఓవర్లలో భారత విజయానికి 20 పరుగులు అవసరమవ్వగా, 19వ ఓవర్లో 8 పరుగులు సాధించింది. చివరి 12 పరుగులు చేయాల్సి ఉండగా, టీమ్‌ఇండియా విజయం సాధిస్తుందని అంతా అనుకున్నారు. కానీ ఇంగ్లాండ్ కట్టుదిట్టమైన బౌలింగ్‌లో తొలి ఐదు బంతుల్లో 6 పరుగులే వచ్చాయి. దీంతో చివరి బంతికి ఆరు పరుగులు అవసరమయ్యాయి. కెప్టెన్ హర్మన్ ప్రీత్ తాను కొట్టిన షాట్‌తో పెవిలియన్ చేరింది. దీంతో 5 పరుగుల తేడాతో భారత్ ఓడిపోయింది. కాగా, ఇప్పటికే భారత్ రెండు టీ20ల్లో గెలిచింది. ఈ నెల 9న మాంచెస్టర్ వేదికగా నాలుగో టీ20 జరగనుంది.

ఆట




## కెనడా ఓపెన్‌లో సెమీస్‌కు శ్రీకాంత్

### శ్రీయాన్షి నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** కెనడా ఓపెన్-2025లో భారత్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్ సెమీఫైనల్స్‌కు చేరగా, వాలిషెట్టి శ్రీయాన్షి ఓటమితో టోర్నీ నుండి నిష్క్రమించింది. 2025 కెనడా ఓపెన్ సూపర్ 300లో భారత ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లాడు. మాజీ ప్రపంచ నంబర్ 1 ఆటగాడు చైనీస్ తైపీకి చెందిన టాప్ సీడ్ చౌ టియెన్ చెన్‌ను 21-18, 21-9 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించిన శ్రీకాంత్ చివరి నాలుగు స్థానాల్లో తన స్థానాన్ని సంపాదించుకున్నాడు. తొలి గేమ్‌లో 11-7 ఆధిక్యాన్ని సాధించిన శ్రీకాంత్ ప్రారంభం నుంచే ఆటపై నియంత్రణ సాధించాడు. చైనీస్ తైపీ షట్లర్ 15-15తో సమం చేయడానికి పోరాడినప్పటికీ, శ్రీకాంత్ తన ధైర్యాన్ని నిలుపుకుని 21-18తో గేమ్‌ను ముగించగలిగాడు. రెండవ గేమ్‌లో శ్రీకాంత్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. చౌ టియెన్ చెన్ అతని స్ట్రోక్‌ప్లేను ఎదుర్కోవడంలో విఫలమయ్యాడు. చివరకు శ్రీకాంత్ 9-21 తేడాతో సెమీ ఫైనల్‌కు చేరుకున్నాడు. కాగా మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో డెన్మార్క్‌కు చెందిన అమాలీ షుల్జ్ చేతిలో ఓడిపోయిన తర్వాత శ్రీయాన్షి వాలిషెట్టి పోటీ నుంచి తప్పుకుంది. ప్రపంచ ర్యాంక్‌లో 75వ స్థానంలో ఉన్న 20 ఏళ్ల శ్రీయాన్షి బలమైన పోరాటం చేసినా కానీ చివరికి ప్రపంచ 69వ ర్యాంకర్ షుల్జ్ చేతిలో ఓడిపోయింది. షుల్జ్ 53 నిమిషాల్లో 12-21, 21-19, 21-19 తేడాతో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. తొలి గేమ్‌ను ఆహ్లాదకరంగా తీసుకున్నప్పటికీ, షుల్జ్ రెండు, మూడవ గేమ్‌లలో ఆటుపోట్లను తిప్పికొట్టిన పదునైన నెట్ ప్లే మరియు వ్యూహాత్మక లిఫ్ట్‌లతో తిరిగి పోరాడిన వాలిషెట్టి తన జోరును నిలబెట్టుకోలేకపోయింది. అంతకు ముందు జరిగిన మ్యాచ్‌లో వాలిశెట్టి 16వ రౌండ్‌లో ప్రపంచ 45వ ర్యాంకర్ మలేషియాకు చెందిన లెట్షానా కరుపతేవన్‌పై 21-15, 21-14 తేడాతో విజయం సాధించి ఆకట్టుకుంది. ఈ క్వార్టర్ ఫైనల్ ముగింపు సూపర్ 300 ఈవెంట్‌లో వాలిశెట్టి యొక్క ఉత్తమ ప్రదర్శనలలో ఒకటిగా నిలిచింది.

వాణిజ్యం


## రికార్డు స్థాయికి భారత్ ఫారెక్స్ నిల్వలు

**న్యూఢిల్లీ, జులై 5:** జీవితకాల గరిష్ట రికార్డును బద్దలు కొట్టడానికి భారతదేశానికి ఇంకా 2 బిలియన్ డాలర్లు అవసరం. మునుపటి విదేశీ మారక నిల్వలలో 1 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ తగ్గుదల లేకపోతే ఈ అంతరం ఇంకా తక్కువగా ఉండేది. ఈ ఏడాది భారతదేశ విదేశీ మారక నిల్వలు 58.39 బిలియన్ డాలర్లు పెరిగాయి. ప్రత్యేకత ఏమిటంటే ప్రపంచంలోని చాలా దేశాల వద్ద ఇంత మొత్తం విదేశీ మారక నిల్వలు లేవు. ప్రపంచంలో అత్యధిక ఫారెక్స్ నిల్వలు కలిగిన నాల్గవ దేశం భారతదేశం. చైనా, జపాన్, స్విట్జర్లాండ్ మాత్రమే భారత దేశం కంటే ముందు ఉన్నాయి. దేశ కేంద్ర బ్యాంకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ గణాంకా లను విడుదల చేసింది. ఆర్‌బిఐ డేటా ప్రకారం, దేశ ఫారెక్స్ నిల్వలు 700 బిలియన్ డాలర్లను దాటాయి. జూన్27తో ముగిసిన వారంలో, ఇది 4.84బిలియన్ డాలర్లు పెరిగి 702.78 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అన్నింటి కంటే, అక్టోబర్ 2024లో, భారతదేశ ఫారెక్స్ నిల్వలు 700 బిలియన్ డాలర్లను దాటినట్లు కనిపించింది. అంటే దేశ ఫారెక్స్ నిల్వలు 9 నెలల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అయితే, దేశ ఫారెక్స్ నిల్వల ఆల్‌టైమ్ హై రికార్డును బద్దలు కొట్టడానికి 2 బిలియన్ డాలర్లకు పైగా అవసరం. దీనిని వచ్చే వారం దాటవచ్చు. సెప్టెంబర్ 2024 చివరి నాటికి విదేశీ మారక నిల్వలు ఆల్‌టైమ్‌హై 704.88 బిలియన్లకు చేరుకున్నాయి. మునుపటి వారంలో, విదేశీ మారక నిల్వలు 1.01 బిలియన్ డాలర్లు తగ్గి 697.93 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మరో వైపు, భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులుభారీగా పెరిగాయి. జూన్ 27తో ముగిసిన వారంలో ఈ నిల్వలలో అతిపెద్ద భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 5.75 బిలియన్ డాలర్లు పెరిగి, 594.82 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐ తెలిపింది. డాలర్ పరంగా వ్యక్తీకరించిన విదేశీ కరెన్సీ ఆస్తులలో విదేశీ మారక నిల్వలలో ఉంచిన యూరో, పౌండ్, యెన్ వంటి యుఎస్ కాని యూనిట్ల పెరుగుదల లేదా తరుగుదల ప్రభావం ఉంటుంది.




## ఇండస్ ఇండ్ బ్యాంకుకు ఫలితాల షాక్

**ముంబయి, జూలై 5:** ప్రైవేటురంగంలోని ఇండస్ ఇండ్ బ్యాంకు తొలి త్రైమాసికంలో నికర అడ్వాన్సులు 3శాతంమేర తగ్గాయి. అకౌంటింగ్ మోసాలు వెలుగులోకి రావడంతో బ్యాంకు అడ్వాన్సులు కూడా క్షీణించాయి. బ్యాంకు డిపాజిట్లు కూడా 3.3శాతం మేర క్షీణించి 3.97 లక్షలకోట్లకు తగ్గాయి. నికర అడ్వాన్సులు చూస్తే క్రమానుగతంగా 3.1శాతం క్షీణించి 3.34 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏప్రిల్-జూన్ తొలిత్రైమాసికంలో బ్యాంకు వార్షిక పద్ధతిలో చూస్తే నాలుగు శాతం తగ్గినట్లు ప్రకటించింది. బ్యాంకు పరిధిలో చోటు చేసుకున్న డెరివేటివ్ కుంభకోణం వల్ల ప్రతిష్ట దెబ్బతిని ఇన్వెస్టర్ల నమ్మకం తగ్గింది. మార్కెట్ సెంటిమెంట్ బలహీన పడింది. ఇక కార్పొరేట్ బ్యాంకింగ్ అడ్వాన్సులపరంగా చూస్తే 14.4శాతం క్షీణించాయి. త్రైమాసికం వారీగాచూస్తే 6.2శాతం తగ్గాయి. వినియోగ రంగ బిజినెస్ అడ్వాన్సులు 0.9శాతంగా ఉన్నాయి. వార్షిక పద్ధతిలో గణిస్తే 4.8శాతం పెరిగినట్లు బ్యాంకు ప్రకటించింది. సంక్షోభంలో ఉన్న బ్యాంకు డిపాజిట్లుకూడా 3.3శాతం క్షీణించాయి. 3.97 లక్షలకు చేరాయి. రిటైల్ డిపాజిట్లపరంగా చూస్తే చిన్న వ్యాపార కస్టమర్లు 1.84 లక్షలకోట్లుగా ఉంటే గత త్రైమాసికం కంటే స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం కరెంటుఖాతా, సేవింగ్స్ ఖాతాలపరంగా కాసా నిష్పతి కూడా 31.49 శాతం దిగజారింది. 32.81శాతం అంతకుముందున్న త్రైమాసికం కంటే తగ్గినట్లు బ్యాంకు స్టాక్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. రోజువారి సగటు నగదు లభ్యత కవరేజి నిష్పత్తి కూడా 141.27 శాతంగా ఉంది. బ్యాంకు తొలిత్రైమాసికంలో బిజినెస్ ఈ కుంభకోణం వల్లనే దెబ్బతిన్నట్లు తేలింది. కాసా నిష్పత్తికూడా బ్యాంకు పటిష్టతను సవాల్‌చేసేవిధంగా ఉంది. తక్కువ వడ్డీ ఫండింగ్ వనరులు కొంతమేర దెబ్బతిని బ్యాంకు లాభదాయకతను తగ్గించినట్లు నిపుణులు పేర్కొంటున్నారు.




## కొత్త హంగులతో బజాజ్ ఆటో డోమినార్

**ముంబై, జులై 5:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో, భారతమార్కెట్లో తన పాపులర్ టూరింగ్ బైక్‌లు డోమినార్ 400, డోమినార్ 250 మోడళ్లను సరికొత్త అప్‌డేట్స్‌తో విడుదల చేసింది. కొంతకాలంగా టీజర్లతో ఆసక్తి రేకెత్తించిన ఈ బైకులను, అధునాతన ఫీచర్లు, మెరుగైన రైడింగ్ సౌకర్యాలతో కంపెనీ లాంచ్ చేసింది. ముఖ్యంగా లాంగ్ రైడ్స్ ఇష్టపడే వారి కోసం చేసిన ఈ మార్పులు ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ అప్‌డేట్‌లో భాగంగా బజాజ్ రెండు డోమినార్ బైక్‌లలోనూ రైడర్లకు మెరుగైన నియంత్రణ అందించేందుకు నాలుగు రైడింగ్ మోడ్స్‌ను పరిచయం చేసింది. రెయిన్, రోడ్, స్పోర్ట్, ఆఫ్‌రోడ్ అనే ఈ మోడ్స్ ద్వారా రైడర్ తన అవసరానికి, ప్రయాణిస్తున్న రోడ్డుకు అనుగుణంగా థ్రాటిల్ రెస్పాన్స్, ఏబీఎస్ (యాంటీలాక్ బ్రేకింగ్ సిస్టమ్) పనితీరును మార్చుకోవచ్చు. ఇక డోమినార్ 400 మోడల్‌లో 'రైడ్‌బైవైర్' టెక్నాలజీని కొత్తగా చేర్చారు. దీనివల్ల థ్రాటిల్ మరింత కచ్చితంగా పనిచేస్తుంది. అయితే, డోమినార్ 250లో మెకానికల్ థ్రాటిల్ వ్యవస్థనే కొనసాగించినా, నాలుగు విభిన్న ఏబీఎస్ మోడ్స్‌ను అందించడం గమనార్హం. ఈ మార్పులు భద్రతను, రైడింగ్ అనుభూతిని రెండింటినీ మెరుగుపరుస్తాయి. ఈ రెండు బైక్‌లలోనూ మరో ప్రధానమైన మార్పు డిజిటల్ డిస్‌ప్లే. ఇటీవలే విడుదలైన పల్సర్ ఎన్‌ఎస్400జెడ్‌లో ఉపయోగించిన కలర్ ఎల్‌సీడీ గ్లాస్ బాండెడ్ స్పీడోమీటర్‌ను ఇప్పుడు డోమినార్ సిరీస్‌లోనూ అమర్చారు. ఈ కొత్త డిస్‌ప్లేకు అనుగుణంగా స్విచ్‌గేర్‌ను కూడా మార్చారు. దీంతో పాటు, సుదూర ప్రయాణాల్లో రైడర్లకు అలసట తగ్గించేందుకు హ్యాండిల్ బార్లను సౌకర్యవంతంగా తీర్చిదిద్దినట్లు బజాజ్ తెలిపింది. అంతే కాకుండా, టూరింగ్ రైడర్ల కోసం ప్రత్యేకంగా జీపీఎస్ పరికరాలు లేదా స్మార్ట్‌ఫోన్‌లను అమర్చుకోవడానికి వీలుగా ఫ్యాక్టరీ ఫిట్టెడ్ జీపీఎస్ మౌంట్‌ను కూడా అందించారు. ఇది టూరింగ్ ప్రియులకు ఎంతగానో ఉపయోగపడే ఫీచర్.



## వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ సోదరుడి అరెస్టు

**న్యూఢిల్లీ, జూలై 5:** పంజాబ్ నేషనల్ బ్యాంకును రూ.14 వేల కోట్లకు ముంచేసిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ సోదరుడు నేహాల్ దీపక్‌మోడీని అమెరికాలో అరెస్టు చేసారు. భారత అధికారులు విజ్ఞప్తిమేరకు అరెస్టుచేసి భారత్‌కు అప్పగించనున్నట్లు తేలింది. బెల్జియన్ దేశస్తుడుగా ఉన్న నేహాల్‌మోడీని 4వ తేదీ అమెరికాలోని స్థానిక అధికారులు అరెస్టుచేసారు. ఇంటర్‌పోల్ ఇప్పటికే అతనిపై రెడ్‌కార్నర్ నోటీసులు జారీచేయడంతో అలర్ట్ అయ్యారు. సిబిఐ, ఈడీ విభాగాలు ఇప్పటికే వీరందరిపైనా కేసులునమోదుచేసి దర్యాప్తు వేగంచేసిన క్రమంలో రెడ్‌కార్నర్ నోటీసులు జారీచేసారు. సుదీర్ఘమైన న్యాయపరమై, దౌత్య పరమైన ప్రక్రియ తర్వాత నేహాల్‌మోడీని యుఎస్ పోలీసులు అరెస్టుచేసారు. ఒకదశలో రెడ్‌కార్నర్‌నోటీసులను కూడా వీరు సవాల్‌చేసారు. పీఎన్‌బీ కుంభకోణంలో నేహాల్ మోడీ పాత్రకూడా ఉందని ఇడి, సిబిఐ అధికారులు భావించారు. అతని పెద్దన్న నీరవ్‌మోడీ ఈ కేసులో కీలక నిందితుడు. భారతదర్యాప్తు అధికారుల వివరాల ప్రకారం నేహాల్‌మోడీ నీరవ్‌మోడీకి సహకరించాడని, కీలక సాక్ష్యాలన్నింటినీధ్వంసంచేసి సాక్షులను బెదిరించారని ఆరోపణలున్నాయి. దర్యాప్తునకు భంగం కలిగించేవిధంగా నేహాల్‌మోడీ వ్యవహరించారు. ఈకుంభకోణంలో ఆర్జించిన వేలాదికోట్ల రూపాయలు మనీలాండరింగ్‌ద్వారా దారిమళ్లించారన్న ఆరోపణలున్నాయి. నేహాల్ ఈ సొమ్మును డొల్లకంపెనీల సాయంతో విదేశాల్లో లావాదేవీలు నిర్వహించాడు. ఇక ఈతడిని భారత్‌కు అప్పగించే కేసు విచారణ ఈనెల 17వ తేదీ ఉంది. ఈ సమయంలోనే బెయిల్ దరఖాస్తును కూడా నేహాల్‌మోడీ తరపున దాఖలుచేసే అవకాశం ఉంది. అయితే యుఎస్ ప్రాసిక్యూషన్ ఇప్పటికే తాము బెయిల్‌ను వ్యతిరేకిస్తామని స్పష్టంచేసింది. మొత్తం 14వేల కోట్ల కుంభకోణంలో నీరవ్‌మోడీ ఒక్కడే 6498.20 కోట్లవరకూ కాజేయగా ఆయన మేనమామ మెహుల్‌చోక్సీ 7080.86 కోట్లు దారిమళ్లించినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. నీరవ్‌మోడీ, చోక్సీ ఇద్దరూ కూడా 2018 జనవరిలోనే భారత్‌నుంచి పరారయ్యారు. నీరవ్‌మోడీని బ్రిటన్‌లో 2019లో అరెస్టు చేసారు. లండన్‌లోని వాండ్స్‌వర్త్ జైలులో ప్రస్తుతం ఉన్నాడు. మెహుల్‌చోక్సీ ప్రస్తుతం యాంటిగ్వాలో ఉన్నారు.



## విదేశీ సిమ్‌లు, ఇ-సిమ్‌లు భారత్‌లో విక్రయానికి కసరత్తులు

**న్యూఢిల్లీ, జూలై 5:** విదేశీ టెలికాంసంస్థల సిమ్‌లు, ఈసిమ్‌లు భారత్‌లో విక్రయించడం, వినియోగించడంపై సంబంధిత టెల్కోలనుంచి అభిప్రాయ సేకరణ జరుపుతూ ట్రాయ్ మార్గదర్శకాలు జారీ చేసింది. విదేశీ టెలికామ్ సర్వీస్ ప్రొవైడర్ల సిమ్‌లు, ఈసిమ్‌లను భారత్‌లో విక్రయించడం, వినియోగించే అంశంపై అభిప్రాయాలు కోరింది. మెషిన్‌టు మెషిన్ విధానంలో సమీకరణంచేసేందుకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌కు అవసరమైన పరికరాల ఎగుమతులు వంటివాటిపై అభి ప్రాయాలు కోరింది. ఇందుకోసం డాట్ ఆధ్వర్యంలో ప్రత్యేక పాలసీని తీసుకురావాల్సిన అవసరం ఉందా అనేదికూడా ఈ అభిప్రాయ సేకరణలో ఒకభాగం. రిజర్వుబ్యాంకు, కస్టమ్స్ ఇతర అధికారుల నుంచి కూడా ఇందుకు సంబం ధించి అభిప్రాయాలుకోరుతున్నట్లు ట్రాయ్ తన సంప్రదింపుల పత్రంలో వెల్లడించింది. అలాగే భారతీయ టెలికాం కంపెనీలు ఎంటిఎం వ్యవస్థలో సిమ్‌లు, ఈసిమ్‌లతోపాటు వాటిని విదేశాల్లో వినియోగిం చడంపైనా అభిప్రాయాలు కోరింది. ఇందుకు ఫీజులు, అర్హత, కాలపరిమితి, విదేశీ సిమ్‌లు, ఈసిమ్‌ల వినియోగంపై నిర్దిష్టమైన పరిమితులు ఎలా ఉండాలన్న దానిపై అభిప్రాయాలు కోరుతోంది. కొందరు భారతీ య ఉత్పత్తి దారులు ఇప్పటికే ఇంటర్నెట్ ఆఫ్‌థింగ్స్, ఎం2ఎం పరికరాలను అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతులుచేస్తున్న సంగతి తెలిసిందే. ఇపుడు ఇదే ఉత్పత్తి దారులు విదేశీ సిమ్‌లు భారత్‌లో అందుబాటులోకి తెచ్చేందుకు అనుమతులు కోరుతున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల విదేశీ నెట్‌వర్క్‌లు తక్షణమే ఆపరేట్ చేయాలన్న అవసరం ఉంటుందని, ఇందుకు సంబంధించి భారతీయ టెల్కోల నుంచి కూడా అభిప్రాయాలను సేకరిస్తోంది. విదేశీ సిమ్‌లు విక్రయించాలంటే భారత టెలికాం నుంచి నిరభ్యంతర ధృవీకరణ పత్రాలు అంటే ఎన్వోసీలు పొందాల్సి ఉంటుంది.




## ఇండిగో నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా అమితాబ్ కాంత్

**ముంబై, జూలై 5:** భారత్‌లోని అతిపెద్ద విమాన యానసంస్థ ఇండిగో నీతి ఆయోగ్ మాజీ సీఇఒ అమితాబ్ కాంత్‌ను నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించుకుంది. ఇండిగో మాతృక ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ సంస్థ ఈ మేరకు ప్రకటించింది. అయితే అందుకు వాటాదారుల అనుమతులు, చట్టపరమైన క్లియరెన్స్‌లు రావాల్సి ఉంది. జి20 సమావేశాల సందర్భంగా అమితాబ్ కాంత్ భారత్ షెర్పాలా వ్యవహరించిన సంగతి తెలిసిందే. నీతి ఆయోగ్ సిఇఒగా ఆరేళ్లపాటు పని చేసారు. నాలుగుదశాబ్దాల సివిల్ సర్వీసు అనుభవం ఉన్న అధికారి కావడంతో ఇండిగో ఆయన్ను నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించుకునేందుకు ఆసక్తి చూపిం చింది. దేశీయంగా విస్తరించడంతో పాటు అంతర్జాతీయ సర్వీసుల్లోను మరింతగా విస్తరించే లక్ష్యంతో అమితాబ్ కాంత్ సేవలు సంస్థకు ఎంతో ఉపకరిస్తాయని భావిస్తోంది. పర్యాటకం, వాణిజ్యం, పెట్టుబడులపరంగా కూడా అమితాబ్‌కాంత్‌కు విశేషానుభవం ఉంది. ఇండిగో బోర్డు ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా మాట్లాడుతూ కాంత్ దశాబ్దాల నాయకత్వ లక్షణాలు తమ సంస్థకు ఎంతో మేలుచేస్తాయని అన్నారు. 2030 నాటికి ఇండిగో గ్లోబల్ ప్లేయర్‌గా మారేందుకు వీలుగా కాంత్‌ప్రణాళికలు వేయగలరన్నారు. గత ఏడాది కెనడా బిలియనీర్ ప్రేమ్ వాట్సా కంపెనీ ఫెయిర్‌ఫాక్స్ ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ కాంత్‌ను తమకు సీనియర్ సలహాదారునిగా నియమించుకుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.